అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

గురువారం 08-08-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 220

Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar

16 పేజీలు వెల : 6.50

ప్రజా పత్రికకు శుభాకాంక్షలు



ప్రజా పత్రిక నవతెలంగాణకు నా హృదయపూర్వక వార్షికోత్సవ శుభాకాంక్షలు. అంకితభావంతో పని చేస్తున్న విలేకరులు, సిబ్బంది ఈ పత్రికకు ఆయువు పట్టు. సమాజం పట్ల గౌరవంతో, ప్రజల పట్ల నిబద్ధతతో పని చేస్తున్న పత్రిక నవతెలంగాణ. ప్రజా కోణంలో వార్తలు, విశ్లేషణలు అందిస్తూ ఎప్పటికప్పుడు నూతన ఉత్తేజంతో నవతెలంగాణ పాఠకులకు చేరువవుతోంది.

9 సంవత్సరాలు పూర్తి చేసుకుని 10వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పత్రిక ఉన్నతికి కారణమైన ప్రతి ఒక్కరికి అభినందనలు. భవిష్యత్తులో ఇది మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాను.

9వ వార్షికోత్సవం

-డీజీపీ జితేందర్





హృదయం బరువెక్కింది

పసిడి పోరులో వినేశ్ ఫొగట్‌పై అనర్హత వేటు

- 100 గ్రాముల అధిక బరువుతో మెడల్ నిరాకరణ
- అనూహ్య వార్తతో షాక్‌కు గురైన భారత క్రీడాలోకం

లైంగిక వేధింపులకు పాల్పడిన రెజ్లింగ్ సమాఖ్య చీఫ్‌పై ఏడాది పాటు రాజీలేని పోరాటం. న్యాయం కోసం 40 రోజుల పాటు రోడ్లపైనే నిద్ర. దేశ రాజధాని వీధుల్లో పోలీసుల చేతుల్లో లాఠీ దెబ్బలు, అణిచివేత. వ్యవస్థపై నమ్మకం కోల్పోయి కెరీర్‌లో సాధించిన మెడల్స్ అన్నీ గంగా నదిలో వేయాలనే ఆలోచన. మళ్లీ మ్యాట్‌పై అడుగు, మోకాలి గాయానికి శస్త్రచికిత్స. ఒలింపిక్ క్వాలిఫయర్స్‌లో సత్తా చాటి బెర్త్ కైవసం. మూడోసారి ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన మహిళా రెజ్లర్‌గా రికార్డు. పారిస్‌లో సరికొత్త ప్రభంజనం.. ఓటమెరుగని జపాన్ రెజ్లింగ్ శిఖరం సుసాకిపై అసమాన విజయం. ఉక్రెయిన్, క్యూబా రెజ్లర్లపై విజయాలతో తొలిసారి ఒలింపిక్ పసిడి పోరుకు చేరుకున్న భారత మహిళా రెజ్లర్‌గా చరిత్ర. ఇన్ని భావోద్వేగాల మధ్య బుధవారం పసిడి పోరులో ఫలితం ఎటు తూగినా.. ఒలింపిక్స్‌లో ఉత్తమ ప్రదర్శన చూపిన భారత రెజ్లర్‌గా చరిత్ర పుటల్లో నిలిచే సన్నివేశం వినేశ్ ఫొగట్ కోసం ఎదురుచూస్తోంది. ఇంతలో ఉన్నట్టుండి ఆమెను బరిలో నుంచి తొలగించారనే వార్త.. వంద కోట్ల భారతీయుల గుండెలు పగిలేలా చేసింది. కేవలం 100 గ్రాముల అధిక బరువు కారణంగా వినేశ్ ఫొగట్ పసిడి పోరుకు అర్హత కోల్పోయిందని ఐఓసీ ప్రకటించింది. ఫైనల్లో ప్రవేశించి ఖాయం చేసుకున్న సిల్వర్ మెడల్‌ను సైతం ఐఓసీ ఇవ్వలేదు. పతకం దక్కినా.. దక్కకపోయినా భారతీయుల హృదయాల్లో వినేశ్ ఫొగట్ ఎప్పటికీ చాంపియన్. వినేశ్ కుస్తీ మ్యాట్ వెలుపల న్యాయం కోసం రాజకీయ వ్యవస్థతో పోరాడింది. రెజ్లింగ్ మ్యాట్ లోపల ఆట కోసం ఓ క్రీడా శిఖరంతో తలపడింది. రెండు చోట్లా వినేశ్ ఫొగట్ జనహృదయ విజేత...

వివరాలు 16లో

ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడితో సీఎం బృందం భేటీ

తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యంపై సంప్రదింపులు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికల్లో భాగస్వామ్యం పంచుకునేందుకు ప్రపంచ బ్యాంక్ సంసిద్ధతను వ్యక్తం చేసింది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రపంచ బ్యాంక్ అధ్యక్షులు అజయ్ బంగాతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్రంలో చేపట్టే వివిధ ప్రాజెక్టులకు కలిసికట్టుగా రోడ్ మ్యాప్ రూపొందించాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. స్కిల్ డెవెలప్‌మెంట్, రివర్ ఫ్రంట్, పర్యావరణం, జీవనోపాధి, ఉద్యోగాలు, ఆర్థిక ...7లో

ఫ్రీ జర్నీకి బస్సులేవి..?

- నిత్యం తోపులాటలే..
- సీటు దొరకడం గగనమే..
- గంటల తరబడి నిల్చునే ప్రయాణాలు
- పెరిగిన ప్రయాణికుల సంఖ్య..సిబ్బందిపై పని భారం
- గ్రేటర్‌లో భారీగా తగ్గిన బస్సులు

మహాలక్ష్మి పథకం ఆర్టీసీకి వరంగా మారింది. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం ప్రారంభమయ్యాక రద్దీ విపరీతమైంది. రోజువారీగా ప్రయాణించే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.

ఆ మేరకు ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ ఇస్తుండటంతో సంస్థ ఖజానాకు కూడా ప్రయోజనం చేకూరుతోంది. ఉచిత ప్రయాణం మహిళలకు కలిసొస్తుండగా.. ఆర్టీసీకి ఆదాయం సమకూరుతోంది. కానీ..! రద్దీకి తగ్గ బస్సుల్లేవని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. నిత్యం ప్రయాణించే వాళ్లు బస్సెక్కాలంటే జంకే పరిస్థితి నెలకొంది. ప్రయాణికులు రెండింతలు పెరిగితే బస్సులు మాత్రం పావొంతు కూడా పెరగలేదు. దాంతో రాష్ట్రంలో పల్లె వెలుగు మొదలు ఎక్స్‌ప్రెస్ ఇతర బస్సులన్నీ కాలుమోపే స్థలంలేకుండా కిక్కిరిసిపోయిన రద్దీతో నడుస్తున్నాయి. పురుషులకైతే సీటు దొరికే అవకాశమే లేదు. ఇక, ఆర్టీసీ సిబ్బంది అయితే ఒత్తిడితో చిత్తవుతున్నారు.

7లో..

రద్దీకి తగ్గట్టు నడవని బస్సులు



నేడు హైదరాబాద్ బస్‌భవన్ ఎదుట ధర్నా

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఏండ్లుగా నడుస్తున్న సర్వీసులను సైతం రద్దు చేయడంతో జనం అవస్థలు తీవ్రమయ్యాయి. కొన్నిరూట్లలో నాలుగైదు బస్సులు నడిపేచోట ఒకటి రెండు మాత్రమే నడుపుతున్నారు. ఈ క్రమంలో నగరంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సర్వేతోపాటు సంతకాల ...7లో



---

12 రాజ్యసభ స్థానాలకు ఉపఎన్నిక

తెలంగాణతోపాటు మరో ఎనిమిది రాష్ట్రాల్లో...

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రాజ్యసభలోని 12 స్థానాల్లో ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదలైంది. తెలంగాణలోని ఒక స్థానంతోపాటు మరో ఎనిమిది రాష్ట్రాల్లో ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం బుధవారం షెడ్యూల్ ప్రకటించింది. ఈ ఉప ఎన్నికకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం ఆగస్టు 14న నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ఆగస్టు 21 వరకు నామినేషన్లు దాఖలు చేసేందుకు అవకాశం ఇచ్చింది. అస్సాం, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, త్రిపుర రాష్ట్రాల్లో నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 26 వరకు గడువిచ్చింది. అలాగే.. బీహార్, హర్యానా, రాజస్థాన్, తెలంగాణ, ఒడిశా రాష్ట్రాల్లో నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 27 వరకు గడువు ఇచ్చింది. సెప్టెంబర్ 3న ఉదయం ...15లో

బంగ్లాలో తాత్కాలిక ప్రభుత్వం



నేడే ప్రమాణ స్వీకారం

యూనస్ నేతృత్వంలో 15మందితో సలహా మండలి ?

ఢాకా : నోబెల్ గ్రహీత ప్రొఫెసర్ మహ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం గురువారం ప్రమాణ స్వీకారం చేస్తుందని బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్ జనరల్ వాకర్ ఉజ్ జమాన్ ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. గురువారం రాత్రి 8గంటల సమయంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం వుండవచ్చని చెప్పారు. దాదాపు 15మంది సభ్యులు అడ్వైజరీ ...15లో

మోడల్ రాష్ట్రంలో ఆకలికేకలు

గుజరాత్‌లో గర్భిణుల్లో రక్తహీనత..చిన్నారుల్లో పోషక లోపాలు

నిటి ఆయోగ్ నివేదిక



అహ్మదాబాద్ : ప్రధాని నరేంద్ర మోడీ ఇలాకా గుజరాత్ ఆర్థికంగా అభివృద్ధి చెందిన రాష్ట్రమే అయినప్పటికీ ఆకలితో అలమటిస్తోందని నిటి ఆయోగ్ విడుదల చేసిన గణాంకాలు చెబుతున్నాయి. ఆకలిలో పోరాడే విషయంలోనూ, చిన్నారుల్లో ...15లో

ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేస్తున్నాం

త్వరలో 4.50 లక్షల ఇండ్ల నిర్మాణం

ఆర్థిక వ్యవస్థ ఇబ్బందిగా ఉన్నా హామీలు అమలు : ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

పిప్రిలో అభివృద్ధి పనులకు శ్రీకారం



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

"ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేసేందుకు కృషి చేస్తున్నాం. ఈ క్రమంలో ఆర్థిక వ్యవస్థ ఇబ్బందులు పెడుతున్నా వాటిని అమలు చేసేందుకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం.. త్వరలో రాష్ట్రంలో 4.50లక్షల ఇండ్ల నిర్మాణం చేపడతాం" అని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. అధికారంలోకి రావడం అందివచ్చిన అవకాశంగా భావించడం లేదని.. ప్రజలు తమకిచ్చిన బాధ్యతగా భావిస్తున్నామని చెప్పారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించిన ఆయన పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గతంలో ఆయన సీఎల్పీ నేతగా ఉన్న సమయంలో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ప్రారంభించిన బజార్ హత్నూర్ మండలం పిప్రిలో రూ.20.50కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడారు. పలు సాగునీటి ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాలకు నిధులు కేటాయించినట్టు చెప్పారు. తాను పాదయాత్ర చేసినప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకున్నానని, వాటిని పరిష్కరించడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. త్వరలోనే నియోజకవర్గానికి ...15లో

వినేశ్‌పై అనర్హత వెనుక కుట్ర



నిరసిస్తూ ప్రతిపక్షాలు వాకౌట్

పార్లమెంట్ గేటు వద్ద ఆందోళన

ఒలింపిక్స్ కమిటీతో సంప్రదింపులు జరపాలి

ఆమెకు న్యాయం చేయాలి : ప్రతిపక్షాల డిమాండ్


నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

పారిస్ ఒలింపిక్ క్రీడల్లో రెజ్లర్ వినేశ్ ఫోగట్‌పై అనర్హత వేటును నిరసిస్తూ ప్రతిపక్షాలు పార్లమెంట్ కార్యకలాపాలను వాకౌట్ చేశాయి. తన అనర్హత చట్టబద్ధమేనని లోక్‌సభలో క్రీడా మంత్రి మన్‌సుఖ్ మాండవ్య చేసిన ప్రకటనపై ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఉభయ సభల నుంచి వాకౌట్ చేశాయి. వినేశ్ అనర్హత వెనుక ఏదో కుట్ర ఉందంటూ అనుమానాలు వ్యక్తం చేశాయి. ఈ మేరకు ఒలింపిక్స్ కమిటీతో కేంద్ర ప్రభుత్వం సంప్రదింపులు జరపాలని డిమాండ్ చేశాయి. ఈ అంశంపై లోక్‌సభలో ప్రతిపక్ష ఎంపీలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. వినేశ్ ఫోగట్‌కు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఇండియా ఫోరం ...3లో

హజ్ యాత్రికుల వయోపరిమితి తగ్గింపు

70 ఏండ్ల నుంచి 65 ఏండ్లకు కుదించిన కేంద్రం

ప్రభుత్వ వైద్యుడి అనుమతి తప్పనిసరి



15లో..

కేజ్రీవాల్‌ను మళ్లీ అరెస్టు చేస్తారా?

ఈడీని ప్రశ్నించిన ఢిల్లీ హైకోర్టు



న్యూఢిల్లీ : ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను మరోసారి అరెస్టు చేస్తారా అని ఈడీని ఢిల్లీ హైకోర్టు బుధవారం ప్రశ్నించింది. కేజ్రీవాల్‌కు ట్రయల్ కోర్టు బెయిల్ మంజూరు చేయడాన్ని సవాల్ చేస్తూ ఈడీ దాఖలు చేసిన పిటీషన్ విచారణ సందర్భంగా హైకోర్టు ఈ ప్రశ్న వేసింది. 'నాకు అంతా అయోమయంగా ఉంది. మీరు ఏమి చేయాలనుకుంటున్నారు? మీరు మళ్లీ కేజ్రీవాల్‌ను అరెస్టు చేస్తారా?' అని ...15లో

స్వదేశీ వస్త్ర ఉద్యమస్ఫూర్తితో బీజేపీ విధానాలపై పోరు

చేనేత కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలి : తెలంగాణ చేనేత కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు చెరుపల్లి సీతారాములు

హైదరాబాద్‌లో బాపూఘాట్ వద్ద జాతీయ చేనేత దినోత్సవం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గాంధీ పిలుపునిచ్చిన స్వదేశీ వస్త్ర ఉద్యమ స్ఫూర్తితో చేనేత రంగం నిర్వీర్యానికి బీజేపీ అనుసరిస్తున్న విధానాలపై పోరు చేయాలనీ, అందులో చేనేత కార్మికులంతా ఐక్యంగా కదిలి రావాలని చేనేత కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు చెరుపల్లి సీతారాములు అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని లంగర్‌హౌజ్‌లో గల బాపూఘాట్ వద్ద చేనేత జాతీయ దినోత్సవాన్ని నిర్వహించారు. గాంధీ విగ్రహానికి నూలుదండ వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వస్త్రవ్యాపారం పేరుతో ఈస్టిండియా కంపెనీ భారతదేశంలో అడుగుపెట్టి దేశాన్నే ఆక్రమించుకున్నదన్నారు. చేనేత వస్త్రాలపై, నూలు, పట్టు, రంగులు, రసాయనాలపై పన్నుల భారం మోపి ఆ దేశ వస్త్రాలపై సుంకాలను తగ్గించి మన దేశంలోకి ప్రవేశపెట్టారని చెప్పారు. మన దేశంలోని పత్తిని ఇంగ్లాండ్‌కు కారుచౌకగా తీసుకెళ్లి అక్కడ బట్టలు తయారు చేసేవారనీ, ...15లో

ఇందిరమ్మ రాజ్యంలో రేవంత్ కుటుంబ పాలన

- ఆయన సోదరులు రాజ్యాంగేతర శక్తులుగా మారారు : బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ చెబుతున్న ఇందిరమ్మ రాజ్యంలో రేవంత్ కుటుంబ పాలన నడుస్తోందని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఎద్దేవా చేశారు. సీఎం సోదరులు రాష్ట్రంలో రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కార్పొరేషన్ మాజీ చైర్మెన్లు ఆంజనేయగౌడ్, గెల్లు శ్రీనివాసయాదవ్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు తదితరులతో కలిసి సుమన్ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రేవంత్ సోదరుడు తిరుపతిరెడ్డికి ఎలాంటి హోదా లేకున్నా వికారాబాద్ అభివృద్ధిపై ఇటీవల అసెంబ్లీ కమిటీ హాల్‌లో స్పీకర్ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. కొడంగల్‌లో ఆయన కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారని తెలిపారు. సీఎం మరో సోదరుడు కొండల్‌రెడ్డి అధికారులతో కలిసి ప్రస్తుతం ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్నారని చెప్పారు. ఆయనకు ప్రభుత్వంలో ఎలాంటి హోదా, అధికారం ఉందని ప్రశ్నించారు. విదేశీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ ఇటీవల స్వచ్ఛ బయో కంపెనీతో ప్రభుత్వం తరఫున రూ.వెయ్యి కోట్ల ఒప్పందం కుదుర్చుకున్నారనీ, అయితే ఆ కంపెనీ ఆయన మరో సోదరుడు ఎనుముల జగదీశ్‌రెడ్డికి చెందిందని వివరించారు. కేవలం పది రోజుల క్రితమే ఆ కంపెనీని ఏర్పాటు చేశారని తెలిపారు. ఇదేగాకుండా రేవంత్ సోదరుల ఆధ్వర్యంలో మరో నాలుగు సంస్థలను ఏర్పాటు చేశారని ఆరోపించారు. వాటి ద్వారానే సీఎం తన నల్లధనాన్ని, తెల్లధనంగా మార్చుకుంటున్నారని విమర్శించారు. ఇలాంటి అరాచకాలపై రాష్ట్రంలోని మేధావులు, బుద్ధిజీవులు స్పందించాలని సుమన్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేయబోతున్నారంటూ వస్తున్న వార్తలను ఆయన కొట్టిపారేశారు. తెలంగాణ ప్రయోజనాలు, హక్కుల కోసం కొట్లాడేది తమ పార్టీయేనని సుమన్ స్పష్టం చేశారు.

రైతు రుణమాఫీపై వేల సంఖ్యలో ఫిర్యాదులు

-బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, శంకర్‌నాయక్

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆర్భాటంగా ప్రకటించిన రైతు రుణమాఫీపై వేల సంఖ్యలో ఫిర్యాదులొస్తున్నాయని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, శంకర్‌నాయక్ తెలిపారు. ఇందుకు సంబంధించి తమ పార్టీ ప్రధాన కార్యాలయం తెలంగాణ భవన్‌లో టోల్ ఫ్రీ నెంబరును ఏర్పాటు చేస్తే దాదాపు 3,500 ఫోన్ కాల్స్, 40 వేలకు పైగా వాట్సాప్ మెసేజ్‌లు వచ్చాయని వారు చెప్పారు. వీటిని బట్టే రైతు రుణమాఫీ పరిస్థితేంటో విదితమవుతున్నదని విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో సుదర్శన్‌రెడ్డి, శంకర్‌నాయక్ మాట్లాడుతూ...రుణమాఫీకి, రేషన్ కార్డుకు లంకె పెట్టటం లేదంటూ ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో అదే జరుగుతోందని అన్నారు. ఆధార్ కార్డులో చిన్న తప్పు దొర్లినా దాన్ని సాకుగా చూపి రుణమాఫీ చేయటం లేదని వాపోయారు. వీసా ఉందనీ, భూ రికార్డులు సరిగా లేవనే రకరకాల కారణాలతో పథకాన్ని వర్తింపజేయటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్‌కు రైతు రుణమాఫీపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే తాము లేవనెత్తిన అంశాలన్నింటిపై క్షేత్రస్థాయిలో సదస్సులు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

సుప్రీం కోర్టు బెంచ్‌లు దేశంలో నాలుగు ప్రాంతాల్లో ఉండాలి

జడ్జీల సంఖ్యను పెంచాలి

మాజీ ఎంపీ బి వినోద్ కుమార్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సుప్రీం కోర్టు బెంచ్‌లు దేశంలో నాలుగు ప్రాంతాల్లో ఉండాలనీ, జడ్జీల సంఖ్యను కూడా తగిన విధంగా పెంచాలని మాజీ ఎంపీ బి వినోద్ కుమార్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సోమ భరత్ కుమార్ బుధవారం విలేకర్ల సమావేశంలో డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ మంగళవారం కొన్ని వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. జడ్జిల బాధలు ఆ సీట్లలో కూర్చుంటే తెలుస్తాయని ఆయన వ్యాఖ్యానించినట్టు తెలిపారు. సుప్రీం కోర్టు బెంచీలు దేశం లోని నాలుగు ప్రాంతాల్లో ఉండాలని ఎప్పటి నుంచో డిమాండ్ ఉందని గుర్తు చేశారు. లా కమిషన్ ,పార్లమెంటు స్టాండింగ్ కమిటీ కూడా ఢిల్లీ ,ముంబై ,కోల్‌కతా ,చెన్నై లేదా హైదరాబాద్‌లో సుప్రీం కోర్టు బెంచ్‌లు పెట్టాలని సూచించాయని గుర్తు చేశారు.

దేశం లో 5.1కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. 20 లక్షల కేసులు 30 ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు.

సుప్రీం కోర్టు కు 34 మంది జడ్జీలే ఉన్నారనీ, 64 మంది ఉంటే తప్పేంటని ప్రశ్నించారు.

మాజీ సీఎస్ సోమేశ్‌కు త్వరలోనే నోటీసులు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో సంచలనం రేపుతూ వెలుగు చూసిన మరో స్కాం కమర్షియల్ ట్యాక్స్‌లో రూ.1400 కోట్లకు పైగా సబ్సిడీ కేసులో రాష్ట్ర మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్‌కు నోటీసులు ఇవ్వటానికి సీఐడీ అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. కమర్షియల్ ట్యాక్స్‌లో అక్రమంగా కోట్లాది రూపాయల సబ్సిడీ చెల్లించారంటూ అందులోని అధికారుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు మొదట నేరపరిశోధన శాఖలో కేసు నమోదైన విషయం తెలిసిందే. ఇందులో కేసు నమోదు చేసిన అనంతరం దర్యాప్తు బాధ్యతలను తర్వాత సీఐడీకి ప్రభుత్వం అప్పగించింది.

VIDYA JYOTHI INSTITUTE OF TECHNOLOGY
AN AUTONOMOUS INSTITUTION
(Accredited by NAAC A+ & NBA, Approved by AICTE, New Delhi, Permanently Affiliated to JNTUH)
Aziznagar Gate, CB Post Chilkur Road, Hyd-75, Ph: 08413-235300 www.vjit.ac.in

ADMISSION NOTIFICATION FOR "B" CATEGORY SEATS
Applications are invited for B-Category seats as per intake approved by AICTE for the academic year 2024-25

B.Tech	CSE	IT	CSE (DS)	CSE (AI&ML)	ECE	CIVIL	EEE	MEC
	144	54	36	54	72	9	18	9

The students can take application form from the college website / college office and submit with all supporting documents on or before 14-08-2024. Application fee Rs. 2000/- and Tuition fee is Rs. 1,15,000/-. The admissions will be made as per the orders of the Govt. of Telangana and guidelines given by the competent authority. Sd/- Principal

E n g i n e e r i n g E n g i n e e r s

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

రీజినల్ స్ట్రెస్డ్ అస్సెట్ రికవరీ బ్రాంచ్ (ఆర్ఓఎస్ఏఆర్‌బి)
మొదటి అంతస్తు, నెం.10, సిపి రామస్వామి రోడ్డు, అల్వార్‌పేట్, చెన్నై-600 018.
Phone : 044 2345 4221/97899 74307

స్థిరాస్తుల అమ్మకం యొక్క విక్రయ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6(2) & 8(6) ప్రకారం ఇ-వేలం ద్వారా స్థిరాస్తుల అమ్మకం యొక్క విక్రయ ప్రకటన

రుణగ్రహీత(లు)/హామీదారుడు(లు) యొక్క పేరు మరియు చిరునామా: 1) మెసర్స్ కెవిన్ ఫౌండేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ... 2) మెసర్స్ కెవిన్ ఫౌండేషన్ లిమిటెడ్, చంద్రలోక్ కాంప్లెక్స్, ఎ-12, రోడ్ ... 3) శ్రీ గంపల మల్లికార్జున్, ఇంటి నెం.8-4-369/ఓఎస్/బి17 ... మరో చిరునామా: నెం.6-1/520/ఎ/16-1, మారుతీ నగర్, ఖైరతాబాద్ ... డోర్ నెం.10-5-572, తుకారం గేట్ వార్డ్, లాలాగూడ, సికింద్రాబాద్-500017 ... 5-1-380/2& 3, రెండో అంతస్తు, ఓల్డ్ ఘాస్‌మండి, రాణిగంజ్, సికింద్రాబాద్, తెలంగాణ ... శివశంకర్ పడుకునే, ఇంటి నెం.5-1-380/2& 3, రెండో అంతస్తు, ఓల్డ్ ఘాస్‌మండి ...

బకాయి ఉన్న మొత్తం: తేది 05-08-2024 నాటికి రూ.5,07,67,441.73 మరియు 06-08-2024 తేదీ నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఛార్జీలను కలుపుకొని చెల్లించాలి. | లాంఛనప్రాయంగా స్వాధీనం

స్థిరాస్తి యొక్క వివరణ: ... నివాసం నెం.5-1-374 నుంచి 378/380/2& 3, ఓల్డ్ ఘాస్‌మండి, సికింద్రాబాద్ ... (మరియు రెండో అంతస్తులు) స్థలం యొక్క విస్తీర్ణం 103.44చ.గ. లేదా 86.48చ.మీ. ... సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి నివాసం, దక్షిణం: రోడ్డు, తూర్పు: ముల్గీ, పడమర: పొరుగువారి ...

రిజర్వ్ ధర: రూ.1,34,32,000/- | ధరావత్తు: రూ.13,43,200/- | వేలం పెంపు మొత్తం: రూ.50,000/-

ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం: 02-09-2024 మధ్యాహ్నం.2-00 నుండి సా.5-00 వరకు | ఇ-వేలం తేదీ మరియు సమయం: 06-09-2024, మ.గం.2-00 నుండి సా.గం.6-00 వరకు

విక్రయానికి సంబంధించిన షరతులు మరియు నిబంధనల కోసం దయచేసి వెబ్‌సైట్ https://www.bankofbaroda.in/e-auction.htm మరియు https://ibapi.in వద్ద ఉన్న లింక్‌ను రిఫర్ చేయాలి.వివరణాత్మక వివరణ కోసం అధీకృత అధికారి- శ్రీ ప్రేమ్‌కుమార్ జి గారిని మొబైల్ నెంబర్: 97899 74307 లో సంప్రదించాలి.

తేది:06-08-2024 ప్రదేశం: చెన్నై — అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

SHRIRAM Finance — **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం.క్యూ2, అరుం క్యూ పార్క్, జెన్ 4/1. టిటిసి, థాణె బేలాపూర్ రోడ్, ఘన్సోలి, నవి ముంబయి-400710.

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ఏదైతే, క్రింది సంతకందారు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"గా పేరుగలది, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనమై తరువాత, ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ తేది.13.11.2022 ఆధారంగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) యొక్క అధీకృత అధికారిగా, ఇండియన్ కంపెనీస్ చట్టం, 1956 క్రింద కంపెనీగా ఇన్‌కార్పొరేట్ అయిన & కార్పొరేట్ బాడీ రిజిస్టరై మరియు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌గా చేయుటకు రిజిస్టరైనది దీని రిజిస్టర్డు ఆఫీసుశ్రీటవర్స్,ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు చిరునామా: 6వ అంతస్తు, (లెవెల్2), భవనం నెం.క్యూ2, అరంక్యూ పార్క్, జనరల్ 4/1,టిటిసి, థానెబేలాపూర్ రోడ్డు, ఘన్సోలి, నవీ ముంబయి-400 710 వద్దకలిగిన ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002(సదరు రూల్స్)లోని రూల్ 3తో చదువబడే సదరుచట్టంలోని సెక్షన్13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ వివరాలు ఏవైతే దిగువ పట్టికలో పేర్కొన్న మొత్తాలను తిరిగిచెల్లించవలసిందిగా కోరుతూ రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేసి, సదరు డిమాండ్ నోటీసుల్లో పేర్కొన్న మొత్తాలను తిరిగిచెల్లించవలసిందిగా కోరబడినది. రుణగ్రహీతలు మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందినందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ వివరించిన ఆస్తిని 05.08.2024 తేదీన లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు.

డిమాండ్ నోటీసు మొత్తం: రూ. 35,01,977/-

SHADNTF2211160013

ప్రదేశం: ఆల్వాల్ తేది: 06-08-2024 — సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance — **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

రూ.35,28,930/-

డివిఎస్ఎఎన్ఎస్‌టిఎస్2210040006

తేది:07-08-2024 ప్రదేశం: శంకర్‌పల్లి — సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SOUTH INDIAN Bank
బ్రాంచ్ చిరునామా:
ది సౌత్ ఇండియన్ బ్యాంక్, మేడిపల్లి బ్రాంచ్,
ప్లాట్ నెం.8, అవిఘ్న ఎన్‌క్లేవ్, పి& టి కాలనీ, మేడిపల్లి-500098
బ్రాంచ్ మెయిల్ ఐడి: br0743@sib.co.in

బ్రాంచ్‌లో తనఖాపెట్టిన బంగారం వేలం

ఏదైతే, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, రుణగ్రహీత అతను పొందిన బంగారు రుణానికి సంబంధించి బకాయిలను క్లియర్‌చేయుటకు కోరుతూ అమ్మకపు నోటీసు(లు) జారీచేశారు. బకాయి మొత్తాలను తిరిగిచెల్లించడంలో రుణగ్రహీత విఫలం చెందినారు, ఇందుమూలముగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమేమనగా క్రింది సంతకందారులు "ఎక్కడ ఎలా ఉన్నది" & "అక్కడ అలాగే" & "రికోర్స్ లేకుండా ప్రాతిపదికన" కచ్చితంగా బంగారు ఆభరణాల ఆన్‌లైన్ వేలంను నిర్వహిస్తారు. రుణగ్రహీత, ఎం వర్షిత, బంగారు రుణ ఖాతా నెంబరు: 0743653000044095 కొరకు 13-08-2024న మ.12.00గం.ల నుండి మ.02.00గం.ల వరకు https://egold.auctiontiger.net ద్వారా ఆన్‌లైన్‌లో వేలం నిర్వహించబడును.
మరింత సమాచారం కోసం దయచేసి ఆక్షన్ టైగర్ వారిని 6352632523 పై సంప్రదించండి.

సం/- మేనేజర్, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

A.P. JANATA CO-OPERATIVE URBAN BANK LTD.
T.A.No. 1472/1999, # 43-44, Basement, Minerva Complex, S.D. Road, Secunderabad - 500003. Ph: 040-27892866 & 27892377, www.apjanatabank.com

NOTICE OF THE 25th ANNUAL GENERAL BODY MEETING

The 25th Annual General Body Meeting of **A.P. Janata Co-operative Urban Bank Ltd.** (TA No.1472/1999) will be held at **7.00 PM on Saturday the 24th August, 2024 at TAJ MAHAL HOTEL,** 2nd Floor, # 3-1-254 to 260, Sarojini Devi Road, Secunderabad - 500 003 to transact the following Business.

AGENDA

1. Confirmation of the minutes of the last General Meeting held on 22-03-2024.
2. To consider and adopt the 25th Annual Report for the Year 2023-24 together with the Chairman's Report.
3. To consider and adopt the Audit Certificate dated 20-06-2024 and the report of audited accounts by Statutory Auditors for the financial year 2023 - 24.
4. To note and ratify the Expenditure incurred for the financial year ending 31st March, 2024.
5. To appropriate Net Profit and Declare Dividend for the year 2023 - 24.
6. To approve the Revised Annual Budget for the Year 2024 - 25.
7. To note and ratify the admission of new members, allotment of shares, allotment of Additional Shares, Share transfers and withdrawal / refund of Share Capital from 01-03-2024 to 31-07-2024.
8. To note and ratify all the Investments and Withdrawals / Redemptions made during the period from 01-03-2024 to 31-07-2024.
9. To note and ratify the Loans and Advances sanctioned including Cheques / Dds / BCs discounted / purchased during the period from 01-03-2024 to 31-07-2024.
10. Any other matter with the permission of the Chair.

(BY ORDER OF THE BOARD OF DIRECTORS)

Place : Secunderabad
Date : 07-08-2024

Sd/- (G.Haridhar)
Chief Executive Officer

వీఎస్‌టి ఇండస్ట్రీస్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీస్: అజామాబాద్, హైదరాబాద్-500020, తెలంగాణ
ఫోన్: 91-40-27688000, ఫ్యాక్స్: 91-40-27615336
Email: investors@vstind.com, website: www.vsthyd.com
CIN:L29150TG1930PLC000576

ప్రకటన

... www.vsthyd.com ... www.bseindia.com ... www.nseindia.com ... evoting@kfintech.com ... e-inward.ris@kfintech.com ... www.kfintech.com ... raghu.veedha@kfintech.com ...

ప్రదేశం: హైదరాబాద్ తేది : 7 ఆగస్టు, 2024 — బోర్డు ఉత్తర్వుల మేరకు, ఫర్ వి.ఎస్.టి ఇండస్ట్రీస్ లిమిటెడ్

SOUTH INDIAN Bank
బ్రాంచ్ చిరునామా:
ది సౌత్ ఇండియన్ బ్యాంక్, మేడిపల్లి బ్రాంచ్,
ప్లాట్ నెం.8, అవిఘ్న ఎన్‌క్లేవ్, పి& టి కాలనీ, మేడిపల్లి-500098
బ్రాంచ్ మెయిల్ ఐడి: br0743@sib.co.in

బ్రాంచ్‌లో తనఖాపెట్టిన బంగారం వేలం

ఏదైతే, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, రుణగ్రహీత అతను పొందిన బంగారు రుణానికి సంబంధించి బకాయిలను క్లియర్‌చేయుటకు కోరుతూ అమ్మకపు నోటీసు(లు) జారీచేశారు. బకాయి మొత్తాలను తిరిగిచెల్లించడంలో రుణగ్రహీత విఫలం చెందినారు, ఇందుమూలముగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమేమనగా క్రింది సంతకందారులు "ఎక్కడ ఎలా ఉన్నది" & "అక్కడ అలాగే" & "రికోర్స్ లేకుండా ప్రాతిపదికన" కచ్చితంగా బంగారు ఆభరణాల ఆన్‌లైన్ వేలంను నిర్వహిస్తారు. రుణగ్రహీత, ఎం లలిత, బంగారు రుణ ఖాతా నెంబరు: 0743653000044904 కొరకు 13-08-2024న మ.12.00గం.ల నుండి మ.02.00గం.ల వరకు https://egold. auctiontiger.net ద్వారా ఆన్‌లైన్‌లో వేలం నిర్వహించబడును.
మరింత సమాచారం కోసం దయచేసి ఆక్షన్ టైగర్ వారిని 6352632523 పై సంప్రదించండి.

సం/- మేనేజర్, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

ENGINEERING STAFF COLLEGE OF INDIA
Autonomous Organ of the Institution of Engineers (India)
ESCI Old Bombay Road, GachiBowli, Hyderabad - 500 032 IEI

ESCI invites on-line Applications for the Following Positions:
- Senior Faculty for Quality & Productivity Division - 1
- Senior Faculty for Management & Technology Division - 1
- Senior Faculty for Water Resources Development Division - 1
- Clerical Staff - 3
- Driver (HV) - 1
- Civil Engineers - 2
- Office Executive - 1

For detailed eligibility Criteria, Age & Job descriptions please visit: www.escihyd.org
Eligible applicants strictly possessing competency ONLY may forward their CV in the specified format within 15 days to: admn@escihyd.org

COUNTRY CONDO'S LIMITED
CIN: L63040TG1987PLC007811
Regd. Office : # 7-1-19/3, 1st Floor, I. S. R. Complex, Kundanbagh, Begumpet, Hyderabad – 500 016, Telangana, India
Ph: 91-40-40266333; Email: info@countrycondos.co.in
Website: www.countrycondos.co.in

37వ వార్షిక సర్వసభ్య సమావేశం, రిమోట్ ఇ-ఓటింగ్ సమాచారం మరియు పుస్తక ముగింపు ప్రకటన

1. ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా కంపెనీ యొక్క ముప్పైఏడవ వార్షిక సర్వసభ్య సమావేశం ("37వ ఏజీఎం") వీడియో కాన్ఫరెన్సింగ్ (వీసీ)/ ఇతర ఆడియో విజువల్ మీన్స్ (ఓఏవిఎం) ద్వారా శుక్రవారం, 30 ఆగస్టు, 2024న మ.02.00గం.లకు నిర్వహించబడును.
2. 37వ ఏజీఎం నోటీసు మరియు ఆర్థిక సంవత్సరం 2023-24 కొరకు కంపెనీ యొక్క వార్షిక రిపోర్టు యొక్క ఎలక్ట్రానిక్ కాపీలు కంపెనీ/ డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో నమోదు చేసుకున్న ఇమెయిల్ ఐడీలు గల సభ్యులందరికీ పంపడమైనది. 37వ ఏజీఎం యొక్క నోటీసు మరియు ఆర్థిక సంవత్సరం 2023-24 కొరకు వార్షిక రిపోర్టు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.countrycondos.co.in పై కూడా అందుబాటులో ఉంటుంది.
3. ...
4. ...
(సి) గురువారం, 29 ఆగస్టు, 2024న సా.5.00గం.లకు (భా.కా.ప్ర) ఎలక్ట్రానిక్ విధానం ద్వారా ఓటింగ్ ముగియును.
(డి) 29 ఆగస్టు, 2024న సా.5.00 గం.ల తరువాత ఎలక్ట్రానిక్ విధానం ద్వారా ఓటింగ్‌కు అనుమతించబడదు.
(ఇ) 37వ ఏజీఎం యొక్క నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.countrycondos.co.in & సిడిఎస్ఎల్ వెబ్‌సైట్ www.evotingindia.com పై అందుబాటులో ఉండును మరియు,
(ఎఫ్) కటాఫ్ తేది నాటికి డిపాజిటరీచే నిర్వహించబడిన సభ్యుల రిజిస్టర్ లేదా బెనిఫిషియల్ రిజిస్టర్‌లో పేరు రికార్డు కాబడిన వ్యక్తి మాత్రమే ఏజీఎం కొరకు ఇ-ఓటింగ్ వసతిని పొందుటకు అధికారం ఉంటుంది.
(జి) ఇ-ఓటింగ్‌కు సంబంధించిన ఏదేని ప్రశ్నల లేదా సమస్యల విషయంలో, మీరు తరచుగా అడిగిన ప్రశ్నలు (ఎఫ్ఏక్యూలు) మరియు హెల్ప్ సెక్షన్ క్రింద www.evotingindia.com వద్ద లభించు ఇ-ఓటింగ్ మ్యానువల్ లేదా helpdesk.evoting@cdslindia.comకు ఇమెయిల్ చేయండి లేదా ఎలక్ట్రానిక్ ఓటింగ్‌కు సంబంధించిన ఏదేని సాధకబాధకల విషయంలో, దయచేసి సంప్రదించండి: శ్రీ. రాకేష్ దల్వీ, మేనేజర్, ఏ-వింగ్, 25వ అంతస్తు, మారథాన్ ఫ్యూచరెక్స్, మఫత్‌లాల్ మిల్ కాంపౌండ్, ఎన్ ఎం జోషి మార్గ్, లోయర్ ప్యారెల్ (ఈ), ముంబయి-400013 లేదా 18002005 533 పై కాల్ చేయండి.
5. వర్తించు సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్) రెగ్యులేషన్స్, 2015 మరియు కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 91 మరియు అందులోని వర్తించు నియమాలను అనుసరించి కంపెనీ యొక్క ఈక్విటీ వాటాల కొరకు సభ్యుల రిజిస్టర్ మరియు వాటా బదిలీ పుస్తకాలు 24 ఆగస్టు, 2024 నుండి 30 ఆగస్టు, 2024 వరకు (రెండు రోజులతోసహా) మూసియుండును.

For M/s. COUNTRY CONDO'S LIMITED
Sd/-
D. KRISHNA KUMAR RAJU
VICE-CHAIRMAN & CEO
DIN: 00115553

Place : Hyderabad
Date : 07th August, 2024

इंडियन बैंक Indian Bank — इलाहाबाद ALLAHABAD
స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ లార్జ్ బ్రాంచ్
5-1-679, సురభి ఆర్కేడ్, బ్యాంక్ స్ట్రీట్, కోఠి, హైదరాబాద్-500001. ఫోన్ : 040-24651169

అమ్మకానికి ఉద్దేశించిన ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్) 2002 యొక్క రూల్ 6(2) & 8(6) క్రింద అమ్మకపు ప్రకటన.

రుణగ్రహీత పేరు : 1. ఎం/ఎస్. వీఆర్‌సి మెరైన్ ఫుడ్స్ ఎల్ఎల్‌పి (రుణగ్రహీత), ఫ్లాట్ నెం. 402, ఇ.నెం. 8-3-991, కమలా రెసిడెన్సీ, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్, తెలంగాణ-500073. 2. ఎం/ఎస్. వీఆర్‌సి మెరైన్ ఫుడ్స్ ఎల్ఎల్‌పి (రుణగ్రహీత), 8-2-268/1/ఎ/8, అరోరా కాలనీ, వెంచర్ 2, ఆర్‌డి నెం. 3, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034. 3. శ్రీ.కన్నెగంటి చరణ్ తేజ్, తండ్రి : కె.రామకృష్ణ (పార్ట్‌నర్/హామీదారు), నివాసం:- ఫ్లాట్ నెం. 306, మౌంట్ మేరు అపార్ట్‌మెంట్స్, రోడ్ నెం-5, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034. 4. శ్రీమతి కన్నెగంటి విమలాదేవి, భర్త : కె.రామకృష్ణ (పార్ట్‌నర్/హామీదారు), నివాసం:- ఫ్లాట్ నెం. 306, మౌంట్ మేరు అపార్ట్‌మెంట్స్, రోడ్ నెం-5, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034. 5. శ్రీమతి నీలం సాహు, భర్త : కే.కే. కన్హయ్యలాల్ సాహు (పార్ట్‌నర్/హామీదారు & తనఖాదారు), 9-1-44/2/1, లంగర్‌హౌస్, మెయిన్‌రోడ్, ఐఓసి పెట్రోల్‌బంక్ వెనకాల, లంగర్‌హౌస్, హైదరాబాద్-500008. 6. ...

రిజర్వ్ ధర : రూ.9,23,00,000/- | ఇఎండి : రూ.92,30,000/-

తేది : 03.08.2024, ప్రదేశం : హైదరాబాద్. — అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్.

వినేశ్‌పై అనర్హత వెనుక కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

పార్టీలకు చెందిన ఎంపీలంతా పార్లమెంట్ మకర ద్వారం వద్ద ఆందోళన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా, వినేశ్ ఫోగట్‌కు మద్దతుగా నినాదాల హెూరెత్తించారు.

లోక్‌సభ ప్రారంభం కాగానే వినేశ్‌ఫోగట్‌పై అనర్హత వేటు అంశాన్ని ప్రతిపక్ష ఎంపీలు లేవనెత్తారు. ఈ అంశంపై చర్చించాలంటూ పట్టుబట్టారు. అయితే వినేశ్ అంశంపై మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర క్రీడా మంత్రి ప్రకటన చేస్తారని కేంద్ర మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ తెలిపారు. అందులో భాగంగానే కేంద్ర క్రీడల మంత్రి మన్‌సుఖ్ మాండవీయ లోక్‌సభలో ప్రకటన చేశారు. 100 గ్రాముల అదనపు బరువు కారణంగా వినేశ్ అనర్హతకు గురైనట్టు తెలిపారు. ఈ వ్యవహారంపై యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ వద్ద భారత ఒలింపిక్ సంఘం తీవ్ర నిరసన వ్యక్తం చేసినట్టు వెల్లడించారు. 'ఈ రోజు వినేశ్‌ఫోగట్ బరువు 50 కిలోల 100గ్రాములు ఉన్నట్టు గుర్తించారు. దీంతో రెజ్లర్ అనర్హతకు గురయ్యారు. ఈ వ్యవహారంపై అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ వద్ద భారత ఒలింపిక్ సంఘం తీవ్ర నిరసన తెలిపింది. ఐఓఏ అధ్యక్షురాలు పి.టి.ఉష ప్రస్తుతం పారిస్‌లోనే ఉన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆమెతో మాట్లాడారు. ఈ అంశంపై అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రధాని సూచించారు. వినేశ్ ఫోగట్ కోసం కేంద్రం అన్ని రకాల సాయాన్ని అందించింది' అని వెల్లడించారు. ఒలింపిక్స్‌లో రెజ్లింగ్ ఫైనల్స్‌కు చేరిన తొలి భారతీయ మహిళ వినేశ్ ఫోగట్ అని, వ్యక్తిగత సిబ్బందితో సహా ఫోగట్‌కు అవసరమైన సహాయాన్ని ప్రభుత్వం అందించిందని తెలిపారు. అప్పీల్ దాఖలు చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేయాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అదే సమయంలో ఫైనల్స్‌కు చేరుకున్నప్పటికీ వినేష్ ఫోగట్‌ను అభినందించడానికి సిద్ధపడని ప్రధాని నరేంద్రమోడీ, ఫోగట్ విఫలమవడంతో ఈ పోస్ట్ పెట్టారు. వినేశ్‌ను ఛాంపియన్‌లలో ఛాంపియన్‌గా అభివర్ణించిన మోడీ, ఎదురుదెబ్బలు తనను తీవ్రంగా నిరాశపరిచాయని అన్నారు. బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్‌పై వినేశ్ నేతృత్వంలోని నిరసనను మోడీ అణిచివేశారు. ఈ అంశంపై ఇప్పటికీ మౌనంగా ఉన్నారు.

ప్రతి ఒక్క భారతీయుడికి ప్రేరణ : ప్రధాని మోడీ

"వినేశ్, నువ్వు ఛాంపియన్లకే ఛాంపియన్. భారత దేశానికి గర్వకారణమని, ప్రతీ భారతీయుడికి ప్రేరణగా నిలుస్తున్నావ్. నిజానికి వేటుపడడం బాధాకరం. చాలా నిరాశకు లోనయ్యా, ఆ విషయాన్ని మాటల్లో చెప్పలేం. నువ్వు మరింత పట్టుదలతో రాణిస్తావని ఆశిస్తున్నా. సవాళ్లను ఎదుర్కోవడం నీ నైజం. మరింత బలంతో పుంజుకోవాలని ఆశిస్తున్నా. నీకు మేం అందరం సపోర్టుగా ఉంటాం" అంటూ ప్రధాని మోడీ ఎక్స్ (ట్విట్టర్) అకౌంట్‌లో ట్విట్ చేశారు.

దర్యాప్తునకు అఖిలేశ్ డిమాండ్

పారిస్ ఒలింపిక్స్‌లో రెజ్లర్ వినేశ్ ఫోగట్‌పై అనర్హత వేటు వేసిన అంశంలో దర్యాప్తు చేపట్టాలని ఎస్పీ అధ్యక్షుడు అఖిలేష్‌యాదవ్ డిమాండ్ చేశారు. "వినేశ్ ఫోగట్‌పై వేటు వేసిన ఘటనలో సాంకేతిక కారణాలపై అన్వేషించాలి. దాని వెనుక ఉన్న అసలైన కారణం బయటకు రావాలి" అని తన ఎక్స్ (ట్విట్టర్) అకౌంట్‌లో అఖిలేష్ యాదవ్ ఈ విషయాన్ని పోస్టు చేశారు.

వాయనాడ్ ఘటనను

లోక్‌సభలో రాహుల్ గాంధీ

జాతీయ విపత్తుగా ప్రకటించాలి


నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



కేరళ వాయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటనను జాతీయ విపత్తుగా ప్రకటించాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లోక్‌సభలో డిమాండ్ చేశారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు కేటాయించిన పరిహారం పెంచాలని, సమగ్ర పునరావాస ప్యాకేజీని ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. వాయనాడ్ విపత్తు అంశాలపై బుధవారం లోక్‌సభలో జీరో అవర్‌లో రాహుల్‌గాంధీ ప్రస్తావించారు. వాయనాడ్ బాధితులను ఆదుకునేందుకు వివిధ వర్గాలు ముందుకు రావడం హర్షణీయమన్నారు. ఇటీవల తన సోదరి ప్రియాంకా గాంధీతో కలిసి వాయనాడ్‌లో పర్యటించినట్టు తెలిపారు. అక్కడ భయంకరమైన విధ్వంసాన్ని, జనాల బాధలను కళ్లారా చూశామన్నారు. కొండచరియలు విరిగిపడి రెండుకిలోమీటర్ల వరకు రాళ్లకుప్పలే దర్శనమిచ్చాయని తెలిపారు. విపత్తులో 300 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారని, పెద్దసంఖ్యలో జనం గల్లంతయ్యారని అన్నారు. సంఘటనా స్థలంలో సేవలందిస్తున్న రెస్క్యూ సిబ్బందిని అభినందించారు. తమిళనాడు, కర్నాటక, తెలంగాణ రాష్ట్రాలు అందిస్తున్న సహాయాన్ని సైతం ప్రశంసించారు. కొండచరియలు విరిగిపడడంతో ప్రధాన రహదారి తెగిపోయిందని, దాంతో ప్రభావిత ప్రాంతాలకు చేరుకోవడంలో రెస్క్యూ బృందాలు ఇబ్బందులు ఎదుర్కొన్నాయన్నారు. అయితే ఈ విపత్తులో చాలా సందర్భాలలో కుటుంబంలోని ఒక సభ్యుడు మాత్రమే ప్రాణాలతో బయటపడడం చాలా బాధాకరమన్నారు.

ఢిల్లీ కోచింగ్ సెంటర్ ఘటనపై

విచారణ చేపట్టిన సీబీఐ



న్యూఢిల్లీ : ఢిల్లీలోని ఓల్డ్ రాజేంద్ర నగర్ ప్రాంతంలోని కోచింగ్ సెంటర్ బేస్‌మెంట్‌లో ముగ్గురు సివిల్ సర్వీసెస్ అభ్యర్థులు మునిగి ప్రాణాలు కోల్పోయిన ఘటనపై సీబీఐ విచారణ చేపట్టింది. విశ్వసనీయ వర్గాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీ (ఎంసీడీ) అధికారులపై చర్య తీసుకోవటంలో విఫలమైనందుకు ఢిల్లీ హైకోర్టు అక్కడి పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేసిన తర్వాత సీబీఐ మంగళవారం ఆలస్యంగా ఈ విషయంలో కేసును తిరిగి నమోదు చేసింది. ఈ అంశంపై గతవారం సీబీఐ విచారణకు ఆదేశిస్తూ.. నగరంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో ఢిల్లీ ప్రభుత్వ అసమర్థతపై కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి మన్మోహన్, న్యాయమూర్తి తుషార్ రావు గెడెలతో కూడిన ధర్మాసనం సంఘటన స్వభావాన్ని బట్టి దర్యాప్తుపై ప్రజలకు అనుమానం రాకుండా చూసేందుకు విచారణను బదిలీ చేసింది. గతనెల 27న స్థానికంగా కురిసిన భారీ వర్షాల కారణంగా రౌస్ ఐఏఎస్ స్టడీ సర్కిల్ కోచింగ్ సెంటర్‌లోని బేస్‌మెంట్ లైబ్రరీ వరదల్లో మునిగిపోవడంతో తాన్యా సోని(21), శ్రేయా యాదవ్(25), నెవిన్ డెల్విన్(29) మునిగిపోయి ప్రాణాలు కోల్పోయిన ఘటన తీవ్ర కలకలం సృష్టించిన విషయం విదితమే. ఈ ఘటన కోచింగ్ సెంటర్ వెలుపల నిరసనలకు దారితీసింది. పోలీసులు భారతీయ న్యాయ సంహిత(బీఎన్ఎస్) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కోచింగ్ సెంటర్ సీఈవో, యజమాని అభిషేక్ గుప్తా (41), ఇన్‌స్టిట్యూట్ కోఆర్డినేటర్ డీపీ సింగ్ (60)లను అరెస్టు చేశారు. వరద ఘటనపై విచారణకు కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ఒక కమిటీని కూడా ఏర్పాటు చేసింది. ప్యానెల్ తన నివేదికను 30 రోజుల్లో సమర్పిస్తుందని మంత్రిత్వ శాఖ వివరించిన విషయం విదితమే.

ఆరోగ్య రంగానికి అనారోగ్యం

నిధుల కొరతతో కునారిల్లుతున్న రాష్ట్రాలు

- పులి మీద పుట్రలా జీఎస్టీ
- కేంద్రం దయాదాక్షిణ్యాల పైనే ఆధారం



న్యూఢిల్లీ : వైద్య సేవలు సామాన్యులకు అందుబాటులో లేకుండా పోతున్నాయి. ప్రాణాంతక వ్యాధి సోకిందంటే పేదలు, దిగువ మధ్య తరగతి ప్రజలు బతుకు మీద ఆశ వదులుకోవాల్సిందే. అప్పో సప్పో చేసి దవాఖానాకు పోయినా ప్రాణం నిలబడుతుందన్న ఆశ లేదు. అప్పు మాత్రం భూతంగా వెంటాడుతూనే ఉంటుంది. ఆరోగ్యం అనేది రాష్ట్రానికి సంబంధించిన అంశమని రాజ్యాంగం చెబుతోంది. కానీ ఆరోగ్యం, ఆరోగ్య రక్షణ బాధ్యతలను కేంద్రం, రాష్ట్రాలు, స్థానిక సంస్థలు చేపట్టాల్సి ఉంటుంది. ఈ విషయంలో గత కొన్ని సంవత్సరాలుగా రాజ్యాంగపరమైన సరిహద్దులు చెరిగిపోతున్నాయి. జాతీయ ఆరోగ్య మిషన్ వంటి కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల (సీఎస్ఎస్‌లు) ద్వారా ఆరోగ్య రక్షణలో కేంద్రం పాత్ర పెరుగుతోంది.

వస్తు సేవల పన్ను (జీఎస్టీ)ను ప్రవేశపెట్టడం, 14వ ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేయడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సంబంధాల్లో మార్పులు వచ్చాయి. పన్నుల పంపిణీలో కేంద్రం పాత్ర, ఆధిపత్యం క్రమేణా పెరుగుతుండటంతో రాష్ట్రాలు కేంద్రంపై ఎక్కువగా ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో రాష్ట్రాలు తమ ఆదాయంలో ఎక్కువ భాగాన్ని ఖర్చు చేసుకోగలిగేవి. కీలక రంగాలకు ప్రాధాన్యత ఇచ్చేవి. అయితే మార్పులు చేసిన తర్వాత కేంద్రం నుండి నిధుల బదిలీలపై ఆధారపడాల్సి వస్తోంది. ఫలితంగా ఆరోగ్య రక్షణ, విద్య వంటి కీలక రంగాలపై అధిక మొత్తాన్ని ఖర్చు చేయలేకపోతున్నాయి. ఆస్పత్రుల నిర్మాణానికి, పరికరాలు-మందుల కొనుగోలుకు, వైద్యులు-నర్సుల జీతాలకు ఎక్కువ నిధులు అవసరమవుతాయి. కానీ కావాల్సిన సొమ్ము మాత్రం రాష్ట్రాల వద్ద ఉండడం లేదు.

కేటాయింపులేవి?

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల పార్లమెంటుకు సమర్పించిన బడ్జెట్‌లో ఆరోగ్యంపై భారీ ప్రకటనలేవీ కన్పించలేదు. గత సంవత్సరంతో పోలిస్తే ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు కేవలం 0.3 శాతం మాత్రమే కేటాయింపులు చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలకు కేటాయింపులు 1.8 శాతం పెరిగాయి. అయితే స్థూల దేశీయోత్పత్తిలో మాత్రం కేటాయింపులు దాదాపు ఒకేలా ఉన్నాయి. గత సంవత్సరం జీడీపీలో 0.26 శాతం కేటాయిస్తే ఇప్పుడు 0.27 శాతం కేటాయించారు. పేద రాష్ట్రాల వద్ద ఆర్థిక వనరులు ఉండవు. కాబట్టి అవి కేంద్రం మద్దతు కోసం ఎదురు చూస్తుంటాయి. ఆరోగ్య రంగంపై చేస్తున్న వ్యయానికి సంబంధించి రాష్ట్రాల మధ్య అసమానతలు ఎక్కువగానే ఉన్నాయి. కేంద్రం అందిస్తున్న మద్దతు వీటిని పెద్దగా తగ్గించలేకపోతోంది.

జీఎస్టీతో కుదేలు

ఆరోగ్య రంగంపై వ్యయాన్ని 8 శాతానికి పెంచాలని సిఫార్సులు ఉన్నప్పటికీ అనేక రాష్ట్రాలు గత 30 సంవత్సరాల్లో తమ బడ్జెట్లలో కేవలం 3.5-5.5 శాతాన్ని మాత్రమే కేటాయించాయి. పేద రాష్ట్రాలతో పోలిస్తే ఆర్థికంగా బలంగా ఉన్న మహారాష్ట్ర, కర్నాటక సైతం ఆరోగ్యంపై తక్కువ ఖర్చు చేశాయి. జీఎస్టీని ప్రవేశపెట్టడంతో రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి కుడితిలో పడిన ఎలుక మాదిరిగా తయారైంది. కీలక రంగాలకు కేటాయింపులు పెంచుదామని అనుకున్నా సాధ్యం కాని పరిస్థితి ఏర్పడింది. కేంద్రం దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన దుస్థితి నెలకొంది. 2014-15, 2020-21 మధ్యకాలంలో ఆరోగ్య రంగంపై కేంద్రం రాష్ట్రాలకు బదిలీ చేసిన వాటా 62.7 శాతం (2014-15) నుంచి 48.7 శాతానికి (2022-23) పడిపోయింది.

కేంద్రం పైనే ఆధారం

రాష్ట్రాల సొంత వనరులు, కేంద్రం నుంచి జరుగుతున్న నిధుల బదిలీలు...ఈ రెండూ ఆరోగ్య వ్యయంపై ప్రభావం చూపుతున్నాయని న్యూఢిల్లీకి చెందిన సామాజిక, ఆర్థిక పురోగతి కేంద్రం (సీఎస్ఈపీ) తాజా అధ్యయనం తెలిపింది. ఆర్థికంగా పటిష్టంగా ఉన్న రాష్ట్రాల సొంత ఆదాయం ఒక శాతం పెరిగితే ఆరోగ్య రంగంపై చేసే ఖర్చు 0.20 శాతం పెరుగుతుందని ఆ అధ్యయనం వివరించింది. ఆర్థికంగా బలహీనంగా ఉన్న రాష్ట్రాలకు కేంద్రం బేషరతుగా బదిలీ చేసే నిధులను ఒక శాతం పెంచితే అవి తమ తలసరి ఆరోగ్య వ్యయాన్ని 0.28 శాతం పెంచుతాయి. ఆర్థికంగా బలహీనంగా ఉన్న మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలు కేంద్రం సాయం కోసం ఎదురు చూడాల్సి వస్తోంది. నిధుల రాబడిలో ఎదురయ్యే ఇబ్బందులు, అనిశ్చిత పరిస్థితులను అవి తట్టుకోలేవు. ఇందుకు భిన్నంగా ఆర్థికంగా బలంగా ఉన్న హర్యానా, తమిళనాడు వంటి రాష్ట్రాలు అధిక ఆదాయాన్ని పొందుతున్నాయి. వ్యయానికి సంబంధించిన నిర్ణయాలలో వాటికి స్వతంత్రత, స్థిరత్వం ఉంటుంది.

ఆర్థిక వనరుల కొరత

ఆర్థిక వనరుల కొరత కారణంగా రాష్ట్ర ప్రభుత్వాలు తగినంత మంది వైద్య సిబ్బందిని కూడా నియమించలేకపోతున్నాయి. వైద్య నిపుణులు అందుబాటులో ఉన్నప్పటికీ వారిలో చాలా మంది అధిక జీతాల కోసం ప్రయివేటు రంగం వైపు చూస్తున్నారు. వైద్యులు మాత్రమే కాదు...నర్సులు, ఫార్మసిస్టుల వంటి ఇతర ఉద్యోగుల కొరత కూడా రాష్ట్రాలను వేధిస్తోంది.

ఎఫ్ఐఆర్ లేదు.. విచారణా లేదు

- పది రూపాయల స్టాంప్ పేపర్‌తో సరి
- శివభక్తుల దాడి కేసు మాఫీకి పోలీసుల యత్నం



లక్నో : ఉత్తరప్రదేశ్‌లో శివభక్తుల దాడిలో గాయపడి గత నెల 28న చనిపోయిన ఈ-రిక్షా డ్రైవర్ మోహిత్ కుమార్ గుర్తున్నాడా? అయితే ఇప్పటి వరకూ ఆ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు. ఛాతి నొప్పి కారణంగా మోహిత్ చనిపోయాడని పోలీసులు కట్టు కథలు చెబుతున్నారు. కుటుంబం ఫిర్యాదు చేయలేదని, పోస్ట్‌మార్టం జరపాలని కోరలేదని అంటున్నారు. కుమార్ మరణానికి కారణమేమిటన్నది స్పష్టంగా తెలియడం లేదు. కానీ దాడి జరిగిన రోజున కానీ, చనిపోయిన రోజున కానీ కారణాన్ని గుర్తించడంలో పోలీసులు విఫలమయ్యారు. దాడి జరిగిన రోజు మోహిత్‌ను ముందుగా కమ్యూనిటీ ఆస్పత్రికి, ఆ తర్వాత జిల్లా ఆస్పత్రికి పంపారు. అక్కడ ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అయితే కుటుంబ సభ్యులు ఆస్పత్రికి రావడం కానీ, ఆయనను ఇంటికి తీసికెళ్లడం కానీ జరగలేదు.

పోలీసులు తమ పేదరికాన్ని, నిరక్షరాస్యతను అవకాశంగా తీసుకున్నారని, అనారోగ్యం కారణంగానే మోహిత్ చనిపోయాడని, పోస్ట్‌మార్టం అవసరం లేదని పది రూపాయల స్టాంప్ పేపర్‌పై రాసి తమ సంతకాలు తీసుకున్నారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. దాడి జరిగినప్పుడు, మోహిత్ చనిపోయినప్పుడు సరిగా విచారణ జరపని పోలీసులు... కుటుంబ సభ్యులతో స్టాంప్ పేపర్‌పై సంతకం తీసుకొని తప్పును వారి పైకి నెట్టే ప్రయత్నం చేశారు. స్టాంప్ పేపరుపై మూడు పేర్లు రాశారని, కానీ మోహిత్ సోదరుడైన అర్జున్ మాత్రమే దానిపై సంతకం చేశాడని కుటుంబ సభ్యులు తెలిపారు. 'స్టాంప్ పేపర్ తీసుకొచ్చేందుకు ఓ కానిస్టేబుల్ నన్ను మోటారు సైకిల్‌పై తీసికెళ్లాడు. అక్కడ దానిపై టైపు చేయించాడు. మా వివరాలన్నీ రాయించాడు. స్టాంపు కొనుగోలు కోసం పాతిక రూపాయలు నేనే ఇచ్చాను' అని అర్జున్ చెప్పారు.

గతంలో మోహిత్‌కు ఎలాంటి అనారోగ్యం లేదని, కానీ పోలీసులు చెప్పినట్లే రాశామని కుటుంబ సభ్యులు తెలిపారు. ఇబ్బందులు వస్తాయనే ఉద్దేశంతోనే పోలీసులకు ఫిర్యాదు చేయలేదని చెప్పారు. గతంలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో తమ బంధువులు చనిపోయారని, పోలీసులకు ఫిర్యాదు చేసినా ఒరిగిందేమీ లేదని గుర్తు చేశారు. అప్పుడు నష్టపరిహారం కూడా అందలేదని, అందుకే ఇప్పుడు ఫిర్యాదు చేయలేదని అన్నారు. 'మోహిత్ ఈ-రిక్షా నడుపుతాడు. అలాంటి వ్యక్తికి అనారోగ్యం ఉన్నదని ఎలా చెబుతారు? మాకు చదువు రాదు. పోలీసులు చెప్పిందే రాశాము. ఇలా చేయడం ద్వారా పోలీసులు రక్షణ పొందుతారన్న విషయం మాకు తెలియదు' అని మోహిత్ సోదరి నీలం చెప్పారు.

'ఈ కేసులో స్టాంప్ పేపర్ అవసరమే లేదు. వారు ఏదైనా రాయాలని అనుకుంటే తెల్ల కాగితంపై కూడా రాయవచ్చు. ఇలాంటి కేసుల్లో పోలీసులు విధిగా పోస్ట్‌మార్టం చేయించాలి. అందుకు కుటుంబ సభ్యుల అనుమతి అవసరం లేదు' అని సుప్రీంకోర్టు న్యాయవాది అష్ఫర్ ఖాన్ తెలిపారు.

బ్యాక్‌లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి

- ఎస్సీ జనాభాకు అనుగుణంగా బడ్జెట్ కేటాయించాలి
- ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలి
- కేంద్ర మంత్రికి ఏఐఏడబ్ల్యూయూ బృందం వినతి



నవతెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో

బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏడబ్ల్యూయూ) డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం కేంద్ర సామాజిక న్యాయం, సాధికారిత శాఖ మంత్రి వీరేంద్ర కుమార్‌ను ఏఐఏడబ్ల్యూయూ నేతలు బి.వెంకట్, వి.శివదాసన్ (రాజ్యసభ ఎంపీ), విక్రమ్ సింగ్‌లు వినతి పత్రం అందజేశారు. ప్రయివేట్ రంగాల్లో రిజర్వేషన్‌లను ప్రవేశపెట్టాని డిమాండ్ చేశారు. దేశంలోని షెడ్యూల్డ్ కులాలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరారు. షెడ్యూల్డ్ కులాల జనాభా శాతానికి తగినట్టు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి సరైన కేటాయింపులు, నిధుల వినియోగం ఉండేలా సబ్‌ప్లాన్ చట్టాన్ని రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ వర్గాల భాగస్వామ్యం, సాధికారతను మెరుగు పరచడానికి విద్యా, ఉపాధి, పారిశ్రామిక రంగాల్లో షెడ్యూల్డ్ కులాలకు తగిన వనరులు ఉండేలా చూసుకోలని కోరారు. ప్రమోషన్లలో రిజర్వేషన్ల రాజ్యాంగ రక్షణను అనుసరించాలని డిమాండ్ చేశారు. దళితులపై అఘాయిత్యాలను నిరోధించడానికి ఎస్సీ, ఎస్టీ లైంగికదాడి నిరోధక చట్టాన్ని స్ఫూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. భూమిలేని వారికి భూమిని పంపిణీ చేయాలని, అందరికీ ఇండ్లు ఉండేలా చూడాలన్నారు. ఈ డిమాండ్లపై చర్యలు వేగవంతం చేయాలని కోరారు. మంత్రితో చర్చ ఫలవంతమైయ్యాయని, తక్షణ సమస్యలను పరిష్కరిస్తానని, సంబంధిత విధానపరమైన విషయాలపై కృషి చేస్తానని కేంద్ర మంత్రి ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారని ఏఐఏడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ తెలిపారు.

పోలీసుల నిర్బంధం మధ్య ఈపీఎఫ్ పెన్షనర్ల ధర్నా

- జోరువానలోనూ కొనసాగింపు
- పోలీసుల తీరుకు జాతీయ నాయకుల ఖండన



నవతెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో

కనీస పెన్షన్ రూ.9 వేలతో పాటు డీఏ ఇవ్వాలని, వైద్య సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ జంతర్ మంతర్ వద్ద అఖిల భారత ఈపీఎఫ్ 95 పెన్షనర్ల ఆందోళన బుధవారం రెండో రోజుకు చేరింది. ఈ ధర్నా జోరు వానలో పోలీసుల నిర్బంధం మధ్య కొనసాగింది. ఈ సందర్భంగా ఆల్ ఇండియా కోఆర్డినేషన్ కమిటీ జాతీయ అధ్యక్షులు మోహనన్ మాట్లాడుతూ జాతీయ పోలీస్ అధికారులకు ముందుగా అనుమతి కోసం దరఖాస్తు చేశామని, కానీ వారు సుప్రీంకోర్టు ఆదేశాల పేరుతో కుదరదని నిర్బంధం విధించడం సరైన విధానం కాదన్నారు. తమ సమస్యల పరిష్కారానికి శాంతియుతంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టామన్నారు.

జాతీయ కార్యదర్శి అతుల్ దిగే మాట్లాడుతూ కేంద్ర కార్మిక శాఖ మంత్రికి ఈపీఎస్ పెన్షనర్ల సమస్యలపై వినతిపత్రం అందజేసి చర్చించామన్నారు. కార్మిక మంత్రి మరో మూడు నెలలు సమయం కావాలని, త్వరలో దీనిపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చర్చించి నిర్ణయం ప్రకటిస్తామని తెలిపారన్నారు. పదేండ్లుగా మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఈపీఎఫ్ 95 పెన్షనర్ల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తోందని విమర్శించారు. పార్లమెంట్‌లో సీపీఐ(ఎం) తదితర పార్టీల ఎంపీలు ప్రత్యేక ప్రస్తావన తెచ్చినా, మోడీ సర్కార్ కనీస పెన్షన్ మంజూరను తిరస్కరించిందని, దీన్ని ఖండిస్తున్నామన్నారు. 2023 ఆర్థిక సంవత్సరంలో ఈపీఎఫ్ 95 పెన్షనర్లు తాలూకు కార్పస్ ఫండ్ 7.80 లక్షల కోట్లు, దానిపై రూ.15 వేల కోట్లు వడ్డీ రూపంలో జమ అవుతోందన్నారు. దాని నుంచి కేవలం రూ.4 వేల కోట్లు మాత్రమే పెన్షన్ల రూపంలో చెల్లిస్తున్నారని, మిగిలిన మొత్తం తిరిగి ఈపీఎఫ్ఓ నిధులకు జమ చేస్తున్నారని విమర్శించారు. ఈ సొమ్మును పెన్షనర్ల సంక్షేమానికి ఖర్చు చేయాలని, వేరే ఖర్చులకు మళ్లించకూడదని డిమాండ్ చేశారు. కనీసం రూ.5 వేలైనా వడ్డీ నిధుల నుంచి చెల్లించవచ్చన్నారు.

ఏఐసీసీ జాతీయ సహాయ కార్యదర్శి కె. సత్తిరాజు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 35 లక్షల మంది పెన్షనర్లు రూ.500 పెన్షన్ కూడా పొందలేని పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇప్పటికే కేరళ, హర్యానా వంటి రాష్ట్రాల్లో సామాజిక పింఛన్‌లను ఈపీఎఫ్ పెన్షన్లతో పాటు కలిపి చెల్లిస్తున్నారన్నారు. ఏపీలో సామాజిక పింఛన్ రూ.4,000 చెల్లిస్తున్నారని గుర్తుచేశారు. అంతకంటే తక్కువ పెన్షన్ పొందుతున్న ఈపీఎఫ్ పెన్షనర్లందరికీ సామాజిక పింఛన్ అన్ని రాష్ట్రాల్లో చెల్లించాలని డిమాండ్ చేశారు. హయ్యర్ పెన్షన్ కోసం నోటీసులు అందుకుని సుమారు రూ.4 కోట్ల వరకు ఈపీఎఫ్ఓకి చెల్లించిన విశాఖ సేల్ స్టీల్ ప్లాంట్ పెన్షనర్లందరికీ వెంటనే హయ్యర్ పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. వారికి రావలసిన బకాయిలూ చెల్లించాలన్నారు. దేశంలో అనేక ప్రభుత్వ ప్రయివేట్ రంగ సంస్థల్లో పనిచేసిన ఉద్యోగుల కేసులు వెంటనే పరిష్కారించాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ ప్రధాన కార్యదర్శి నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఈపీఎఫ్ పెన్షనర్లు ఇప్పటికే చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటిని సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర, బెంగాల్, పాండిచ్చేరి, ఒడిశా, హర్యానా తదితర రాష్ట్రాల పెన్షనర్లు పాల్గొన్నారు.

రూ.400 కోట్లతో వివింట్ ఫార్మా విస్తరణ

- జీనోమ్ వ్యాలీలో కొత్తగా ఇంజెక్టబుల్స్ తయారీ యూనిట్
- వెయ్యి మందికి ఉద్యోగావకాశాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రపంచంలో పేరొందిన వివింట్ ఫార్మా కంపెనీ హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో అత్యాధునిక ఇంజెక్టబుల్స్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించింది. రూ.400 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. అనంతరం పెట్టుబడులకు సంబంధించి కీలక ప్రకటన చేశారు. ఇప్పటికే లైఫ్ సైన్సెస్‌కు గ్లోబల్ హబ్‌గా ఎదుగుతున్న తెలంగాణలో ఈ కంపెనీ పెట్టుబడులు మరింత లాభిస్తాయని భావిస్తున్నారు. ఇప్పటికే జీనోమ్ వ్యాలీలో వివింట్ కంపెనీకి చెందిన రీసేర్చ్ అండ్ డెవలప్‌మెంట్ కేంద్రం ఉంది. దీన్ని అంతర్జాతీయ మార్కెట్లో విస్తరించేందుకు కంపెనీ ప్రణాళికలు రూపొందించింది. అందులో భాగంగా వివింట్ కంపెనీ హైదరాబాద్‌లో తన మొదటి తయారీ కర్మాగారాన్ని స్థాపించనుంది. దీంతో 1,000 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ జీనోమ్ వ్యాలీలో పెట్టుబడులకు వివింట్ ఫార్మా కంపెనీ ముందుకు రావటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. లైఫ్ సైన్సెస్ రంగంలో కొత్త ఆవిష్కరణలను



ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని చెప్పారు. వాటికి అవసరమైన రాయితీలు, మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్టు సీఎం వెల్లడించారు

గుజరాత్‌లో రూ. 831 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం

అహ్మదాబాద్ : రెండు వేరువేరు సోదాల్లో రూ. 831 కోట్ల విలువైన లిక్విడ్ డ్రగ్స్‌ను గుజరాత్‌కు చెందిన యాంటీ టెర్రరిస్టు స్క్వాడ్ (ఎటిఎస్) స్వాధీనం చేసుకుంది. సమీప రాష్ట్రమైన మహారాష్ట్రలోని థానే జిల్లాలోని ఒక మెఫెడ్రోన్ తయారీ యూనిట్‌పై దాడి చేసి రూ.800 కోట్ల విలువైన డ్రగ్స్, గుజరాత్ భరూచ్ జిల్లాలోని ఒక ఫార్మాస్యూటికల్ ఫ్యాక్టరీలో నిర్వహించిన సోదా ఆపరేషన్‌లో రూ. 31 కోట్ల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎటిఎస్ అధికారులు బుధవారం తెలిపారు. సోమ, మంగళవారం జరిపిన ఈ సోదాల్లో నలుగుర్ని అరెస్టు చేసినట్లు కూడా ఎటిఎస్ డిఐజి సునీల్ జోషి తెలిపారు. నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (ఎన్‌డిపిఎస్) చట్టం కింద నిషేధించబడిన మాదక పదార్థాల ఉత్పత్తి, అమ్మకంలో పాల్గొన్నందుకు వీరిని అరెస్టు చేసినట్లు చెప్పారు.

కాగా, జులై 18న సూరత్ నగరంలో ఒక మెఫెడ్రోన్ తయారీ యూనిట్‌పై చేసి రూ. 51.4 కోట్ల విలువైన డ్రగ్స్, ముడి సరుకును ఎటిఎస్ స్వాధీనం చేసుకుంది. ఈ దాడుల్లో ముగ్గుర్ని అరెస్టు చేసింది. జులై 29న గుజరాత్‌లోని కచ్ జిల్లాలో ముంద్రా పోర్టులో రెండు ఎగుమతి కంటైనర్ల నుంచి రూ 110 కోట్ల విలువైన 68 లక్షల ట్రామడాల్ టాబ్లెట్లను ఎటిఎస్ స్వాధీనం చేసుకుంది. ఈ టాబ్లెట్లను ఉగ్రవాదులు ఎక్కువగా వినియోగిస్తారని విచారణలో వెల్లడయింది. ఎక్కువ గంటలు మేల్కొని ఉండేందుకు వీటిని వినియోగిస్తారు.

'బంగ్లా' జ్వాల!

సంపాదకీయం

పచ్చి నిరంకుశ, అవినీతికర పాలనకు బంగ్లాదేశ్ విద్యార్థులు చరమగీతం పాడారు. జనం ఎగురవేసిన తిరుగుబాటు బావుటా షేక్ హసీనా ప్రభుత్వాన్ని కూల్చేసింది. ఒకప్పుడు లక్షలాది మంది ఆహ్వానంతో దేశంలో అడుగుపెట్టిన హసీనా..ప్రజాగ్రహానికి జడిసి... హడావిడిగా దేశం విడిచిపెట్టాల్సి రావడం స్వయంకృతం. సర్కారు అణచివేతలో 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం విచారకరం.

పదహారేండ్లపాటు హసీనా ఏలుబడి అప్రతిహతంగా సాగింది. బంగ్లాదేశ్ జాతిపిత ముజిబుర్ రెహ్మాన్ కుమార్తెగా, తండ్రిని, తన కుటుంబాన్ని సైనిక కుట్రలో కోల్పోయిన ఆమె పచ్చి నిరంకుశవాదిగా తయారవడం విచిత్రం. బంగ్లా విమోచన సందర్భంలో పాక్ అనుకూల మత ఛాందసవాదులు, వారి మద్దతుదారుల మారణకాండలో దాదాపు 30 లక్షల మంది పౌరులు బలయ్యారు. 1975లో అప్పటి అధ్యక్షుడైన తన తండ్రి హత్య సమయంలో సమయంలో జర్మనీలో ఉండి, ప్రాణాలతో బయటపడిన హసీనా ఆరేండ్లపాటు భారతదేశంలో ఆశ్రయం పొందారు. 1981లో సొంత గడ్డపై అడుగుపెట్టిన ఆమె అనేక ఆటుపోట్లతోపాటు పందొమ్మిదిసార్లు హత్యాయత్నాలను సైతం ఎదుర్కొన్నారు. ఆమె హయాంలో ఆ దేశం ఆర్థికంగా ఎదిగింది. మనదేశానికి మిత్రదేశంగా ఉంటూ..పలు అభివృద్ధి పనులు చేపట్టారు. బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి) చీఫ్ ఖలీదా జియా అధికారంలో ఉన్నప్పుడు ఈశాన్య భారతంలో పాక్ అనుకూల గ్రూపులు విధ్వంసానికి పాల్పడగా, హసీనా వాటికి అడ్డుకట్ట వేశారు. మిలటరీ నియంత, ఖలీదా జియా భర్త జియావుర్ రహమాన్ ఏలుబడిలో ముస్లిం ఛాందస వాదులను ప్రోత్సహించి, ఇస్లామిక్ దేశంగా మార్చేందుకు ప్రయత్నించగా, అందుకు భిన్నంగా హసీనా లౌకిక మార్గాన్ని ఎంచుకుని భారత్, చైనాలతో సత్సంబంధాలు కొనసాగించారు.

ప్రస్తుతం భారత్‌లో ఉన్న ఆమె భవిష్యత్ కార్యాచరణ ఏమిటన్నది తెలియాల్సి ఉంది. భారత విదేశాంగ మంత్రి చెప్పినట్లు బంగ్లాదేశ్‌లో ఉన్న పది వేల మంది భారత విద్యార్థుల భద్రత దృష్ట్యా అక్కడి సైన్యంతో సంప్రదింపులు జరిపి, భద్రంగా తీసుకురావడం కేంద్రం కర్తవ్యం. ప్రజల మనోభావాలను గుర్తించకుండా నిరంకుశంగా వ్యవహరిస్తే.. ఎంతటి నేతలకైనా.. ఎలాంటి దురవస్థ పడుతుందనే దానికి గత మూడు రోజుల బంగ్లాదేశ్ పరిణామాలు నిదర్శనం.



నయా ఉదారవాద విధానాల అమలుకు పోటీపడటంతో అవినీతి పెచ్చుమీరింది. బ్యాంకులకు ఎగవేతలు, కుంభకోణాలు సర్వసాధారణ మయ్యాయి. ఆర్థిక అసమానతలు ఆకాశాన్నంటాయి. నిరుద్యోగం తీవ్రరూపం దాల్చింది. ద్రవ్యోల్బణం పదిశాతానికి ఎగబాకింది. సామాన్యుల జీవితాలు అతలాకుతలమయ్యాయి. భావ ప్రకటనా స్వేచ్ఛను, మీడియాను, ప్రతిపక్షాలను అణచివేశారు. సర్వాధికారాలు గుప్పెట్లో పెట్టుకుని, కోర్టులు సైతం నోరుమెదపకుండా చేశారు. పోలీసులు, సైన్యంలో అవినీతి పెచ్చుమీరింది. కిందిస్థాయిలో ఎన్నికలు నిర్వహించకుండా ప్రజాస్వామ్యం గొంతు నొక్కారు. ఈ పరిణామాలు ప్రజల్లో ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకతను పెంచాయి. ఈ ఏడాది జనవరిలో జరిగిన ఎన్నికల్లో వరుసగా నాలుగోసారి అవామీలీగ్ అధికార పగ్గాలు చేపట్టినా పోలింగ్ 41శాతమే నమోదైంది. ప్రతిపక్షాలు ఎన్నికలను బహిష్కరించాయి. పది వేల మంది వరకూ ప్రతిపక్ష కార్యకర్తలు జైలులోకి నెట్టబడ్డారు. ప్రతిపక్ష నేత ఖలీదా జియా 17 ఏండ్లుగా గృహ నిర్బంధంలోనే ఉన్నారు. బంగ్లా విమోచన యోధుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 30 శాతం రిజర్వేషన్లను పునరుద్ధరిస్తూ హైకోర్టు తీర్పు ఇవ్వడంతో యూనివర్సిటీల్లో గత జూన్‌లో ఆందోళనలు పెల్లుబికాయి. సుప్రీంకోర్టు దాన్ని ఐదు శాతానికి, మొత్తంగా రిజర్వేషన్లను ఏడుశాతానికి పరిమితం చేసినా..నిరసన జ్వాలలు చల్లారలేదు. చిట్టచివరికి.. హసీనా రాజీనామా చేసి 45 నిమిషాల్లో దేశం విడిచి వెళ్లిపోవాలని, జాతినుద్దేశించి టీవీలో మాట్లాడకూడదని సైన్యం ఆదేశించినట్లు వార్తలొచ్చాయి.

ప్రస్తుతం భారత్‌లో ఉన్న ఆమె భవిష్యత్ కార్యాచరణ ఏమిటన్నది తెలియాల్సి ఉంది. భారత విదేశాంగ మంత్రి చెప్పినట్లు బంగ్లాదేశ్‌లో ఉన్న పది వేల మంది భారత విద్యార్థుల భద్రత దృష్ట్యా అక్కడి సైన్యంతో సంప్రదింపులు జరిపి, భద్రంగా తీసుకురావడం కేంద్రం కర్తవ్యం. ప్రజల మనోభావాలను గుర్తించకుండా నిరంకుశంగా వ్యవహరిస్తే.. ఎంతటి నేతలకైనా.. ఎలాంటి దురవస్థ పడుతుందనే దానికి గత మూడు రోజుల బంగ్లాదేశ్ పరిణామాలు నిదర్శనం. శాంతి, సుస్థిరతలను పునరుద్ధరించేందుకు ప్రజాస్వామ్య, లౌకిక శక్తులు కృషి చేయాలి. బాహ్య శక్తుల మద్దతుతో లబ్ధిపొందాలనుకునే మితవాద, ఛాందసవాద శక్తులకు అడుకట్ట వేయాలి. దేశం మళ్లీ సైన్యం గుప్పెట్లోకి పోకుండా ప్రజాతంత్ర శక్తులు తగు జాగ్రత్త వహించాలి. ఇది ఆ దేశ భవిష్యత్.. అక్కడి ప్రజలతోపాటు పొరుగున ఉన్న మన దేశానికి కూడా ప్రధానమే.

శభాష్.. ప్రతిపక్షమా...!



జి.తిరుపతయ్య
9951300016

అధికార పక్షానికి రాజ్యాంగమే ఒక ప్రతిపక్షం. అది వెలుగుల దారి. అలాంటి దిక్సూచి పటిష్టమైన ప్రతిపక్షం చేతిలో వెలుగుతుంటే అధికారపక్షం ఆ దారిలో నడవక తప్పదు. ఇలాంటప్పుడు ఏ దేశ ప్రజాస్వామ్యమైనా ఫలప్రదం కాక తప్పదు. ప్రజాస్వామ్యంలో అధికారం స్వసంపూర్ణం కాదు. చర్చలానంతర నిర్ణయాధికారం మాత్రమే. చర్చలను బేఖాతరు చేస్తే ఎన్నికల కోర్టులో ప్రజలనే న్యాయమూర్తులు సిద్ధంగా ఉంటారు. పార్లమెంటులో ప్రతిపక్షానిది ప్రేక్షకపాత్ర కాదని ప్రస్తుత పార్లమెంటు చర్చలు నిరూపిస్తున్నాయి. 18వ లోక్‌సభ వర్షాకాల సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై, మొదటిసారిగా ప్రవేశపెట్టబడిన కేంద్ర బడ్జెట్‌పై జరుగుతున్న చర్చ ప్రజాస్వామ్యానికి కొత్త ఊపిరిలూదిన విశ్వాసాన్ని కల్పిస్తున్నది. ఈ సమావేశాల్లో చర్చించబడిన అనేక అంశాలపై సానుకూల స్పందన ఉంటే మెరుగైన ఫలితాలు సాధించడానికి అవకాశం ఉంది. బీమా ప్రీమియంపై జీఎస్టీని రద్దు చేయాలన్న ఆలిండియా ఇన్సురెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నినాదాన్ని ప్రతిపక్ష సభ్యులతో సహా అధికారపక్ష కూటమిలోని కొందరు గళం కలపడంతో ప్రభుత్వంపై పెరుగుతున్న ఒత్తిడి పెరుగుతున్నది. ఇది ఫలప్రదమైన అంశాల ప్రస్తావనకున్న ప్రాముఖ్యతను తెలుపుతుంది. పార్లమెంటులో లేవనెత్తబడుతున్న కొన్ని ప్రధానాంశాల్ని పరిశీలిస్తే వాటి పరిష్కార ఆవశ్యకత అర్థమౌతుంది.



నిరుద్యోగం పేరుతో పెట్టుబడికే సేవ

తాండవిస్తున్న నిరుద్యోగ సమస్యపై అనేకమంది సభ్యులు ప్రసంగించినప్పటికీ రాజ్యసభ సీనియర్ సభ్యులు కపిల్ సిబల్ ప్రస్తావించిన గణాంకాలు సరిదిద్దుకోవాల్సిన ఆవశ్యకతను ఎత్తిచూపుతున్నాయి. దేశంలో నిరుద్యోగ రేటు 9.4శాతం ఉండగా నిరుద్యోగులలో 83.5శాతం మంది యువకులే ఉన్నారు. సీపీఐ(ఎం) సభ్యుడు జాన్ బ్రిట్టాస్ చెప్పిన ప్రకారం మ్యానుఫ్యాక్చరింగ్ సెక్టారు 2.8శాతం మాత్రమే వృద్ధి కనపరుస్తుండడం వల్ల 18.3శాతం ఉపాధిలో వేతనాల కోత విధించబడుతున్నది. అంతేకాకుండా ఒక రోజు పని చేస్తే వారం రోజులు ఉపాధి లభ్యత ఉన్నట్లు, నెల రోజులు పని దొరికితే ఏడాదిపాటు ఉపాధి ఉన్నట్లు నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ గణాంకాలను జతపరచడం హాస్యాస్పదమని వారు ఎద్దేవా చేశారు. ఉత్తరప్రదేశ్‌లో 60 వేల పోలీసు కానిస్టేబుల్ నియామకాలకు 48లక్షల మంది దరఖాస్తు చేసుకోవడంతో అర్థంతరంగా సదరు నోటిఫికేషన్ రద్దు చేయాల్సి వచ్చింది. ఎంప్లాయ్‌మెంట్ లింక్‌డ్ ఇన్సెంటీవ్ ప్రతిపాదన ద్వారా ఉపాధి కల్పించాలని టాప్ 500 కంపెనీలను గుర్తించారు. అయితే ఈ కంపెనీలన్నింటిలో కలిపి కేవలం 70 లక్షల ఉద్యోగులుంటారు. ఆర్థిక సర్వే ప్రకారం ప్రతి ఏటా 78 లక్షల ఉద్యోగాలు కల్పిస్తే తప్పా నిరుద్యోగ సమస్యను అధిగమించలేము. ఈ స్కీము కింద ఉద్యోగికి రూ.15 వేలు లభిస్తే యజ మానికి 72 వేలు లభిస్తాయి. ఇది ఎవరికి లాభసాటి? నిరుద్యోగం కన్నా ఉద్యోగార్హత లేని వారి సంఖ్య పెరుగుతున్నది. నైపుణ్యం గల వారిని వెతుక్కోలేక వెనుదిరుగుతున్న యాజమాన్యాలు 81శాతం. దేశంలో 14-18 మధ్య వయసు గల పిల్లల్లో నాలుగో వంతు రెండవ తరగతి పాఠ్య పుస్తకాన్ని చదవలేకున్నారు. ఇలాంటి వారికి నైపుణ్యాభివృద్ధి ఇవ్వటానికి కేవలం 25 వేలమందికి ఇవ్వతల పెట్టారు. విద్యారుణాలకై కేవలం లక్ష మందిని ఎంపిక చేయనున్నారు.

ద్రవ్యోల్బణాన్ని 3.4శాతం ప్రకటిస్తూ ఇందులో నిత్యవసర వస్తువుల మినహాయించామని చెప్పడంలోనే ప్రభుత్వం దమననీతి దాగి ఉన్నది. నిజానికి ప్రస్తుత విధానం ప్రకారం చూస్తే అది ఐదు పాయింట్ ఒక శాతం ఉండగా ఆహార, ఇతర నిత్యావసర వస్తువులను కలిపి చూస్తే అది 9.5శాతంగా నమోదవుతుంది. నిజంగా ద్రవ్యోల్బణం ఇంత తక్కువగా ఉంటే బ్యాంకు రేటు (రెపో) 2023 జూన్ నుండి 6.5శాతం దగ్గర ఎందుకు కొనసాగిస్తున్నట్లు? ఆర్థిక వృద్ధి 6.7శాతం నుండి 8 శాతం వరకు జరుగుతుంది అనుకున్నప్పుడు ద్రవ్యోల్బణం ఎందుకు ఇంతగా పెరుగుతున్నది? వీటికి నిర్దిష్టమైన కారణాలు చెప్పకుండా ప్రభుత్వం దాటవేస్తోంది. ద్రవ్యలోటు నాలుగు శాతం లోపు ఉంచాలన్న లక్ష్యాన్ని చేరుకునే అవకాశాలు లేవు కాబట్టి ప్రభుత్వము ద్రవ్యలోటుని 4.9శాతం ప్రకటించినప్పుడు వృద్ధి ఎనిమిది శాతం ఎలా సాధ్యమవుతుంది అన్నది న్యాయమైన ప్రశ్న?

'ద్రవ్యోల్బణం' లెక్కల్లోనూ మోసమే

ద్రవ్యోల్బణాన్ని 3.4శాతం ప్రకటిస్తూ ఇందులో నిత్యవసర వస్తువుల మినహాయించామని చెప్పడంలోనే ప్రభుత్వం దమననీతి దాగి ఉన్నది. నిజానికి ప్రస్తుత విధానం ప్రకారం చూస్తే అది ఐదు పాయింట్ ఒక శాతం ఉండగా ఆహార, ఇతర నిత్యావసర వస్తువులను కలిపి చూస్తే అది 9.5శాతంగా నమోదవుతుంది. నిజంగా ద్రవ్యోల్బణం ఇంత తక్కువగా ఉంటే బ్యాంకు రేటు (రెపో) 2023 జూన్ నుండి 6.5శాతం దగ్గర ఎందుకు కొనసాగిస్తున్నట్లు? ఆర్థిక వృద్ధి 6.7శాతం నుండి 8 శాతం వరకు జరుగుతుంది అనుకున్నప్పుడు ద్రవ్యోల్బణం ఎందుకు ఇంతగా పెరుగుతున్నది? వీటికి నిర్దిష్టమైన కారణాలు చెప్పకుండా ప్రభుత్వం దాటవేస్తోంది. ద్రవ్యలోటు నాలుగు శాతం లోపు ఉంచాలన్న లక్ష్యాన్ని చేరుకునే అవకాశాలు లేవు కాబట్టి ప్రభుత్వము ద్రవ్యలోటుని 4.9శాతం ప్రకటించినప్పుడు వృద్ధి ఎనిమిది శాతం ఎలా సాధ్యమవు తుంది అన్నది న్యాయమైన ప్రశ్న? గ్రామీణ భారతంలో ద్రవ్యోల్బణ తీవ్రత మరింత ఎక్కువ. అందుకే ఎంపీ సుప్రియ సులే అన్నట్లు "ఇప్పుడు ఇన్ఫ్లేషన్ స్థాయి దాటిపోయి ష్రింక్ ఫ్లేషన్" (కోతలు) కొనసాగుతున్నది దేశంలో.

పన్నుల విధానం తొండి

అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రత్యక్ష పన్నులు 70 శాతం ఉంటే పరోక్ష పన్నులు 30 శాతం ఉన్నాయి. మన దేశంలో పరోక్ష పన్నులు 65శాతం ఉండగా ప్రత్యక్ష పన్నులు 30శాతంగా ఉన్నాయి. ప్రత్యక్ష పన్నుల్లో ప్రధాన భాగం వేతన జీవులు, మధ్యతరగతి ప్రజలు చెల్లించే ఇన్‌కామ్ టాక్స్. ఇందులో మధ్యతరగతి, వేతన జీవులు కలిపి 55శాతం చెల్లిస్తుండగా ధనవంతుల నుండి కేవలం 40శాతం మాత్రమే వసూల్ అవుతున్నదని తృణముల్ ఎంపీ మహువా మెయిత్రీ లెక్కలన్నీ పార్లమెంటుకు అందజేశారు. జీఎస్టీ అమలు జరుగుతున్న తర్వాత రాష్ట్రాలు కేంద్ర వితరణపై ఆధారపడవలసి వస్తున్నది. జీఎస్టీకి అదనంగా కేంద్రం సెస్సుల ద్వారా సాలిన లక్ష కోట్ల దాకా వసూలు చేసు కుంటున్నది. ఇందులో రాష్ట్రాలకు భాగస్వామ్యము లేదు. మూలధన లాభాలపై ఇండెక్షేషన్ తీసేయడం వల్ల ప్రజలపై మరింత భారం మోపినట్లయింది. కార్పొరేట్ టాక్స్ 33శాతం నుండి 20శాతం తగ్గించడం వలన, ఆస్తి పన్నును 2015లో రద్దు చేయడం, వారసత్వ పన్ను విధించకపోవడం వలన ప్రభుత్వానికి పన్నుల ద్వారా వచ్చే ఆదాయం తగ్గింది. అందువల్ల పరోక్ష పన్నులపై ఆధారపడాల్సి వస్తుంది.

కేంద్రం సర్వ వ్యవస్థలనూ కొత్త చట్టాలు రూపొందించడం ద్వారా ఆక్రమిస్తున్నది. 2015లో ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ద్వారా ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు పరిపాలనా సంబంధిత విభాగాలపై సర్వాధికారాలను ఇవ్వటాన్ని సుప్రీంకోర్టు తోసి పుచ్చగా 2023 కేంద్రం పార్లమెంటులో ఆర్డినెన్స్‌ని పాస్ చేసి తన పంతాన్ని నెగ్గించుకున్నది. ఇప్పుడు మళ్లీ ఢిల్లీ మున్సిపల్ కార్పోరేషన్‌కి అధికారులను నియమించే అధికారాన్ని కూడా ఎల్‌జికి అప్పజెప్పింది. నూతన విద్యావిధానం అమలు తర్వాత మరిన్ని ఘటనలు బయట పడుతున్నవి. నూతన బ్రాడ్‌కాస్టింగ్ బిల్లును ప్రతిపాదించడం ద్వారా, సమాచార వ్యవస్థని తమ గుప్పిట్లో ఉంచుకోవడం ద్వారా, ఇతర వ్యవస్థలని నిర్వీర్యం చేస్తూ సమాఖ్య వ్యవస్థకు తూట్లు పొడుస్తున్నది. సమాఖ్యను ప్రస్తుత ప్రభుత్వం గౌరవించడం లేదన్న దానికి మణిపూరే ఉదాహరణ.

సమాఖ్య వ్యవస్థకు తూట్లు

కేంద్రం సర్వ వ్యవస్థలనూ కొత్త చట్టాలు రూపొందించడం ద్వారా ఆక్రమిస్తున్నది. 2015లో ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ద్వారా ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు పరిపాలనా సంబంధిత విభాగాలపై సర్వాధికారాలను ఇవ్వటాన్ని సుప్రీంకోర్టు తోసి పుచ్చగా 2023 కేంద్రం పార్లమెంటులో ఆర్డినెన్స్‌ని పాస్ చేసి తన పంతాన్ని నెగ్గించుకున్నది. ఇప్పుడు మళ్లీ ఢిల్లీ మున్సిపల్ కార్పోరేషన్‌కి అధికారులను నియమించే అధికారాన్ని కూడా ఎల్‌జికి అప్పజెప్పింది. నూతన విద్యావిధానం అమలు తర్వాత మరిన్ని ఘటనలు బయట పడుతున్నవి. నూతన బ్రాడ్‌కాస్టింగ్ బిల్లును ప్రతిపాదించడం ద్వారా, సమాచార వ్యవస్థని తమ గుప్పిట్లో ఉంచుకోవడం ద్వారా, ఇతర వ్యవస్థలని నిర్వీర్యం చేస్తూ సమాఖ్య వ్యవస్థకు తూట్లు పొడుస్తున్నది. సమాఖ్యను ప్రస్తుత ప్రభుత్వం గౌరవించడం లేదన్న దానికి మణిపూరే ఉదాహరణ. తక్కువ తలసరి ఆదాయంతో ఎక్కువ ద్రవ్యోల్బణంతో సతమతమవుతున్న ఈ రాష్ట్రాన్ని కేంద్రం పూర్తిగా విస్మరిస్తోంది.

ఈ సమావేశాల్లో రాహుల్ గాంధీ వ్యవసాయ సంక్షోభం, తాండవిస్తున్న నిరుద్యోగం వంటి ప్రాధాన్యతాంశాలను ప్రస్తావించడమేగాక ఏడాదికాలంగా మండిపోతున్న మణిపూర్ అంశాల్ని చాకచక్యంగా ప్రస్తావించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టే ముందు హల్వా దగ్గర నుండి కులగణన వరకు, వర్షానికి లీకయ్యే కొత్త పార్లమెంట్ నుండి ఢిల్లీలో సెల్లార్ వరదనీటిలో కొట్టుకుపోయిన ఐఏఎస్ కోచింగ్ విద్యార్థుల వరకు ఆయన ప్రస్తావించారు. వెరసి ఈ పార్లమెంటు సమావేశాలు ప్రతిపక్షాల పాత్రని శభాష్ అనేలా చేశాయి.

జనగణన ఎందుకు లేదు?

2021లో జరగాల్సిన దశాబ్ది జనాభా లెక్కల కార్యక్రమం ఇంతవరకూ జరగలేదు. 2024-25 కేంద్ర బడ్జెట్‌లో జనాభా లెక్కల సేకరణకు అవసరమైన సమగ్ర కేటాయింపులేమీ లేవు. జిల్లా, తాలూకా, సమితి, గ్రామం వంటి పాలనా హద్దులను యథాతథంగా వుంచడం జనాభా లెక్కలకు అవసరం. కానీ 2024 జూన్ నాటికి వున్న పాలనా సరిహద్దులను మార్చడానికి వీలు లేకుండా స్తంభింపజేసే ఉత్తర్వులను పొడగించుతూ కేంద్రం ఎలాంటి పొడగింపూ ప్రకటించలేదు.కనుక 2020లో ప్రారంభమై వుండాల్సిన 2021 జనాభా లెక్కలు నిరవధికంగా జాప్యం అవుతున్నాయి. కోవిడ్ ముగిసిన తర్వాతనే జనాభా లెక్కల కార్యక్రమం నిర్వహించడం సాధ్యమని ఆ తరుణంలో ప్రభుత్వం చెప్పింది. కాని ఆ తర్వాత మూడేళ్ల గడిచినా 2024లో కూడా జనాభా లెక్కలు సేకరించే సూచనలేవీ కనిపించడం లేదు. కోవిడ్ తర్వాత జనాభా లెక్కల సేకరణ జరగని నాలుగే దేశాల్లో భారత దేశం కూడా చేరుతున్నది.

బ్రిటిష్ కాలం నుంచి దిక్సూచిగా..

బ్రిటిష్ పాలనా కాలం నుంచి కూడా ప్రతి పదేళ్లకోసారి జనాభా లెక్కల సేకరణ క్రమం తప్పకుండా జరుగుతూ వస్తున్నది. 1941లో రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో కూడా అరకొరగానైనా జనాభా లెక్కల సేకరణ జరిగింది. ఎందుకంటే ఈ లెక్కల వల్ల కేవలం జనాభా ఎంత వున్నారనే విషయం మాత్రమే గాక గఅహాలవారీ సమగ్ర సమాచార డేటా చేతికి వస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లోనైతే సాగుదార్లు, వ్యవసాయ కార్మికుల వివరాలు తెలుస్తాయి. గ్రామీణ పట్టణ జనాభా ఎలా వుంది? భాష మాట్లాడే జనాభా ఎంతమంది వున్నారు? షెడ్యూలు కులాలు తెగల జనాభా ఎంత వుంది? వంటి అంశాల గురించిన ఒక చిత్రం ఆవిష్కరించబడుతుంది.



PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ఈ సమాచార సంపద ఆధారంగానే అన్ని స్థాయిల్లోని విధాన నిర్ణేతలు, పరిపాలకులు తమ విధానాలను రూపొందించుకోవడం వాటిని వివిధ తరగతులవారికి అనువర్తింపచేయడం జరుగుతుంది. ఉదాహరణకు జాతీయ ఆహార భద్రతా చట్టం గ్రామీణ జనాభాలో 75 శాతానికి పట్టణ జనాభాలో 50 మందికి ఈ చట్టాన్ని వర్తింప చేయాలని చెబుతున్నది. అంతేకాకుండా జనాభా లెక్కల అంచనాల ఆధారంగా ప్రకటించిన వివరాలను బట్టి కేటాయింపులు చేయాలని చెబుతున్నది. 2021 లెక్కలను తీసుకుని ఈ చట్టం కింద 81.5 కోట్ల మందికి వర్తింపజేశారు. 2024 మార్చి నాటికి సంబంధించి వేసిన ముందస్తు అంచనా ప్రకారమైతే 93 కోట్ల మందికి దీన్ని అమలు చేయాల్సి వుం టుంది. అలా జరక్కపోవడమంటే 11కోట్ల మంది అర్హులైన వారిని సబ్సిడీ లేదా ఉచిత ధాన్యాలు అందకుండా దూరం చేస్తున్నారని అర్థం.

జరగకపోతే నష్టాలెన్నో!

పార్లమెంటులో, శాసనసభల్లో మహిళలకు మూడో వంతు రిజర్వేషన్ కల్పించే రాజ్యాంగ సవరణ జనాభా లెక్కల తర్వాతే ఆ పని జరగాలని నిర్దేశించింది. నియోజక వర్గాల పునర్విభజన ఆ తర్వాతే జరుగుతుంది. ఇప్పుడు జనాభా లెక్కలు తీయకపోవడమంటే మహిళల రిజర్వేషన్‌ను దూరానికి నెట్టివేసినట్టే. కనీసం 2029లోనైతే ఈ పని జరగకపోవచ్చు. జనగణన లేకపోవడం వల్ల కలిగే మరో ప్రభావం ఏమంటే పట్టణీకరణ జరిగిన అనేక గ్రామాలు చట్టబద్ధంగా పట్టణ హోదా పొందలేకపోతాయి. దాంతోపాటు వాటికి వచ్చే పురపాలనా వ్యవస్థల సదుపాయాలు అందబోవు. జనాభా లెక్కలు తీయకపోవడం వల్ల కలిగే మరో హానికర పర్యవసానం ఏమంటే పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజకవర్గాల హద్దుల పునర్విభజన జరగడానికి వుండదు. ప్రజాస్వామ్యంలో నియోజకవర్గాల హద్దుల నిర్ణయం ఎలా వుండాలంటే ప్రతి వ్యక్తి ఓటుకూ సమ తూకం వుండాలి.

ఎందుకీ ఉపేక్ష?

మరి అలాంటప్పుడు ప్రభుత్వం జనాభా లెక్కల కోసం ఉత్తర్వు ఇవ్వాలనే ఉత్సుకత ఎందుకు ప్రదర్శించడం లేదు? గత కొన్నేళ్లలో శాస్త్రీయ ప్రాతిపదికన నిర్వహించిన సంఖ్యాపరమైన సర్వేల పట్ల ఒక సాధారణ తఅణీకార భావన వుండటం ఒక కారణమై వుండొచ్చు. అనేక సర్వేలను తొక్కిపెట్టడం, సర్వేల తప్పుగా మార్చడంకోసం గణాంక కొలబద్దలను మార్చడం జరిగింది.రాజకీయాలలోనూ విధానాల రూపకల్పనలోనూ అసంబద్ధతను ప్రోత్సహించేందుకు బిజెపి, ఆరెస్సెస్‌లు ప్రయోగిస్తున్న పాచిక ఇది. దీనికి ప్రేరణ హిందూత్వ భావజాలమే. ఉదాహరణకు అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ 2041 జనాభా లెక్కల నాటికి ముస్లిముల తాకిడితో హిందువులు అయిపు లేకుండా పోతారని పదేపదే చెబుతున్నారు. అలాంటి అహేతుక వాదనలతోనే అస్సాంలో ముస్లిం వ్యతిరేక చట్టాలు తేవడం, చర్యలు తీసుకోవడం జరుగుతున్నది.

సన్నాహాలకు శ్రీకారం?

కనుక బిజెపి హిందూత్వ శక్తుల అశాస్త్రీయ దఅక్పథానికి జనాభా లెక్కలు సమిధలవుతున్నాయి. అందువల్ల విధానాల నిర్ణయం శాస్త్రీయ సమాచారం ఆధారంగా జరగాలన్నా, సమాజంలోని పీడిత వర్గాలన్నిటికీ న్యాయం లభించేలా భరోసా కల్పించాలన్నా ఇప్పటికే ఎంతో ఆలస్యమైన 2021 జనాభా లెక్కలు పై ఏడాదిలోనే జరగాలని గట్టిగా కోరాలి. అందుకోసం సన్నాహక కఅషి ఈ ఏడాదే ప్రారంభం కావాలి. అన్ని ప్రజాస్వామిక తరగతులు, ప్రతిపక్షాలు ముక్త కంఠంతో అదే కోరాలి.

(జులై 31 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

ఫ్రంట్‌లైన్ వారియర్స్‌కు పారితోషికమేనా?



కాసు మాధవి
9492585106

అసెంబ్లీ ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే ఆశాలకు ఫిక్స్ వేతనం ఇస్తామని, ఇతర సౌకర్యాలు కల్పిస్తామని హామీనిచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆ హామీలను విస్మరించింది. అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్నా ఆశాలను పట్టించుకునే దిక్కులేదు. హామీలు అమలుకు నోచుకోవడం లేదని ఆశాలు పలు దఫాలుగా ఎమ్మెల్యేలకు, మంత్రులకు, హెల్త్ కమిషనర్‌కు వినతిపత్రాలిచ్చారు. అయినప్పటికీ సమస్య పరిష్కారం కానందున చలో హైదరాబాద్ పోరాటానికి నడుం బిగించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది ఆశా వర్కర్లు తమకు ఫిక్స్ వేతనం ఇవ్వాలని, బడ్జెట్‌లో తమకు వాటా కేటాయించి ఖర్చు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, తదితర సమస్యల పరిష్కారానికై పోరుబాట పట్టారు. ప్రభుత్వం తామిచ్చిన హామీని అమలు చేయకపోగా పోరాటాన్ని నీరుగార్చే ప్రయత్నం చేయడం శోచనీయం. శాంతియుతంగా ధర్నాకు ఉపక్రమించిన ఆశాలను మహిళలని కూడా చూడకుండా ఎక్కడికక్కడ అక్రమ అరెస్టులు చేస్తూ భయభ్రాంతులకు గురిచేసింది. ఆశాలపై ఉక్కుపాదం మోపుతూ ప్రభుత్వం తన కార్మిక వ్యతిరేక స్వభావాన్ని బయటపెట్టింది.

సంక్షేమ పథకాల అమలులో ఆశాల కీలకపాత్ర

2005వ సంవత్సరంలో జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ (ఎన్ఆర్‌హెచ్ఎం)లో భాగంగా సమాజానికి ఆరోగ్య వ్యవస్థకు మధ్య వారధిగా పని చేయడానికి ప్రభుత్వం ఆశా వర్కర్లను ప్రవేశపెట్టింది. ప్రధానంగా ఆశాలు అత్యధిక ప్రజానీకానికి ఆరోగ్య సంబంధిత సూచనలు సలహాలు అందించడంలో భారతదేశానికి వెన్నెముకగా పనిచేస్తున్నారు. ముఖ్యంగా మాతా శిశు మరణాల రేటు తగ్గించడంలో, అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించడంలో, ఇమ్యునైజేషన్ చేయించడంలో, చిన్న పిల్లల సంరక్షణ గురించి సలహాలివ్వడంలో, గర్భ నిరోధక, కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటింప చేయడంలో, అంటు వ్యాధులను నివారించడంలో, పోలియో నిర్మూలించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. అంతేకాకుండా అతిసారం, జ్వరాలు, చిన్న గాయాల వంటి ఆరోగ్య సమస్యలకు ప్రాథమిక సంరక్షణ అందిస్తారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జననాలు, మరణాలు, అసాధారణమైన ఆరోగ్య సమస్యలు లేదా వ్యాప్తి గురించి తెలియజేస్తారు. వివిధ జాతీయ వ్యాధి నియంత్రణ సేవల కింద సేవలందజేస్తారు. వీటితో పాటుగా ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు న వం ర్థ వం త ం గా చేరవేస్తారు. ఇన్ని రకాల ప్రజోపయోగ పనులు శక్తి వంచన లేకుండా ఆశాలు చేస్తుంటే ప్రభుత్వం మాత్రం వీరికి ఎలాంటి వేతనం ఇవ్వకుండా కేవలం పనికి తగిన పారితోషికం చెల్లిస్తూ చేతులు దులుపు కుంటున్నది. ప్రభుత్వమే ఆశాల చేత పారితోషికాలు లేని అనేక అదనపు పనులు చేయిస్తూ వారి శ్రమను కారుచౌకగా దోపిడీ చేస్తున్నది. అమానవీయ పని పరిస్థితులు, జనాభా ప్రాతిపదికన సరిపోని సిబ్బంది, ఎక్కువ పనిగంటలు, అతి తక్కువ పరిహారం, ఆమోదయోగ్యం కాని వర్క్, సౌకర్యాల లేమితో ఆశా వర్కర్ల చేత పని చేయిస్తున్నది ప్రభుత్వం. అందుకే రెండు దశాబ్దాల నుండి ఆశా కార్యకర్తలు మెరుగైన వేతనాలు, ఆరోగ్య భద్రత కోసం నిరంతరం పోరాడుతున్నారు.

ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా, ప్రభుత్వ సంక్షేమ పథకాలైన చేయూత పథకం కింద మహిళలకు రావాల్సిన రూ 2500, విద్యార్థినిలకు ఎలక్ట్రిక్‌స్కూటీలు, కల్యాణలక్ష్మి లబ్దిదారులకు రూ.లక్ష, తులం బంగారం, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అర్హులైన పేదలందరికీ అందడం లేదు. అసలు ఈ పథకాలన్నీ పొందాలంటే తెల్లరేషన్‌కార్డు ఉండితీరాలన్న నిబంధన పెట్టడం, ఇప్పటివరకూ అర్హులైన పేదలందరినీ గుర్తించి తెల్లరేషన్ కార్డులివ్వకపోవడం వంటి వాటిమీద కార్మికులకే కాదు, ప్రజలకు కూడా ప్రభుత్వంపై అసంతృప్తి, వ్యతిరేకత పెరుగుతుంది. గనుక ప్రభుత్వం ఇప్పటికైనా కండ్లు తెరిచి కార్మిక, ప్రజా సమస్యల్ని పరిష్కరించాలి.



అధిక పనిగంటలు..అత్తెసరు పారితోషికం

కనీస వేతనాలిచ్చి, మెరుగైన పని పరిస్థితులు కల్పించి ఆశాల సమస్యలు పరిష్కరించవలసిన ప్రభుత్వమే ఒక వైపు దోపిడీ చేస్తుంటే మరో వైపు ప్రభుత్వ సంక్షేమ పథకాలందక మరింత దారిద్ర్యంలోకి నెట్టబడుతున్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన వీరంతా పేదింటి ఆడబిడ్డలు. అనేకమంది ఆశాలు పొందే అతి తక్కువ, అత్తెసరు పారితోషికాలతోనే కుటుంబాల ప్రధాన ఆదాయంగా జీవిస్తున్నారు. వీరు తగినంత విశ్రాంతి లేకుండా, పోషకాహార లోపంతో ఇంటి పనులు, పిల్లల సంరక్షణ చేస్తూ, ప్రజల ఆరోగ్య సంరక్షణ బాధ్యతలు నిర్వర్తిస్తారు. రక్తహీనత, పోషకాహార లోపం, అసంక్రమిత వ్యాధుల బారిన పడుతూ కూడా తమ శక్తి వంచన లేకుండా ప్రభుత్వానికి పని చేస్తున్నారు. కోవిడ్ వంటి అత్యంత క్లిష్టమైన పరిస్థితులలో కూడా తమ ప్రాణాలు, కుటుంబ ప్రాణాలు ఫణంగా పెట్టి పని చేస్తూ అనేక మంది ఆశాలు ప్రాణాలు సైతం కోల్పోయారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ వీరి సేవలను గుర్తించి గ్లోబల్ హెల్త్ లీడర్స్ అని సన్మానించింది. ఇలాంటి ఫ్రంట్ లైన్ వారియర్స్ ను మన ప్రభుత్వం కనీసం కార్మికులుగా కూడా గుర్తించ లేదు. కార్మికులుగా గుర్తింపు లేనందున వీరు ఆరోగ్య బీమా, సామాజిక భద్రతా చర్యల నుండి వేరు పడుతున్నారు. అందుకని వీరు కోరుకుంటున్నది.. హెలికాప్టర్ పైనుండి పూలు చల్లించుకోవడమో లేదా ప్రధాని చేత కాళ్లు కడిగించుకోవడమో కాదు. తమకు కార్మికులుగా గుర్తించడం, గౌరవప్రదమైన జీవనం, మెరుగైన వేతనాలు మాత్రమే.

ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా ప్రభుత్వ సంక్షేమ పథకాలైన చేయూత పథకం కింద మహిళలకు రావాల్సిన రూ 2500, విద్యార్థినిలకు ఎలక్ట్రిక్‌స్కూటీలు, కల్యాణలక్ష్మి లబ్దిదారులకు రూ.లక్ష, తులం బంగారం, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అర్హులైన పేదలందరికీ అందడం లేదు. అసలు ఈ పథకాలన్నీ పొందాలంటే తెల్లరేషన్‌కార్డు ఉండితీరాలన్న నిబంధన పెట్టడం, ఇప్పటివరకూ అర్హులైన పేదలందరినీ గుర్తించి తెల్లరేషన్ కార్డులివ్వకపోవడం వంటి వాటిమీద కార్మికులకే కాదు, ప్రజలకు కూడా ప్రభుత్వంపై అసంతృప్తి, వ్యతిరేకత పెరుగుతుంది. గనుక ప్రభుత్వం ఇప్పటికైనా కండ్లు తెరిచి కార్మిక, ప్రజా సమస్యల్ని పరిష్కరించాలి.

పోరాటమే..ఆశాల ముందున్న కర్తవ్యం

కార్మికులే రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములని, కార్మిక శ్రేయస్సుకు, సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని ఒకవైపున చెబుతూనే, మరోవైపు కార్మిక ఉద్యమాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తుంగలో తొక్కే ప్రయత్నం చేస్తున్నాడు. ఉదాహరణకు ప్రభుత్వంలో ఆర్టీసి ఉద్యోగు లను విలీనం చేయకుండా జాప్యం చేయడం, ఆర్టీసి ట్రేడ్ యూనియన్‌లను పునరుద్ధరించకపోవడం, మహిళా కండక్టర్లకు రాత్రి డ్యూటీ వ్యవధిని తగ్గించకపోవడం, అంగన్‌వాడీ టీచర్స్, ఆయాల పోరాటం సందర్భంగా ప్రభుత్వమిచ్చిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రెండు లక్షలు, ఆయాలకు లక్ష రూపాయల హామికి సంబంధించిన జీవోను ఇప్పటివరకూ విడుదల చేయకపోవడం వంటి ఉద్యోగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు చూస్తుంటే ఆశాలు కూడా ఫిక్స్ వేతనం పొందే విషయం కనుచూపు మేర కానరావడం లేదు. అందుకే ఆశాలందరూ ఐక్యపోరాటాల ద్వారానే ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేసుకోవడం ముందున్న కర్తవ్యం.

బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయండి

- ఎస్సీ జనాభాకు అనుగుణంగా బడ్జెట్ కేటాయించాలి
- ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలి : కేంద్ర మంత్రికి ఏఐఏడబ్ల్యూయూ బృందం వినతి



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏడబ్ల్యూయూ) డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం కేంద్ర సామాజిక న్యాయం, సాధికారిత శాఖ మంత్రి వీరేంద్ర కుమార్‌ను ఏఐఏడబ్ల్యూయూ నేతలు బి.వెంకట్, వి.శివదాసన్ (రాజ్యసభ ఎంపీ), విక్రమ్ సింగ్‌లతో కూడిన బృందం కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రయివేట్ రంగాలలో రిజర్వేషన్లను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. దేశంలోని షెడ్యూల్డ్ కులాలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరారు. షెడ్యూల్డ్ కులాల జనాభా శాతానికి తగిన బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి సరైన కేటాయింపులు, నిధుల వినియోగం ఉండేలా సబ్ ప్లాన్ చట్టాన్ని రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ వర్గాల భాగస్వామ్యం, సాధికారతను మెరుగుపరచడానికి విద్యా, ఉపాధి, పారిశ్రామిక రంగాలలో షెడ్యూల్డ్ కులాలకు తగిన వనరులు ఉండేలా చూసుకోవాలని కోరారు. ప్రమోషన్లలో రిజర్వేషన్ల రాజ్యాంగ రక్షణను అనుసరించాలని డిమాండ్ చేశారు. దళితులపై అఘాయిత్యాలను నిరోధించడానికి ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని స్ఫూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. భూమిలేని వారికి భూమిని పంపిణీ చేయాలని, అందరికీ ఇండ్లు ఉండేలా చూడాలని కోరారు. ఈ డిమాండ్లపై చర్యలు వేగవంతం చేయాలని కోరారు. మంత్రితో చర్చలు ఫలవంతమయ్యాయని, తక్షణ సమస్యలను పరిష్కరిస్తానని, సంబంధిత విధానపరమైన విషయాలపై కృషి చేస్తానని కేంద్ర మంత్రి ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారని ఏఐఏడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ తెలిపారు.

బహిరంగ ప్రకటన

ICICI Bank బ్రాంచ్ ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీటవర్స్, బొమ్మనహల్లి హొసూర్, మెయిన్‌రోడ్, బెంగళూరు-560068.

దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు వారు బ్యాంకు నుండి పొందిన రుణ సదుపాయాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించుటలో డిఫాల్ట్ చెందినందున మరియు రుణాలు నాన్- పెర్ఫామింగ్ అసెట్స్ (ఎన్‌పిఏ)గా వర్గీకరించబడినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసును వారి గతంలో తెలిసిన చిరునామాలు కలిగిన వారికి నోటీసు జారీచేయబడినది, అయితే, అది వారికి చేరకుండానే వెనుదిరిగింది కావున, ఈ బహిరంగ ప్రకటన రూపేణా తెలియజేస్తున్నాము.

క్ర. సం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు/ (రుణ ఖాతా నెంబరు) & చిరునామా	సెక్యూర్డ్ అసెట్/ స్వాధీనం చేసుకొను ఆస్తి చిరునామా	నోటీసు పంపిన తేదీ/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తాలు	ఎన్‌పిఏ తేది
1.	గొరక్ష విజయ్ కుమార్/ ప్రగతి డిఎస్ /3 125 84 1 43, లెక్చరర్ కాలనీ, బోడుప్పల్, హైదరాబాద్-500039/ LBHYD00006109640	చెంగిచెర్ల గ్రామం, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, మేడిపల్లి మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, ఎస్ఆర్‌ఓ నారపల్లి పరిధిలోని జి +1 ప్లింత్ ఏరియా 2460 చ.అ.లు (గ్రౌండ్ ఫ్లోర్ 1230 చ.అ.లు, మొదటి అంతస్తు 1230 చ.అ.లు) కలిగియున్న మరియు 200చ.గ.లు లేదా 167.2చ.మీ.ల విస్తీర్ణపు సర్వే నెం.లు 76/7, 76/10 మరియు 76/11 లోని ప్లాట్ నెం.203 పై అసంపూర్తి ఇల్లు మొత్తం కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లుగా. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.202, దక్షిణం: ప్లాట్ నెం.204, తూర్పు: ప్లాట్ నెం.214, పడమర: 30' వెడల్పు రోడ్డు.	12/06/2024 Rs. 1,09,55,724.00/-	07/04/ 2024
2.	రిషబ్ శర్మ/ మాన్సీశర్మ-5-2-103, ఫ్లాట్ నెం.105, ఫ్లాట్ నెం.402, పూజా రెసిడెన్సీ, వకీల్ వాడి, జాంబాగ్ హెచ్‌పిటిసి నాంపల్లి, పో పుత్లిబౌలి హైదరాబాద్- 500095/ LBHYD00005735265/ LBHYD00005662150	జాంబాగ్, వాకిల్‌వాడి, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపల్ నెం.లు 5-2-103 నుండి 105 కలిగిన ఆవరణలోని 215చ.గ.ల పూర్తి విస్తీర్ణంనకుగాను 20చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగంతోసహా (ఉమ్మడి ఏరియా ఒక స్కూటర్ పార్కింగ్‌తోకలిపి) 925చ.అ.ల విస్తీర్ణపు "పూజా రెసిడెన్సీ"గా తెలిసిన బిల్డింగ్‌లోని జిహెచ్ఎంసి నెం.5-2-103 నుండి 105/302/ 3వ అంతస్తు కలిగిన 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం.302 మొత్తం కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లుగా మరియు సరిహద్దులు: పిటిఐఎన్ నెం.1080522372. ఉత్తరం: ఓపెన్ టు స్కై & లిఫ్ట్, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఉమ్మడి దారి, లిఫ్ట్, మెట్లు & ఫ్లాట్ నెం.301.	03.06.2024 Rs. 40,27,372.00/-	28/04/ 2024
3.	క్రిస్టోఫర్ డెంట్/ త్రిసా డెంట్-3-13-142/ 8 చాణిక్యపురి కాలనీ, మల్లాపూర్ కాప్రా, రంగారెడ్డి రంగారెడ్డి- 500076/ TBHYD00006434677/ LBHYD00005218575	చాణిక్యపురి, మల్లాపూర్ గ్రామం, ఉప్పల్ మండలం, కాప్రా మున్సిపాలిటీ, రంగారెడ్డి జిల్లా, ఎస్ఆర్‌ఓ ఉప్పల్‌పరిధిలో 267 చ.గ.లు లేదా 223.2చ.మీ.ల విస్తీర్ణంతో సర్వే నెం.95లోని ప్లాట్ నెం.117పైగల ఇంటి నెం.3-13-142/8 మొత్తం కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లుగా మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.116, దక్షిణం: ప్లాట్ నెం.118, తూర్పు: ప్లాట్ నెం.131 &132, పడమర: 25 వెడల్పు రోడ్డు.	03.06.2024 Rs. 48,46,807/-	30/04/ 2024
4.	గొర్ల ఉదయ భాను/గొర్ల శ్రీకాంత్-12 11 156,నామలగూడ, సీతాఫల్ మండి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ దగ్గర, సికింద్రాబాద్ హైదరాబాద్ 500061/ LBHYD00006103686/ LBHYD00006222896	సెకండ్ లక్ష్మీ నగర్, తూర్పు మారేడ్‌పల్లి, సికింద్రాబాద్ కంటోన్మెంట్, హైదరాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్రంలోని సర్వే నెం.18లోని గ్రౌండ్ ఫ్లోర్ నిర్మితమైన ఏరియా 600 చ.అ.లు, మొదటి అంతస్తు నిర్మితమైన ఏరియా 1197 మరియు రెండవ అంతస్తు నిర్మితమైన ఏరియా1197చ.అ.లతో (పార్కింగ్ ఏరియా) కొరకు గ్రౌండ్ నిర్మితమైన ఏరియా 597 చ.అ.లు కలిగియున్న 133 చ.గ.లు లేదా 111.1 చ.మీ.ల విస్తీర్ణపు ప్లాట్ నెం.30 (ఎస్.సి.బి.నెం.5-18-332) (పిటిఐఎన్ నెం.పిటి-సిబి-ఎస్ఇసియు-2021-0719-193899)పైగల ఇల్లు మొత్తం కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లుగా మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.31లో ఇల్లు, దక్షిణం: రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.29, పడమర: రోడ్డు.	03.06.2024 Rs. 70,19,228.00/-	04/04/ 2024
5.	వర్ధమాని కామేష్/వర్ధమాని సంధ్య గాయత్రి-ఫ్లాట్ నెం.146, ఫ్లాట్ నెం.503, సాయి నిలయం, ఎస్‌సిబి నగర్ కొత్త హఫీజ్‌పేట్, హైదరాబాద్- 500084/ LBHYD00005777014	ఆస్తి యొక్క షెడ్యూల్ "ఏ: కాప్రా గ్రామం, కీసర మండలం, రంగారెడ్డి జిల్లాలోని 51536చ.మీ.లు లేదా 554733 చ.అ.లు లేదా 12 ఎకరాల 29.4 గుంటల విస్తీర్ణంతో సర్వే నెం.లు 663 పార్ట్, 667, 668 మరియు 671లోని భూమి మొత్తం భాగం మరియు పూర్తి భూమి సరిహద్దులు: ఉత్తరం: 18 మీ.ల వెడల్పు రోడ్డు, దక్షిణం: సర్వే నెం.671 పార్ట్‌లోని భూమి, తూర్పు: సర్వే నెం.671లోని భూమి, పడమర: సర్వే నెం.లు 671,583 & 666లోని భూమి, షెడ్యూల్ "బి" ఆస్తి (అపార్ట్‌మెంట్ యొక్క వివరణ దీని ద్వారా తెలియజేయబడింది): కాప్రా గ్రామం, కీసర మండలం, రంగారెడ్డి జిల్లా, ప్రస్తుతం ఇది మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని షెడ్యూల్ 'ఏ' ఆస్తి 663 పార్ట్, 667, 668 మరియు 671పై నిర్మించిన "జనప్రియ లేక్ ఫ్రంట్" వద్దగల సితార పేరుగల ప్రాజెక్టులోని బ్లాక్ నెం.బ్లాక్‌నెం.ఏ2, 5వ అంతస్తులోని నివాసిత అపార్ట్‌మెంట్ నెం.ఏ2-509 మొత్తం మరియు 589.53 చదరపు అడుగుల కార్పెట్ ఏరియా, 63.83 చదరపు అడుగుల ప్రత్యేకమైన బాల్కనీలు మరియు సర్వీస్ ఏరియా మరియు 201.64 చదరపు అడుగుల అనుపాత సాధారణ ప్రాంతం, పూర్తిగా 855.00 చదరపు అడుగుల విస్తీర్ణంలో విక్రయించదగిన విస్తీర్ణం కలిగి ఉంది. 15.58 చదరపు మీటర్లు లేదా 18.64 చ.గ.లు (అనగా, సాధారణ ప్రాంతం మరియు ప్రాజెక్ట్‌లోని సాధారణ సౌకర్యాలు మరియు సౌకర్యాల కోసం వినియోగించబడిన సాధారణ భాగానికి చెందిన భాగం) 120 చ.అ.ల ఎగువ సెల్లార్ లెవెల్‌లో కార్ పార్కింగ్ స్థలం మరియు అపార్ట్‌మెంట్. సరిహద్దులుగా ఉంది: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం:ఓపెన్ టు స్కై, తూర్పు: ఫ్లాట్ నెం.ఏ2-520, పడమర: మెట్ల మార్గం & ఓపెన్ టు స్కై.	10.06.2024 Rs. 27,23,979.00/-	14/04/ 2024
6.	గుంటుపల్లి అనూప/ తప్పా రాజేష్ కుమార్- ఫ్లాట్ నెం.205, 2వ అంతస్తు, టవర్ పామ్ టవర్ బి, వైష్ణవి బండ్లగూడ, గండిపేట్ మండలం, 11/ఏ1, 11/ఏ2, 11/ఏ3 మరియు 11/ఏ4, హైదరాబాద్-500032/ LBHYD00005950129	బండ్లగూడ జాగీర్ గ్రామం, (బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కింద), గండిపేట్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణలోని సర్వే నెం.లు 11/ఏ1, 11/ఏ2, 11/ఏ3 మరియు 11/ఏ4 యొక్క ఫార్మింగ్ పార్ట్ స్థలంపై నిర్మించిన వైష్ణవి ఓయాసిస్ పేరుగల ఆవరణలోని ఉమ్మడి ఏరియాతోకలిపి ఒక కార్ పార్కింగ్ స్పేస్‌తోపాటుగా 17410.54 చ.గ.ల పూర్తి విస్తీర్ణంలోని 55.59చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థలభాగంతోసహా 1625చ.అ.ల విస్తీర్ణపు పూర్తి ఏరియాలో టవర్‌పామ్ (టవర్-బి) యొక్క 2వ అంతస్తులోని త్రీ బెడ్రూమ్ నివాసిత ఫ్లాట్ నెం.205 మొత్తం కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లుగా మరియు సరిహద్దులు: ఉత్తరం: కారిడార్ మరియు ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్‌టు స్కై, పడమర: కారిడార్ మరియు ఓపెన్ టు స్కై.	10.06.2024 Rs. 73,76,796.00/-	30/04/ 2024
7.	బొట్టా రామలక్ష్మి/ వెలిగేటి ఉపేందర్- ప్లాట్ నెం.8-387 1వ భాగం, ఇంద్రారెడ్డి, ఆల్విన్ కాలనీ, రోడ్ నెం.23, మియాపూర్, హైదరాబాద్-500049/ LBHYD00005191820	జనామ్‌గూడ గ్రామం, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, జనామ్‌గూడ గ్రామ పంచాయతీ కింద, రంగారెడ్డి జిల్లాలోని సర్వే నెం.లు 57/ఏఏ, 57/ఇఇ, ఏఇ ఎఇఇ, 57/ఇఇ & 57/ఏ లోని ఆర్‌సిసి రూఫ్‌తో గ్రౌండ్ ఫ్లోర్‌లోని 1320 చ.అ.ల స్లాబ్ ఏరియా కలిగియున్న 200చ.గ.లు లేదా 167.23చ.మీ.లకు సమానమైన విస్తీర్ణపు ప్లాట్ నెం.41 పై అసంపూర్తి ఇంటి మొత్తం భాగం కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లుగా మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.40; దక్షిణం: ప్లాట్ నెం.42, తూర్పు: ప్లాట్ నెం.56; పడమర: 30' వెడల్పు రోడ్డు.	10.06.2024 Rs. 33,44,828.00/-	04/04/ 2024
8.	వి విజయ కుమార్/కె అన్నపూర్ణ - వి.వి.కె.గ్రూప్స్, ఇడబ్ల్యుఎస్ 202, రోడ్ నెం.2, కెపిహెచ్‌బీ కాలనీ, హైదరాబాద్ కూకట్‌పల్లి-500072/ LBHYD00001528631	మొత్తం భూమికి సంబంధించిన ఆస్తి షెడ్యూల్: బ్లాక్ నెం.2, మదీనగూడ గ్రామంలోని మిగిలిన ప్రాంతం, సెరిలింగంపల్లి మండలం & మునిసిపాలిటీ, రంగారెడ్డి జిల్లాలోని సర్వే నెం.204/2లోని 500 చ.గ.లు లేదా 418.00 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణపు ప్లాట్ నెం.లు 99, 98, 97 (పార్ట్) మొత్తం భాగం మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులు: ఉత్తరం: యజమాని భూమి, దక్షిణం: ప్లాట్ నెం.97లో కొంత భాగం, తూర్పు : 30 అ.ల వెడల్పు రోడ్డు, పడమర: సర్వే నెం.204/భాగం. ఆస్తి ప్లాట్ నెం.103 షెడ్యూల్: "సాయి రెసిడెన్సీ" బ్లాక్ నెం. 2, మదీనగూడ గ్రామంలోని మిగిలిన ప్రాంతం, సెరిలింగంపల్లి మండలం & మునిసిపాలిటీ, రంగారెడ్డి జిల్లాలోని ప్లాట్ నెం.లు 99, 98, 97 (పార్ట్)పై సర్వే నెం.204/2 లోని 500చ.గ.లకుగాను 44 చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని భాగంతోపాటుగా ఉమ్మడి ఏరియాతో కలిపి 1120 చ.అ.ల నిర్మితమై ఏరియా కలిగియున్న మొదటి అంతస్తులోని అసంపూర్తి ఫ్లాట్ నెం.103 మొత్తం మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులుగా ఉన్నాయి: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఫ్లాట్ నెం.102, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై.	18.06.2024 Rs. 9,90,568/-	09/04/ 2024
9.	రమేష్ కొర్ర/ కొర్ర శంకర్-ప్లాట్ నెం.11 పార్ట్, రాఘవేంద్ర నగర్, జిల్లెలగూడ, మీర్‌పేట్, హైదరాబాద్-500097/ LBHYD00006052483/ LBHYD00006055222	గుర్రంగూడ హెచ్/ఓ. నాదర్‌గుల్ గ్రామం, బాలాపూర్. మండలం, రంగా రెడ్డి జిల్లా, బడంగ్‌పేట్ మునిసిపల్ కార్పొరేషన్ కింద సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నమోదు, చంపాపేట్, రంగారెడ్డి జిల్లాలోని సర్వే నెం.138లోని ఆర్‌సిసి రూఫ్‌తో గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా కలిగియున్న 133.5 చ.గం.లు లేదా 628.72 చ. అడుగులు లేదా 111.62చ.మీ.లకు సమానమైన విస్తీర్ణపు ప్లాట్ నెం.33 సౌత్ పార్ట్‌పై అసంపూర్తి ఇల్లు మొత్తం కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లుగా మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.33 ఉత్తర భాగం, దక్షిణం: ప్లాట్ నెం.34, తూర్పు: ప్లాట్ నెం.30, పడమర: 20' వెడల్పు రోడ్డు.	27.06.2024 Rs. 48,70,157.00/-	15/05/ 2024
10.	గాయత్రి తల్వా/తల్వా విక్రమ్ సిన్హా- ప్లాట్ నెం.13, ఇ.నెం. 10-ఎ/13, శ్రీ సాయి లక్ష్మి నగర్, మేడిపల్లి మండలం, హైదరాబాద్- 500092/ LBHYD00005195731/ LBHYD00005195743	సాయి లక్ష్మి నగర్, మియాపూర్ గ్రామం, బోడుప్పల్ గ్రామ పంచాయతీ, ఘట్‌కేసర్ మండలం, రంగారెడ్డి జిల్లా, ఎస్ఆర్‌ఓ. నారపల్లి, రంగారెడ్డి జిల్లాలోని సర్వే నెం.17లోని 1218 చ.అ.ల పూర్తి ప్లింత్ ఏరియా కలిగియున్న 150చ.గ.లు లేదా 125.4 చ.మీ.ల విస్తీర్ణపు ప్లాట్ నెం.13పై అసంపూర్తి నివాసిత ఇండిపెండెంట్ ఇల్లు మొత్తం కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లుగా, మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.12, దక్షిణం: ప్లాట్ నెం.14, తూర్పు: 25' వెడల్పాటి రోడ్డు, పడమర: ప్లాట్ నెం.28	27.06.2024 Rs. 42,15,680.00/-	05/05/ 2024
11.	చల్లోజు బ్రహ్మ చారి/చల్లోజు ఉమారాణి- ఇ.నెం.3-17-10/25, రామనాథపూర్, గాంధీనగర్, హైదరాబాద్- 500013/ LBHYD00006268815/ TBHYD00006247298	గ్రామం: బండ్లగూడ, మండలం: ఉప్పల్, జిల్లా: మేడ్చల్ మల్కాజ్‌గిరి, తెలంగాణలోని సర్వే నెం.42లోగల "సహభావన టౌన్‌షిప్ యొక్క పేరు & శీర్షికన టవర్ నెం.డి02 లోని 545చ.అ.ల 01 బిహెచ్‌కె యొక్క ప్లింత్ ఏరియాతో ఫ్లాట్‌నెం. 705 మొత్తం కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లుగా (768.24 చ.గ.ల పూర్తి స్థలంలో 7.16 చ.గ.ల విడదీయలేని స్థల భాగంతోకలిపి విస్తీర్ణపు ఏరియా) సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.706, దక్షిణం: మెట్లు, తూర్పు: కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై.	27.06.2024 Rs. 12,86,313.00/-	28/03/ 2024
12.	ఎం సి శ్రీనివాసా చార్యులు/ ఎం సి కనకపల్లి-ఫ్లాట్ నెం.104, ముదిరాజ్ కాలనీ, హయత్‌నగర్, కెవి తరంగారెడ్డి, రంగారెడ్డి, హైదరాబాద్-500070/ TBHYD00006259665/ LBHYD00006265633	రాజా నగర్, సుభద్ర నగర్ కాలనీకి ఆనుకొని, సాహెబ్‌నగర్ కలాన్ గ్రామం, హయత్‌నగర్ రెవెన్యూ మండలం, రంగారెడ్డి జిల్లా,జిహెచ్ఎంసి కింద, హయత్‌నగర్ సర్కిల్., రిజిస్ట్రేషన్ జిల్లా రంగారెడ్డి, ఉప జిల్లా వనస్థలిపురంలోని సర్వే నెం.లు 16, 17 మరియు 19 పార్ట్‌లోని 610.00చ.గ.లు లేదా 509.96చ.మీ.లకుగాను ప్లాట్ నెం.లు 23, 24, ఈస్ట్ పార్ట్, 50 ఈస్ట్ పార్ట్ మరియు 51లోని ఉమ్మడి ఏరియాలు మరియు కార్ పార్కింగ్ ఏరియాతో కలిపి 1154చ.అ.లకుగాను 967.00చ.అ.ల నిర్మితమైన ఏరియాతో 36.67చ.గ.లలోని 30.67చ.గ.లు లేదా 25.64 చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగంతోసహా జై గురు దత్తా హోమ్స్, మున్సిపల్ ఇ.నెం.5-4-1088/జి5, (పిటిఐఎన్ నెం.1030507168) యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లోని యూనిట్ నెం.జి-5 పార్ట్ కలిగిన నివాసిత పోర్షన్‌గల ఆవరణ మొత్తం భాగం మరియు సరిహద్దులు: పూర్తి స్థలానికి సరిహద్దులు: ఉత్తరం:25 అ.ల వెడల్పు రోడ్డు, దక్షిణం:25 అ.ల వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.22, 43 &52, పడమర: ప్లాట్ నెం.24 వెస్ట్ పార్ట్ & 50 వెస్ట్ పార్ట్. ఫ్లాట్ జి-5 పార్ట్ కొరకు కోసం సరిహద్దులు: ఉత్తరం: షాప్ నెం.ఎస్2, ఎస్ 3 & యూనిట్ జి-5 పార్ట్, ఎంసిపిఎల్ ఇ.నెం.5-4-1088/జి-5 భాగం, దక్షిణం: 7'-0" పాసేజ్ , తూర్పు: 4'-0" పాసేజ్, పడమర: ఓపెన్ టు స్కై.	04.06.2024 Rs. 26,47,071/-	28/04/ 2024
13.	వ్యాకరణం రమణారావు వెంకట/ ఫ్లాట్ నెం.10, ఫ్లాట్ నెం. 501, వైట్ ఫీల్డ్ వైట్ పెర్ల్ అపార్ట్‌మెంట్స్, హైదరాబాద్-500084/ LBHYD00005842171	రామకృష్ణ నగర్, అంబర్‌పేట్, హైదరాబాద్ లోని 400చ.అ.ల విస్తీర్ణపు టిటిల్ హౌస్‌తో సర్వే నెం.126/12 లోని 200 చ.గ.లు లేదా 167.2చ.మీ.ల విస్తీర్ణపు ఇంటి నెం.2-2-185/25 మొత్తం కవరుచేస్తున్న రుణ పత్రం/ఆస్తి పత్రంలో వివరించినట్లుగా, సరిహద్దులు: ఉత్తరం:30' వెడల్పాటి రోడ్, దక్షిణం: పొరుగువారి ఇల్లు, తూర్పు: పొరుగువారి ఇల్లు (2-2-185/25/ఏ), పడమర: పొరుగువారి ఇల్లు (2-2-185/22)	12/06/2024 Rs. 1,23,49,903.00/-	04/04/ 2024
14.	పాలవలస వెంకట అనుపమ్ శరత్/ బలివాడ వెంకట శ్రావణ్ కుమార్/ 3-145-30, బి సరస్వతి ఎన్‌క్లేవ్, గుర్రంగూడ, రంగారెడ్డి- 501510/ LBHYD00006050302/ LBHYD00006131152	సరస్వతి ఎన్‌క్లేవ్, గుర్రంగూడ హెచ్/ఓ నాదర్‌గుల్ గ్రామం, బాలాపూర్ రెవెన్యూ మండలం, రంగా రెడ్డి జిల్లా, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నెం.200/ఏ లోని ఆర్‌సిసి రూఫ్‌తో 1016.75చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగియున్న 140చ.గ.లు లేదా 117.05చ.మీ.ల విస్తీర్ణపు ప్లాట్ నెం.10పై పిటిఐఎన్ నెం.1177000589తో ఇంటి నెం.3-145/7 మొత్తం కవరుచేస్తున్న రుణ పత్రం / ఆస్తి పత్రంలో వివరించినట్లుగా మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.11, దక్షిణం: ప్లాట్ నెం.9, తూర్పు: 25' వెడల్పాటి రోడ్డు, పడమర: 25' వెడల్పాటి రోడ్డు	04/06/2024 Rs. 45,60,946.00/-	03/04/ 2024
15.	వేరెళ్ల వంశీ కృష్ణ/ వేరెళ్ల నర్సయ్య/ ఇ.నెం.17-46/1, శ్రీ నగర్, దిల్‌సుఖ్ నగర్, గాంధీ విగ్రహం దగ్గర, సరూర్ నగర్, హైదరాబాద్-500060/ LBHYD00005182687	లగడపూర్ గ్రామం, లగడపూర్ గ్రామ పంచాయతీ, నిర్మల్ మండల్, నిర్మల్ జిల్లాలోని కోడ్ నెం.1921001 వద్ద సర్వే నెం.ఏ లోని 359.33 3/4 గజాలు లేదా 300.43 చ.మీ.ల విస్తీర్ణపు స్థలంలోని ప్లాట్ నెం.09 కలిగిన ఓపెన్ ప్లాట్ మొత్తం కవరుచేస్తున్న రుణ పత్రం/ఆస్తి పత్రంలో వివరించినట్లుగా, సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.08, దక్షిణం: 30'.00" వైడ్‌రోడ్ (నిర్మల్ నుండి వేగ్యాంపేట), తూర్పు: సర్వే నెం.48, పడమర: తోకల లక్ష్మణ్ ఇల్లు	17/04/2024 Rs. 16,56,017.00/-	06/04/ 2023
16.	పరిమిరెడ్డి గజేంద్ర రెడ్డి/ సుజిత పరిమిరెడ్డి/ ఫ్లాట్ నెం.26, తనీషానగర్, హుడా కాలనీ, మణికొండ, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్- 500075/ LBHYD00005115133	మొదటి షెడ్యూల్ "ఏ" పైన సూచించబడింది: గ్రామం గ్రామ పంచాయితీ & మండలం బాచుపల్లి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ లోని సర్వే నెం. 311 నుండి 313, 317, సర్వే నెం.312 (ఇప్పుడు 312/ఏ/ఇ), 313 (ఇప్పుడు 313/ఏ), 317/పార్ట్, 316, 311, 312/ఏ-1, మరియు 317 లోని స్థలం మొత్తం భాగం, విస్తీర్ణం 9-18 1/2 జిటిఎస్ లేదా 45798.5 చ.గ.లు. ఉత్తరం: పొరుగువారి భూమి, తూర్పు: రోడ్డు, పడమర: పొరుగువారి భూమి, దక్షిణం: రోడ్డు. రెండవ షెడ్యూల్ "బి" పైన సూచించబడింది: ఫ్లాట్ నెం: బిడబ్ల్యు1-507 (అనుబంధం-పి1) హెచ్ఎండిఏ ఆమోదించబడిన ప్లాన్‌లో ఇది ఫ్లాట్ సంబర్: 83గా చూపబడింది మరియు జతచేసిన (అనుబంధం-పి2) ప్రకారం బ్రోచర్‌లో ఇది ఫ్లాట్ నెం.బిడబ్ల్యు1-507గా చూపబడింది) , ఐదవ అంతస్తులో, రియల్ ఎస్టేట్ (నియంత్రణ మరియు అభివృద్ధి) చట్టం, 2016 ప్రకారం నిర్వచించిన విధంగా "కార్పెట్ ఏరియా" కలిగి ఉండటం సుమారు 33.71 చ.కి. చ.మీ.లు (40.32 చ.గ.లకు సమానం.), మరియు బాల్కనీ ప్రాంతం సుమారు 2.390 చ.మీ.లు (2.850 చ.గ.లకు సమానం.), ఉమ్మడి ప్రాంతంలో 20.28చ.మీ.లు (24.27చ.గ.లకు సమానం.) అవిభక్త వాటాతో పాటు మరియు మొత్తం 56.39 చ.మీ.లు (67.43చ.గ.లకు సమానం) విక్రయించదగిన ప్రాంతం మరియు 11.89చ.మీ.ల స్థలంలో నిర్మించబడిన "అవాస్" అని పిలవబడే భవనం పైన వ్రాసిన మొదటి షెడ్యూల్‌లో మరింత ప్రత్యేకంగా వివరించబడింది. ఉత్తరం: ఫ్లాట్ నెం.బిడబ్ల్యు1-506, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడర్, దక్షిణం: ఫ్లాట్ నెం.బిడబ్ల్యు 1-508.	03/05/2024 Rs. 5,33,684.00/-	04/03/ 2024,

నోటీసు సరిగా బట్వాడాఅగుట కొరకు తగిన చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/ మరియు/లేదా వారి హామీదారులు (వర్తించినట్లుగా) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క నియమాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవటంతో పాటు ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజుల కాలవ్యవధిలోగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.

తేది: ఆగస్టు 08, 2024
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

ANJANI PORTLAND CEMENT LIMITED

CIN:L26942TG1983PLC157712 Website Address :www.anjanicement.com
Regd. Office: #6-3-553, Unit No. E3 & E4, 4th Floor,Quena Square Off: Taj Deccan Road, Erramanzil, Hyderabad, Telangana 500082
Tel no: +91-40-23353096

Extract of Un-Audited Consolidated Financial Results for the Quarter ended 30th June, 2024 (Rs in Lakhs except for EPS)

Sl.No.	Particulars	Consolidated			
		Quarter Ended			Year Ended
		30-06-2024	31-03-2024	30-06-2023	31-03-2024
		Un-Audited	Audited	Un-Audited	Audited
1	Total income from Operations	11,578	15,788	15,555	62,390
2	Net Profit for the period (before tax, Exceptional/Extraordinary Items)	(2,131)	(1,002)	(1,510)	(5,038)
3	Net Profit for the period Before Tax, (after Exceptional/ Extraordinary Items)	(2,131)	(1,002)	(1,510)	(5,038)
4	Net Profit for the period After Tax (after Exceptional/Extraordinary Items)	(1,908)	(456)	(1,354)	(3,932)
5	Total Comprehensive Income for the period (Comprising Profit for the period after tax and Other comprehensive income after tax)	(1,901)	(456)	(1,387)	(3,953)
6	Paid up Equity Share Capital	2,937	2,937	2,937	2,937
7	Reserves Excluding Revaluation Reserve	24,612	26,507	29,058	26,507
8	Earnings per Share (EPS) (Basic & Diluted)	(6.47)	(1.50)	(4.58)	(13.30)

Notes:
The above is an extract of the detailed format of Quarterly Financial Results filed with the BSE Ltd and NSE Ltd under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations 2015. The full format of the Results is available on the Stock Exchange website (www.bseindia.com), (www.nseindia.com) and the Company's website (www.anjanicement.com).
The specified items of the standalone financial results of the Company for the quarter ended June 30, 2024 are given below:-

Additional Information on Standalone Financial Results is as follows: (Rs in Lakhs except for EPS)

Sl. No.	Particulars	Standalone			
		Quarter Ended			Year Ended
		30-06-2024	31-03-2024	30-06-2023	31-03-2024
		Un-Audited	Audited	Un-Audited	Audited
1	Revenue from Operations	9,703	12,848	11,066	45,942
2	Profit before Tax (after Exceptional/Extraordinary Items)	(1,062)	(592)	(280)	(1,851)
3	Profit after tax	(1,006)	(163)	(242)	(1,171)
4	Total Comprehensive Income	(1,003)	(170)	(264)	(1,191)

For and on behalf of the Board of Directors of
Anjani Portland Cement Limited

Place : Hyderabad
Date : August 7, 2024

N.Venkat Raju
Managing Director
(DIN 08672963)

Krishna Institute of Medical Sciences Limited
Corporate Identity Number: L55101TG1973PLC040558
Registered office: 1-8-31/1, Minister Road, Secunderabad - 500003,Telangana, India
Website: www.kimshospitals.com, Email: cs@kimshospitals.com,Tel: 040 7122 5000

KIMS HOSPITALS™

STATEMENT OF UNAUDITED STANDALONE AND CONSOLIDATED FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED 30 JUNE 2024 (Rupees in Millions)

S.No	Particulars	Standalone				Consolidated			
		Quarter Ended			Year Ended	Quarter Ended			Year Ended
		30-Jun-24	31-Mar-24	30-Jun-23	31-Mar-24	30-Jun-24	31-Mar-24	30-Jun-23	31-Mar-24
		(Unaudited)	(Audited)	(Unaudited)	(Audited)	(Unaudited)	(Audited)	(Unaudited)	(Audited)
1	Income	3,327	3,087	3,027	12,376	6,930	6,376	6,091	25,112
2	Net profit (Before tax and Exceptional items)	816	675	840	3,182	1,271	1,001	1,186	4,599
3	Net profit before tax (after Exceptional items)	816	675	840	3,182	1,271	1,000	1,186	4,596
4	Net profit after tax (after tax and Exceptional items)	607	482	626	2,353	952	715	867	3,360
5	Total comprehensive income for the year (Comprising income for the year (after tax) and other comprehensive income(after tax)	608	479	628	2,356	953	712	869	3,363
6	Equity share capital (Face value of Rs. 10/- each)	800	800	800	800	800	800	800	800
7	Reserves (excluding revaluation reserve)	18,470	17,864	16,137	17,864	18,274	17,483	16,651	17,483
8	Earnings per share (Face value of Rs.10/- Each): (not annualised) (a) Basic (Rs.) (b) Diluted (Rs.)	7.58 7.58	6.02 6.02	7.83 7.83	29.41 29.41	10.82 10.82	8.18 8.18	10.10 10.10	38.75 38.75

Note: 1. The above is an extract of detailed Unaudited Financial Results filed with Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations 2015. The full format of the Financial Results for the quarter ended 30.06.2024 are available on Stock Exchange(s) website www.bseindia.com, www.nseindia.com and on Compnany's website at www.kimshospitals.com.
2. The above results of the Company have been reviewed by the audit committee and approved by the Board of Directors at their meeting held on 07.08.2024.

By Order of the Board
For Krishna Institute of Medical Sciences Limited
Dr. B. Bhaskara Rao
Chairman & Managing Director
DIN: 00008985

Place: Hyderabad
Date: 07 Aug 2024

MADHUCON PROJECTS LIMITED

CIN: L74210TG1990PLC011114
Regd. Office : 1-7-70, Jublipura, Khammam-507 003, Telangana.
30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు
ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం (రూ. లక్షల్లో)

క్ర. సం	వివరాలు	స్టాండ్‌అలోన్				కన్సాలిడేటెడ్			
		ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరం	ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరం
		30.06.2024 Unaudited	31.03.2024 Audited	30.06.2023 Unaudited	31.03.2024 Audited	30.06.2024 Unaudited	31.03.2024 Audited	30.06.2023 Unaudited	31.03.2024 Audited
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	23,510.05	50,436.20	20,418.53	120,566.74	26,244.03	65,761.47	23,015.54	146,515.73
2	పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(131.42)	(868.19)	(451.18)	(2,030.45)	(666.76)	(1,291.97)	(2,118.94)	(7,085.77)
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను & మినహాయింపుగల ఐటంల తరువాత)	(131.42)	(868.19)	(451.18)	(2,030.45)	(666.76)	(1,291.97)	(2,118.94)	(7,085.77)
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను & మినహాయింపుగల ఐటంల తరువాత)	(512.12)	(270.12)	(356.12)	(1,026.94)	(1,047.46)	(695.18)	(2,023.88)	(6,074.90)
5	ఈక్విటీ వాటా మూలధనం	737.95	737.95	737.95	737.95	737.95	737.95	737.95	737.95
6	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంలకు ముందు) (రూ. 1/- చొప్పున)								
	(ఎ) బేసిక్	(0.69)	(0.37)	(0.48)	(1.39)	(1.30)	0.64	(2.65)	(6.11)
	(బి) డైల్యూటెడ్	(0.69)	(0.37)	(0.48)	(1.39)	(1.30)	0.64	(2.65)	(6.11)

గమనికలు:

1) పై పేర్కొన్న ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు (స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్) ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 06 ఆగస్టు, 2024న నిర్వహించబడిన వారి సంబంధిత సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.
2) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజిలు (ఎన్ఎస్ఇ & బిఎస్ఇ)తో దాఖలు చేయబడిన 30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు త్రైమాసిక/ వార్షిక ఆర్థిక ఫలితాల (స్టాండ్‌అలోన్ & కన్సాడేటెడ్) వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. ఆర్థిక ఫలితాల (స్టాండ్‌అలోన్ & కన్సాడేటెడ్) యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజీల వెబ్‌సైట్ (www.bseindia.com, www.nseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్: www.madhucon.com పై అందుబాటులో ఉంటాయి.
3) కంపెనీ యొక్క ఆపరేషన్లు ప్రాథమికంగా కన్‌స్ట్రక్షన్-ప్రాజెక్టు ఆక్టివిటీస్‌ను కలిగియుంది మరియు ఐఎన్‌డి ఎఎస్-108 "ఆపరేటింగ్ సెగ్మెంట్స్" క్రింద ఏ ఇతర రిపోర్టబుల్ సెగ్మెంట్లు లేవు.
4) గత కాలవ్యవధి యొక్క అంకెలు అవసరమైనచోట రీగ్రూప్/ రీ-అరెంజ్ చేయబడినవి.
5) కంపెనీస్ (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) రూల్స్, 2015 మరియు ఆ తరువాత సంబంధిత అమెండ్‌మెంట్ రూల్స్ యొక్క రూల్ 3తో చదవగల కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133 క్రింద నిర్దేశించినట్లుగా ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఐఎన్‌డి ఎఎస్)తో అనుసరించి ఈ ఆర్థిక ఫలితాలు సిద్ధం చేయబడినవి.

బోర్డు ఉత్తర్వుల మేరకు
For **MADHUCON PROJECTS LIMITED**

Sd/-	Sd/-
N. Seethaiah	**J. Samba Siva Rao**
Managing Director	Director (F & A)
DIN No. 00784491	**DIN: 09526475**

Place: Hyderabad
Date : 06th August, 2024

గత ప్రభుత్వ నిర్వాహకం వల్లే గ్రామపంచాయతీలకు ఇక్కట్లు

- స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంపై హరీశ్‌రావు వ్యాఖ్యల్ని ఖండిస్తున్నా : రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ సీతక్క

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'గ్రామ పంచాయతీలలకు గత ప్రభుత్వం పదేండ్ల కాలంలో రూ.10,170 కోట్లను కేటాయించింది. అందులో కేవలం రూ.5988 కోట్లనే విడుదల చేసింది. మిగిలిన 4181 కోట్లను పెండింగ్‌లోనే పెట్టింది. అంటే 44 శాతం నిధులను ఇతర అవసరాలకు వాడుకున్నది. దానివల్లనే పంచాయతీల్లో అభివృద్ధి కుంటుపడింది.' అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ(సీతక్క) తెలిపారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంపై హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. బుధవారం ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. నేషనల్ రర్బన్ (రూరల్ అర్బన్ మిషన్) పథకానికి సంబంధించి 2019 నుంచి రూ.1200 కోట్ల బిల్లులను గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని విమర్శించారు. ఐదేండ్ల బిల్లులను ఎందుకు పెండింగ్‌లో పెట్టారని హరీశ్‌రావును ప్రశ్నించారు. స్వచ్ఛ భారత్ మిషన్ కింద చేయించిన పనులకు రూ.940 కోట్ల బిల్లులు, రూరల్ ఇంజినీరింగ్ డిపార్ట్ మెంట్‌లో రూ.600 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నూతన పంచాయతీరాజ్ చట్టం తీసుకొచ్చి గ్రామపంచాయతీలకు వాణిజ్య ప్రచారం, మైనింగ్, ఆక్ట్రాయ్ పన్నులను లేకుండా చేసిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకోచ్చిన జీఎస్టీ పన్నుల విధానంలో పంచాయితీలు ఆదాయ మార్గాలు కోల్పోయాయని తెలిపారు. స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సిఫారసుల మేరకు పంచాయతీలకు గత ప్రభుత్వం ఇవ్వలేదని విమర్శించారు. రాష్ట్ర ఆదాయంలో స్థానిక ప్రభుత్వాలకు 11 శాతం నిధులు కేటాయించాలనీ, అందులో నుంచి జీపీలకు 61 శాతం ఇవ్వాలని నిబంధనను భేఖాతరు చేసిందని పేర్కొన్నారు. వాటా ప్రకారం పంచాయతీలకు నిధులిస్తే సమస్యలు ఉండకపోయేవని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో కనీసం పాల్గొనకుండా ఫక్తు రాజకీయాలు చేయడం హరీష్ రావు మానుకోవాలని హితవు పలికారు. బీఆర్ఎస్ హయాంలోనే సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారనే విషయాన్ని ఆయన గుర్తుకుతెచ్చుకోవాలని సూచించారు. వర్షాకాలం సీజన్ అయిపోయాక కేసీఆర్ జన్మదినం కోసం ఫిబ్రవరిలో మొక్కలు నాటించిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదనీ, హరితహారం పేరుతో ఆర్భాటాలు చేసిందని విమర్శించారు. ఆర్భాటాలు లేకుండా గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొంటున్నారనీ, ఇది హరీశ్‌రావుకు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. మూడు రోజుల్లోనే 25 లక్షల మొక్కలు నాటామనీ, 29 వేల కిలోమీటర్ల రహదారులు, 18 వేల కిలోమీటర్లకు పైగా డ్రయినేజీ కాలువలను శుభ్రపరిచామని తెలిపారు.

బిట్స్ పిలానీలో క్రెన్స్ ప్రారంభం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బిట్స్ పిలానీ హైదరాబాద్ ప్రాంగణంలో సెంటర్ ఫర్ రీసెర్చ్ ఎక్సలెన్స్ ఇన్ నేషనల్ సెక్యూరిటీ (క్రెన్స్)ని ప్రారంభించారు. దేశ భద్రతకు సంబంధించి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం, సంయుక్తంగా పరిశోధన చేయడం, నైపుణ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఉన్నది. డీఆర్‌డీవో, ఇస్రో, డీఏఈతో ఒప్పందం కుదుర్చుకుని దేశ భద్రతలో క్రెన్స్ క్రియాశీలకపాత్ర పోషించనుంది. డీఆర్‌డీవో మాజీ ఛైర్మెన్ జి సతీశ్‌రెడ్డి క్రెన్స్‌ను బుధవారం ప్రారంభించారు. గొప్ప లక్ష్యంతో ఆవిర్భవించిన క్రెన్స్‌ను అభినందించారు. ప్రపంచంలో పలు దేశాల్లో యుద్ధం జరుగుతున్న ఈ సమయంలో కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆవిష్కరించడం ఎంతో అవసరమని అన్నారు. హైదరాబాద్ భౌగోళిక ప్రాంతంలో క్రెన్స్‌ను ప్రారంభించడం ఎంతో ప్రయోజనం కలిగిస్తుందన్నారు. ఇక్కడ ఉండే రక్షణ సంస్థలతో కలిసి పనిచేసేందుకు దోహదపడుతుందని చెప్పారు. డిఫెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ వైస్ చాన్సలర్ నారాయణమూర్తి, బిట్స్ పిలానీ వైస్ చాన్సలర్ వి రామ్‌గోపాల్‌రావు, బిట్స్ పిలానీ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ డీన్ సంకేత్ గోయెల్ తదితరులు పాల్గొన్నారు.

చేనేతను ప్రోత్సహించే కార్యక్రమాలకు శ్రీకారం

- నేతన్నలకు జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని చేనేత కార్మికులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. చేనేతను ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టబోతున్నామని పేర్కొన్నారు. బుధవారం ఈ మేరకు సీఎం ట్వీట్ చేశారు. స్వాతంత్ర్య సంగ్రామంలో చేనేత ఒక సాధనమైనదనీ, నేటి తెలంగాణ పునర్నిర్మాణంలోనూ ప్రధానంగా నిలిచిందని తెలిపారు. చేనేతకు పునర్జీవనం కల్పించడాన్ని ప్రజాప్రభుత్వం బాధ్యతగా భావిస్తున్నట్టు పేర్కొన్నారు. మహిళా శక్తి గ్రూపులు, ప్రభుత్వ శాఖల ద్వారా చేనేతను ప్రోత్సహించేందుకు కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు.

పాలిటెక్నిక్ లెక్చరర్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు సెప్టెంబర్ 20 నుంచి ధ్రువపత్రాల పరిశీలన

- టీజీపీఎస్సీ వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని సాంకేతిక విద్యాశాఖ పరిధిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లో లెక్చరర్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు వచ్చేనెల 20 నుంచి ధ్రువపత్రాల పరిశీలన ప్రారంభం కానుంది. ఈ మేరకు టీజీపీఎస్సీ కార్యదర్శి ఈ నవీన్ నికోలస్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జనరల్ అభ్యర్థులను 1:2 నిష్పత్తిలో, వికలాంగులను 1:5 నిష్పత్తిలో ధ్రువపత్రాల పరిశీలన కోసం ఎంపిక చేశామని తెలిపారు. వచ్చేనెల 26 వరకు ఆరు రోజులపాటు ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుందని వివరించారు. ప్రతిరోజూ ఉదయం 10.30 గంటల నుంచి హైదరాబాద్‌లోని నాంపల్లిలో ఉన్న టీజీపీఎస్సీ కార్యాలయంలో ఈ ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. అదేనెల 19 నుంచి 28 వరకు వెబ్‌ఆప్షన్ల నమోదుకు లింకు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు **www.tspsc.gov.in** వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. పాలిటెక్నిక్ కాలేజీల్లో 247 లెక్చరర్ పోస్టుల భర్తీకి 2022, డిసెంబర్ ఏడో తేదీన టీజీపీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే.

235 డాక్టర్ల పోస్టుల భర్తీకి వైద్యారోగ్యశాఖ నోటిఫికేషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్‌లోని ఉస్మానియా, గాంధీ ఆస్పత్రుల్లో వివిధ స్థాయిల్లోని 235 డాక్టర్ల పోస్టుల భర్తీకి వైద్యారోగ్యశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఉస్మానియా ఆసుపత్రిలో ప్రొఫెసర్లు-8, అసోసియేట్ ప్రొఫెసర్లు- 23, అసిస్టెంట్ ప్రొఫెసర్లు-111, సీనియర్ రెసిడెంట్ డాక్టర్లు-33 మొత్తం 175 ఖాళీలను భర్తీ చేయనున్నారు. గాంధీ ఆసుపత్రిలో ప్రొఫెసర్లు-3, అసిస్టెంట్ ప్రొఫెసర్లు - 29, సీనియర్ రెసిడెంట్ డాక్టర్లు-29, ట్యూటర్లు-4 మొత్తం 60 ఖాళీలను భర్తీ చేయనున్నారు. వీటి కోసం ఆగస్టు 9న ఇంటర్వ్యూ, 12న ధ్రువపత్రాల పరిశీలన, 13న అభ్యంతరాల స్వీకరణ, 14న ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నారు. 9న ఉదయం 10.30 గంటలకు గాంధీ మెడికల్ కాలేజ్ పరిపాలనా భవనంలో, ఉస్మానియా మెడికల్ కాలేజ్ అకడమిక్ బ్లాక్‌లో వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. ఈ పోస్టులన్నింటిని కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నారు.

వామ్మో.. ఉస్మానియా..!

- పరిస్థితులను చూసి జంకుతున్న బదిలీపై వచ్చిన వైద్యులు
- గత అడ్మినిస్ట్రేషన్‌పై తీవ్ర విమర్శలు
- రోగులకు కనీస సేవలందించలేని దుస్థితి
- సవాళ్ల మధ్యే కొత్త వైద్యుల విధుల నిర్వహణ



నవతెలంగాణ- సిటీబ్యూరో

ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో సమస్యలు.. పరిస్థితులపై ఇటీవల బదిలీపై వచ్చిన సీనియర్ వైద్యులు తలలు పట్టుకుంటున్నారు. ఇక్కడి పరిస్థితులు, రాజకీయాలు, స్టాఫ్ వైఖరిపై కొందరు వైద్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గత అడ్మినిస్ట్రేషన్ అర్థంగాక, ప్రస్తుత అడ్మినిస్ట్రేషన్ సెట్ కాక బదిలీపై వచ్చిన వైద్యులకు ఏం చేయాలో పాలుపోని పరిస్థితి. మందుల ఇండెంట్ల ప్రాసెస్ మొదలు పీజీలకు అరకొర శిక్షణ, ఓపీ స్టోర్ డ్యూటీ రోస్టర్, సిబ్బంది పనితీరు పట్ల పెదవి విరుస్తున్నారు. వైద్యుల మధ్య కొరవడిన సమన్వయం, గత ఆర్ఎంఓ-1 విధులకు గల ఆటంకాలు, సీనియర్ వైద్యులకు దక్కుతున్న గౌరవం, రోగులకు అందుతున్న వైద్య సేవల పట్ల ఆవేదన చెందుతున్నారు. వర్క్ లోడ్ ఎక్కువగా ఉండటం, కొందరికి పని విధానం తెలియకపోవడం, మందుల సప్లరు, మార్చురీ నిర్వహణ, ఓపీ విధానం, కాంట్రాక్టర్ల వ్యవహార శైలి పట్ల సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. ఇక దీనికితోడు ఇటీవల సాధారణ బదిలీల్లో భాగంగా ఉస్మానియాలో ఖాళీ అయిన స్థానాల్లో కొందరు వైద్యులు జాయిన్ కాకపోవడం గమనార్హం. ఇలాంటి సవాళ్ల మధ్య విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అవస్థలు వర్ణనాతీతం.

గతంలో అసలేం జరిగింది..?

ఆస్పత్రి ఉన్నతాధికారుల రూల్స్, ఆర్డర్స్ పట్ల దాదాపు అందరూ ఇబ్బందులు ఎదుర్కొన్నవారే. సిబ్బందికి ఎక్కడా పూర్తి స్వేచ్ఛను ఇవ్వలేదని సమాచారం. కనీసం వారి బాగోగుల గురించి సహచరులతో పంచుకునే పరిస్థితి కూడా లేకుండా పోయేది. సూపరింటెండెంట్ అన్ని విషయాల్లోనూ అంతా తానై వ్యవహరించడం ఆర్ఎంఓలు మొదలు, క్షేత్ర స్థాయి సిబ్బంది వరకు ఎవరికీ నచ్చలేదని టాక్. ఆర్ఎంఓలు కనీసం మీడియాకు ఓపీ సమాచారం కూడా ఇవ్వలేని పరిస్థితి ఉందంటే గత పాలనా వ్యవహార శైలి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. వెహికిల్స్ పార్కింగ్ మొదలు క్షేత్ర స్థాయి సిబ్బంది విధుల నిర్వహణ వరకు అన్ని విషయాల్లోనూ గత ఉన్నతాధికారి హస్తం ఉండేదనే చర్చ నడుస్తోంది. ఆయన అనుమతి లేకుండా చీమ కుట్టినా.. వారు శిక్షార్హులే అన్న తీరు నడిచిందన్న గుసగుస వినిపిస్తున్నది.

గతంలో కాలం చెల్లిన మందులు ఇవ్వడంతో పరిస్థితి విషమించి ఓ మహిళ మృతిచెందితే.. అందుకు గల కారకులను కాకుండా.. నర్సులపై చర్యలు తీసుకోవడం అప్పట్లో తీవ్ర చర్చనీయాంశమైంది. అప్పటి నుంచి సూపరింటెండెంట్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సొంత రూల్స్‌ను అమలు చేశారనీ, లోపాలను కప్పిపుచ్చుకోవడానికి రాష్ట్రంలో ఎక్కడా లేని నియమ నిబంధనలను 'ఉస్మానియా'లో అమలు చేశారని తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. పరిపాలనా లోపాలను కప్పిపుచ్చుకోవడానికి ఇతరులను బలి చేసే వారనే చర్చ కూడా నడుస్తోంది.

గత పాలనపై చర్చ

ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో గత పాలన, అడ్మినిస్ట్రేషన్ పట్ల ప్రస్తుతం జోరుగా చర్చ నడుస్తోంది. గత సూపరింటెండెంట్ 'వన్ మ్యాన్ షో' ఇటీవల బదిలీపై వచ్చిన వైద్యులకు ఇబ్బందికరంగా మారింది.

క్షేత్ర స్థాయి నుంచి సూపరింటెండెంట్ వరకు అడ్మినిస్ట్రేషన్ అస్తవ్యస్తంగా ఉంది. నిత్యం వేలాది మందికి వైద్య సేవలందించే ఆస్పత్రిని గత పాలకులు పట్టించుకోకపోవడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఆస్పత్రి అభివృద్ధి, రోగులకు మెరుగైన సేవల గురించి ఏనాడూ ఆలోచించిన దాఖలాలు లేవని కొందరు గుసగుసలాడుతున్నట్టు వినికిడి. గత సూపరింటెండెంట్ 'నేనే రాజు.. నేనే మంత్రి' అనే తీరుతో క్షేత్ర స్థాయి నుంచి ఆర్ఎంఓల వరకు ఇబ్బందులు ఎదుర్కొన్నారన్న తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయలేక, సూపరింటెండెంట్‌ను ప్రశ్నించలేక ఇబ్బందులు పడినవారు అధికంగా ఉన్నట్టు చర్చ నడుస్తోంది. ఇప్పుడు కొత్త అడ్మినిస్ట్రేషన్ రూపుదిద్దుకుంటుండటంతో గత అడ్మినిస్ట్రేషన్‌లోని లోపాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. కొందరు బహిరంగంగా మాట్లాడుకుంటుంటే, మరికొందరు రహస్యంగా చర్చించుకుంటున్నారు.

ఆర్ఎంఓలు డమ్మీ..

సాధారణ బదిలీలకు ముందు వరకు ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో పని చేసిన ఆర్ఎంఓలు అందరూ డమ్మీలేనన్న ఆరోపణలున్నాయి. డ్యూటీ ఆర్ఎం మొదలు అడ్మినిస్ట్రేషన్ ఆర్ఎంఓ విధుల వరకు అన్నింటిలోనూ గత సూపరింటెండెంట్ కలుగజేసుకుని వారి విధులకు ఆటంకం కలిగించేవారని పలువురు చర్చించుకుంటున్నారు. సూపరింటెండెంట్ తర్వాత ముఖ్యమైన పోస్టు ఆర్ఎంఓ-1. ఈ పోస్టులో ఉన్న ఆర్ఎంఓ సూపరింటెండెంట్ వ్యవహార శైలి పట్ల తీవ్ర ఇబ్బందులు పడ్డట్టు వినికిడి. అడ్మినిస్ట్రేషన్ ఆర్ఎంఓను డమ్మీని చేసి సూపరింటెండెంట్ ఇష్టానుసారంగా వ్యవహరించే వారనే విమర్శలూ లేకపోలేదు. పేరుకే ఆర్ఎంఓలు.. పెత్తనం అంతా సూపరింటెండెంట్‌దే అనే తరహాలో పరిపాలన ఉండడటంతో చేసేదేమీ లేక అందరూ సైలెంట్ అయిపోయి.. ఇప్పుడు అడ్మినిస్ట్రేషన్ మార్పుతో కాస్త ఊరిపి పీల్చుకుంటున్నట్టు తెలుస్తోంది.

ఒకరి అవయవదానంతో ముగ్గురికి ప్రాణదానం

ఈఎస్ఐసీ ఆస్పత్రిలో తొలిసారి అవయవమార్పిడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తి కుటుంబం ఆ విచారంలోనూ ఇతరుల ప్రాణాలను నిలబెట్టేందుకు ముందుకొచ్చింది. హైదరాబాద్ సనత్‌నగర్‌లోని ఈఎస్ఐసీ ఆస్పత్రిలో 45 సంవత్సరాల పురుషుడొకరు బ్రెయిన్‌డెడ్ అయినట్టు వైద్యులు నిర్ధారించారు. ఈ పరిస్థితిలో ఆస్పత్రి న్యూరో సర్జరీ విభాగం అధిపతి డాక్టర్ శ్యాంసోన్ బృందం ఆ వ్యక్తి కుటుంబానికి అవయవదానంలోని ఉన్నత లక్ష్యాలను వివరించారు. దీంతో ఆ కుటుంబం బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి అవయవాలను దానం చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. ఆ వ్యక్తి నుంచి సేకరించిన ఒక మూత్రపిండాన్ని 50 సంవత్సరాల మహిళా రోగి అమర్చారు. ఆమె గత నాలుగేండ్ల నుంచి డయాలసిస్‌పై జీవితాన్ని కొనసాగిస్తున్నది.కాగా ఈఎస్ఐసీ ఆస్పత్రిలో తొలసారిగా అవయవమార్పిడి శస్త్రచికిత్స నిర్వహించి విజయవంతంగా ముగించినట్టు వైద్యులు తెలిపారు. మరో మూత్రపిండంతో పాటు కాలేయాన్ని ఉస్మానియా ఆస్పత్రికి ఇవ్వగా వాటితో మరో ఇద్దరు రోగులకు ప్రాణదానం చేశారు. అవయవమార్పిడి శస్త్రచికిత్సను డాక్టర్ మధు, డాక్టర్ సందీప్‌తో పాటు చీఫ్ ట్రాన్స్ ప్లాంట్ సర్జన్లు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ పాండురంగారావు, అనేస్తీషియా హెడ్ డాక్టర్ నాగార్జున, నెఫ్రాలజీ హెడ్ డాక్టర్ ధనలక్ష్మి తమ బృందాలతో కలిసి పూర్తి చేశారు.

పోరాటాల ఫలితమే.. అధికారికంగా గిరిజన దినోత్సవాలు

తెలంగాణ గిరిజన సంఘం

నవతెలంగాణ బ్యూరో -హైదరాబాద్

గిరిజనుల పోరాట ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ ఆదివాసీ గిరిజన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసిందని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం ధర్మానాయక్, ఆర్ శ్రీరాంనాయక్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రపంచ ఆదివాసీ గిరిజన హక్కుల దినోత్సవాన్ని ఆగస్టు 9న అధికారికంగా నిర్వహించాలని ఎన్నో ఏండ్లుగా ఆందోళనలు నిర్వహిస్తున్నదని గుర్తు చేశారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వమిచ్చిన ఉత్తర్వుల్లో నిధులు కేటాయించకపోవటం అన్యాయమని తెలిపారు.నిధులు కేటాయించకుండా ఉత్సవాలను ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. గిరిజన సంఘాలను భాగస్వామ్యం చేయకుండా కేవలం ప్రజా ప్రతినిధులు, అధికారులతోనే నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొనడం ఆదివాసీ గిరిజన సంఘాలను అవమానించడమేనని పేర్కొన్నారు. గిరిజన సంక్షేమ శాఖ అధికారులు తక్షణం స్పందించి గిరిజన సంఘాలను కూడా ఆహ్వానించాలని జిల్లాల అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

NOTICE

NOTICE is hereby given that the **Folio Number: 07176210 containing Certificate(s): 62668 bearing distinctive numbers: 32374542 - 32375621 for Equity Shares Nos (80) of UltraTech Cement Ltd standing in the name(s) of Venkateswara Swamy Swarna** has/have been lost or misplaced and the undersigned has / have applied to the Company to issue duplicate Certificate(s) for the said shares. Any person who has any claim in respect of the said shares should write to our Registrar, KFin Technologies Limited. Selenium Tower B, Plot 31-32, Gachibowli, Financial District,Hyderabad-500032 within one month from this date else the company will proceed to issue duplicate Certificate(s).

Venkateswara Swamy Swarna
Date: 08-08-2024

నేడు పలు జిల్లాలకు భారీ వర్ష సూచన

ఎక్కువ ప్రాంతాల్లో మోస్తరు వాన పడే అవకాశం

బుధవారం 504 ప్రాంతాల్లో వర్షపాతం

ఖమ్మం జిల్లా గంగారంలో 10.8 సెంటీమీటర్ల భారీ వర్షం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో గురువారం పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే సూచనలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి డాక్టర్ కె.నాగరత్న హెచ్చరించారు. అయితే, ఎక్కువ ప్రాంతాల్లో మోస్తరు వానలు పడే అవకాశముందని తెలిపారు. ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేశారు. ఆ జాబితాలో ఆదిలాబాద్, కొమ్రంభీమ్ అసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులంబ గద్వాల జిల్లాలున్నాయి. ఆ జిల్లాలో భారీ వర్షం అక్కడక్కడా పడే అవకాశముంది. తెలంగాణ మీదుగా నైరుతి రుతుపవనాలు చురుగ్గా కొనసాగుతున్న నేపథ్యంలో బుధవారం ఉదయం 8:30 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు 504 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. ఖమ్మం జిల్లా సత్తుపల్లి గంగారంలో అత్యధికంగా 10.85 సెంటీమీటర్ల భారీ వర్షం పడింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం మద్దుకూరు, చుంచుపల్లి మండలం గరిమెళ్లపాడు, దమ్మపేట మండలం నాగుపల్లె, మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో భారీ వర్షాలు పడ్డాయి. 145 ప్రాంతాల్లో మోస్తరు వాన పడింది. మిగతా ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసింది.

దోస్త్ ప్రత్యేక విడతలో 44,683 మందికి సీట్ల కేటాయింపు

- రేపటి వరకుసెల్ఫ్ రిపోర్టింగ్ గడువు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీఏ, బీఎస్సీ, బీకాం, బీకాం ఒకేషనల్, బీకాం ఆనర్స్, బీఎస్‌డబ్ల్యూ, బీబీఏ, బీసీఏ, బీబీఎం, బీసీఏ కోర్సుల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్)కు సంబంధించి ప్రత్యేక విడత సీట్లను ఉన్నత విద్యామండలి బుధవారం కేటాయించింది. ఈ మేరకు దోస్త్ కన్వీనర్, ఉన్నత విద్యామండలి ఛైర్మెన్ ఆర్ లింబాద్రి, ఉన్నత విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దోస్త్ ప్రత్యేక విడతలో 46,538 మంది అభ్యర్థులు వెబ్‌ఆప్షన్లను నమోదు చేశారని వివరించారు. వారిలో 44,683 మందికి సీట్లు కేటాయించామని తెలిపారు. అందులో మొదటి ప్రాధాన్యత ద్వారా 38,760 మంది, రెండో ప్రాధాన్యత ద్వారా 5,923 మంది సీట్లు సాధించారని పేర్కొన్నారు. విద్యార్థులు తక్కువ వెబ్‌ఆప్షన్లను నమోదు చేయడం వల్ల 1,855 మందికి సీట్లు కేటాయించలేదని తెలిపారు. దోస్త్ ప్రత్యేక విడతలో కామర్స్ కోర్సులో చేరేందుకే ఎక్కువ మంది విద్యార్థులు మొగ్గు చూపారని వివరించారు. కామర్స్‌లో 16,200 మందికి, ఆర్ట్స్‌లో 7,490 మందికి, లైఫ్ సైన్సెస్‌లో 9,151 మందికి, ఫిజికల్ సైన్స్‌లో 7,624 మందికి, డీ ఫార్మసీలో 57 మందికి, ఇతర కోర్సుల్లో 4,161 మంది కలిపి మొత్తం 44,683 మందికి సీట్లు కేటాయించామని పేర్కొన్నారు. సీట్లు పొందిన విద్యార్థులు శుక్రవారం వరకు దోస్త్ వెబ్‌సైట్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని సూచించారు.

NOTICE

NOTICE is hereby given that the **Folio Number: 07176210 containing Certificate(s): 62656 bearing distinctive numbers: 2968240 - 2968339 for Equity Shares Nos (100) and 227872 bearing distinctive numbers: 141968856 - 141968955 for Equity Shares Nos (100) of Larsen & Toubro Ltd standing in the name(s) of Venkateswara Swamy Swarna** has/have been lost or misplaced and the undersigned has /have applied to the Company to issue duplicate Certificate(s) for the said shares. Any person who has any claim in respect of the said shares should write to our Registrar, KFin Technologies Limited. Selenium Tower B, Plot 31-32, Gachibowli, Financial District,Hyderabad-500032 within one month from this date else the company will proceed to issue duplicate Certificate(s).

Venkateswara Swamy Swarna
Date: 08/8/2024

ఆగస్ట్ 24, 25 తేదీల్లో హైదరాబాద్ మారథాన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రపంచ అథ్లెటిక్స్ గుర్తింపు పొందిన హైదరాబాద్ మారథాన్‌ను ఆగస్ట్ 24,25 తేదీల్లో నిర్వహిస్తున్నట్టు రేస్ డైరెక్టర్ రాజేష్ వెచ్చా ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ ద్వారా నిర్వహించబడుతున్న ఈ ఈవెంట్ దేశంలోనే రెండవ అతి పెద్ద మారథాన్ అని తెలిపారు. రేస్‌లో పాల్గొనేందుకు ఇప్పటి వరకు 25,200 మంది రన్నర్లు తమ పేర్లు నమోదు చేసుకున్నారని వివరాలు వెల్లడించారు. విజేతలకు బహుమతుల రూపంలో రూ.44 లక్షల నగదును అందజేయనున్నట్టు పేర్కొన్నారు. ఆగస్ట్ 25న నిర్వహించే ప్రధాన మారథాన్ హుస్సేన్ సాగర్ లేక్ నుంచి రాజ్ భవన్ రోడ్, కేబీఆర్ పార్క్, జూబ్లీహిల్స్ రోడ్ నెం. 45, దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జ్, బయో డైవర్సిటీ జంక్షన్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ మీదుగా గచ్చిబౌలి స్టేడియం వరకు సాగుతుందని తెలిపారు.

DIPLOMA SPOT ADMISSIONS 2024-25

Applications are invited from the eligible candidates as per the rules of Government of Telangana/ SBTET in force for the Left over seats in Diploma courses under Convener quota and minority quota for the academic year 2024-25. Qualified / not qualified students belonging to Telangana State can also apply

Name of the College	CS		ES	
	Counselling	Minority	Counselling	Minority
St. Mary's Group of Institutions	34	150	-	-
St. Mary's Engineering College	15	90	60	60

Deshmukhi Village, Pochampally Mandal, Yadadri Bhongir District - 508 284. Ph.: 9010455590/91/92

Abbreviations: CS : Computer Science & Engineering ES: Embedded Systems

Submission of applications: 08.08.2024 to 11.08.2024.
Spot Admissions: 12.08.2024

ఉపాధ్యాయులు, అధ్యాపకుల కోసం ఈజీపాస్ వెబ్‌పోర్టల్

- బదిలీ, డిప్యూటేషన్, ఓడీ కావాలంటే దరఖాస్తు చేసుకోవాల్సిందే
- 2,3 రోజుల్లో అందుబాటులోకి వెబ్‌సైట్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



(ఫైల్)

రాష్ట్రంలో పాఠశాలలు, కాలేజీల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకులు బదిలీ, డిప్యూటేషన్, ఆన్ డ్యూటీ (ఓడీ) కోసం దరఖాస్తు చేసుకోవడానికి ప్రత్యేకంగా ఈజీపాస్ వెబ్‌పోర్టల్‌ను అందుబాటులోకి తేవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రెండు, మూడు రోజుల్లో అది అందుబాటులోకి వచ్చే అవకాశమున్నది. మంగళవారం కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఇంటర్ విద్యాశాఖ సంచాలకులు శృతి ఓజా, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డితోపాటు ఇతర ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. అందులో ఈ వెబ్‌పోర్టల్‌ను అందుబాటులోకి తేవాలని నిర్ణయించినట్టు తెలిసింది. ఇంకోవైపు బదిలీ, డిప్యూటేషన్, ఓడీ కోసం దరఖాస్తులను పరిశీలించి వాటిని పరిష్కరించేందుకు అధికారుల కమిటీని ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. ఈ కమిటీలో కళాశాల విద్యాశాఖ కమిషనర్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఉన్నత విద్యామండలి కార్యదర్శి, ఇంటర్ విద్యాశాఖ డైరెక్టర్ సభ్యులుగా ఉంటారనీ, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారని ప్రకటించింది. బదిలీ, ఓడీ, డిప్యూటేషన్ కోసం ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఆ కమిటీకి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. వాటిని పరిశీలించి ఆ కమిటీ బదిలీ, డిప్యూటేషన్, ఓడీలపై నిర్ణయం తీసుకుంటుంది.

PALRED TECHNOLOGIES LIMITED

pTron

Regd. Office: Plot No. 2, 8-2-703/2/B, Road Number 12, Banjara Hills, Hyderabad, Telangana – 500034. Tel: 91-40-67138810, E-mail: company@palred.com, Website: www.palred.com, www.latestone.com, CIN: L72200TG1999PLC033131.

30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో, వాటా ఒక్కింటికి రాబడి మినహా)

క్ర. సం	వివరాలు	స్టాండ్‌అలోన్				కన్సాలిడేటెడ్			
		ముగిసిన త్రైమాసికం 30.06.2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 31.03.2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 30.06.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంవత్సరం 31.03.2024 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన త్రైమాసికం 30.06.2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 31.03.2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 30.06.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంవత్సరం 31.03.2024 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	37.50	37.50	37.50	150.00	1932.19	2233.18	3305.38	11598.70
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	91.33	93.41	75.11	290.95	-201.39	-104.82	-117.80	-509.70
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	91.33	-107.24	75.11	90.30	-201.39	-104.82	-117.80	-509.70
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	91.33	-107.24	75.11	90.30	-201.39	-104.82	-117.80	-509.70
5	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	91.17	-107.97	75.15	89.68	-204.71	-131.07	-122.69	-513.36
7	ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/- చొప్పున)	1223.26	1223.26	1223.26	1223.26	1223.26	1223.26	1223.26	1223.26
8	ఇతర ఈక్విటీ				5334.45				4405.43
9	వాటా ఒక్కింటికి రాబడి (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) (రూ.10/- చొప్పున) బేసిక్	0.75	-0.88	0.61	0.74	-1.14	-0.52	-0.64	-2.80
	డైల్యూటెడ్	0.75	-0.88	0.61	0.74	-1.14	-0.52	-0.64	-2.80

గమనికలు:
1) 30 జూన్, 2024తో త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 07 ఆగస్టు, 2024న నిర్వహించబడిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.
2) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33ను అనుసరించి 30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు పాల్‌రెడ్ టెక్నాలజీస్ లిమిటెడ్ యొక్క ఆర్థిక ఫలితాలపై పరిమిత సమీక్ష రిపోర్టును చట్టబద్ధమైన ఆడిటర్లు జారీచేశారు.
3) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేయబడిన 30 జూన్, 2024తో ముగిసిన 1వ త్రైమాసికం కొరకు స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికపు ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు ఎక్స్ఛేంజి వెబ్‌సైట్లు అనగా www.nseindia.com & www.bseindia.com పై మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.palred.com పై అందుబాటులో ఉంటాయి.

FOR PALRED TECHNOLOGIES LIMITED
సం/-
పి.సుప్రియా రెడ్డి
చైర్‌పర్సన్ & మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00055870

ప్రదేశం: హైదరాబాద్
తేది: 07-08-2024

ఫ్రీ జర్నీకి..బస్సులేవి..!

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి/సిటీ బ్యూరో

డిసెంబర్ 9న రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా మహాలక్ష్మి పేరిట మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని ప్రారంభించింది. అప్పటి నుంచి బస్సుల్లో రద్దీ విపరీతమైంది. రాష్ట్రంలో మూడు జోన్లు, 11 రీజియన్ల పరిధిలో 95 ఆర్టీసీ డిపోలున్నాయి. వీటి పరిధిలో 364 బస్‌స్టేషన్లున్నాయి. పాతవి, కొత్తవి కలిపి పది వేల బస్సులు నడుస్తున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లా రీజియన్ పరిధిలో 8 డిపోలున్నాయి. వీటి పరిధిలో 680 బస్సులు నడుస్తున్నాయి. నిత్యం 2.05 లక్షల కిలోమీటర్ల మేర బస్సులు ప్రయాణిస్తూ 2.60 లక్షల మంది ప్రయాణికుల్ని గమ్యస్థానాలకు చేరుస్తున్నాయి. మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీకి ఆదాయం సమకూరుతున్నది నిజమే అయినా ప్రయాణికులు మాత్రం నరకం అనుభవిస్తున్నారు.

పెరిగిన ప్రయాణికులు.. ఆదాయం..

మహాలక్ష్మి పథకం ప్రారంభం కాకముందు ఆర్టీసీ వేరు.. ఉచిత ప్రయాణం ప్రారంభమయ్యాక ఆర్టీసీ వేరు అని చెప్పాలి. గతంలో ఆర్టీసీ బస్సులు నడవడమే గగనమైంది. ప్రస్తుతం బస్సుల్ని నడపడం కష్టమవుతోంది. రాష్ట్రంలో ఉచిత ప్రయాణానికి ముందు ప్రతి రోజూ రూ.16 నుంచి 17 కోట్ల ఆదాయం సమకూరేది. అప్పట్లో ఆక్యుపెన్సీ రేషియో (ఓఆర్) 64 శాతముండేది. అప్పట్లో రోజుకు 30 లక్షల మంది వరకే ప్రయాణించేది. ప్రస్తుతం రాష్ట్రంలో సగటున 45 నుంచి 50 లక్షల మంది వరకు ప్రయాణిస్తున్నారు. అందులో 30 లక్షల వరకు మహిళలే ఉంటున్నారు. అంటే 62 శాతం మంది మహిళా ప్రయాణికులే ఉంటున్నారు. ప్రయాణికుల సంఖ్య పెరిగినందున ఆర్టీసీకి రోజువారీగా ప్రస్తుతం రూ.20 కోట్ల మేరకు ఆదాయం సమకూరుతోంది. నగదు రూపంలో రూ.10 నుంచి 11 కోట్ల వరకు ఉంటుంది. దాంతోనే డీజిల్, నిర్వహణ ఖర్చులు, జీతభత్యాలు నెట్టుకొస్తున్నారు. మహిళల ఉచిత టికెట్లకు సంబంధించిన రియంబర్స్‌మెంట్ డబ్బుల్ని ప్రభుత్వం క్యాటరీలుగా ఆర్టీసీకి చెల్లిస్తోంది. ఉమ్మడి మెదక్ రీజియన్ పరిధిలోనూ ఉచితానికి ముందు రోజు 1.80 లక్షల మంది మాత్రమే ప్రయాణించేవారు. ప్రస్తుతం 2.60 లక్షల మంది ప్రయాణిస్తున్నారు. అంటే 80 లక్షల మంది ప్రయాణికులు పెరిగారంటే అది ఉచిత ప్రయాణం వల్లనే. ఆక్యూపెన్సీ రేషియో కూడా గతంలో 70 శాతం ఉండగా ప్రస్తుతం 98 శాతానికి పెరిగింది.

చాలని బస్సులు.. పెరగని రూట్లు

ఆర్టీసీలో ఉచిత ప్రయాణం వల్ల ప్రయాణికుల సంఖ్య విపరీతంగా పెరిగినప్పటికీ రద్దీకి తగినట్టుగా బస్సుల్ని పెంచలేదు. ఇటీవల 1325 కొత్త బస్సుల్ని ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. వీటిలో పల్లె వెలుగు 712, ఎక్స్‌ప్రెస్‌లు 400, డీలక్స్‌లు 75, ఇతర బస్సులు 138 వరకు ఉన్నాయి. అయితే పాత బస్సుల్లో వేల బస్సులు నడపలేని స్థితికి చేరాయి. డిసెంబర్ 2023 నుంచి ఇప్పటి వరకు ఏడు నెలల కాలంలో ఉచిత ప్రయాణం వల్ల ప్రతి బస్సులో 45 మందికి బదులు 80 మందికిపైనే ప్రయాణిస్తుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. రెండు మూడు గంటల పాటు నిల్చుండి ప్రయాణిస్తే తప్ప.. గమ్యస్థానం చేరలేని పరిస్థితి నెలకొంది. ఓవర్‌లోడ్ పడి బస్సులు దెబ్బతిన్నాయి. ప్రతి ఏటా కొన్ని బస్సుల కాలపరిమితి మీరి మూలకు పడేయాల్సి వస్తది. ఈ లెక్కన చూస్తే ఇటీవల పెరిగిన బస్సులు ప్రయాణికుల రద్దీని ఏ మాత్రం తగ్గించలేవు. ముఖ్యంగా హైదరాబాద్‌కు చేరుకునేందుకు 33 జిల్లా కేంద్రాల నుంచి ప్రధాన రహదారుల రూట్లల్లో నడిచే బస్సులు సరిపోవడంలేదు. అలాగే ఇప్పటికే అనేక మండల కేంద్రాల్లోనూ బస్సులు నడవట్లేదు. ఊర్ల విషయమైతే చెప్పనక్కర్లేదు. పిల్లలు బడికి సైతం బస్సుల్లేక ఆటోలు, ప్రయివేట్ బస్సుల్ని ఆశ్రయించాల్సి వస్తుంది. పల్లెవెలుగులంటే ఊర్ల రూట్లలో తిరగాలి. కానీ..! బస్సుల కొరత వల్ల వాటిని సైతం ఎక్స్‌ప్రెస్‌లు నడిచే రూట్లలో నడుపుతున్నారు. హైదరాబాద్ నుంచి నారాయణఖేడ్, జహీరాబాద్, మెదక్, సిద్దిపేట, రామాయంపేట వైపు నడిచే బస్సుల సంఖ్య పెరగకపోవడం వల్ల కిక్కిరిన జనాలతో బస్సులు నడుస్తున్నాయి. రద్దీని తట్టుకోలేక డ్రైవర్లు.. జనాలు బస్సు కోసం చెయ్యెత్తినా ఆపట్లేదు. విద్యార్థులు, ఉద్యోగులు బ్యాగులేసుకుని రద్దీలో ప్రయాణించడం నరకంగా మారిందంటున్నారు.

సిబ్బందిపై పని భారం

ఆర్టీసీలో రిటైర్‌మెంట్స్ తప్ప రిక్రూట్‌మెంట్స్ జరగట్లేదు. పైగా ఉచిత ప్రయాణం వల్ల ప్రయాణికులు రెట్టింపయ్యారు. 2024 మే నెలలో రాష్ట్రంలో 43,971 మంది ఉద్యోగులుండగా ప్రస్తుతం తగ్గారు తప్ప పెరగలేదు. ఫ్రీ బస్ తర్వాత ఒక రూట్‌లో నడిచే బస్సు అప్ అండ్ డౌన్ సమయం పెరుగుతోంది. నారాయణఖేడ్ నుంచి యాదగిరిగుట్టకు నడిచే బస్సుకు ఒక ట్రిప్‌కు గతం కంటే ప్రస్తుతం 2 గంటల అదనం సమయం పడుతుందని డ్రైవర్, కండక్టర్ చెబుతున్నారు. ఒక డ్యూటీలో మూడు నుంచి నాలుగు గంటలు అదనంగా పనిచేస్తున్నారు. పైగా బస్సులు ఓవర్‌లోడ్‌తో నడపడం వల్ల డ్రైవర్‌పై మానసిక ఒత్తిడి పెరుగుతోంది. కండెక్టర్‌కు టికెట్ ఇష్యూ చేయడంలోనూ తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వెంకట్‌రెడ్డి, లక్ష్మి పేర్కొన్నారు.

గ్రేటర్ హైదరాబాద్‌లో భారీగా తగ్గిన బస్సులు

హైదరాబాద్ నగర విస్తరణతోపాటు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా గ్రేటర్‌లో ప్రజారవాణా మెరుగుపడకపోగా.. ఆర్టీసీ బస్సుల సంఖ్య తగ్గింది. మహాలక్ష్మి పథకంతో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ పెరిగింది. అందుకు అనుగుణంగా బస్సుల సంఖ్య మాత్రం పెరగలేదు. ఫలితంగా బస్సుల్లో జనం కిక్కిరిసి ప్రయాణం చేయాల్సి వస్తోంది. గతంలో గ్రేటర్‌లోని 24 డిపోల పరిధిలో 3800 బస్సులు నడిచేవి. గడిచిన మూడేండ్ల కాలంలో వెయ్యి బస్సులు తగ్గిపోయాయి. ప్రస్తుతం 2850 బస్సులు మాత్రమే నడుస్తున్నాయి. మహాలక్ష్మి పథకం అమలుకు ముందు గతంలో గ్రేటర్‌లో 11-12లక్షల మంది బస్సుల్లో ప్రయాణించేవారు. ప్రస్తుతం రోజుకు 21లక్షల మంది ప్రయాణిస్తున్నారు. ఇదిలావుంటే చెన్నైలో 7వేలు, బెంగళూరులో 5,500 బస్సులు నడుస్తుండగా.. మన నగరంలో కనీసం 7వేల బస్సులు అవసరమని రవాణా నిపుణుల అంచనా. ఆర్టీసీ ఉన్నతాధికారులు మాత్రం 3500 బస్సులు సరిపోతాయని చెబుతున్నారు. త్వరలో 555 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి తీసుకొస్తున్నామని గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఆర్టీసీ ఈడీ వెంకటేశ్వర్లు తెలిపారు. కాలం చెల్లిన బస్సుల స్థానంలో మరో 500 కొనుగోలు చేయనున్నట్టు వివరించారు.

ఆదాయం పెరిగింది: ప్రభులత, మెదక్ రీజియన్ మేనేజర్

ఉచిత ప్రయాణం తర్వాత ప్రయాణికులు పెరిగారు. ఆర్టీసీకి ఆదాయం కూడా పెరిగింది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని మెదక్ రీజియన్‌లో 87 కొత్త బస్సులొచ్చాయి. ఖాళీల్ని భర్తీ చేసే ప్రక్రియ కూడా జరగనుంది. ప్రయాణికుల ఇబ్బందుల్ని తీర్చేందుకు సంస్థ ప్రయత్నిస్తుంది.

నేడు హైదరాబాద్ బస్‌భవన్ ఎదుట ధర్నా

(మొదటిపేజీ తరువాయి)

సేకరణ నిర్వహించారు. గ్రేటర్ అంతటా ఇదే పరిస్థితి నెలకొన్నట్టు బయటపడింది. సిటీ ప్రయాణికుల అవసరాలకు సరిపడా బస్సులు లేకపోవడంతో ప్రజలు ప్రయివేట్ రవాణాను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఉండటంతో పాటు ట్రాఫిక్, కాలుష్య సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజా రవాణా అభివృద్ధి కోసం బస్సులు, రైళ్ల పెంపుదల కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గురువారం (నేడు) ఆర్టీసీ బస్ భవన్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నారు.

మంత్రి తుమ్మలను కలిసిన జీఆర్‌ఎంబీ చైర్మెన్ ఎంకె సిన్హా

- పలు అంశాలపై చర్చ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి- హైదరాబాద్

గోదావరి నదీ యాజమాన్య బోర్డు(జీఆర్‌ఎంబీ) చైర్మెన్ ఎంకె సిన్హా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో బుధవారం భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో జరిగిన సమావేశంలో సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన నీటి కేటాయింపులతోపాటు, భద్రాద్రి జిల్లాలో భారీ వర్షాలకు తెగిన పెద్దవాగు ప్రాజెక్ట్ రీడిజైన్ గురించి కూడా మాట్లాడారు. మూడు గేట్ల నుంచి ఆరు గేట్లకు పెంచి 80 వేల క్యూసెక్కుల నీరు డిచ్చార్జీ అయ్యేలా పెద్దవాగు ప్రాజెక్ట్ పున:నిర్మాణం చేయాలని మంత్రి తుమ్మలను కోరారు. పెద్దవాగు ఉమ్మడి ప్రాజెక్ట్‌గా ఉండటంతో ఏపీ, తెలంగాణ ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ప్రాజెక్ట్ పున:నిర్మాణం చేయాల్సి ఉంటుందని విజ్ఞప్తి చేశారు.

బడుల పర్యవేక్షణపై కేంద్రీకరణ!

- తెరపైకి ఎంపీఈవో పోస్టులు
- పంచాయతీరాజ్ టీచర్లకు పదోన్నతుల ద్వారా భర్తీ
- పట్టణ ప్రాంతాల్లో ఎంఈవోలకే బాధ్యత
- గవర్నమెంట్ ఉపాధ్యాయులకు ప్రమోషన్లు
- ప్రత్యామ్నాయం ఆలోచిస్తున్న ప్రభుత్వం
- కోర్టు పరిధిలో ఏకీకృత సర్వీస్ నిబంధనలు
- పాఠశాలలు,విద్యార్థులు నష్టపోకుండా చర్యలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణపై సర్కారు కేంద్రీకరించనుంది. విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా చర్యలు చేపడుతున్నది. ఏకీకృత సర్వీసు నిబంధనల అంశం కోర్టు పరిధిలో పెండింగ్‌లో ఉన్నది. అది ఇప్పట్లో కొలిక్కి వచ్చే అవకాశం లేదు. రాష్ట్రపతి ఉత్తర్వులపైనా కోర్టు కేసు ఉన్నది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఆలోచన చేస్తున్నట్టు తెలిసింది. మండల పరిషత్ విద్యాశాఖాధికారి (ఎంపీఈవో) పోస్టులను సృష్టించాలని భావిస్తున్నట్టు సమాచారం. ఇప్పటికే దస్త్రం సిద్ధమై ముఖ్యమంత్రి కార్యాలయానికి చేరినట్టు తెలిసింది. రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన ముగించుకుని రాష్ట్రానికి వచ్చిన తర్వాత ఆమోదముద్ర పడే అవకాశమున్నట్టు సమాచారం. రాష్ట్రంలో ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులను సజావుగా నిర్వహించింది. ఈనెల రెండున ఎల్బీ స్టేడియంలో పదోన్నతి పొందిన ఉపాధ్యాయులతో సీఎం రేవంత్‌రెడ్డి ముఖాముఖి సమావేశాన్ని నిర్వహించారు. ఖాళీ పోస్టుల భర్తీకోసం డీఎస్సీ రాతపరీక్షలను ఇటీవల నిర్వహించింది. త్వరలోనే నూతన ఉపాధ్యాయులు రాబోతున్నారు. ఇక పాఠశాలలు, విద్యార్థులు నష్టపోకుండా ఉండేందుకు విద్యాప్రమాణాలు పెంచేందుకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వం భావిస్తున్నది. అందులో భాగంగానే పర్యవేక్షణా వ్యవస్థను బలోపేతం చేసేందుకు చర్యలు చేపడుతున్నది. ఎంపీఈవో పోస్టులను సృష్టించి పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు పదోన్నతులను కల్పించాలని ఆలోచన చేస్తున్నది. వివిధ జిల్లాలు, గ్రామీణ ప్రాంతాల్లో మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలలు ఎక్కువగా ఉంటాయి. వాటి పర్యవేక్షణ బాధ్యతను ఎంపీఈవోలకు అప్పగించనున్నట్టు తెలిసింది. పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలుంటాయి. వాటి పర్యవేక్షణ బాధ్యత మండల విద్యాశాఖాధికారి (ఎంఈవో)లకు యథాతథంగా ఉంటుంది. ప్రభుత్వ ఉపాధ్యాయులకే ఎంఈవో బాధ్యతలు అప్పగిస్తారు. దీంతో అటు పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు, ఇటు ప్రభుత్వ టీచర్లకు మేలు జరగడంతోపాటు పాఠశాలల పర్యవేక్షణ మెరుగుపడుతుందని ప్రభుత్వం భావిస్తున్నది.

ఎంఈవో పోస్టులు ఖాళీ...

రాష్ట్రంలో పరిపాలనా సౌలభ్యం కోసం జిల్లాల సంఖ్యను ప్రభుత్వం పది నుంచి 33కు పెంచింది. జిల్లాకో కలెక్టర్, ఎస్పీ పోస్టును కేటాయించిన ప్రభుత్వం డీఈవో పోస్టును మంజూరు చేయలేదు. రాష్ట్రంలో 12 డీఈవో పోస్టులే ఉన్నాయి. 21 జిల్లాలకు డీఈవో పోస్టులను మంజూరు చేయకపోవడం గమనార్హం. ఏడు జిల్లాల్లోనే రెగ్యులర్ డీఈవోలు పనిచేస్తున్నారు. అంటే 26 జిల్లాల్లో ఇన్‌చార్జీ డీఈవోలు విధులు నిర్వహిస్తున్నారు. డిప్యూటీ ఈవోకు సంబంధించి 66 పోస్టులుంటే ఇద్దరు మాత్రమే రెగ్యులర్. మిగిలిన 64 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అక్కడ కూడా ఇన్‌చార్జీలే బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో 612 మండలాలుంటే 539 మండలాలకే ఎంఈవో పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది. 73 మండలాలకు ఎంఈవో పోస్టులనే మంజూరు చేయలేదు. 539లోనూ 16 మందే రెగ్యులర్ ఎంఈవోలు పనిచేస్తున్నారు. 596 మండలాల్లో ఎంఈవో పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంతా ఇన్‌చార్జీలే పనిచేస్తున్నారు. ఒక్కో ఇన్‌చార్జీ ఎంఈవో రెండు నుంచి 12 మండలాల వరకు పర్యవేక్షించాల్సిన పరిస్థితి ఉన్నది. దీంతో పర్యవేక్షణ వ్యవస్థ పూర్తిగా పడకేసింది. ఉపాధ్యాయుల పనితీరు, బోధన, హాజరు, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, రెండు జతల యూనిఫారాలు వంటివి పర్యవేక్షించే అవకాశం లేదు.

ఏకీకృత సర్వీసు నిబంధనల అంశం తేలితేనే ఎంఈవో పోస్టులను భర్తీ చేయాల్సి ఉంటుంది. అది కోర్టు పరిధిలో ఉండడంతో ప్రత్యామ్నాయంగా ఎంపీఈవో పోస్టులను సృష్టించి పర్యవేక్షణను బలోపేతం చేయాలని ప్రభుత్వం భావిస్తున్నది.

బడుల పర్యవేక్షణకు ప్రత్యామ్నాయం చూడాలి

రాష్ట్రంలో ఎంఈవో పోస్టుల భర్తీ ప్రక్రియ కోర్టు పరిధిలో ఉన్నది. బడుల పర్యవేక్షణకు ప్రత్యామ్నాయం చూడాలి. ఏకీకృత సర్వీసు నిబంధనలు సాధ్యం కానప్పుడు ఎంపీఈవో పోస్టులను సృష్టించాలని 2009లోనే ప్రభుత్వానికి తాము సూచించాం. పర్యవేక్షణ వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోయింది. సర్వీసు నిబంధనల పేరుతో ఈ సంక్షోభాన్ని ఎంతకాలం కొనసాగించాలి. ప్రభుత్వం పరిష్కారం చూడాలి. ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల క్యాడర్ స్ట్రెంథ్ ప్రకారం లేదంటే కామన్ సర్వీసు రూల్స్ ప్రకారం పదోన్నతులు కల్పించాలి. ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉపాధ్యాయుల నిష్పత్తి ప్రకారం ఎంఈవో పోస్టులను పంచి పదోన్నతులివ్వాలి. అది వీలు కాకుంటే ఉమ్మడి సీనియార్టీ ఆధారంగా పదోన్నతులు కల్పించాలి.

-చావ రవి, టీఎస్‌యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి

భద్రాద్రిలో జోరు వాన..

లోతట్టు ప్రాంతాలు జలమయం

- ఇరిగేషన్ అధికారుల వైఫల్యానికి బలైన రామాలయ ప్రాంత వ్యాపార వర్గాలు
- జలదిగ్బంధంలో కొత్త కాలనీలోని 75 కుటుంబాలు



నవతెలంగాణ-భద్రాచలం రూరల్

ఏకధాటిగా కురిసిన జోరువానతో భద్రాచలం పట్టణంలోని లోతట్టు ప్రాంతాలతో పాటు రామాలయ దేవస్థాన పరిసర ప్రాంతాలు జలమయమయ్యాయి. దాంతో వ్యాపారులకు తీవ్ర నష్టం జరిగింది. కొత్త కాలనీ, అయ్యప్ప కాలనీ జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. దీనికి ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యమే కారణమని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం తెల్లవారుజాము నుంచి భద్రాచలం ఏజెన్సీ వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. గత వారం వరకు గోదావరి ప్రమాదకరస్థాయిలో ప్రవహించిన విషయం తెలిసిందే. అనంతరం గోదావరి ప్రవాహం తగ్గడంతో స్లూయిజ్‌ల వద్ద ఏర్పాటు చేసిన మోటర్లు తొలగించారు. బుధవారం కురిసిన వర్షంతో 23 ప్రాంతాల్లో ఇటు రెవెన్యూ అధికారులు గానీ, ఇరిగేషన్ అధికారులు గానీ పర్యటించకపోవడంతో స్థానిక ప్రజలు భయాందోళనలతో ఆర్తనాదాలు చేశారు. అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేయకపోవడంతో పాటు లాకుల వద్ద అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో చప్టా దిగువ రెడ్డి సత్రం వద్ద ఉన్న స్లూయిజ్, కొత్త కాలనీ, కరకట్ట వద్ద ఉన్న స్లూయిజ్‌ల వద్ద మోటార్లు లేక ఎగువ ప్రాంతం నుంచి వచ్చిన వర్షపు నీటితో ఆయా ప్రాంతాలు జలమయమయ్యాయి. పునరావాస కేంద్రాల నుంచి సోమవారమే కొత్త కాలనీకి చెందిన 75 కుటుంబాలను అధికారులు ఖాళీ చేయించారు. బుధవారం కురిసిన భారీ వర్షానికి మరోసారి ఆ ప్రాంతం నీటిలో మునిగింది. ఇప్పటికే సర్వం కోల్పోయి ఇబ్బంది పడుతున్న కాలనీవాసులపై మరోసారి వర్షం ప్రతాపంతో మరింతగా చితికిపోయారు. అంతేకాక, రాజుపేట, జగదీష్ కాలనీ, ఏఎస్ఆర్ కాలనీల్లోని ఇండ్లలోకి నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పట్టణంలోని కేకే ఫంక్షన్ ఎదురుగా డ్రయినేజీ కాలువలో ప్లాస్టిక్ బాటిల్స్ సేకరించడానికి వెళ్లిన ఓ వ్యక్తి కాలు జారిపడి గల్లంతయ్యాడు.

ఓపెన్ కాస్ట్‌లో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం కోయగూడెం ఓపెన్ కాస్ట్‌లో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలిగింది. చంద్రుగొండలో పాఠశాల గదుల్లోకి వర్షపు నీరు చేరింది. ఆళ్లపల్లి మండలం రాయిగూడెం గ్రామం వెళ్లే కిన్నెరసాని వాగుపై ఉన్న గ్రావెల్ కొట్టుకుపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. అశ్వారావుపేట నుంచి వాగొడ్డుగూడెం రహదారిలో వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఖమ్మం పట్టణంలో మున్నేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. సత్తుపల్లి మండలం గంగారం నుంచి రామానగరం వద్ద వాగు పొంగి ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిలిచిపోయాయి.

రామాలయ పరిసర ప్రాంతాలకు వరద

రామాలయ పరిసర ప్రాంతాల్లో ఊహించని వరదతో విస్తా కాంప్లెక్స్ వద్ద ఉన్న బొమ్మల దుకాణాల్లోకి వర్షపు నీరు చేరి లక్షల రూపాయల సరుకు నీటిపాలైంది. విషయం తెలుసుకున్న ఆర్డీఓ దామోదర్ హుటాహుటిన స్లూయిజ్‌ల వద్దకు వెళ్లి ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి దిద్దుబాటు చర్యలు చేపట్టినప్పటికీ జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ప్రభుత్వం వెంటనే విస్తా కాంప్లెక్స్ వద్ద ఉన్న వ్యాపారస్తులను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. రామాలయ నిత్యాన్నదాన సత్రం లోకి వరద నీరు భారీగా చేరడంతో యాత్రికులు సైతం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రామాలయం పక్కనున్న కొండపై ఉన్న శ్రీ కుసుమ హరినాథ బాబా ఆలయంలోని కళ్యాణ మండపం భారీ వర్షంతో కుంగిపోయింది. ఆలయం కింద కొండను కొంతకాలంగా కొందరు తవ్వుకుంటూ వచ్చారు. ఈ నేపథ్యం లో హరినాథ బాబా ఆలయం కింద కొండ ఖాళీ అవటంతో కళ్యాణమండపం కుంగిపోతోంది. కళ్యాణ మండపం కింద పడిపోతే ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉండేందుకు అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.



వైద్యశాఖ జీవో 33ని సవరించాలి

- ఆ జీవోతో తెలంగాణ బిడ్డలే స్థానికేతరులుగా మారే ప్రమాదం
- స్థానికతపై నిబంధనల రూపకల్పనకు కమిటీని నియమించాలి
- అఖిల పక్షం ఏర్పాటు చేయాలి : వైద్యారోగ్యశాఖ మాజీ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వైద్యారోగ్యశాఖ విడుదల చేసిన జీవో 33ను సవరించాలని వైద్యారోగ్యశాఖ మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఆ జీవోతో తెలంగాణ బిడ్డలే స్థానికేతరులుగా మారే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానికతను నిర్ణయించేందుకు నిబంధనల రూపకల్పనకు ఒక కమిటీని వేయాలని కోరారు. సమస్య పరిష్కారం కోసం అఖిలపక్షం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ అంశంపైనా స్పష్టత లేదనీ, విద్యార్థుల భవిష్యత్తుపై ఆలోచన లేదని విమర్శించారు. నీళ్ల, నిధులు, నియామకాల కోసం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామనీ, ఆ మేరకు బీఆర్ఎస్ పాలనలో నీళ్లు, ఉద్యోగాలు దక్కాయని చెప్పారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు 40 శాతం ఉద్యోగాలు స్థానికేతరులకు దక్కితే, రాష్ట్రం ఏర్పడ్డాక 95 శాతం ఉద్యోగాలు తెలంగాణవారికే వచ్చేలా తాము జీవో నెంబర్ 124ను తీసుకొచ్చామని గుర్తుచేశారు. విద్యా ప్రవేశాల్లో ఉమ్మడి రాష్ట్రంలోని పాత పద్ధతిలో 15 శాతం ఓపెన్ కాంపిటేషన్ మరో పదేండ్లపాటు కొనసాగించాలని విభజన చట్టంలో ఉండటంతో దానిని కొనసాగించినట్టు స్పష్టం చేశారు. 1979లో జీవో నెంబర్ 644లో విద్యా ప్రవేశాల్లో స్థానికతను ఆంధ్రా, తెలంగాణ, రాయలసీమకు నిర్ణయించారనీ, ఆ ప్రాంతాల్లో నాన్ లోకల్ విద్యార్థులకు అవకాశం ఉండేది కాదని హరీశ్ రావు తెలిపారు. 2014లో రాష్ట్ర విభజన తర్వాత రెసిడెన్షియల్ ఆర్డర్ ఆధారంగా జీవో నంబర్ 114 ప్రకారం. పాత నిబంధనను పదేండ్లపాటు కొనసాగించాలని అందులో పేర్కొన్నారని చెప్పారు. తెలంగాణ వచ్చే నాటికి ఉన్న కాలేజీల్లో మాత్రమే 15 ఓపెన్ కాంపిటీషన్ కోటా అమలు చేసి, రాష్ట్రం వచ్చాక ఏర్పాటు చేసిన కాలేజీల్లో వంద శాతం సీట్లు తెలంగాణ విద్యార్థులకే ఇచ్చినట్టు చెప్పారు. దీంతో 520 సీట్లు అదనంగా మన రాష్ట్ర విద్యార్థులకు వచ్చాయని వివరించారు. ప్రయివేటు మెడికల్ కాలేజీల్లో బీ కేటగిరీలో లోకల్ స్టూడెంట్లకే ఇవ్వాలని తెచ్చిన జీవోతో అదనంగా మరో 1,071 సీట్లు దక్కినట్టు వెల్లడించారు. విభజన చట్టంలో పాత నిబంధన కొనసాగింపునకు 2024తో కాలం చెల్లిందని హరీశ్ రావు గుర్తుచేశారు. మన పిల్లలకు అడ్మిషన్ల కోసం స్థానికతను నిర్ధారించుకోవడానికి కొత్త సమగ్ర విధానం రూపొందించుకోవాలని సూచించారు. ఇలాంటి సమయంలో ఇంటర్‌కు ముందు విద్యా సంవత్సరం నుంచి వెనక్కి నాలుగేండ్లు ఎక్కడ చదివితే అక్కడికి లోకల్ అని కొత్త జీవోలో పేర్కొనడాన్ని ఆయన ఆక్షేపించారు. గత ఏడేండ్లలో కనీసం నాలుగేండ్లు అని పాత నిబంధన చెప్తోంది. ఈ ప్రభుత్వం ఏడేండ్లు తీసేసి నాలుగేండ్లు అంటోందని విమర్శించారు. దీంతో తెలంగాణ విద్యార్థులు ఇంటర్ రెండేండ్లు వేరే రాష్ట్రంలో చదివితే, లాంగ్ టర్మ్ కోచింగ్‌కు వెళ్తే నాన్ లోకల్ అయిపోరా? తెలంగాణ బిడ్డలు వేరే దేశాల్లో, రాష్ట్రాల్లో ఎంబీబీఎస్ చదువుతున్నారు. ఈ నిబంధన ప్రకారం వాళ్లు పీజీ సీట్లకు నాన్ లోకల్ అయిపోరా? అని ప్రశ్నించారు.తమిళనాడులో మాదిరి రూల్స్ ఫ్రేమ్స్ చేయాలని హరీశ్‌రావు సలహా ఇచ్చారు. ఆ రాష్ట్రంలో ఎంబీబీఎస్ సీటు రావాలంటే ఆరు నుంచి పది వరకు అక్కడ చదువుకుని, తల్లిదండ్రులు స్థిర నివాసం కలిగి ఉండాలని నిబంధన ఉందని తెలిపారు. కర్ణాటక, కేరళకు వాటి నిబంధనలు ఉన్నాయని తెలిపారు. తెలంగాణకు కూడా సొంత నిబంధనలు రూపొందించుకోవాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారులతో ఒక కమిటీ వేసి ఒక విధానం రూపొందిస్తే అన్ని విద్యాసంస్థల ప్రవేశాలకు ఉపయోగపడుతుందని చెప్పారు. హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా పదేండ్ల పాటు ఉన్నందు వల్లే బీఆర్ఎస్ ప్రభుత్వం పార్లమెంటు చట్టం ప్రకారం పాత పద్ధతిని కొనసాగించిందని స్పష్టం చేశారు. పదేండ్ల కాలం ముగిసిన తర్వాత కూడా రాష్ట్ర ప్రభుత్వం పాత పద్ధతినే కొనసాగించాల్సిన అవసరం ఏంటి? అని ప్రశ్నించారు. రాష్ట్రపతి పాత ఉత్తర్వులోని మొదటి పారాగ్రాఫ్‌ను యథాతథంగా పెట్టారు. మిగతా పారాగ్రాఫ్‌లు వదిలి పెట్టారని చెప్పారు. తమ పరిధిలో ఉన్నందున ఉద్యోగాల్లో 95 శాతం స్థానికులకే అనే నిబంధన తెచ్చినట్టు గుర్తుచేశారు. విద్యా ప్రవేశాల్లోనూ 95 శాతం స్థానికులకే ఇచ్చే అవకాశమున్నా ప్రభుత్వం ఆ దిశగా దృష్టి సారించలేదని తప్పుపట్టారు.

సాగుకు ఎస్సారెస్పీ నీరు విడుదల

కాకతీయ, లక్ష్మి, సరస్వతి కాలువలకు నీటిని విడుదల చేసిన..బాల్కొండ, నిర్మల్ ఎమ్మెల్యేలు



నవతెలంగాణ-ముప్కాల్

సాగుకోసం ఎస్సారెస్పీ నుంచి బుధవారం నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు ప్రధాన కాలువలైన కాకతీయ కాలువకు మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రాజెక్ట్ నుంచి లక్ష్మీ లిఫ్ట్ ద్వారా లక్ష్మీ కాలువతో పాటు కాకతీయ కాలువలకు నీటిని విడుదల చేయగా, సరస్వతీ కాలువలకు నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి మోటార్ ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. వానాకాలం దృష్ట్యా ఆయకట్టు రైతులకు మేలుచేసే విధంగా ఈ నీటి విడుదల ఎంతో శ్రేయస్కరం అన్నారు. లక్ష్మీ కాలువకు 50 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. కాకతీయ కాలువకు 1000 క్యూసెక్కులు, సరస్వతీ కాలువకు 100 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అదేవిధంగా మిషన్ భగీరథకు 231 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నట్టు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. వరద కాలువ ద్వారా 502 క్యూసెక్కుల నీరు వెళ్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్సారెస్పీ ప్రాజెక్టు అధికారులు ఎస్ఈ.

శ్రీనివాసరావు గుప్తా, ఈఈ యం. చక్రపాణి, డీఈఈ, ఏఈఈ రమేష్ బాబు, పి.శ్రీనివాస్, జె.శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

నీళ్లు మా వరకు వస్తాయా సార్..? : నల్లగొండ జిల్లా రైతుల ఆవేదన

నీటి విడుదల అనంతరం తిరిగి వెళ్తున్న బాల్కొండ ఎమ్మెల్యే వేములకు ఉమ్మడి నల్లగొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం బండరామారం గ్రామానికి చెందిన రైతులు తారసపడి ఆయనతో తమ గోడును వెల్లబోసుకున్నారు. నీళ్లు తమ వరకు వస్తాయా సార్ అని అడిగారు. గతంలో తమకు నీళ్లు వచ్చేవని, ఇప్పుడు రావట్లేదని కాళేశ్వరం కూలి పోయిందని అంటున్నారని తెలిపారు. అందుకే వాటిని చూద్దామని సొంతంగా రెండు వాహనాలు తీసుకొని మేడిగడ్డ నుంచి కన్నెపల్లి పంప్ హౌజ్, అన్నారం, సుందిళ్ల, గాయత్రి పంప్ హౌజ్ ఇలా కింద నుంచి గోదావరి నదిలో నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తూ బుధవారం ఎస్సారెస్పీ చేరుకున్నట్టు చెప్పారు. ఇవాళ ఎస్సారెస్పీ నుంచి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి నీటిని విడుదల చేస్తారని పేపర్‌లో చూసి ఇక్కడకు వచ్చామని ఎమ్మెల్యే వేములకు రైతులు వివరించారు. మేడిగడ్డ బాగానే ఉన్నదని, కిందికి నీళ్ళు వృథాగా పోతున్నాయని, వాటిని తమకు వదలచ్చు కదా అని రైతులు కోరారు. సాగునీరు లేకపోవడం వల్ల పంటలు వేసుకోవడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు వేముల ప్రశాంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వేముల మాట్లాడుతూ.. కేసీఆర్ కట్టించిన కాళేశ్వరం ప్రాజెక్టు ఫెయిల్ అయిందనే భ్రమలు కల్పించాలని స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడిగడ్డ నుంచి నీటిని లిఫ్ట్ చేసి అక్కడి నుంచి అన్నారం, సుందిళ్ల తద్వారా మిడ్ మానేరు నింపి అక్కడి నుంచి లోయర్ మానేరు నుంచి కాకతీయ కెనాల్ ద్వారా ఫేజ్ 2 సూర్యాపేట, తుంగతుర్తి రైతులకు నీరు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడితో సీఎం బృందం భేటీ

(మొదటిపేజీ తరువాయి)

సుస్థిరతతో పాటు వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ తమ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమాలన్ని ఎంతో ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయని చెప్పారు. ప్రజలకిచ్చిన మాట ప్రకారం తాము చేపట్టబోయే ప్రాజెక్టులన్నీ యుద్ధప్రాతిపదికన అమలు చేసి తీరుతామని ప్రకటించారు. అన్నింటిలోనూ పారదర్శకతను పాటిస్తామని స్పష్టం చేశారు. ప్రాంతాల వారీగా చేపట్టే ప్రాజెక్టుల సాధ్యాసాధ్యాలు, వాటి అమలును వేగవంతం చేసేందుకు వివిధ విభాగాలకు చెందిన నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలనే ఆలోచనలను ప్రపంచబ్యాంక్ బృందంతో పంచుకున్నారు. రాష్ట్రంతో పాటు హైదరాబాద్ అభివృద్ధికి సీఎం అనుసరిస్తున్న సమతుల్య దృక్పథం మంచి ఫలితాలను అందిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వ పాలనా తీరును చర్చల్లో పాలుపంచుకున్న ప్రపంచ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పరమేశ్వరన్ అయ్యర్ ఈ సందర్భంగా ప్రశంసించారు. ఈ సమావేశంలో సీఎంతో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంవో ఉన్నతాధికారులు శేషాద్రి, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఫార్మా గ్లాస్ ట్యూబ్‌ల తయారీ కేంద్రం

- వచ్చే ఏడాది నుంచి ఉత్పత్తి ప్రారంభం
- కార్నింగ్ కంపెనీతో సీఎం బృందం ఒప్పందం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణలో ఫార్మాస్యూటికల్ గ్లాస్ ట్యూబ్ తయారీ కేంద్రాన్ని నెలకొల్పేందుకు ప్రపంచంలో పేరొందిన కార్నింగ్ ఇన్ కార్పొరేటేడ్ కంపెనీ ముందుకొచ్చింది. అమెరికా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు ఎమర్జింగ్ ఇన్నోవేషన్ గ్రూప్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రోనాడ్ వెర్కీరన్ ఆధ్వర్యంలోని కార్నింగ్ ప్రతినిధుల బృందంతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అధికారికంగా అవగాహనా ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.



అకారణంగా సస్పెండ్ చేసిన కండక్టర్‌ను విధుల్లోకి తీసుకోవాలి

జనగామ ఆర్టీసీ డిపోలో కార్మికుల ఆందోళన

- ఆరు గంటలపాటు నిలిచిన ఆర్టీసీ సేవలు
- సీపీఐ(ఎం) మద్దతు

నవతెలంగాణ-జనగామ

అకారణంగా సస్పెండ్ చేసిన జనగామ జిల్లా ఆర్టీసీ డిపో కండక్టర్‌ను విధుల్లోకి తీసుకోవాలని ఆ డిపో కార్మికులు ఆందోళన చేపట్టారు. కండక్టర్‌పై సస్పెన్షన్ ఎత్తివేయాలని కోరుతూ బుధవారం ఆర్టీసీ డిపో ఎదుట బైటాయించి ధర్నా చేపట్టారు. దాంతో గంటల తరబడి బస్సులు డిపోకే పరిమితమయ్యాయి. కండక్టర్‌కు-ప్రయాణికునికి మధ్య తలెత్తిన వివాదంలో ఎలాంటి విచారణ లేకుండా కండక్టర్‌ని సస్పెండ్ చేశారని కార్మిక నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు ఎస్ఆర్‌రెడ్డి, నగందుల సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. హన్మకొండ నుంచి వస్తున్న ఓ గర్భిణీకి.. సీటు ఇవ్వాలని తోటి ప్రయాణికురాలిని కండక్టర్ కోరగా సదరు ప్రయాణికురాలితో అతనికి వాగ్వాదం చోటుచేసుకుంది. దాంతో సదరు ప్రయాణికురాలు మధ్యలోనే బస్సు దిగిపోయి ఆర్టీసీ అధికారులకు ట్విటర్ ద్వారా ఫిర్యాదు చేశారు. దాంతో డిపో మేనేజర్ స్వాతి విచారణ జరపకుండా ఆ కండక్టర్‌ను విధుల నుంచి తొలగిస్తున్నట్టు మెమో జారీ చేశారు. దీన్ని తీవ్రంగా ఖండించిన ఆర్టీసీ ఉద్యోగులు.. కండక్టర్ శంకర్‌కు తిరిగి ఉద్యోగం ఇవ్వాలని నిరసిస్తూ ఆర్టీసీ డిపో ముందు ధర్నాకు దిగారు. కండక్టర్‌పై సస్పెన్షన్ ఎత్తేసే వరకు ఆందోళన విరమించేది లేదని కార్మికులు భీష్మించి కూర్చున్నారు. దాంతో అక్కడికి వచ్చిన ఆర్టీసీ ఆర్ఎం విజయభాను.. విచారించి, వెంటనే చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు. కాగా, గంటల తరబడి డిపో ఎదుట కార్మికులు ఆందోళన చేపట్టడంతో ఒక్క బస్ కూడా డిపో నుంచి బయటికి రాలేదు. దాంతో జనగామ ఆర్టీసీ బస్టాండ్ నిర్మానుష్యంగా మారింది.

ఆర్టీసీ కార్మికుల ఆందోళనకు సీపీఐ(ఎం) మద్దతు

జనగామ ఆర్టీసీ డీఎం స్వాతి, సీఐ హుస్సేన్ తప్పుడు నివేదిక ఆధారంగా సస్పెండైన కండక్టర్ బానోతు శంకర్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ కార్మికులు చేపట్టిన ధర్నాకు సీపీఐ(ఎం) మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ.. పూర్తి విచారణ చేయకుండానే ఇచ్చిన నివేదిక ఆధారంగా సస్పెండ్ చేయడం చట్టవిరుద్ధమని అన్నారు. కండక్టర్‌పై సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఆ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి అహల్య, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, జోగు ప్రకాష్, సీనియర్ నాయకులు గురజాల లక్ష్మీనరసింహారెడ్డి, మైబల్లి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం, నాయకులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ నూతన చైర్మెన్‌గా చల్లా శ్రీనివాసులు శెట్టి

- డాక్టర్ జీ చిన్నారెడ్డి హర్షం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) చైర్మెన్‌గా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రస్తుత జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన చల్లా శ్రీనివాసులు శెట్టి ఎంపిక కావడం పట్ల రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ డాక్టర్ జి చిన్నారెడ్డి బుధవారం హర్షం వ్యక్తం చేశారు. వ్యవసాయ పట్టభద్రులైన శ్రీనివాసులు శెట్టి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 1988లో ప్రొఫెషనల్ ఆఫీసర్‌గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టి అత్యున్నత స్థానమైన చైర్మెన్ స్థాయికి ఎదగడం తెలంగాణ రాష్ట్రానికి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు. శ్రీనివాసులు హయాంలో తెలంగాణ రాష్ట్రానికి నిధులు విరివిగా వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన వ్యక్తి అనీ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిధులు సమకూర్చడంలో తెలంగాణ రాష్ట్రానికి తోడ్పాటును అందించాలని చిన్నారెడ్డి ఎస్‌బీఐ చైర్మెన్ శ్రీనివాసులు శెట్టిని కోరారు.

15న 'సీతారామ'కు శ్రీకారం

- సీఎం రేవంత్ హాజరు
- రెండో పంపు వద్ద ప్రారంభోత్సవం
- మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెంలో నిర్మించిన సీతారామ ప్రాజెక్ట్‌ను ఈ నెల 15న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఈమేరకు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి యన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. బుధవారం మధ్యాహ్నం ప్రారంభోత్సవ ఏర్పాట్లపై జలసౌధలో ఆయన నీటిపారుదల శాఖ అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. నీటిపారుదల శాఖా కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్సీలు అనిల్‌కుమార్, నాగేందర్ రావు, డిప్యూటీ ఈఎన్సీ కె. శ్రీనివాస్ తదితరులు ఇందులో పాల్గొన్నారు. ఆ రోజు ఉదయం రాష్ట్ర రాజధానిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం హెలికాప్టర్ ద్వారా నేరుగా ఖమ్మం జిల్లా వైరాకు ముఖ్యమంత్రి చేరుకుంటారని మంత్రి తెలిపారు. అక్కడే భోజనాలు పూర్తి చేసుకుని అనంతరం వైరాలో జరగనున్న భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొంటారని చెప్పారు. ప్రాజెక్ట్ రెండో పంప్‌హౌజ్ నుంచి ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభిస్తారని చెప్పారు. మొత్తం ఈ కార్యక్రమ పర్యవేక్షణకు గాను ప్రత్యేక అధికారిని నియమించనున్నట్టు తెలిపారు. తిరిగి సాయంత్రం హైదరాబాద్‌కు చేరుకుని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గవర్నర్ ఆనవాయితీగా ఏర్పాటు చేసే తేనీటి విందులో సీఎం పాల్గొంటారని వివరించారు.

రిజర్వాయర్లపై అధ్యయనం

- క్యాబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు
- చైర్మెన్‌గా మంత్రి ఉత్తమ్
- సభ్యులుగా తుమ్మల, జూపల్లి
- సర్కారు ఉత్తర్వులు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్రంలోని రిజర్వాయర్ల నిల్వ, సామర్థ్యం, పునరుద్ధరణ తదితర అంశాలపై అధ్యయనం కోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటైంది. బుధవారం దీనికి సంబంధించిన ఆదేశాలను ప్రభుత్వం జారీ చేసింది. కేంద్ర జలశక్తి శాఖ, జలవనరుల సంస్థ(సీడబ్ల్యూసీ), నదుల అభివృద్ధి, గంగా పునరుజ్జీవన శాఖ పద్ధతులు, మార్గదర్శకాలను తెప్పించుకోవడం, వాటిని అధ్యయనం చేసి సర్కారుకు సిఫారసులు చేయడానికి ఈ మంత్రివర్గ ఉపసంఘం పని చేయనుంది. ఈ కమిటీకి చైర్మెన్‌గా రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి వ్యవహరించనున్నారు. సభ్యులుగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు తోడు సాగునీటి శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా మెంబర్ కన్వీనర్‌గా ఉండనున్నారు. ఈ మేరకు జీవో నెంబరు 1056ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జారీ చేశారు.

9న తొలిభేటీ

మంత్రివర్గ ఉపసంఘం సమావేశం ఈనెల తొమ్మిదో తేదీన హైదరాబాద్‌లోని సచివాలయంలో జరగనుంది. ఈమేరకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మిగతా కమిటీ సభ్యులకు సమాచారం అందించారు.


భూసేకరణకే ఏడాది!

ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి ఐదారేండ్లు ?

- రూ.2500 కోట్లు డిపాజిట్ చేయండి
- సర్కారుకు ఎన్‌హెచ్ఏఐ మెలిక
- పనికొద్దీ నిధులిస్తాం : రాష్ట్రం స్పష్టీకరణ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ప్రాంతీయ వలయ రహదారి(ఆర్ఆర్ఆర్) నిర్మాణానికి ఆటంకాలు ఒక్కొక్కటిగా సమసిపోతున్న దశలో కొత్త కొత్త సమస్యలు పుట్టుకొస్తున్నాయి. ప్రాజెక్టుకు భూసేకరణే అత్యంత కీలకం. ఈ విషయంలో ప్రాజెక్టును పట్టాలెక్కిస్తే ఇక భౌతిక నిర్మాణ పనులు చేపట్టడానికి వీలవుతుంది. ఇందులో ప్రగతి ఉంటేనే ప్రాజెక్టును ముందుకు సాగించడానికి పరిస్థితులు అనువుగా మారుతాయని అధికారుల అంచనా. ఇటీవల ఢిల్లీలో, రాష్ట్రంలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశాల నేపథ్యంలో ప్రాజెక్టు పరిపాలనా అనుమతుల ప్రక్రియ కొంత ముందుకెళ్లింది. కేంద్ర మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయిలో జరిగిన చర్చలు ఆర్ఆర్ఆర్ ప్రక్రియ వేగవంతానికి అడుగులు పడ్డాయి.



రెండింతలు

ఔటర్ రింగు రోడ్డు(ఓఆర్ఆర్) నిర్మాణానికి, రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) నిర్మాణానికి చాలా తేడా ఉంది. ఓఆర్ఆర్ కేవలం 180 కిలోమీటర్లు అయితే, ఆర్ఆర్ఆర్ దాదాపు 350 కిలోమీటర్లు. అంటే దాదాపు రెండింతలు ఎక్కువ. అప్పట్లోనే భూసేకరణకు చాలా సమయం పట్టింది. అనుకున్న నిర్మాణ అంచనాలు సైతం దాటింది. రైతుల భూములు ఓఆర్ఆర్‌లో చాలా పోయాయి. రాజకీయ పక్షపాతం చూపించారనే ఆరోపణలు, విమర్శలు అనేకం వచ్చాయి. కోర్టుల్లో కేసులు పడ్డాయి. దీంతో అనుకున్నంత వేగంగా పనులు సాగలేదు. ప్రస్తుత పరిస్థితి సైతం అలాగే ఉంది.

ఆర్ఆర్ఆర్‌కు భూసేకరణకు అనేక అడ్డంకులు ఉన్నట్టు సమాచారం. ఉత్తర, దక్షిణ భాగాల్లో భూసేకరణకే దాదాపు రూ. 5000 కోట్లు కావాలి. ఇందులో 50:50 నిష్పత్తి చొప్పున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరించాల్సి ఉంది. అయితే కేంద్రం 50 శాతం అంటే రూ. 2500 కోట్లు ముందుగానే ఎన్‌హెచ్ఏఐ ఖాతాలో డిపాజిట్ చేయాలని మెలికపెట్టింది. ఈ మేరకు రాష్ట్ర జాతీయ రహదారుల విభాగానికి సమాచారం పంపింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించిన సంబంధిత అధికారులు ఎన్‌హెచ్ఏఐకి ఉత్తరం రాశారు. ఇప్పటికే బడ్జెట్‌లో ఆర్ఆర్ఆర్ భూసేకరణ కోసం రూ. 100 కోట్లు కేటాయించింది. అయితే కేంద్రం ఒకేసారి మొత్తం డబ్బును డిపాజిట్ చేయాలని కోరడంతో సర్కారు ఇరకాటంలో పడింది. రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలుకే ఆర్థిక వెసులుబాటు తక్కువగా ఉన్న నేపథ్యంలో ఆలోచనలో పడింది. వెంటనే భూసేకరణ చేసే కొద్ది డబ్బును విడుదల చేస్తామంటూ ఎన్‌హెచ్ఏఐకి రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది.

4781 ఎకరాలకు 1459 ఎకరాలు

మొత్తం ప్రాజెక్టుకు 4781 ఎకరాల భూమికి గాను ఇప్పటివరకు 1459 ఎకరాలను మాత్రమే సేకరించారు. గత బీఆర్ఎస్ సర్కారు ఎన్‌హెచ్ఏఐ పదే పదే విజ్ఞప్తులు చేసినా భూసేకరణపై దృష్టిపెట్టకపోవడంతో ప్రాజెక్టు దాదాపు రెండున్నరేండ్లు ఆలస్యమైంది. ఇటీవల సమీక్షలపై సమీక్షలు చేస్తున్న తాజా సర్కారు, భూసేకరణను వచ్చే సెప్టెంబరు నాటికి పూర్తిచేయాలని భావిస్తున్నది. అక్టోబరులో ప్రధానితో శంకుస్థాపన చేయాలని నిర్ణయించింది.

అయితే నిధుల కోణంలో పరిశీలిస్తే భూసేకరణకే ఏడాది సమయం పడుతుందని అధికారులు అంటున్నారు. ప్రభుత్వాలు తొందర పెడుతున్నా, ఆచరణలో భూసేకరణ అంత సులభం కాదని చెబుతున్నారు. ఓఆర్ఆర్‌లో తలెత్తిన సమస్యలకంటే, ఆర్ఆర్ఆర్ భూసేకరణలో ఆ సమస్యలు ఎక్కువగా వస్తాయనే అంచనాతో ఉన్నారు. వీటన్నింటినీ పరిష్కరించాల్సి వస్తుందనీ, అలా చేయకపోతే కోర్టు కేసులై ప్రాజెక్టు మరింత ఆలస్య మయ్యే ప్రమాదం ఉంటుందని అధికారిక సమాచారం.

దీంతో ఆచితూచి అడుగులేయాల్సిన అవసరం ఉందనేది ఉన్నతాధికారుల అభిప్రాయం. ఇదిలావుండగా ఉత్తర, దక్షిణ విభాగాలను కలిపేసి ఒకటే రహదారిగా మలిస్తే సరిపోతుందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, సీఎం రేవంత్ సమక్షంలో జరిగిన సమీక్షలో నిర్ణయించారు. దీంతో దీనిపై కసరత్తు ప్రారంభమైనట్టు సమాచారం.

2018లో...

ఆర్ఆర్ఆర్‌ను 2018లో ప్రతిపాదించారు. ఉత్తర భాగం 164 కిలోమీటర్లు. రూ.9500 కోట్లతో నిర్మించాలని ప్రతిపాదించారు. ఆ తర్వాత వ్యయం పెరిగింది. సంగారెడ్డి, నర్సాపూర్, తూప్రాన్, గజ్వేల్, యాదాద్రి, ప్రజ్ఞాపూర్, భువనగిరి, చౌటుప్పల్ గుండా ఈ రోడ్డు వెళ్లనుంది. అలైన్‌మెంటు ఖరారైంది. దక్షిణ భాగం 182 కిలోమీటర్లు. తొలుత దీనికి రూ.6480 కోట్లు అవసరమని భావించారు. దీని ఖర్చు కూడా ఆ తర్వాత పెరిగింది. చౌటుప్పల్, ఇబ్రహీంపట్నం, కందుకూరు, ఆమన్‌గల్, చేవెళ్ల, శంకర్‌పల్లి, సంగారెడ్డి గుండా నిర్మించాలని ప్రతిపాదించారు.

రూ.30 వేల కోట్లు..?

తొలుత ఆర్ఆర్ఆర్ రెండు భాగాలకు కలిపి రూ. 26 వేల కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. తాజాగా పనులు ప్రారంభం కాకముందే ఆ అంచనాలు రూ.30 వేల కోట్లకు చేరినట్టు సమాచారం. దీనికి ప్రధాన కారణం ఆలస్యం కావడమే. ఉత్తరభాగం అలైన్‌మెంటు ఖరారైనా టెండర్లు పిలవలేదు. దీంతో ప్రణాళికా దశలోనే తీవ్ర జాప్యం చోటుచేసుకుంటుండటం గమనార్హం. భూసేకరణ కూడా ప్రధాన అడ్డంకిగా ఉందని సమాచారం.

గీతమ్‌లో అత్యాధునిక సైబర్ ఫోరెన్సిక్ ల్యాబ్

- ప్రారంభించిన తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయెల్
- పరిశోధనా ప్రాజెక్టులు, కన్సల్టెన్సీ సేవల కోసమే ల్యాబ్

నవతెలంగాణ-పటాన్‌చెరు

హైదరాబాద్‌లోని గీతమ్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో అత్యాధునిక సైబర్ ఫోరెన్సిక్ ల్యాబ్‌ను సీఐడీ అదనపు డీజీపీ, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయెల్ బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. సెక్టార్ సెక్యూరిటీ రంగంలో పలు రకాల పరిశోధనలు చేపట్టడంతో పాటు కన్సల్టెన్సీ సేవలను అందించడం కోసం దీన్ని నెలకొల్పారు. కొత్తగా స్థాపించిన సైబర్ ఫోరెన్సిక్ ల్యాబ్ అత్యాధునిక సాంకేతికతను సంతరించుకుంది. ఇందులో 60 డెల్ ఆప్టిప్లెక్స్ ఎస్ఎఫ్ఎఫ్, 7010 కంప్యూటర్లు, 13వ తరానికి చెందిన ఇంటెల్ కోర్ ఐ7 ప్రాసెసర్లు, ఒక్కోటి 2.10 గిగాహెర్ట్జ్, 32 జీబీ 17ఎస్ఎస్ ప్రాసెసింగ్ సామర్థ్యం కలిగి ఉన్నాయి.



ఈ ల్యాబ్‌లో జీ ఫోర్ ఆర్టీఎక్స్ 3050 గ్రాఫిక్స్ కార్డులు, 22 అంగుళాల డెల్ఎల్ ఈడీ మానిటర్లు, టీఎక్స్, ఫోరెన్సిక్ డూప్లికేటర్‌తో పాటు 128 జీబీ ర్యామ్‌తో కూడిన రెండు సమగ్ర డిజిటల్ ఫోరెన్సిక్ వర్క్ స్టేషన్లను కూడా ఏర్పాటు చేశారు. ఈ సదుపాయాన్ని మూడేండ్ల పాటు 30 మంది వినియోగించుకునే లైసెన్స్‌తో పాటు వివిధ సహాయ పరికరాలు, డేటాను భద్రపరిచే డ్రైవ్‌లు కూడా ఉన్నాయి. ఈ సందర్భంగా శిఖా గోయెల్ మాట్లాడుతూ.. ఇంతటి అత్యాధునిక సదుపాయాన్ని గీతమ్‌లో ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ ల్యాబ్ సైబర్, ఫోరెన్సిక్ అభివృద్ధికి గణనీయంగా దోహదపడగలదని విశ్వసిస్తున్నట్టు చెప్పారు. డిజిటల్ యుగంలో సైబర్ సెక్యూరిటీ ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, సంచలనాత్మక పరిశోధనా ప్రాజెక్టులు, కన్సల్టెన్సీ సేవల కోసం ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వేగంగా మారుతున్న సాంకేతికతలను స్వీకరించడానికి విద్యార్థులు ఎంతో కృషి చేయాలని, స్థితిస్థాపకత (రిసిలియెన్స్), నైతిక ఆశయం, లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని విద్యార్థులకు వివరించారు. భవిష్యత్తులో కొత్తకొత్త ఆవిష్కరణలను సృష్టించి సమాజంలో మార్పునకు దోహదపడాలని తెలిపారు. గీతమ్ హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు మాట్లాడుతూ.. సైబర్ సెక్యూరిటీ పరిజ్ఞాన సముపార్జనతో పాటు పరిశోధనల్లో గీతం సామర్థ్యాలు మెరుగుపరచడానికి ఈ ల్యాబ్‌ను ఉద్దేశించినట్టు వెల్లడించారు. అనంతరం బీ.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థులతో శిఖా గోయెల్.. ముఖాముఖి నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవంలో స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ వి.రామశాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్, ప్రొఫెసర్ ఎన్. సీతారామయ్య, పలు విభాగాధిపతులు, ఉన్నతాధికారులు, అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్లు పాల్గొన్నారు.



అక్రమాలకు పాల్పడుతున్న..

మహబూబాబాద్ డీఈఓను తొలగించాలి

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి

నవతెలంగాణ-మహబూబాబాద్

అర్హతలు లేకుండా అక్రమాలకు పాల్పడుతూ జిల్లా విద్యా వ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్న అసమర్థ డీఈఓను తొలగించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి అన్నారు. బుధవారం డీఈఓపై చర్యలు తీసుకొని, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీఎస్ యూటీఎఫ్ మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు ఏ. మురళీకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన ధర్నాలో చావ రవి మాట్లాడారు. బదిలీలు, పదోన్నతుల్లో రాష్టంలో ఎక్కడా లేనివిధంగా మహబూబాబాద్ జిల్లాలో అనేక అవకతవకలు జరగాయని, ఇందుకు డీఈఓనే కారణమని అన్నారు. ప్రమోషన్స్‌లో ఎస్సీ ఉమెన్స్ కోటాలో పురుషులను నియమించడం సరికాదని టీఎస్‌యూటీఎఫ్ విన్నవించడంతో తిరిగి మహిళలకు పోస్టింగులు ఇచ్చినట్టు చెప్పారు. ఉపాధ్యాయుల బదిలీల్లోనూ, ఖాళీల భర్తీ చూపించడంలోనూ అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఓ ఉపాధ్యాయుడి డిప్యూటేషన్ రద్దు చేయకుండా అతడినే డీసీఈబీ అసిస్టెంట్ సెక్రటరీగా నియమించుకోవడం బాధ్యతారాహిత్యమని అన్నారు. ఇన్ని అక్రమాలకు పాల్పడిన ప్రస్తుత మహబూబాబాద్ డీఈఓను విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

కాగా, యూటీఎఫ్ ధర్నాకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య, పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సంక బద్రినారాయణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కో-కన్వీనర్ జి సూర్యప్రకాష్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. మహబూబాబాద్ డీఈఓపై అనేక ఆరోపణలు ఉన్నాయని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు డీఈఓ పనితీరుపై తీవ్ర విమర్శలు చేశారని గుర్తు చేశారు. కానీ, ప్రస్తుత ప్రజాప్రతినిధులు డీఈఓ వైఖరిని పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. డీఈఓ విధానాల వల్ల జిల్లాలో విద్యారంగం పూర్తిగా అస్తవ్యస్తంగా తయారైందని ఆరోపించారు. సదరు డీఈఓ పనితీరుపై కలెక్టర్ సమీక్షించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్. మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే యాకూబ్, రిటైర్డ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి ఎస్డీ జియావుద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు రమేష్, స్వప్న, జిల్లా కార్యదర్శులు నామ వెంకటేశ్వర్లు, ఎం. వీరస్వామి, కె. బిక్షపతి, ఎ.వెంకన్న, పి.మంజుల, జనార్ధనా చారి, ఎం. మంజుల, జి. వివేక్‌తో పాటు అన్ని మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు సభ్యులు పాల్గొన్నారు.

సాగర్‌లో 18 గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటివిడుదల

శ్రీశైలం నుంచి 3,50,730 క్యూసెక్కుల ఇన్ ఫ్లో పర్యాటకుల సందడి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ డ్యామ్ 18 క్రస్ట్ గేట్లలో 14గేట్లను 10 అడుగులు, నాలుగు గేట్లను 5 అడుగులు ఎత్తి 2,24,574 క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. బుధవారం ఉదయం నుంచి 20గేట్ల ద్వారా నీటి విడుదల కొనసాగగా.. సాయంత్రానికి ఎగువ నుంచి ఇన్ ఫ్లో తగ్గడంతో రెండు గేట్లను మూసేశారు. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి 3,50,730 క్యూసెక్కుల నీరు సాగర్ రిజర్వాయర్‌లోకి చేరుతోంది. నాగార్జునసాగర్ డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా, ప్రస్తుతం 584.60 అడుగుల వద్ద నీరు నిల్వవుంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా, ప్రస్తుతానికి 296.2810 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 29,151 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్ నుంచి మొత్తం 2,70,574 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.



కొనసాగుతున్న పర్యాటకుల సందడి

నాగార్జునసాగర్ ప్రాజెక్టు 18 గేట్ల ద్వారా నీరు విడుదలవుతుండటంతో డ్యామ్ అందాలను చూసేందుకు పర్యాటకులు బుధవారం కూడా భారీగా తరలివచ్చారు. హిల్ కాలనీ లాంచీ స్టేషన్ వద్ద, డ్యామ్, కొత్త బ్రిడ్జి, పాత వంతెన వద్ద పర్యాటకుల సందడి నెలకొంది. డ్యామ్ విద్యుత్ జలకేంద్రం వద్ద రద్దీ ఉంది. పర్యాటకులు సెల్ఫీలు దిగుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

భూ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తాం

రెవెన్యూలో పారదర్శకత కోసం కొత్త చట్టం

- సమస్యలపై అధ్యయనానికి పైలెట్ ప్రాజెక్టు కింద తిరుమలగిరి సాగర్ ఎంపిక: రాష్ట్ర రెవెన్యూ ప్రిన్సిపల్ కార్యదర్శి నవీన్ మిట్టల్



చింతలపాలెంలో రైతులతో ముఖాముఖి కార్యక్రమం

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

భూసమస్యలను నూటికి నూరు శాతం పరిష్కరించి తిరుమలగిరి సాగర్ మండలాన్ని రాష్ట్రానికి మార్గదర్శకంగా నిలుపుతామని రాష్ట్ర రెవెన్యూ ప్రిన్సిపల్ కార్యదర్శి, భూ పరిపాలన ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్ అన్నారు. నల్లగొండ జిల్లా తిరుమలగిరిసాగర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసినట్టు తెలిపారు. బుధవారం చింతలపాలెం గ్రామంలో భూసమస్యలపై రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. పలు సమస్యలపై రైతులు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూములకు సంబంధించిన సమస్యలన్నిటికీ పరిష్కారం తీసుకొచ్చేందుకుగాను ప్రభుత్వం కృషి చేస్తున్నదని చెప్పారు. ఇందులో భాగంగా ప్రస్తుతమున్న భూయాజమాన్య హక్కు చట్టంలో(ఆర్ఓఆర్) సాదాబైనామ, విరాసత్ వంటి సమస్యల పరిష్కరించడానికి కొత్త చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించినట్టు చెప్పారు. ఈ క్రమంలో రెవెన్యూ చట్టంలో పారదర్శకత కోసం ముసాయిదా రూపొందించినట్టు తెలిపారు. ప్రస్తుతం ఉన్న చట్టంలో కొన్ని సమస్యలను పరిష్కరించేందుకు అవకాశం లేదని, వీటిని దృష్టిలో ఉంచుకుని నూతన చట్టం తీసుకురావాలని ప్రతిపాదించి దాన్ని రాష్ట్రవ్యాప్తంగా రైతులు, ప్రజల్లోకి తీసుకువెళ్లి సూచనలు, సలహాలు తీసుకుంటామని చెప్పారు. మండలంలోని భూ సమస్యలను అధ్యయనం చేసి పరిష్కరిస్తామని, ముఖ్యంగా ఫారెస్ట్, రెవెన్యూకు సంబంధించిన సమస్యలపై దృష్టి పెడతామని రైతులకు భరోసా ఇచ్చారు.

కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ.. ధరణి, భూమికి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసినట్టు చెప్పారు. ఇందుకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారిని ఇన్‌చార్జిగా నియమించి, ఐదు మండలాల బృందాలను, 10 మంది సర్వేయర్లను నియమించామని తెలిపారు. గత సోమవారం నుంచి సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. మండలంలో కృష్ణానది తీర ప్రాంతంలో అటవీ, ప్రభుత్వ పట్టా భూములు ఉన్నాయని అన్నారు. ఈ భూముల్లో కొంతమందికి పట్టాలు లేకపోవడం, కొంతమందికి పట్టాలు ఉన్నా భూమి లేకపోవడం వంటి సమస్యలున్నాయని తెలిపారు. గిరిజన ప్రజలు ఎక్కువగా ఉండటం వల్ల అవగాహన లేని కారణంగా గతంలో ఆర్ఓఆర్ రికార్డులు అప్డేట్ కాలేదని, పట్టాలు ఇచ్చిన వారికి కూడా రికార్డులో రాలేదని అన్నారు.

గ్రామంలో సమస్యలు తెలుసుకునేందుకు రెవెన్యూ తరఫున తప్పనిసరిగా ఒక ఉద్యోగిని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సీసీఎల్ కార్యాలయాధికారి లచ్చిరెడ్డి అన్నారు. భూమి ఉండి కాగితాల్లో లేనివారు, కాగితాలు ఉండి భూమి లేని వారు ఉన్నారని, ఎట్టి పరిస్థితుల్లోనూ భూమి ఉన్న ప్రతి ఒక్కరికీ హక్కు ఉండాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించిందని ధరణి కమిటీ సభ్యులు, ప్రముఖ న్యాయవాది భూమి సునీల్ తెలిపారు. పాత చట్టంలో సమస్యల పరిష్కారానికి అవకాశం లేదని గుర్తించి నూతన చట్టంలో వాటిని పొందుపరిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు.

సమస్యలను ఏకరువు పెట్టిన రైతులు

తాము ఎన్నో ఏండ్ల నుంచి పోరంబోకు భూములు సాగు చేసుకుంటున్నామని, అయితే పట్టాలు లేవని, రెండేండ్ల కింద సర్వే నిర్వహించినప్పటికీ పట్టాలు ఇవ్వలేదని పలువురు రైతులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. భూమి ఖాళీ లేదని రెవెన్యూ అధికారులు చెప్తున్నారని, అందరూ ఎస్సీ, ఎస్టీ, బీసీ వారే ఉన్నందున తమ సమస్యను పరిష్కరించి పట్టాలివ్వాలని కోరారు. ప్రభుత్వ పథకాలు, రుణాలు ఏవీ అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరికి పట్టాలున్నా అటవీ అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని వాపోయారు. తమ సమస్యలన్నింటినీ పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డీఎఫ్ఓ రాజశేఖర్, భూ సమస్యల పరిష్కారాన్ని నియమితులైన డిప్యూటీ కలెక్టర్ సుబ్రమణ్యం, ఆర్డీవో శ్రీనివాసరావు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, హరి, శ్రీనివాస శర్మ, దశరథ్ నాయక్, తిరుమలగిరి డిటి ఖాదర్, జంగాల కృష్ణయ్య, జవహర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయ ఈవోగా లావణ్య



నవతెలంగాణ - చంపాపేట్

కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం నూతన ఈవోగా ఎన్.లావణ్య నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని ఆలయం ఈవో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు ఛాతిరి మధుసాగర్, అంజిరెడ్డి, సురేందర్ రెడ్డి, చీర తిరుమల్, సురేష్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, సతీష్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, కిరణ్ కుమార్ గుప్త, మేకల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

'నవతెలంగాణ'
అనతి కాలంలోనే మంచి గుర్తింపు పొందింది



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

నవతెలంగాణ దినపత్రిక ప్రారంభమైన అనతి కాలంలోనే మంచి గుర్తింపు పొందింది. తొమ్మిది సంవత్సరాలుగా ప్రజల గొంతుకై ప్రజల కోసం అనేక కథనాలు అందిస్తూ... ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలిచింది. తొమ్మిదవ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి, పాత్రికేయులకు హార్థిక శుభాకాంక్షలు. మున్ముందు పత్రిక మరింత అభివృద్ధి సాధిస్తూ, శాంతి భద్రతల పరిరక్షణలో తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆకాంక్షిస్తున్నాను. మంచి సమాజాన్ని నిర్మించే దిశగా పయనించాలని కోరుకుంటున్నాను.

సీఐ అంజిరెడ్డి

దళితులకే భూములు దక్కేలా కృషి చేస్తాం



- మాజీ ఎమ్మెల్యేలు తీగల కృష్ణారెడ్డి, కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ - మీర్‌పేట్

దళితుల భూములను దళితులకే దక్కేలా కృషి చేస్తామని మాజీ ఎమ్మెల్యేలు తీగల కృష్ణారెడ్డి, కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డిలు అన్నారు. బుధవారం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నెంబర్ 46, 61లోని భూములను దళిత బాధితులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి భూమినే నమ్ముకుని జీవిస్తున్న దళితులు(ఎస్సీలు) భూమి నుండి వెళ్లిపోండనటం సరైంది కాదన్నారు. ఇది ఎప్పటికైనా దళితులకే చెందుతుందన్నారు. స్థానిక నాయకులు కూడా పేద దళితుల పక్షాన నిలబడి దళితులకు అండగా ఉండి, న్యాయం చేయాలని కోరారు. కొంత కాలంగా గత ప్రభుత్వ హయాంలో కొంతమంది రాజకీయ నాయకులు, హరిజన నాయకులు కుమ్మక్కై, ప్రభుత్వ భూములను ఆక్రమించుకోవడం జరిగిందన్నారు. ఎవరైనా హరిజన, గిరిజన భూములలో చొరబడితే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పోలీస్, రెవెన్యూ అధికారులను కోరారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన పట్టాలు గాని పట్టా కాగితాలు చెల్లవని అన్నారు. ఈ భూములపై భూ కబ్జాదారుల కన్ను వేసి ఆక్రమించుకొని నిర్మాణాలు చేయడం జరిగిందని ఆరోపించారు. వీటన్నింటిని తొలగించి దళితుల భూములు దళితులకే చెందే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ కార్పొరేటర్లు, నాయకులు, బాధిత దళితులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

కళాకారులను ఆదరించాలి : ఉప్పల శ్రీనివాస్ గుప్త



నవతెలంగాణ- సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ఆట, పాటలతో పోరాటాలను సాధించిన కళాకారులను ఆదరించాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్త అన్నారు.బుధవారం త్యాగరాయ గానసభ చిక్కడపల్లిలో ఎస్ఎల్‌పి ప్రజా సేవలో మేము సైతం చారిటబుల్ ట్రస్ట్ లక్ష్మి ప్రసన్న ఆధ్వర్యంలో జరిగిన కళాకార్ మరియు సేవా రత్న పురస్కారాలు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తర్వాత కళాకారులకు ఆయన పురస్కారాలను అందజేశారు. అనంతరం ప్రజా యుద్ధ నౌక గాయకుడు ఏపూరి సోమన్నకు అవార్డు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక చైర్మెన్ ప్రముఖ గాయని లక్ష్మీ ప్రసన్న, కటకం శ్రీనివాస్, వి.అంజయ్య స్వామి, సంతోష్, ఎల్‌వి కుమార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

'చేనేత' సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి

- గూడూరు శ్రీనివాస్



నవతెలంగాణ-బడంగ్‌పేట్

సీఎం రేవంత్ రెడ్డి చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేస్తున్నారని రాష్ట్ర చేనేత కార్మిక విభాగం అధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ అన్నారు. బుధవారం జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను గాంధీభవన్‌లో తెలంగాణ రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మస్న రవి కుమార్ పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీసీసీ ఉపాధ్యాయులు సంగిశెట్టి జగదీశ్వరరావు, గ్రేటర్ హైదరాబాద్ మాజీ అధ్యక్షురాలు మచ్చ వరలక్ష్మిలతో కలిసి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేశారు. అనంతరం పలువురి చేనేత కార్మికులను, గద్వాల జిల్లాకు సంబంధించిన భావాండ్ల వెంకటేశంను, యాదాద్రి భువనగిరి జిల్లాకు సంబంధించిన గజం జనార్ధన్‌ను, గద్వాల జిల్లాకు సంబంధించిన నాగరాజు, లింగయ్యలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు, చేనేత విభాగం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ అంకం శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి సత్యసాయి బాబు, చేనేత విభాగం రాష్ట్ర జనరల్ సెక్రటరీ, చేనేత విభాగం కార్మికులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'నవతెలంగాణ'కు వార్షికోత్సవ శుభాకాంక్షలు

నవతెలంగాణ - చంపాపేట్

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజల పక్షపాతిగా పేరు పొందిన నవతెలంగాణ దినపత్రిక తొమ్మిదో వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్టు మిత్రులకు, కుటుంబ సభ్యులకు పేరుపేరునా శుభాకాంక్షలు. నవతెలంగాణ దిన పత్రిక ఇంకా లోతైన విశ్లేషణతో ప్రభుత్వానికి, ప్రజలకు వారిధిగా తన కర్తవ్యాలను నిర్భయంగా ముందుకు తీసుకెళ్లాలని ఆశిస్తున్నాను.

- ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామ రమణ రెడ్డి

మొక్కలు ప్రాణ కోటికి జీవనాధారం



నవతెలంగాణ-వనస్థలిపురం

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ శ్రీనివాస కాలనీలో జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ యాదయ్య, కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డిలు బుధవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూమొక్కలు నాటాలని కోరారు. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. రాబోయే తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే మొక్కల పెంపకాన్ని విరివిగా చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డిఈ లావణ్య, హార్టికల్చర్ మేనేజర్ మేఘ, జీహెచ్ఎంసీ వివో యాదగిరి, జీహెచ్ఎంసీ ఆఫీసర్ బలరాం, కాలనీ అధ్యక్షులు చిత్రాంజన్, ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అంజాద్, సైదులు, పుల్లారెడ్డి, మూర్తి, వెంకట్ రెడ్డి, నరేష్, పార్టీ నాయకులు ముత్యాలు, రాజేందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ ఎస్ఎస్ అజీమ్ ఉద్దీన్, జవాన్ రామ్ చందర్, ఆఫీసర్ రాజు, ఎస్ఎఫ్ఏ గోవర్ధన్ రెడ్డి, రాజేష్, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటి వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కుర్మల్ గూడ, నాదర్ గుల్, గుర్రంగూడలోని పలు కాలనీలలో జరుగుతున్న పనులను అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ బుధవారం మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. అంతే కాకుండా కార్పొరేషన్ పరిధిలో ఉన్న అన్ని కాలనీలల్లో రోడ్లకు ఇరువైపుల, ప్రభుత్వ స్థలాల్లో మొక్కలను నాటి వాటిని సంరక్షించుకోవాలని సూచించారు. అనంతరం బడంగ్‌పేట్‌లోని పాలిటెక్నిక్ కళాశాలను పరిశీలించి..విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కమిషనర్ జి.రఘు, డీఈఈ యాదయ్య, ఏఈఈ వినీల్ గౌడ్, బిక్కు నాయక్, ఎంఈఓ కృష్ణయ్య, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, తోట శ్రీధర్ రెడ్డి, దడిగ శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి, గూడెపు ఇంద్రసేన,



వివిధ పార్టీల నాయకులు నిమ్మల శ్రీకాంత్ గౌడ్, గుర్రం లక్ష్మారెడ్డి, ఐలమని, సానిటేషన్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, పలు కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాలనీల ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు కృషి చేస్తానని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 28వ డివిజన్‌లో శ్రీ మారుతి నగర్ కాలనీ, చంద్ర విహార్ కాలనీ, వసంత్ విహార్ 1 అండ్ 2 కాలనీలు, జర్నలిస్టు కాలనీలలో చేపట్టిన అంతర్గత మురుగు నీటి, సీసీ రోడ్ల నిర్మాణ పనులను డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్, స్థానిక కార్పొరేటర్ సూర్లగంటి అర్జున్‌తో బుధవారం మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. పనులను త్వరగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఏఈఈ బిక్కు నాయక్, నాయకులు గట్టు బాలక్రిష్ణ, నరేష్, ప్రదీప్, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వనస్థలిపురంలోని కాలనీల పరిశీలన



నవతెలంగాణ -వనస్థలిపురం

వనస్థలిపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీలను కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శక్తి నగర్ కాలనీ నుండి అమరావతి రెస్టారెంట్ వెళ్లే రోడ్డును పరిశీలించినట్టు తెలిపారు. వర్షం వస్తే మోకాలు లోతు నీళ్ల నిలవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై వెంటనే సంబంధిత జీహెచ్ఎంసీ ఏఈ కార్తీక్, ప్రజ్జలతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. ఈ పరిశీలనలో నిరంజన్, నర్సిరెడ్డి, ప్రేమ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

అనాథ ఆడబిడ్డ పెండ్లికి ఉప్పల ఫౌండేషన్ చేయూత



ఉప్పల శ్రీనివాస్ గుప్త

నవతెలంగాణ- నాగోల్

ఓ అనాథ ఆడబిడ్డ పెండ్లికి ఉప్పల ఫౌండేషన్ చేయూత ఇచ్చిందని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్య నిర్వహణ అధ్యక్షుడు ఉప్పల ఫౌండేషన్ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస గుప్త అన్నారు. హైదరాబాద్‌లోని నాగోల్‌లో కో-ఆపరేటివ్ బ్యాంకు కాలనీలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, శ్రీకాకుళం జిల్లా ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన ఆదిలక్ష్మి అనే అనాథ ఆడబిడ్డ వివాహం కోసం ఆర్థిక సాయం అందజేయాలని కోరుతూ ఆమె బంధువులు ఉప్పల శ్రీనివాస్ గుప్తను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్‌గుప్త మాట్లాడుతూ అనాథ ఆడబిడ్డ వివాహం కోసం మంగళసూత్రం, మెట్టెలు, చీర, గాజులను అందజేసినట్టు తెలిపారు. ఉప్పల ఫౌండేషన్ ద్వారా అనేక పేద కుటుంబాలకు చెందిన ఆడబిడ్డలకు పూస్తే, మట్టెలు, చీర, గాజులు అందజేసినట్టు తెలిపారు.

వయనాడ్ బాధితుల కోసం విరాళాల సేకరణ



నవతెలంగాణ-వనస్థలిపురం

కేరళ రాష్ట్రంలోని వయనాడ్ వరద బాధితుల కోసం సీఐటీయూ ఎల్బీనగర్ సర్కిల్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్య ఆధ్వర్యంలో బుధవారం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆలేటి ఎల్లయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కేరళ రాష్ట్రానికి నిధులు అందించాలని కోరారు. బీఎన్‌రెడ్డి చౌరస్తా నుండి వనస్థలిపురం పోయే రోడ్డు మీద ఉన్న దుకాణదారుల నుండి విరాళాలు సేకరించినట్టు తెలిపారు. ఆ ప్రాంత ప్రజలను ఆదుకోవాల్సిన అవసరం కేంద్ర ప్రభుత్వానికి ఉందని అన్నారు. విరాళాల సేకరణలో సీఐటీయూ నాయకులు భూష రాజు కాశయ్య, రాధమ్మ, కుమారి, భాగ్యమ్మ లక్ష్మమ్మ, సాలమ్మ, సత్తయ్య, అంజమ్మ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మూసీ నది ప్రాంతాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ -మలక్‌పేట్

అజంపుర మలక్‌పేట పరిధిలోని మూసీ నది ప్రాంతాన్ని బుధవారం ఎమ్మెల్యే అహ్మద్ బలాల సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తాగునీరు కలుషితం కాకుండా చూస్తానని భరోసా ఇచ్చారు. రహదారులపై మురుగు నీరు రాకుండా తూముల పూడికలు తీస్తామని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా అధికారులను అప్రమత్తం చేసి, బ్లీచింగ్ చల్లిస్తామని చెప్పారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట వివిధ శాఖ అధికారులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి

సీఐ నరసింహా నాయక్

నవతెలంగాణ-చంపాపేట్

వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పని సరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, లేని పక్షంలో జరిమానా విధిస్తామని సంతోష్‌నగర్ ట్రాఫిక్ సీఐ నరసింహా నాయక్ హెచ్చరించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ చౌరస్తా వద్ద బుధవారం సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్సు, హెల్మెంట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే ఓనర్స్ బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వాహనదారులు అన్ని రకాల అనుమతి పత్రాలను కలిగి ఉండాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు, సిబ్బంది, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

కల్తీ ఆహార పదార్థాల నియంత్రణకు
నిరంతరం తనిఖీలు నిర్వహించాలి

- కమిషనర్ ఆమ్రపాలి కాట

నవతెలంగాణ-సిటీబ్యూరో

కల్తీ ఆహార పదార్థాల నియంత్రణకు నిరంతరం తనిఖీలు చేసేలా ఫుడ్ సేఫ్టీ అధికారులకు ప్రతివారం టార్గెట్ ఇవ్వాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట హెల్త్ అడిషనల్ కమిషనర్‌ను ఆదేశించారు. బుధవారం అడిషనల్ కమిషనర్లు, జోనల్ కమిషనర్‌లతో కమిషనర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ హెూటల్, రెస్టారెంట్‌లు, స్ట్రీట్ వెండర్స్ విక్రయించే తినుబండారాలలో కల్తీ లేకుండా ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.

జూనియర్ అసిస్టెంట్ నుండి సూపరింటెండెంట్ వరకు అంతర్గతంగా బదిలీలకు కమిటీ వేసినందున, కమిటీ నిర్ణయం మేరకు నియమ నిబంధనలు అనుసరించి బదిలీల ప్రక్రియను కొనసాగించాలని సూచించారు. ఆర్.ఎం.పి ద్వారా లైనింగ్, జీబ్రా క్రాసింగ్ లైన్ మార్కింగ్‌తోపాటు ఫుట్ పాత్ లాంటివి ఏమైనా గ్యాప్‌లు ఉన్న నేపథ్యంలో ఆగస్టు మాసం వరకు పూర్తి చేయించాలని జోనల్ కమిషనర్‌లను కమిషనర్ ఆమ్రపాలి ఆదేశించారు.

సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్



నవతెలంగాణ - సంతోష్ నగర్

యాకుత్‌పురా నియోజకవర్గం కుర్మగూడ డివిజన్ మాదన్నపేట్ ధోబి ఘాట్ పరిధిలోని ఇండియన్ పెట్రోల్ పంప్ వద్ద సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీసులు బుధవారం ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వి. సత్యనారాయణ మాట్లాడుతూ సౌత్ ఈస్ట్ జోన్ ఏసీపీ లక్ష్మణ్ ఆదేశం మేరకు సంతోష్‌నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ నరసింహా నాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్టు తెలిపారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు కల్గిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉదయం నుంచి 12 గంటల తర్వాత డీసీఎంలకు సిటీలోకి అనుమతులు లేవన్నారు. రోడ్లుకు ఇరువైపులా వాహనాలను నిలిపి ట్రాఫిక్‌కు ఇబ్బందులను సష్టిస్తున్నారని, అదే విధంగా ఇసుక కంకర బండ్లతో ట్రాఫిక్ ఇబ్బందులు వస్తున్నాయని ఫిర్యాదులు వచ్చాయన్నారు. దీనిపై కూడా ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఉద్దేశపూర్వకంగా నెంబర్ ప్లేట్ కనిపించకుండా చేసినట్టయితే వాహన యజమానికి మోటర్ వెహికల్ యాక్ట్ 129 (2) రూ.2వేలు వరకు జరిమానా లేదా నెల రోజులు జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. తల్లిదండ్రులు, వాహన యజమానులు ఎట్టి పరిస్థితుల్లోనూ మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. ఈ డ్రైవ్‌లో ట్రాఫిక్ పోలీస్ క్రాంతి కుమార్, కేశవులు, ఉమాశంకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలి'



నవతెలంగాణ -చంపాపేట్

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు రాంపురం శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు రిజర్వేషన్ కల్పించలేదని మండిపడ్డారు. వినతి అందజేసిన వారిలో ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు సురేందర్ యాదవ్, బీసీ సంఘం జాతీయ నాయకులు ఆచారి, నరసింహారెడ్డి, లక్ష్మీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'మురుగు సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి'



నవతెలంగాణ- చంపాపేట్

మురుగు సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు రాంపురం శ్రీనివాస్ అన్నారు. చంపాపేట్ డివిజన్ పరిధిలోని కాలనీల్లో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు నెలల నుండి చంపాపేట్ డివిజన్ పరిధిలోని గాంధీ స్టాచ్ రోడ్ హైదరాబాద్ మహా నగర పాలక సంస్థ మోడల్ మార్కెట్ ముందు, శ్రీ లక్ష్మీ నరసింహ రైస్ ట్రేడర్స్ వద్ద డ్రైనేజీ పైపులైన్ దుర్గంధంతో పొంగిపొర్లుతుందన్నారు. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కల్గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీ లక్ష్మీనరసింహ రైస్ ట్రేడర్ నుండి డీమార్ట్ వరకు డ్రైనేజీ పైపులైన్ పాతది కావడం వలన మురుగు వెనుకకు రావడంతో రోడ్డుపై పొంగిపొర్లుతుందని, కాలనీలలో వరద ఏరులై పారుతుందని అన్నారు. వరద తగ్గిన తరువాత వీధులన్నీ మురుగుతో బురదగా మారాయని, దుర్వాసన వెదజల్లుతుందన్నారు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సిబ్బంది, స్థానిక నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశనుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

- మీర్‌పేట్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు

నవతెలంగాణ - మీర్‌పేట్

విద్యార్థులు పాఠశాల దశనుండే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు సూచించారు. బుధవారం మీర్‌పేట్‌లోని నారాయణ పాఠశాలలో విద్యార్థులతో విద్య కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్‌స్పెక్టర్ నాగరాజు, నారాయణ విద్యాసంస్థల జీఎం గోపాల్ రెడ్డి, ఎజీఎం రవీంద్ర బాబులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యార్థి దశనుండే చదువుతోపాటు నాయకత్వ లక్షణాలను నేర్పిస్తే దేశాన్ని పరిపాలించే మంచి నాయకులను తయారవుతారని తెలిపారు. ఏది చేయాలన్న రాజకీయ నాయకులే పార్లమెంట్, అసెంబ్లీలో చట్టాలు, జీవోలు తెచ్చి పరిపాలన చేస్తున్నారని, అందుకే విద్యార్థులను రేపటి మంచి నాయకులుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాబ్జి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



గుండెపోటుతో రోహిణి ఆస్పత్రి అధినేత మృతి



నవతెలంగాణ - చంపాపేట్

ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్‌లోని రోహిణి ఆస్పత్రి అధినేత, ఫౌండర్ డాక్టర్ బండారు సత్య శ్రీనివాస్ మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. నాగర్ కర్నూలు జిల్లా మాజీ ఎంపీ మంద జగన్నాథం, చంపాపేట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ రమణారెడ్డి, సీనియర్ నాయకులు ధర్వాస్ ఖాన్, నవతెలంగాణ మేనేజర్ భారత్ కుమార్, ప్రముఖ న్యాయవాది వెంకటరెడ్డి ఆయన మరణ వార్త తెలుసుకుని సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు అందుబాటులో వైద్యం అందించే ఏకైక వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ అని కొనియాడారు. లక్షలకు లక్షలు గుంజే ప్రైవేట్ కార్పొరేట్ ఆస్పత్రులు ఉన్నప్పటికీ... రోహిణి ఆస్పత్రికి వస్తే పేదలకు అందుబాటులో వైద్య ఉంటుందని తెలిపారు. అందుకే నిత్యం వందలాదిమంది రోగులు వస్తుంటారని పేర్కొన్నారు. చంపాపేట రెడ్డి కాలనీలోని ప్రభుత్వ దివ్యాంగుల బాలుర వసతి గృహంలో ఉన్న సుమారు 200 మంది దివ్యాంగ విద్యార్థులకు కొన్నేండ్లుగా ఉచిత వైద్యం అందిస్తున్నారని అన్నారు. అంతేగాక వసతి గృహంలో విద్యార్థులు కలుషిత నీటి తాగడం వలన అనేక రోగాలు సంభవిస్తున్నాయని తెలుసుకొని.. వసతి గృహానికి వాటర్ ఫిల్టర్ ను అందజేశారని గుర్తు చేశారు. ప్రజల సందర్శనార్థం సైదాబాద్ డివిజన్ పరిధిలోని సైదాబాద్ కాలనీ జీహెచ్ఎంసీ మహాత్మా గాంధీ పార్క్ డాక్టర్ శ్రీనివాస్ నివాసంలో ఆయన మృతదేహాన్ని ఉంచుతున్నామని తల్లి సత్యవతి, భార్య ప్రేమలత, ఇద్దరు కుమార్తెలు డాక్టర్ చైతన్య- శ్రీధర్, డాక్టర్ సౌమ్య- పవన్ కుమార్‌లు తెలిపారు.

పేదలకు సీఎంఆర్ఎఫ్ వరం : ఎమ్మెల్యే బండారి



నవతెలంగాణ-కాప్రా, ఉప్పల్

నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ వరం లాంటిదని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం డాక్టర్ ఏఎస్ఆర్ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన 189 మంది లబ్దిదారు లకు రూ. 70,50,000 విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎంఆర్ఎఫ్ ద్వారా అనేక మంది లబ్ది పొందుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత, ప్రభుదాస్ దేవేందర్ రెడ్డి, చేతన, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, గంధం జోత్స్న, బీఆర్ఎస్ నాయకులు సోమ శేఖర్‌రెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజు గంధం నాగేశ్వర్ రావు, హనుమంత్ రెడ్డి, ఆకుల మహేందర్, జితేందర్ రెడ్డి, మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్, యాంటి డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక్ నగర్ డివిజన్ కాకతీయ నగర్‌లోని లిటిల్ ఫాల్స్ హైస్కూల్‌లో బుధవారం ఏఎస్ఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్, యాంటి డ్రగ్స్ కల్చర్ విద్యార్థులపై ప్రభావం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్, వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్‌కు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, ఏదైనా అనుమానం వస్తే పోలీసులు దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సి రామస్వామి, నరేందర్, లిటిల్ పాల్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్ మహమ్మద్ ఖాజా గౌసుద్దీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ సాంస్కృతిక ఉద్యమాన్ని కొనసాగిస్తాం

- తెలంగాణ ఉద్యమానికి చుక్కాని గద్దర్
- ఓయూలో గద్దర్, సియాసత్ ఉర్దూ పత్రిక ఎడిటర్ జగిర్ అలీఖాన్ ప్రథమ వర్ధంతి
- హాజరైన ప్రొఫెసర్ కాశీం, కంచ ఐలయ్య, కోదండరాం



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల 151వ రూంలో ఓయూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గద్దర్, జర్నలిస్ట్ సియాసత్ ఉర్దూ పత్రిక ఎడిటర్ జగిర్ అలీఖాన్ ప్రథమ వర్ధంతి సభ బుధవారం నిర్వహించారు. కంచర్ల బద్రి, సునీల్ శెట్టి, సలీం పాషా అధ్యక్షతన జరిగిన ఈ సభకు ముఖ్యతిథిగా హాజరైన ప్రొఫెసర్ కాశీం మాట్లాడుతూ.. గద్దర్, జహీర్ అలీ ఖాన్‌లు గొప్ప త్యాగాలు చేశారని కొనియాడారు. గద్దర్ శరీరంలోకి బులెట్లు దిగినా తన ఆశయాన్ని విడమార్చకుండా నమ్మిన సిద్ధాంతం కోసం జీవితమంతా పీడిత వర్గాల పక్షాన పోరాటం చేసిన గొప్ప చరిత్ర అని పేర్కొన్నారు. గద్దర్ నవతరానికి ఆదర్శం కావాలన్నారు. జహీర్ అలీ ఖాన్ ఒక గొప్ప ప్రజాస్వామ్యంవాది అని తెలిపారు. ఆయన నిశ్శబ్ద విప్లవకారుడని పేర్కొన్నారు. సమసమాజం అంతటికి ఆయన ఆదర్శమని తెలిపారు. గద్దర్ జీవితం బాల కార్మికుడి నుంచి బ్యాంకు ఎంప్లాయిగా మొదలై బుర్రకథ కళాకారుడిగా కొనసాగిన ప్రస్థానం జననాట్యమండలిగా మారి విప్లవ ద్వానుడిగా తెలుగు సాహిత్యంలో విప్లవాత్మకమైన మార్పు తీసుకోవచ్చారని తెలిపారు. అట్టడుగు వర్గాల భాషను విప్లవ సాహిత్యంలోకి ప్రవేశపెట్టిన వ్యక్తి అని పేర్కొన్నారు. గద్దర్ అంటే పాట పాట అంటే గద్దర్ అనేది భారత సమాజం జీర్ణించుకుందన్నారు. ప్రొఫెసర్ కంచ ఐలయ్య మాట్లాడుతూ.. సాహిత్య కళా రంగంలో బ్రాహ్మణ వాదం పీఠముడి వేసుకొని కూర్చుందన్నారు. భారతదేశ వ్యాప్తంగా సాంస్కృతిక రంగాల్లో గద్దర్ బద్దలు కొట్టారని, అందుకే ఆయన చరిత్రను కళా, నాటిక రంగంలోకి కళా రంగంలోకి తీసుకువెళ్లాలన్నారు. అంటే గద్దర్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలో పెట్టాలన్నారు. వరంగల్‌లో కడుతున్న కళాక్షేత్రానికి గద్దర్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. గద్దర్ విగ్రహం ఏర్పాటు చేసి ఆయన ఆలోచన విధానాన్ని తీసుకెళ్లాలన్నారు. ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ..గద్దర్ సాంస్కృతిక కళా రంగాలను సంపూర్ణంగా విశ్లేషించి ప్రజలకు అందించడంలో అద్భుతమైన పాత్రను పోషించారని చెప్పారు. గద్దర్ పాటలు ఆ రోజుల్లో చాలా ప్రభావితం చేశాయన్నారు. గద్దర్ నాడు అనేక నిర్బంధాన్ని ఎదుర్కొన్నారని, ఊళ్లల్లో ఉన్న మోసానికి, ఆధిపత్యానికి గద్దర్ పాట ఎదురు నిలిచిందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. సింగరేణి కార్మికుల పైన అనేక పాటలు అల్లారన్నారు. తెలంగాణ సమాజంలో ఒక ఐకాన్ నిలిచారని వెల్లడించారు. ఈ సభలో ప్రొఫెసర్ అన్సారి ఎడిటర్, గద్దర్ కూతురు వెన్నెలక్క, కుమారుడు క్రాంతి, ప్రొఫెసర్ యాదగిరి, తదితరులతోపాటు విద్యార్థినేతలు దరువు ఎల్లన్న, మండల భాస్కర్, కోట శ్రీనివాస్, దుర్గం భాస్కర్, జంగిలి దర్శన్, వలిగొండ నరసింహ ఉదయ్, రేష్మ, ప్రజా కళాకారుడు నల్లమల మొరలి, చేరాల వంశీ అనేక మంది విద్యార్థి నేతలు ఉద్యమకారులు హాజరై గద్దర్‌కు నివాళు లర్పించారు.

డ్రయినేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం



- కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి పరమేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-కాప్రా

డ్రయినేజీ సమస్యలకు త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతామని కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గం ఇన్‌చార్జి పరమేశ్వర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్‌లు అన్నారు. బుధవారం కాప్రా డివిజన్ వంపుగూడలో పర్యటించి డ్రయినే జీ సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజల సమస్యలను మరుగున పడేశారని, అభివృద్ధి కుంటు పడిందని వాపోయారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం లో అనేక సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారం కోసం సీఎం దృష్టికి తీసుకెళ్లి అధిక నిధులు తెచ్చి ప్రజల కష్టాలను తీర్చుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, జవహర్ నగర్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి, సీతారాం రెడ్డి, అంజి రెడ్డి, రాఘవ రెడ్డి, కాప్రా డివిజన్ అధ్యక్షులు నాగశేషు, ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు ప్రసాద్, మల్లారెడ్డి, సత్యనారాయణ, నాగరాజ్, రాజు, అల్లూరయ్య పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి : సీఐ ఆర్. గోవింద్‌రెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్

విద్యార్థులు విద్యార్థి దశలో నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని, దానికి ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఉండాలని మేడిపల్లి సీఐ ఆర్. గోవింద్ రెడ్డి అన్నారు. బుధవారం బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని నారాయణ పాఠశాలలో నిర్వహించిన ఇన్వెస్టర్ సెర్మనీ కార్యక్రమానికి హాజరైన మాట్లాడుతూ.. నేడు విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అనేక సమస్యలకు పరిష్కారం వెతుక్కుంటున్నారని పేర్కొన్నారు. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని మంచికి వాడుకునేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పర్యవేక్షణ ఉండాలని సూచించారు. విద్యార్థులకు చదువుతో పాటు నాయకత్వం లక్షణాలు పెంపొందించాలన్నారు. పాఠశాలలో ఆడపిల్లల భద్రత కోసం ఉపాధ్యాయులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. అంతకముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల పాలక వర్గంలో ఎన్నికైన విద్యార్థులకు బాధ్యతలు అప్పగించి బ్యాడ్జ్‌లను ప్రదానం చేసి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం బాలపరమేశ్వర్, ప్రధానోపాధ్యాయులు ప్రవీణా, మహేశ్వరి, అకాడమిక్ కో ఆర్డినేటర్ ఆజాద్, సాఫ్ట్ స్కిల్ టీం లీడర్స్ యోగేందర్, బివులా, ఏవో శ్రీనివాస్, పీఈటీ మోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నియమాలకు అనుగుణంగానే నిర్మాణాలు



నవతెలంగాణ-పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడలో తమ కంపెనీ చేపట్టిన అపార్టుమెంటు నిర్మాణం ప్రభుత్వ నియమాలకు అనుగుణంగానే ఉందని, తాము ఎలాంటి నింబధనలు అతిక్రమించలేదని ఐడియా ఎస్టేట్ నిర్మాణ సంస్థ డైరెక్టర్లు రవీందర్‌రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డిలు స్పష్టం చేశారు. అన్నోజిగూడలో అపార్టుమెంటు నిర్మాణం చేపట్టే ముందు అక్కడున్న 20 ఫీట్ల రోడ్డును 40 ఫీట్లు ఉందని చూపి అనుమతులు పొందారని పలువురు స్థానికులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం ఐడియా ఎస్టేట్ నిర్మాణ సంస్థ డైరెక్టర్లు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అనుమతులు పొందిన పత్రాలను, అపార్టుమెంటుకు ఇరు వైపుల ఉన్న రోడ్ల వివరాలను వెల్లడించారు. సంస్థ ప్రతినిధులు, ఇంజనీర్ల పర్యవేక్షణలో రోడ్లను కొలిచారు. అపార్టుమెంటు ముందున్న రోడ్డు 40 ఫీట్లు ఉందని తామే ఓ ఐదు ఫీట్ల స్థలాన్ని సైతం వదిలేసి నిర్మాణం చేపట్టామని చెప్పారు. ఇందుకు సంబంధించిన అన్ని రకాల పత్రాలను మున్సిపల్, హెచ్ఎండీఏ అధికారులకు సైతం పంపుతామని పేర్కొన్నారు.

చెత్తను, వ్యర్థాలను నాలాల్లో వేయొద్దు



- పోచారం మున్సిపల్ చైర్మెన్ కొండల్‌రెడ్డి

నవతెలంగాణ-పోచారం

ప్రజలు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, ఇండ్లల్లోని చెత్తను నాలాల్లో వేయొద్దని పోచారం మున్సిపల్ చైర్మెన్ కొండల్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం అన్నోజిగూడలోని నాలాల్లో పేరుకుపోయిన పూడికను పారిశుధ్య సిబ్బందితో తొలగింపజేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ.. తమ ఇంటిలో ఉండే చెత్తను పొడి, తడిగా వేరు చేసి కాలనీల్లోకి వచ్చే చెత్త సేకరణ వాహనాల్లోనే వేయాలని సూచించారు. ఇంట్లో ఉండే ఇతర వ్యర్థాలను సైతం వాహనాలోనే వేయాలన్నారు. రోడ్డు పక్కన, మురుగు కాలువల్లో, నాలాల్లో పార వేయొద్దని కోరారు. అలాగే ఇంటి పరిసరాల్లో ఎటువంటి చెత్తా, మురుగునీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వేమనరెడ్డి, పలువురు కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

భూగర్భ డ్రయినేజీ పనులు పరిశీలన



నవతెలంగాణ-కాప్రా

ఓల్డ్ మల్లాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాల వద్ద కొనసాగుతున్న భూగర్భ డ్రయినేజీ పనులను కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనులతో భూగర్భ డ్రయినేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. ఆయన వెంట స్థానిక నాయకులు కుంటి కృష్ణ, పైళ్ల ప్రవీణ్, రంగా సురేష్ గౌడ్, రాములు నాయక్, చెరుకు నాగరాజు గౌడ్, మెండ రఘు తదితరులు పాల్గొన్నారు.

మైనంపల్లి చొరవతో డ్రయినేజీకి మరమ్మతులు

- కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్





నవతెలంగాణ-నేరేడ్ మెట్

మౌలాలి డివిజన్ పరిధిలోని సదుల్లా నగర్, ఈద్గా నుంచి డ్రయినేజీ పైపులకు మరమ్మతు, కొత్త పైపులు ఏర్పాటు, ఆర్టీసీ కాలనీ సెకండ్ బస్ స్టాప్ హనుమాన్ నగర్‌లో సీసీ రోడ్డు పనులను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చొరవతో ప్రారంభించామని కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ స్థానిక సమస్యలను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకుపోగా సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు చేయిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, హమీద్, మహమూదా బేగం, షకీల్, ఇంతియాజ్, సలీం, నరసింహ, ఇర్ఫాన్, మల్లేష్, అజయ్, ఆరిఫ్, అజీమ్, స్థానిక కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ, మంచినీటి సమస్యను పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-కాప్రా

కాప్రా పరిధిలోని చక్రిపురం కాలనీలో డ్రయినేజీ, మంచినీటి సమస్యను పరిష్కరించాలని కాలనీ అధ్యక్షుడు మొగిలి రాఘవరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నేమురి మహేష్ ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి బుధవారం వినతిపత్రం అందజేశారు. వెంటనే స్పందించి ఎమ్మెల్యే డ్రయినేజీ, మంచినీటి పైపులైన్‌కు ఎస్టిమేషన్ వేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అనూష ఫెర్టిలిటీ క్లినిక్ ప్రారంభం



నవతెలంగాణ-కాప్రా

మల్లాపూర్ ఎస్వీఎస్ సూపర్ మార్కెట్ ఎదురుగా అనూష ఉమెన్ అండ్ ఫెర్టిలిటీ క్లినిక్ బ్రాంచ్‌ను బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఆయన వెంట కార్పొరేటర్లు జెర్రిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, తదితరులున్నారు.

వయనాడ్ బాధితుల కోసం సీపీఐ(ఎం) విరాళాల సేకరణ



నవతెలంగాణ-పోచారం

కేరళలోని వయనాడ్ వరద బాధితుల కోసం సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప లో సీపీఐ(ఎం) నాయకులు విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం) ఘట్కేసర్ మండల కార్యదర్శి సబితా మాట్లాడుతూ.. కేరళలోని వయనాడ్ పట్టణంలో తుఫాన్ వలన కొండ చర్యలు విరిగి పడి 350 మందికిపైగా మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో మంది గాయాలపాలయ్యారని చెప్పారు. తుఫాన్ వలన ఇండ్లు కొట్టుకపోయి ఆస్తి నష్టం జరిగిందని పేర్కొన్నారు. ఇబ్బందుల్లో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు కేరళ రాష్ట్ర ప్రభుత్వం శాయశక్తుల కృషి చేస్తుందని, కేంద్రం ప్రభుత్వం అన్ని రకాల ఆదుకోవాలని కోరారు. తమ వంతుగా ఘట్కేసర్ మండల ప్రజల నుంచి సేకరించిన విరాళాలను పార్టీ రాష్ట్ర కమిటీ కేరళ వరద బాధితులకు అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యురాలు నాగమణి, కార్యదర్శి సునీత , శ్రీను, మీనా, ఠాగూర్, పార్వతమ్మ, రేణుక, ఆశా బేగం, శృతి, మనీష, ఝాన్సీ, అనురాధ, మంజుల, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు పెద్ద పీట



- నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు పెద్ద పీట వేస్తున్నామని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. బుధవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలో రూ. 26 లక్షలతో ఫ్రైడే మార్కెట్ రోడ్డు నుండి దయారకుంట వరకు నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాగారం మున్సిపాలిటీ ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కమిషనర్ రాజేందర్ కుమార్, వైస్ చైర్ పర్సన్ బండారి మల్లేశ్ యాదవ్, కౌన్సిలర్లు హరిబాబు, సుర్వి శ్రీనివాస్, సుమిత్ర సురేశ్ , బిజ్జ శ్రీనివాస్ గౌడ్, డీఈఈ సుదర్శనం రఘు, సానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎలిఫెంట్ కాలనీ సమస్యలు పరిష్కరించండి

- కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జి వజ్రేష్ యాదవ్‌కు వినతి



నవతెలంగాణ-కీసర

కీసర మండల పరిధిలోని గోధుమ కుంట గ్రామంలోని ఎలిఫెంట్ కాలనీలో ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్‌కు కాలనీ వాసులు బుధవారం వినతిపత్రం అందజేశారు. కాలనీలో రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, మంచినీటి సరఫరా సౌకర్యాలు లేక కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. అనంతరం వజ్రేష్ యాదవ్ స్పందిస్తూ మీ సమస్యలు అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో మహంకాళి ఆలయ కమిటీ చైర్మెన్ ఎలాసాని భూమయ్య యాదవ్, నిడమనూరి కోటేశ్వరరావు, ప్రవీణ్ రెడ్డి ,శివ యాదవ్, వాసు, ఆకుల శ్రీకాంత్ గణేష్, ఏవీఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డును ధ్వంసం చేసిన రెవెన్యూ అధికారులు



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ పట్టణంలోని కిష్టాపూర్ రోడ్డు వాగు సమీపంలో సర్వే నంబర్ 145లోని ప్రభుత్వ స్థలంలో అక్రమంగా వేసిన సీసీ రోడ్డును రెవెన్యూ అధికారులు బుధవారం ఉదయం కూల్చి వేశారు. మేడ్చల్ కలెక్టరేట్‌లో సర్వేనెంబర్ 145 లోని ప్రభుత్వ స్థలంలో ఓ వెంచర్ నిర్వాకులు అక్రమంగా సీసీ రోడ్డు వేశారని స్థానికులు ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. కాగా బుధవారం అక్రమంగా వేసిన సీసీ రోడ్డును ఆర్ఐ చంద్రకాంత్ ఆధ్వర్యంలో జేసీబీ సాయంతో కూల్చివేయడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో వెంచర్ నిర్వాహకులు, కొంత మంది రియాల్టర్లు కలిసి రెవెన్యూ అధికారులతో వాగ్వాదానికి దిగారు. రెవెన్యూ అధికారులు సర్వే నంబర్ 145లో రెండు ఎకరాల 20గుం టల ప్రభుత్వ స్థలం ఉందని ఆ స్థలంలోనే అక్రమంగా సీసీ రోడ్డు వేశారని గుర్తించి తొలగించారు.

ఉప్పల్ భగాయత్ లే అవుట్ సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ -ఉప్పల్

ఉప్పల్ భగాయత్ లే అవుట్ సమస్యలు పరిష్కరించాలని, మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ఉప్పల్ నియోజక వర్గం ఇన్‌చార్జి మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డిని బుధవారం కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. మరోసారి ఉప్పల్ నియోజకవర్గానికి భారీగా నిధులు మంజూరు కానున్నాయని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో మల్టీపర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు, మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్స్‌ను ప్రభుత్వం నిర్మించనుందని పేర్కొన్నారు. ఉప్పల్ భగాయత్ లే అవుట్‌లోని ఎనిమిదిన్నర ఎకరాల్లో మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఫంక్షన్ హాల్ నిర్మాణం చేసేలా కృషి చేయనున్నట్టు తెలిపారు.

'దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి'



నవతెలంగాణ-ఘట్కేసర్

కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారంగా దళితులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని మేడ్చల్ రూరల్ జిల్లా ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో బుధవారం ఘట్కేసర్ ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కరుణాకర్ మాట్లాడుతూ.. అంబేద్కర్ అభయ హస్తం కింద ప్రతి కుటుంబానికి రూ.12 లక్షల ఆర్థిక సాయం అందజేయాలన్నారు. ఎస్సీ ఉప కులాలు, మాల, మాదిగ కార్పొరేషన్‌కు ఏడాదికి రూ.750 కోట్లు కేటాయించాల న్నారు. ప్రతి కుటుంబానికి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు.ఎస్సీ హాస్టళ్ల పునర్నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా యువతకు స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలకు ఏడాదికి వెయ్యి కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కరుణాకర్, ప్రధాన కార్యదర్శి మహేందర్, ఘట్కేసర్ మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంకు మల్లేష్, ఉపాధ్యక్షుడు శంకర్, తదితరులున్నారు.

చేనేత వృత్తిదారులను ఆదుకోవాలి

- సంఘం అధ్యక్షులు బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి ముకుందం



నవతెలంగాణ-జవహర్ నగర్

చేనేత వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పద్మశాలి సంఘం అధ్యక్షులు పాము బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి రేగొండ ముకుందం, కార్యనిర్వాక అధ్యక్షులు రేగోటి సురేష్ అన్నారు. బుధవారం జాతీయ చేనేత దినోత్సవాన్ని జవహర్ నగర్‌లో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికురాలు వంగ అనూష బాలాజీ దంపతులకు శాలువ కప్పి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలు ధరించాలన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో చేనేత వస్త్రాలకు అత్యంత ప్రాధాన్యత ఉండేదని తెలిపారు. చేనేత కార్మికులను ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సిద్దిరాములు, మార్కండేయ, కోమటిశాలి కృష్ణ, శేఖర్, యాదగిరి, వంగ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ముకుందరెడ్డితో కార్పొరేటర్ శ్రీదేవి సమీక్ష



నవతెలంగాణ-కాప్రా

కాప్రా మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ముకుందరెడ్డితో చర్లపల్లి కార్పొరేటర్ బొంతె శ్రీదేవియాదవ్ బుధవారం పలు అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. వర్షాకాలంలో ముంపునకు గురవుతున్న సాయి నగర్, కృష్ణా రెడ్డి నగర్ నుంచి డీ మార్ట్ వరకు బాక్స్ డ్రైన్ నిర్మించాలని కోరారు. బాక్స్ డ్రైన్ నిర్మాణంతో చుట్టు పక్కల ఉన్న కాలనీలు వర్షానికి ముంపునకు గురికాకుండా ఉంటాయన్నారు. చర్లపల్లి గ్రేవ్ యార్డ్ పనులు తొందరగా చేపట్టాలని, ఎలక్ట్రికల్ విభాగంలో వీధి దీపాల ఏర్పాటుపై చర్చించినట్టు కార్పొరేటర్ తెలిపారు.

పీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

హిమాయత్ నగర్ డివిజన్‌లోని సీడీఆర్ ముత్యాలబాగ్‌లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం పీజేఆర్ ఫౌండేషన్ చైర్మెన్ కాంగ్రెస్ ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి పి.విజయారెడ్డి విద్యార్థులకు స్కూల్ బ్యాగులను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ కాలనీలో అగ్నిప్రమాదం



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కేపీహెచ్‌బీ కాలనీలో అగ్ని ప్రమాదం సంభవించింది.. ఎల్.ఐ.జి 16/11,12 ఫ్లాట్స్‌లో షణ్ముఖ పవన్ అనే వ్యక్తి సెల్ ఫోన్ స్టాక్ రూమ్‌గా ఉపయోగిస్తున్నాడు. బుధవారం రోజు ఉదయం సుమారు 9 : 30 నిమిషాలకు ఈ షార్ట్ జరిగిందని స్థానికులు చెబుతున్నారు. ఈ షార్ట్ సర్క్యూట్ కారణంగానే అగ్ని ప్రమాదం సంభవించింది. దీంతో రెండు ఫ్లాట్స్‌లో మంటలు వ్యాపించాయి. సెల్ ఫోన్లు వాటికి సంబంధించిన బ్యాటరీలు అన్ని కాలిపోయాయి. సకాలంలో రెండు ఫైర్ ఇంజన్లతో అగ్నిమాపక సిబ్బంది వచ్చి, మంటలను అదుపు చేశారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. దీనిపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

శ్రావణమాసం సందర్భంగా... ఆర్టీసీ ప్రయాణికులకు శుభవార్త

- బస్ ఆన్ కాంట్రాక్ట్ పద్ధతిలో 10 శాతం రాయితీ



టీజీఎస్ఆర్‌టీసీ వారు శ్రావణ మాసం సందర్భంగా ప్రయాణికులకు బంపర్ ఆఫర్ అందిస్తుం దని కూకట్‌పల్లి ఆర్‌టీసీ డిపో మేనేజర్ డి.హరి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు శుభవార్త తెలియజేస్తూ... వివాహది శుభకార్యాలకు, ఫంక్షన్స్‌కి, విహారయాత్రలకు, బస్‌ఆన్ కాంట్రాక్టుల పద్దతిలో బస్సులు అద్దెకు ఇవ్వబడును అని పేర్కొన్నారు. ఈ శ్రావణ మాసంలో ఈ పథకం ఆగస్టు 05 నుంచి సెప్టెంబర్ 03 వరకు, బీటసీ ఛార్జిలో 10 శాతం రాయితీ ఇవ్వబడునని డిపో డీఎం, హరి తెలియజేశారు.

ఉదయం 10:30లోగా విధుల్లో ఉండాలి

- ఉద్యోగులు సమయపాలన పాటించాలి
- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉద్యోగులు సమయపాలన పాటించాలని, సమయపాలన పాటించని వారిపై చర్యలు తప్పవని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి హెచ్చరించారు. బుధవారం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో గ్రౌండ్ ఫ్లోర్ నుంచి ఆరవ అంతస్తు వరకు గల అన్ని విభాగాల కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఆయా విభాగాలలో ప్రతి సెక్షన్‌లో తిరిగి విధులకు హాజరైన ఉద్యోగులను పరిశీలించారు. అదేవిధంగా ఆయా విభాగాల అధి కారులు ఉన్నది లేనిది పరిశీలించారు. పలు విభాగాలలో ఉద్యోగులు 11:30–12 గంటల వరకు వస్తున్నట్లు గమనించారు. కొన్ని సెక్షన్లలో ఉద్యోగులు తనిఖీ చేస్తున్న సమయంలో రావడాన్ని, కొన్ని సెక్షన్లలో ఉద్యోగులు రాకుండా కుర్చీలు ఖాళీగా ఉండటంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులు సమయపాలన పాటించకుండా క్రమశిక్షణ రహితంగా వ్యవహరించడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. తనిఖీ సమయంలో విధులలో ఉన్న పలువురు ఉద్యోగులను ఆఫీస్ టైం ఎప్పుడు? మీరు ఎన్ని గంటలకు వచ్చారని ప్రశ్నించారు. ఆ క్రమంలో పలువురు ఉద్యోగులు 10:30 నుంచి 11:00 గంటల వరకు వస్తున్నట్లు చెప్పారు. దాంతో ఆమె అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని పలు విభాగాల్లో ఉద్యోగులు ఉదయం ఆలస్యంగా వస్తున్నట్లు, సాయంత్రం 4:00 గంటల నుండే వెళ్తున్నట్లు తన దృష్టికి రావడంతో పాటు, పలు ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. ఉద్యోగులు క్రమశిక్షణతో వ్యవహరించాలని, సమయపాలన పాటించని వారిని ఉపేక్షించబోమని ఆమె స్పష్టం చేశారు. ఆలస్యానికి ఎలాంటి సాకులు చెప్పరాదన్నారు. ఉదయం 10:30 గంటలకు విధులలో ఉండాలని స్పష్టం చేశారు. ప్రతి ఉద్యోగి ఉదయం 10: 30 లోపు విధులకు హాజరు కావాలన్నారు. 10:35 గంటలకు అన్ని విభాగాల నుంచి ఆయా అధికారులు హాజరు రిజిస్టర్‌ను తన ఛాంబర్ కు పంపించాల్సిందిగా అన్ని విభాగాల అధికారు లకు వెంటనే సర్క్యులర్ జారీ చేయాలని అడ్మిన్ అడిషనల్ కమిషనర్ నళిని పద్మావతిని ఆదేశించారు. 10:30 తర్వాత కా ర్యాలయానికి వచ్చే ఉద్యోగులపై చర్యలు తీసుకోవడం జరుగు తుందని హెచ్చరించారు. ఉద్యోగుల హాజరుపై ఆయా అధికారు ల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఈ తనిఖీలో మేయర్ వెంట అడ్మిన్ అడిషనల్ కమిషనర్ నళిని పద్మావతి, ఎలక్షన్ అడి షనల్ కమిషనర్ అలివేలు మంగతాయారు తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి రామాలయం వద్ద బుధవారం 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణలతో కలిసి, మొక్కలు నాటారు. స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, తులసి మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ భవిష్యత్ తరాలకు మనం ఇచ్చే ఆస్తి పర్యావరణాన్ని కాపాడటమే అని తెలిపారు. ప్రతి ఒక్కరు చెట్లు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాధవరం రంగారావు, చిన్న తులసి తదితరులు పాల్గొన్నారు.

దయార్ గూడ ప్రభుత్వ పాఠశాలలో బ్యాగ్ కిట్ల పంపిణీలో ఎమ్మెల్యే..

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో, చదువుతున్న విద్యార్థులకు తన సొంత నిధులతో గత సంవత్సరం పుస్తకాలు, పెన్నులు, బ్యాగ్ కిట్లను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అందిస్తారు. ఈ సంవత్సరం సైతం అదే విధంగా బ్యాగు కిట్లను అందిస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం కూకట్‌పల్లిలోని దయార్ గూడా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, 60 మంది విద్యార్థులకు బ్యాగ్ కిట్లు అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, సంతోష్, ప్రభాకర్, బొట్టు విష్ణు, చైతన్య సంతోష్ యాదవ్ స్కూల్ హెడ్ మాస్టర్ పాల్గొన్నారు.



ప్రీ ప్రైమరీ స్కూల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే..

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కూకట్‌పల్లి మెట్రో వెనుక నూతనంగా ప్రారంభిస్తున్న ప్రీ ప్రైమరీ స్కూల్‌ని ఆయన చేతులమీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యేను కలిసిన ప్రజలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చొరవతీసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. షాపూర్ నగర్‌లోని తన నివాసం వద్ద పలు బస్తీలు, కాలనీల నుండి వచ్చిన ప్రజల నుంచి మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ వినతులు స్వీకరిం చారు. అందరి సమస్యలు పరిష్కరిస్తానని మాజీ ఎమ్మెల్యే వారికి భరోసా కల్పించారు. బాచుపల్లిలోని పూజిత ఎంక్లేవ్ కాలనీ అసోసియేషన్ నూతనంగా ఎన్నుకోబడిన సందర్భంగా కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యేని కలిసి, కాలనీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. దానికి మాజీ ఎమ్మెల్యే నుకూలంగా స్పందించారు. పీపీ నగర్‌కు చెందిన పలువురు మహిళలు కాలనికి మహిళా భవనాన్ని, కమ్యూనిటీ హాల్‌ని కేటాయించాలని మాజీ ఎమ్మెల్యేకి వినతి పత్రాన్ని అందజేశారు. పలువురు పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు.

ఆధార్ నమోదు కేంద్రాన్ని పునః ప్రారంభించాలి



- ఎమ్మార్వోకి వినతి: కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ(ఎం)

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడ వార్డు కమ్యూనిటీ కార్యాలయంలోని ఆధార్ నమోదు కేంద్రాన్ని పునః ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్నకుమార్, బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ మహమ్మద్ ఖాజా, సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్, బాలానగర్ ఎమ్మార్వోకు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఫిరోజ్ గూడలోని వార్డు కార్యాలయంలో ఆదార్ కేంద్రాన్ని నడిపించారు. గత సంవత్సరం ఆగస్టులో సాంకేతిక పరమైన సమస్య ఏర్పడడంతో ఆధార్ నమోదు ప్రక్రియ నిలిచిపోయింది. కావున ప్రస్తుతం అదే వార్డు కార్యాలయంలో ఆధార్ ప్రక్రియను పునః ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వోను కోరారు. ప్రధానంగా గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, వికలాంగులకు ఫిరోజ్ గూడ కార్యాలయంలో ఆధార్ నమోదు ప్రక్రియ జరిగిన రోజులలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగలేదు. ప్రస్తుతం బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజు కాలనీలో ఒకేఒక్క ఈ సేవలోని ఆధార్ కేంద్రం ఉన్నందున.. ఇది మొదటి అంతస్తులో ఉండటం వల్ల గర్భిణీ స్త్రీలు, వృద్ధులు వికలాంగులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు ఉదయమే లైన్‌లో ఉంటున్నారు. ఈమేరకు వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆధార్ కేంద్రాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీ వాసులు కాంగ్రెస్ నాయకులు శివ, రాజు, బీఆర్ఎస్ నాయకులు బి. నాగేందర్ సీపీఐ(ఎం) నాయకులుశంకర్ పాల్గొన్నారు.

11న మాదిగ సంఘాల జేఏసీ రాష్ట్ర సదస్సు..



- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి

నవతెలంగాణ-బాలానగర్

బాబు జగ్జీవన్ రావు భవన్ బంజారాహిల్స్‌లో మాదిగ సంఘాల ఐకాస ఆధ్వర్యంలో.. సదస్సు నిర్వహిస్తున్నామని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. జూబ్లీహిల్స్‌లో మాజీ మంత్రి ఏ.చంద్రశేఖర్ నివాసంలో సమావేశమైన మాదిగ సంఘాల ఐకాసానేతలు సంయుక్తంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ సాధించడం కోసం మాదిగ ఐకాస పోరాటానికి సిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చంద్రశేఖర్, మాదిగ జేఏసీ పిడమర్తి రవి, ప్రజా సంఘాల సమైక్య నేతలు గజ్జలకాంతం, నేషనల్ దళిత సంక్షేమం సంఘం బూదాల బాబురావు, తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం, గడ్డ యాదయ్య మాదిగ హక్కుల పరిరక్షణ సమితి, మైస ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాల్లో సిట్టింగ్ తీసి వెయ్యాలి

- జిట్టా సునీల్ కుమార్ యాదవ్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

మద్యం దుకాణాల్లో జరుగుతున్న అవకతవకలపై, ఎక్సైజ్ సీఐ వేణు కుమార్‌ని, జిట్టా సునీల్ కుమార్ యాదవ్ కలిసి, వైన్ షాపుల్లో జరుగుతున్న అవకతవకలపై చర్చించారు. గత ప్రభుత్వం వైన్ షాపులకు టెన్ బై టెన్ పర్మిట్ రూమ్‌లకు మాత్రమే అనుమతి ఇచ్చిందని, అందులో ఎటువంటి కుర్చీలు గానీ, టేబుల్ గానీ, ఉండకూడదు అని జీవో ఉండగా.. రూల్స్‌కి విరుద్ధంగా వైన్ షాపుల యజమానులు అవకతవకలకు పాల్పడుతున్నప్పటికి గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఈ యొక్క వైన్ షాపుల్లో సిట్టింగ్ వల్ల ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు. రోడ్డు మీద ట్రాఫిక్ సమస్యలు, లా అండ్ ఆర్డర్ సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. కావున ఇకనైనా వైన్ షాప్‌లలో జరుగుతున్న అవకతవకలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వైన్ షాపుల్లో ఉన్న సిట్టింగ్లు తీసివేయాలి అని వినతి పత్రం ఇచ్చారు. ఈ యొక్క సమస్యను త్వరలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తామని, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు జిట్టా సునీల్ కుమార్ యాదవ్ తెలియజేశారు.

జేఎన్‌టీయూలో బాలుర కృష్ణ హాస్టల్ పునః ప్రారంభించాలి..



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీలో బాలుర కృష్ణ హాస్టల్ పునః ప్రారంభించాలని బుధవారం జేఎన్‌టీయూహెచ్ ఏబీవీపీ ఆధ్వర్యంలో.. ప్రిన్సిపల్ వెంకట నరసింహారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలుర కృష్ణ హాస్టల్ పునరుద్ధర చేసి మూడు నెలలు అవుతున్న ఇంకా ఎవరికి కేటాయించలేదని, హాస్టల్లో తొందరగా ప్రారంభించి ఇంటిగ్రేటెడ్ డ్యూయల్ డిగ్రీమాస్టర్స్ ప్రోగ్రాం (ఐడీడీఎంపీ) విద్యార్థులకు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంకేతిక విభాగం కన్వీనర్ నాగరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పూజిత్, వర్సిటీ నాయకులు అబ్దుల్, రిషి తదితరులు పాల్గొన్నారు.

దేశంలో చేనేత వృత్తిని కాపాడింది కాంగ్రెస్



- ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

దేశంలో చేనేత వృత్తిని కాపాడింది కాంగ్రెస్ పార్టీ అని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ అన్నారు. బుధవారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పద్మశాలి కులస్తులు ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జగద్గిరిగుట్టలోని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జగద్గిరిగుట్ట నుంచి ఐడీపీఎల్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే వస్త్రాలు లేని రోజుల్లో వస్త్రాలు అందించింది చేనేత కార్మికులని అన్నారు. బ్రిటిష్ ఎలిజబెత్ రాణికి అగ్గిపెట్టెలో చీర బహుమతిగా ఇచ్చిన చరిత్ర భారతదేశానిదని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ స్వతంత్రం వచ్చిన తర్వాత రోటీ కపడా అవుర్ మఖాన్ ఇందిరా గాంధీ విధానంతో చేనేత పరిశ్రమలను స్థాపించి కార్మికులకు ఉపాధి కల్పించింది గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ ముఖ్యమంత్రి చేనేత కార్మికులను మోసం చేసి సూరత్ నుంచి బతుకమ్మచీరలు తెచ్చి చేనేత కార్మికుల నోట్లో మట్టి కొట్టారని విమర్శించారు. ప్రభుత్వం 250 కోట్లు చెల్లించకుండా ఎగ్గొ కొట్టారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేనేత కార్మికులను ఆదుకుంటారని వ్యాఖ్యానించారు. గీత,నేత వృత్తి రక్షణ కాంగ్రెస్తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సూరారం కార్పొరేటర్ మంత్రి సత్యనా రాయణ, పద్మశాలి సంఘం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం అధ్యక్షులు బేతి గోపాల్, కార్యనిర్వాక అధ్యక్షులు ముని పల్లి జనార్ధన్, ప్రధాన కార్యదర్శి వై.హరి నారాయణ, సంఘ పెద్దలు పెద్ది మల్లేశం, పాలడుగు సత్యనారా యణ లక్ష్మీనారాయణ, అమర్నాథ్ పాల్గొన్నారు.

చేనేతల తలరాతలు మార్చింది బీఆర్ఎస్



- కార్పొరేటర్ కొలుకుల జగన్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

చేనేతన్నల తలరాతలు మార్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. బుధవారం జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్‌లో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో... నిర్వహించిన కార్యక్రమానికి సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణతో కలిసి పాల్గొని ముందుగా ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాటి స్వాతంత్ర ఉద్యమం మొదలుకొని తెలంగాణ ఉద్యమం వరకు చేనేతన్నల భాగస్వామ్యం మరువలేనిదన్నారు. చేనేత కార్మికుల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారికి అండగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు పల్లే దత్తాత్రేయ, బోగ రాజేష్, గణేష్, ప్రభాకర్, శివ, జయరాం, రాజు, శ్రీనివాస్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

వృక్ష సంపద మన దేశ సంపద



- ఆర్.ఎస్.కే పాఠశాల డైరెక్టర్ కె.అరుణ రామేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

వృక్షసంపద మన దేశసంపద అని ప్రతి ఒక్కరు వృక్షాలను పెంచుతూ కాపాడాలని ఆర్.ఎస్.కే.పాఠశాల డైరెక్టర్ కె.అరుణ రామేశ్వర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. బుధవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ బాపునగర్‌లోని ఆర్.ఎస్.కే. పాఠశాలలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పాఠశాల నుంచి పురవీధుల్లో ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన జీవితంలో వృక్షాలకు ఉన్న ప్రాముఖ్యతను వాటిని పెంచడం వలన మనకు కలిగే ఉపయోగాలను పాఠశాలలో విద్యార్థులకు నేర్పుతున్నామన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న కాలుష్య భూతాన్ని అరికట్టాలంటే చెట్లను పెంచడం ఇపుడు ఉన్న వాతావరణ పరిస్థితులకు ఎంత అవసరమో ప్రజలకు అవగాహన కల్పిస్తూ చైతన్యవంతులను చేశారు. పరిసర ప్రాంతాల్లో ప్రజలకు, విద్యార్థులు మొక్కలను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమ్యశ్రీ, ఉషనందలాల్, రాములు, శిరీష తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత బస్ పాసులు పంపిణీ



- మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సుభాష్ నగర్ డివిజన్, సూరారం కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక కార్పొరేటర్ సహాయంతో విద్యార్థులకు బస్ పాసులు మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతు.. డివిజన్‌లోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే నిరుపేద విద్యా ర్థులకు భారం కాకుండా విద్యార్థులు భరించవలసిన బస్సు పాస్ ఫీజును స్థానిక కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి తన వంతు సహాయ సహకారాలు అందించనున్నట్లు తెలిపారని అన్నారు. కానీ మీ అందరూ కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించి, తల్లిదండ్రులకు, డివిజన్‌కు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. ప్రధానోపాధ్యాయులు యాదగిరి మాట్లాడుతూ... దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు భారం కాకుండా కార్పొరేటర్ ఉచిత బస్సు పాసులు పంపిణీ చేసి, మానవతా దృక్పథాన్ని చాటుకున్నారన్నారు. అనంతరం సురేష్ రెడ్డికి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, మహిళా నాయకురాలు అనిత, స్కూల్ చైర్మెన్, పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు సుభాష్ రెడ్డి వాసు, యూత్ అధ్యక్షులు జహంగీర్ పాల్గొన్నారు.



బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో సీఐ జె. ఉపేందర్ అత్యంత ప్రధాన రెండు కీలక కేసులు సీఐ నేత్రత్వంలో దర్యాప్తు కొనసాగించి, చేదించిన నేపథ్యంలో.. రాష్ట్ర డీజీపీ రావిగుప్తా డీజీపీ కార్యాలయంలో క్రిమినల్ రివ్యూ సమావేశంలో సీఐ ఉపేందర్‌ను ఉన్నతాధికారి డీజీపీని అభినందించి, మెరిటోరియస్ సర్టిఫికెట్ అందచేశారు. ఈ సందర్బంగా సీఐ ఉపేందర్ మాట్లాడుతూ.. ఈ ప్రశంశాల ద్వారా మరింత భాధ్యతలు పెరిగినట్లని భవిష్యత్తులో మరెన్నో కేసులు చేదించి నిందితులకు శిక్షలు పడేలా మరింత కృషి చేయలని తెలిపారు.

నవతెలంగాణ-దుండిగల్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
గురువారం | ఆగస్టు 08, 2024 | www.navatelangana.com

సంగీత నృత్య కళలపై జాతీయ స్థాయి అవగాహన సదస్సు



నవతెలంగాణ-కల్చరల్

శాస్త్రీయ సంగీత నృత్య కళలలో శిక్షణ ఇస్తున్న గురువులు నేర్చుకుంటున్న శిష్యులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో నవ్య నాటక సమితి రాష్ట్ర సంగీత నాటక అకాడమీ నిర్వహణ లో గంధర్వం పేరిట జాతీయ సదస్సు ఈ నెల 10 వ 11వ తేదీలలో దుర్గా బాయి దేశముఖ్ మహిళా కళాశాల లోని ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు వెమరాజు విజయ కుమార్ సమన్వయకర్త సుధా మాల తెలిపారు. లోయర్ ట్యాంక్ బండ్ వద్ద ఉన్న ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె వి రమణ నివాస కార్యాలయం లో జరిగిన పత్రికా విలేకరుల సమావేశం లో డాక్టర్ రమణ సదస్సు కు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. వివిధ విశ్వవిద్యాలయాలు సంస్థలకు చెందిన నిష్ణాతులు ఇన అరవై మంది గురువులు ప్రసంగాలను పరిశోధనాత్మక పత్రాలను సదస్సు లో అందిం



బోరబండ ప్రధాన రహదారిపై జరుగుతున్న రోడ్డు ఎన్‌క్రోచ్‌మెంట్‌ను బోరబండ కార్పొరేటర్ బాబా ఫసివుద్దీన్ బుధవారం అధికారులతో కలిసి కూల్చి వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బోరబండ డివిజన్‌లో ఫుట్‌పాత్‌లను, ప్రభుత్వ స్థలాల ను ఆక్రమించి ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని, కూల్చివేసిన తర్వాత నష్టపోవద్దని హెచ్చరించారు నవతెలంగాణ - జూబ్లీహిల్స్



వైద్యం చేయించుకోవడంలో నిర్లక్ష్యం వద్దు

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్యం చేయించుకోవడం లో నిర్లక్ష్యంగా ఉండొద్దని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. మోండా మార్కెట్ డివిజన్ గ్యాస్ మండి కి చెందిన వినయ్ కుమార్ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. చికిత్స కోసం ఎమ్మెల్యే చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన లక్ష రూపాయల ఆర్థిక సహాయం పత్రాన్ని వినయ్, కుటుంబ సభ్యులకు బుధవారం వెస్ట్ మారేడ్ పల్లి లోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అందజేశారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా అనేకమంది మెరుగైన వైద్యం పొందలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయకుండా వైద్యం చేయించుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. తమకు ఆర్థిక సహాయం మంజూరు చేయించడం పట్ల ఎమ్మెల్యే బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.



ఆగస్టు 11న మాదిగ సంఘాల రాష్ట్ర సదస్సు

- డాక్టర్ పిడమర్తి రవి

నవతెలంగాణ-బంజారా హిల్స్

ఆగస్టు 11న ఉదయం 10 గంటలకు బాబు జగ్జీవన్ రావమ్‌'వన్ బంజారాహిల్స్ లో మాదిగ సంఘాల ఐకాస ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నామని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి తెలిపారు. జూబ్లీహిల్స్ లో మాజీ మంత్రి ఏ చంద్రశేఖర్ నివాసంలో సమావేశమైన మాదిగ సంఘాల జేఏసీ నేతలు సంయుక్తంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ సాధించడం కోసం మాదిగ ఐకాస పోరాటానికి సిద్ధం కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఏ చంద్రశేఖర్, మాదిగ జేఏసి నుండి పిడమర్తి రవి, ప్రజా సంఘాల సమాఖ్య నుండి గజ్జలకాంతం, నేషనల్ దళిత సంక్షేమం సంఘం నుండి భూదాల బాబురావు, తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం నుండి గద్ద యాదయ్య, మాదిగ హక్కుల పరిరక్షణ సమితి నుండి మైస ఉపేందర్, మాదిగ శక్తి నుండి బొంకూరి సురేందర్ సన్నీ, మాదిగ తదితరులు పాల్గొన్నారు.



పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో చేనేత దినోత్సవం

నవతెలంగాణ-కంటోన్మెంట్

జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని బుధవారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించుకున్నట్టు సంఘ సంయుక్త కార్యదర్శి గుర్రం రామకృష్ణ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు బేతి గోపాల్ అధ్యక్షతన వేడుకలు జరుపుకున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పద్మశాలి కుల బంధువులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా 129 డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ హాజరయ్యారు. ప్రధాన కార్యదర్శి యరమాద హరినారాయణ , కార్యనిర్వాహక అధ్యక్షులు మునిపల్లి జనార్ధన్ , జాయింట్ సెక్రెటరీ గుర్రం రామకృష్ణ తెలిపారు.



కంటోన్మెంట్ అభివృద్ధికి నిధులివ్వని రాష్ట్ర ప్రభుత్వం

- నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ

నవతెలంగాణ-కంటోన్మెంట్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం లేదని కంటోన్మెంట్ బోర్డ్ నామినేటర్ సభ్యుడు రామకృష్ణ తీవ్రంగా దుయ్యబట్టారు. బుధవారం బోర్డు పరిధిలోని పరిధిలోని , గన్ రాక్ ఎంక్లేవ్, స్టాఫ్ రోడ్ సీతారం కాలని, చిన్న తోకట, సంజీవయ్య నగర్ లో భూగర్భ కాలువల పనులకు శంకుస్థాపన చేశారు అనంతరం ఆ బస్తీలలో పర్యటించి స్థానికులతో మాట్లాడి అక్కడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సమస్యనూ విడతల వారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కేవలం కేంద్ర ప్రభుత్వ నిధులు, కంటోన్మెంట్ బోర్డు నిధులతోనే కంటోన్మెంట్ లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కంటోన్మెంట్ అభివృద్ధికి ఒక్క రూపాయి కేటాయించడం లేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వానికి కంటోన్మెంట్ పై చిత్త శుద్ధి లేదన్నారు.. ఉంటే 118 నియోజక వర్గాలకు నిధులు ఇస్తున్నట్టే కంటోన్మెంట్ నియోజక వర్గానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా స్పోక్స్ పర్సన్, బిబీఎన్ శ్రీనివాస్, వార్డ్ అధ్యక్షులు అరుణ్, బీజేపీ నాయకులు శంకర్, సంతోష్ కుమార్, ఏకాంబరం, అశోక్, యాదగిరి, సిద్దార్థ్, కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రో.జయశంకర్ ఇండోర్ స్టేడియం

జిమ్‌లో సౌకర్యాలు నిల్..!

- మరమ్మతులు నోచుకోని వ్యాయామశాల
- పట్టింపు లేని అధికారులు
- అసంతృప్తి వ్యక్తం చేస్తున్న ప్రజలు



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ నియోజకవర్గం తార్నాక డివిజన్ పరిధిలోని లాలాపేట్ ప్రధాన రహదారి ప్రక్కనే ఉన్న ప్రో.జయశంకర్ ఇండోర్ స్టేడియంలో ఉన్న వ్యాయామ శాల (జిమ్) గత కొన్ని సంవత్సరాలుగా కనీస సౌకర్యాలు ,పరికరాలు లేకపోవడంతో జిమ్‌కు వచ్చే స్థానికులు ఆవేదన, అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. స్టేడియం చూస్తే ఆకారనికి ఉందే తప్ప ఇక్కడ 7 సంవత్సరాల క్రితమే జిమ్ ఏర్పాటు చేసిన కనీస సౌకర్యాలు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

80 శాతం పనిచేయని పరికరాలు.. నోచుకోని మరమ్మతులు

ఇక ఈ జిమ్ లో ఉన్న అరకొర జిమ్ పరికరాలు ఉన్న వాటిలో 80 శాతం కూడా అన్ని కొన్ని ఇరిగి పోయి, కొన్ని బోల్ట్‌లు ఊడిపోయి ,ఇంకొన్ని పరికరాలు ముట్టుకుంటే భారీగానే శబ్దాలు రావడం జరుగుతుందని.. ఇక్కడికి వచ్చే వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన రెండు ట్రెడ్ మిల్స్ కూడా కొత్తగా తెచ్చినా కేవలం వారం రోజులు పనిచేశాయి ఇక మరమ్మతులు చేపట్టక అలంకరణ ప్రాయంగా ఉన్నాయని వారు చెబుతున్నారు. 2 బెంచిప్రెస్‌లు (సింగిల్), 2 సైక్లింగ్‌లు విరిగిపొయ్యాయి.

వెలుగని ట్యూబ్స్, తిరగని ఫ్యాన్లు

కనీసం ఇక్కడ ఉన్న ట్యూబ్ లైట్స్ కూడా అన్ని వెలగటం లేదు. ఉన్న ఫ్యాన్స్ లో సగం ఫ్యాన్లు తిరగడం లేదు.ఇక జిమ్ వెనుక వైపు ఉన్న కిటికీలకు ఉన్న అద్దాలు పగిలి పోయి ఈదురు గాలులు అక్కడ నుండి దుర్వాసన సమస్యతో బాధపడుతున్నట్టు జిమ్‌కు వచ్చే వారు అంటున్నారు.

ఆయన మాటలు నీటి మూటలేనా ?

ఏప్రిల్ 27న జీహెచ్ఎంసీ ఆడిషినల్ స్పోర్ట్స్ డిప్యూటీ కమిషనర్ యాదగిరి రావు ఇక్కడ జిమ్ , షటిల్ కోర్టులు పరిశీలించారు. నాడు స్థానికులు జిమ్, షటిల్ ఆటగాళ్ల తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. అయినా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉండటం గమనార్హం. వారం రోజుల్లో సమస్యలు పరిష్కరించాలని స్థానిక స్పోర్ట్స్ ఇన్‌స్పెక్టర్‌కు చెప్పినా యథారాజ తథప్రజా అన్నట్లు మారిందని కనీసం టాయిలెట్‌లలో నల్లాలు లేక బకెట్లతో నీళ్లు తీసుకు పోతునట్టు ఒక వాకర్ చెప్పారు.

మరమ్మతులు ఎప్పుడు ?



కొన్ని సంవత్సరాలుగా ఇక్కడికి వస్తున్న ఇక్కడ 80 శాతం పని చేయడం లేదు. అన్ని 5 కేజీల వైట్ బిల్లలు లేవు. డబుల్ విరిగి పోయినాయి. అధికారులకు చెప్పినా స్పందన కరువైంది.

– కే. సురేష్ బాబు

స్పందన కరువైంది



ఒక్కప్పుడు జిమ్‌కు ఎక్కువ సంఖ్యలో స్థానికులు వచ్చే వారిమి ప్రస్తుతం ఈ పరికరాలు మరమ్మతులు చేపట్టక వచ్చే వారి సంఖ్య తగ్గిపో యింది. మెటీరియల్ లేవు ,ఉన్నవి కొన్ని మరమ్మతులు చేపట్టి ,కొత్త జిమ్ పరికరాలు తేవాలి.

– కె.ప్రసాద్

కొత్త జిమ్ ఏర్పాటు చేయాలి



ఇక్కడికి గత కొన్ని సంవత్సరాలుగా వస్తున్న. ఫ్యాన్స్ తిరగవు, లైట్స్ వేలగవు. అధికారులకు జిమ్ దుస్థితి చెప్పినా పరిస్థితి ఇంతే. నెల నెలా ఫీజులు చెల్లిస్తున్నాము. మరమ్మతులు చేపట్టక పోతే ఆందోళన వ్యక్తం చేయక తప్పదు. ఇక గ్రౌండ్ నిర్వాహణ సహితం గాడి తప్పింది. అన్ని నూతన జిమ్ పరికరాలు తెచ్చి నూతన జిమ్ ఏర్పాటు చేయాలి

– సి.వేణు గోపాల్ రెడ్డి

తార్నాకలో స్వచ్ఛదనం - పచ్చదనం

- మొక్కలు నాటిన జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి
- ఆకట్టుకున్న దోమల నియంత్రణ స్టాల్స్



నవతెలంగాణ-ఓయూ

తార్నాక డివిజన్‌లోని పలు కాలనీ వాసులు, విద్యార్థులతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం నిర్వహించిన ర్యాలీలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డిలు పాల్గొన్నారు. ప్రజలకు స్వచ్ఛతా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం మొక్కలు నాటి, మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల మీద అవగాహన కల్పించారు, సీనియర్ సిటిజన్స్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇక తాను చిన్ననాటి జ్ఞాపకాలు తార్నాక తో ముడిపడి ఉన్నాయన్నారు. జీఐఎస్ ద్వారా హైదరాబాద్ సిటీలో ఎక్కడ రోడ్లు ఉన్నాయి, ఎక్కడ చెరువులు ఉన్నాయి, వాటిని గుర్తించి సమస్యలు పరిష్కరించడానికి దోహదపడుతుందన్నారు. కాలనీలో ప్రతి ఇంటికి ముందు ఒక డిజిటల్ ఎంట్రన్స్ బోర్డును ఏర్పాటు చేయనునట్టు చెప్పారు. తద్వారా కాలనీలో ఉన్న సమస్యలు క్యూ ఆర్ కోడ్ ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని తాము వెంటనే స్పందించి ఆ సమస్యను పరిష్కరిస్తామన్నారు. స్థానికులు కుక్కల పట్ల కాస్త జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంటిని పరిసరాలను పరిశుభ్రంగా పెట్టు కుంటే దోమలు నియంత్రణ సాధ్యం అన్నారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ. పర్యావరణాన్ని మనమందరం సంరక్షించాలి అని తెలిపారు. చెట్లు అదనంగా పెంచితే కాలుష్యం లేని వాతావరణం ఉంటుందని, డెంగ్యూ వ్యాధులను దృష్టి పెట్టుకొని జీహెచ్ఎంసీ అధికారులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ తగిన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో స్వచ్ఛత, పచ్చదనం పట్ల అవగాహన పెరిగిందని తెలిపారు.

ఆకట్టుకున్న దోమల నియంత్రణ స్టాల్స్

దోమల నియంత్రణ కోసం సీనియర్ ఎంటమలజీస్టు సికింద్రాబాద్ జోన్ దుర్గ ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌ను స్కూల్ విద్యార్థులు సందర్శించారు. దోమల నియంత్రణ కోసం చేపట్టుతున్న నియంత్రణ చర్యలు దుర్గ ప్రసాద్ వివరించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్ , టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ సుభాష్ , హార్టికల్చర్ డైరెక్టర్ శ్రీనివాస్ , ఏఎంఒహెచ్ రజనీకాంత్, ఈ ఈ అశాలత, దుర్గ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

రద్దీ ఎక్కువైంది రోడ్డు విస్తరణ చేయండి : తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్

తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌లు ప్రో. మోహన్ రావు, జలాండర్ రెడ్డి ,డా.ఏవి.రావులు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డిలను ఈ సందర్భంగా కలిసి స్ట్రీట్ నెంబర్ 1లో రహదారి విస్తరించి, నల్లకుంట చెరువు సంరక్షణకు కృషి చేయాలన్నారు.

సంవత్సరాల నుండి నత్తనడకన సాగుతున్న లాలపెట్ ప్రధాన రహదారి పనులు వెంటనే పూర్తి చేయాలని , సాయి నగర్ డబుల్ బెడ్ రూమ్ పనులు ముమ్మరంగా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని జేపీ నేత వెంకటేష్ గౌడ్ అన్నారు. తార్నాక లో ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ లిఫ్ట్‌కు మరమ్మతులు చేయాలని కోరారు. కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.



వయనాడ్ ప్రకృతి విధ్వంసాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలి

వతెలంగాణ-ఓయూ

వయనాడ్ వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని, ప్రజలంతా విరివిగా విరాళాలు ఇచ్చి వయనాడ్ వరద బాధితులకు అండగా నిలవాలని సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ కోరారు. వయనాడ్ వరద బాధితులకు అండగా సీపీఐ ఆధ్వర్యంలో చిలకలగూడలో గాంధీ విగ్రహం నుంచి విరాళాల సేకరణ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయనాడ్ బాధితుల కోసం హృదయం ఉన్న ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. వయనాడ్ ప్రజలను కేంద్ర ప్రభుత్వం తక్షణం ఆదుకోవాల్సిన అవసరం ఉందని, వారి జీవితాలను పునర్నిర్మించుకోవాడానికి ప్రజలు అవసరమైన సహాయాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కొమురెల్లి బాబు, సోమయ్య, గౌరీ నాగరాజ్, శ్రీహరి, గువ్వల మల్లేష్, రవి, యాకయ్య, సయ్యద్ గౌస్, హుస్సేన్, రవికాంత్,లెనిన్, అశ్విన్ పాల్గొన్నారు.

నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



- నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షులు ఎం.వెంకటేష్

నవతెలంగాణ-బంజారాహిల్స్

నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు డిమాండ్ చేశారు. పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం ఆంధ్రా బ్యాంకు వద్ద జరిగింది. ఈ సందర్భంగా రిటైరైన నలుగురు కార్మికులకు కార్మికుల వేతనాల నుండి కట్ చేసిన అమౌంట్‌ను ఇచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు ఎం.వెంకటేష్ మాట్లాడుతూ... నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికులకు గతంలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ అయిన కార్మికులందరికీ నిమ్స్ హాస్పటల్లో వారు చేసిన సేవలకు గుర్తింపుగా ఉచిత వైద్యం అందిస్తామని లేబర్ కమిషనర్ సమక్షంలో ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. వైద్యానికి ఆరోగ్యశ్రీ తో ఎలాంటి లింకు పెట్టొద్దని కోరారు. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల డ్యూటీ డబ్బులు వెంటనే ఇవ్వాలని, 2024 ఏప్రిల్ మే 2 నెలల పెరిగిన పాయింట్ల ఏరియర్స్ డబ్బులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతినెలా 1వ తేదీ వేతనాలు చెల్లించేవారని, కానీ ఈ మధ్యకాలంలో 6వ తేదీ వచ్చినా కూడా వేతనాలు చెల్లించడం లేదని, దాని వలన కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, బ్యాంకు ఈఎంఐ లు కట్టడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కావున నిమ్స్ ఉద్యోగులకు ఇస్తున్నట్లు కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఒకటవ తేదీన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ కనీస వేతనం రూ. 26,000 చెల్లించాలని సీనియార్టీ ప్రకారం రెగ్యులరైజ్ చేయాలని, ఐడెంటిటీ కార్డులు వెంటనే ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కోరారు. కొత్తగా చేరుతున్న కార్మికులకు కూడా అందరికీ ఇస్తున్నట్టు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాబోయే కాలంలో ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఇ.నరసింహులు,తదితరులు పాల్గొన్నారు.

వెస్ట్ జోన్ -నార్త్ జోన్ పరిధిలో ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

- 3 గంటల తనిఖీలలో 1000 వాహనాలను పట్టుకున్న ట్రాఫిక్ పోలీసులు



నవతెలంగాణ- జూబ్లీహిల్స్.

రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా, అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్, హైదరాబాద్ ట్రాఫిక్ విభాగం విశ్వప్రసాద్, డీసీపీ ట్రాఫిక్ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు ,బుధవారం హైదరాబాద్‌లో(వెస్ట్ జోన్, నార్త్ జోన్ పరిధిలో) రాంగ్ రూట్ వచ్చే వాహనాలపై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. సుమారు 1000 వాహనాలను తాత్కాలికంగా జప్తు చేసి, అందరికీ యూసుఫ్ గూడా లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో హైదరాబాద్ ట్రాఫిక్ అడిషనల్ సీపీ విశ్వప్రసాద్, డీసీపీ వెస్ట్ జోన్ ట్రాఫిక్ రాహుల్ హెగ్డే, పంజాగుట్ట ట్రాఫిక్ ఏసీపీ కట్ట హరి ప్రసాద్ ,తో కలిసి వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. అడిషనల్ సీపీ ఆదేశాల మేరకు బుధవారం పట్టుబడిన వాహనదారులకు, ప్రత్యేక డిస్కౌంట్ ఇచ్చి 200 రూపాయలు మాత్రమే చలాన్ విధించి వాహనాలు తిరిగి ఇచ్చారు. రెండవసారి దొరికిన యెడల ఎఫ్ఐఆర్ నమోదు చేసి జైలుకు పంపుతామని, వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించి వాహనాల అన్ని కాగితములను పరిశీలించి వదిలేశారు. అవగాహన కార్యక్రమం ద్వారా భవిష్యత్‌లో ఎలాంటి తప్పిదాలు లేకుండా, రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా అలాగే ప్రమాదాలకు కారకులు కాకుండా ఉండేందుకు వాహనదారులను సహకరించవల్సిందగా, ఈ ప్రత్యేక డ్రైవ్ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు వెస్ట్ జోన్ పరిధి ఏసీపీ హరిప్రసాద్ సారధ్యంలో ఎస్సార్ నగర్, పంజాగుట్ట , జూబ్లీ హిల్స్, బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్‌లు, సిబ్బంది పాల్గొన్నారు. ఇట్టి ఉల్లంఘన వాహనాలను అన్నింటినీ కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం నందు జమ చేసి , ఉల్లంఘణదారులందరికీ ప్రత్యేక అవగాహన కల్పించారు. మరొకసారి రాంగ్ రూట్‌లో వెళ్ళమని అందరితో ప్రతిజ్ఞ చేయించారు.

పరిశుభ్రతలో బోరబండ మొదటి స్థానంలో ఉండాలి

- బోరబండ కార్పొరేటర్ బాబా ఫసివుద్దీన్



నవతెలంగాణ- జూబ్లీహిల్స్.

పరిశుభ్రతలో బోరబండ మొదటి స్థానంలో ఉండాలని, అందుకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించి సహకరించాలని డివిజన్ ప్రజలను బోరబండ కార్పొరేటర్ బాబా ఫసివుద్దీన్ కోరారు. బోరబండ డివిజన్‌లోని రాజ్ నగర్, మధురా నగర్, ఎస్ఆర్ఆర్ పురం సైట్ -1 లలో స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమంలో బాగంగా 3వ రోజు అధికారులతో కలిసి కార్పొరేటర్ పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్థానికులకు అవగహన కల్పించడంతోపాటు ఇంటిఇంటికి తిరిగి మొక్కలను పంపిణి చేయించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్ వైజర్ - విజయ్ కుమార్, అసిస్టెంట్ ఇంజినీర్ - భరత్, ఏంటోమోలోజికాల్, శానిటేషన్, వెటర్నరీ, హార్టికల్చర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రవాణా పెంపుదలకు సీపీఐ(ఎం) సంతకాల సేకరణ

నవతెలంగాణ-ఓయూ

ప్రజా రవాణా పెంపుదలకు సీపీఐ(ఎం) సంతకాల సేకరణ కొనసాగుతోంది. బుధవారం చిలకలగూడ బస్ స్టాండ్‌లో కరపత్రాలు పంచుతూ, సంతకాల సేకరణ చేస్తూ ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) సికింద్రాబాద్ జోన్ కార్యదర్శి అజయ్ బాబు మాట్లాడుతూ రేతి ఫైల్ బస్ స్టాప్ నుంచి చిలకలగూడ, మెట్టుగుడా బస్ స్టాప్ మీదుగా వెళ్లవలసిన చెంగిచెర్లకు చెందిన చాలా బస్సులు తక్కువ ఉన్నాయని, రామంతపూర్ వెళ్లవలసిన బస్సులు, మెట్టుగూడా, శాంతినగర్ మీదుగా వెళ్ళవలసిన ఈసీఐఎల్ బస్సులు తక్కువగా ఉండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రేటర్ హైదరాబాద్ వేగంగా విస్తరిస్తున్నప్పటికీ అదే స్థాయిలో మౌలిక సదుపాయాల కల్పన జరగడం లేదన్నారు.నగర ప్రజల నిత్యం ట్రాఫిక్ రద్దీతో, కాలుష్య సమస్యలతో తీవ్రంగా సతమతమవు తున్నారున్నారు. హైదరాబాద్ జనాభా కనుగుణంగా బస్సుల సంఖ్య పెరగకపోగా బాగా తగ్గిస్తున్నారన్నారు.నాయకులు ఆరు మల్లేష్, బి.మధు, సూర్య ప్రసాద్, లక్ష్మీ, భీమమ్మ, రేణుక, సుజాత పాల్గొన్నారు.



17 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత



నవతెలంగాణ- మేడ్చల్

ఎల్బీనగర్ నుంచి మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న 17క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం వాహనాన్ని అదుపులోకి తీసుకున్న ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కండ్లకోయ వద్ద జాతీయ రహదారి 44పై పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీల్లో ఎల్బీనగర్ నుంచి మేడ్చల్ వైపు వస్తున్న లారీ నంబర్ కెఎ 39 8077లో పీడీఎస్ రేషన్ బియ్యాన్ని గుర్తించి డ్రైవర్ అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

'వెల్‌నెస్ స్పా' ముసుగులో వ్యభిచారం

- పట్టుబడిన ఇద్దరు మహిళలు, ముగ్గురు విటులు

నవతెలంగాణ ఆల్వాల్

వెల్‌నెస్‌స్పా ముసుగులో గుట్టుగా వ్యభిచారం నిర్వహిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసిన సంఘటన బుధవారం అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అల్వాల్ పట్టణ పరిధిలోని పాత అల్వాల్ హైటెన్షన్ రోడ్డులో వెల్‌నెస్ స్పా సెంటర్‌లో గుట్టుగా వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు పక్కా సమాచారంతో మేడ్చల్ ఎస్‌ఓటీ పోలీసులు దాడి చేసి నిర్వాహకులతో పాటుగా ఇద్దరు మహిళలు, ముగ్గురు విటులను అదుపులోకి తీసుకున్నారు. కిషోర్ (24), సాయి(27), ఇయాజ్(21) వెల్ నెస్‌స్పా నిర్వాహకులుగా పోలీసులు గుర్తించారు. నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేసిన విచారణ నిమిత్తం అల్వాల్ పోలీసులకు అప్పగించారు.

డ్రయినేజీ సమస్యను పరిష్కరిస్తాం

- మేయర్ శాంతి కోటేష్ గౌడ్, కాంగ్రెస్ మేడ్చల్ ఇన్‌చార్జి వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ - జవహర్ నగర్

డ్రయినేజీ సమస్యలకు త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతామని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ అన్నారు. బుధవారం జవహర్ నగర్ కార్పొరేషన్ పరిధిలోని మల్లికార్జున నగర్‌లో గత కొన్ని సంవత్సరాలుగా సరిహద్దుల్లో యుజిడి సమస్య పరిష్కరించడానికి జీహెచ్ఎంసీ, జవహర్ నగర్ మున్సిపల్ ఉన్నతాధికారులతో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పరమేశ్వర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజల సమస్యలను మరుగున పడేశారని, అభివృద్ధి కుంటుపడిందని వాపోయారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సమస్యలను గుర్తించి మెరుగైనా పాలన అందించడమే లక్ష్యంగా ప్రజాపాలనతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. జవహర్ నగర్ కార్పొరేషన్ పరిధిలో అనేక సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారం కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అధిక నిధులు తెచ్చి ప్రజల కష్టాలను పారదోలతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, జిహెచ్ఎంసి కాప్రా కార్పొరేటర్ స్వర్ణ రాజ్, మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి, డీఈ మాధవచారి, జీహెచ్ఎంసీ ఏఈ, కార్పొరేటర్లు పల్లపు రవి, మెట్టు ఆశ కుమారి, కుతాడి సాయి, కుతాడి శ్రీకాంత్, బింగి లావణ్య సతీష్, నాయకులు బల్లి శ్రీనివాస్, మనోహర్ రెడ్డి, మెట్టు వెంకన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్ల వినయ్, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం



- భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి

నవతెలంగాణ - ధూల్ పేట్

భాగ్యనగరం పరిధిలో 45వ గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు రాఘవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజ వర్ధన్ రెడ్డి, సెక్రటరీ డాక్టర్ రావి నూతల శశిధర్ లు అన్నారు. హైదరాబాద్ బేగంబజార్ భాహితీ భవన్‌లో సమితి కార్యదర్శులు కౌడి మహేందర్ , రమేష్ , ఉపాధ్యక్షులు మెట్టు వైకుంఠం , కోశాధికారు శ్రీరామ్ వ్యాస్ , కమిటీ సభ్యులు ఆలే భాస్కర్ , రూప్ రాజ్, సలహాదారులు కరోడిమల్, మాధవి లత తదితరులు పాల్గొని వినాయకుడికి పూజలు నిర్వహించి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. దేశంలో సెప్టెంబర్ 7న వినాయకుని ప్రతిష్టాపన జరిగి, అనంత చతుర్దశి 17వ తేదీన సామూహిక గణేష్ నిమజ్జనం ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 45వ సామూహిక గణేష్ ఉత్సవాలలో ఈ ఏడాది ఒక లక్షకు పైగా గణేష్ మండపాలను ప్రతిష్టించనున్నామన్నారన్నారు. ప్రతి ఏడాది లా ఈ ఏడాది కూడా నూతన ప్రభుత్వం ఈ ఉత్సవాలను సజావుగా నిర్వహించేలా అన్ని ప్రభుత్వ విభాగల సమన్వయంతో ఉత్సవ సమితికి సహకరించాలని కోరారు. దైవ భక్తి , దేశ భక్తి , స్వదేశం , స్వధర్మం, స్వసంస్కృతుని సంరక్షించే ఉత్సహభరీతమైన వాతావరణంలో కొనసాగిస్తామన్నారు. మండపాలు ఏర్పాటు చేస్తే నిర్వాహకులు పోలీస్‌ల నుండి ఎలాంటి అనుమతులు తీసుకోవాల్సిన అవసరం లేదని, కేవలం పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. గ్రేట్ హైదరాబాద్‌లో 24వ అసెంబ్లీ నియోజకవర్గాలకు, నూతన కన్వీనర్లను నియమించామని, 8 మున్సిపల్ కార్పొరేషన్‌లో కొత్త కమిటీలు నియమిం చామని తెలిపారు. గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై త్వరలో అన్ని ప్రభుత్వ శాఖలతో సమన్వయ కమిటీ నిర్వహిస్తామన్నారు. ఈసారి గణేష్ సామూహిక నిమజ్జనం ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. దేశంలో కొందరు సామూహిక హిందూ ఉత్సవాల పైన విషం చీమ్ముతునరాని వాటిని తాము తిప్పికొడతామని హెచ్చరించారు గణేష్ ఉత్సవాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి జీఎస్టీ రూపంలో ఐదువందల కోట్ల రూపాయలు ఆదాయం సమకూరుతుందన్నారు, హిందూ భావజాలం మరింత పెంపొందించేందుకు ఈసారి 10 లక్షల మంది యువతను ఇందులో భాగస్వామ్యం చేస్తున్నామని వారు తెలిపారు.

ఇన్‌స్పైర్ అవార్డ్స్ గోడపత్రిక ఆవిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇన్‌స్పైర్ అవార్డ్స్ మానక్ 2024-25పై ఓరింటేషన్ కమ్ వర్క్‌షాప్ రాంనగర్‌లోని సెయింట్ పాయిస్ హైస్కూల్ జిల్లా సైన్స్ అధికారి సి.ధర్మేందర్ రావ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముషీరాబాద్ మండల విద్యాధికారి ఎస్.చిరంజీవి, సికింద్రాబాద్ మండల విద్యాధికారి జి.శ్రీధర్, డిప్యూటీ ఐవోఎస్‌లు స్వరూప, జయలక్ష్మి, కస్తూరి కుమారిలతో కలిసి ఆయన గొడపత్రిక ఆవిష్కరించారు. అనంతరం మండల పరిధిలోని వివిధ పాఠశాలల నుంచి 90 మంది ప్రధానోపాధ్యాయులు పాల్గొనగా.. వారికి ఇన్‌స్పైర్ అవార్డ్స్ దరఖాస్తులపై నవం ఫౌండేషన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్, డాన్ బడ్స్ స్కూల్ సైన్స్ టీచర్ తిరుపతి రెడ్డి, డీఎస్‌వో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఈవో చిరంజీవి మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరానికిగాను ఇన్‌స్పైర్ అవార్డులకు దరఖాస్తు చేసుకునేందుకు వచ్చేనెల 15 వరకు గడువు ఉందని చెప్పారు. ఆ లోపు ప్రతి స్కూల్ నుంచి 5 నామినేషన్ పూర్తి చేయాలన్నారు. డిప్యూటీ ఈవో శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకత ఆలోచనలకు కార్యరూపం లోకి తీసుకొచ్చే ఆవిష్కరణలను ప్రోత్సహించడానికీ ఇన్‌స్పైర్ అవార్డ్స్ దోహదపడుతుందన్నారు. విద్యార్థుల ప్రాజెక్టు వివరాలు inspireawards-dst.gov.in వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం ఉందని ధర్మేందర్ రావ్ తెలిపారు. డిప్యూటీ ఐవోఎస్‌లు స్వరూప రాణీ, జయలక్ష్మి, కస్తూరి కుమారి మాట్లాడుతూ హైస్కూల్‌తో పాటు యూపీఎస్ స్కూళ్లకు అవకాశం ఉందని, విద్యార్థులు దగ్గరల్లోని ఇండియా పోస్టల్ పేమెంట్ బ్యాంక్‌లో తమ ఖాతా తెరుచుకోవచ్చునన్నారు.

అన్ని పాఠశాలలో ఐడియా బాక్స్ ఏర్పాటు చేయాలని, ఐడియా కాంపిటీషన్ నిర్వహించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ లక్ష్మినారాయణ, సుమన్ నోయెల్, అరుణ కుమారి పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంటే సీజనల్ వ్యాధులు కాపాడుకోవచ్చు



- కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి

నవతెలంగాణ-నేరేడ్ మెట్

మన చుట్టుపక్కల ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే దోమల నివారణ పరిష్కార మార్గమని, సీజనల్ వ్యాధుల నుండి తమను తాము కాపాడుకోవచ్చని కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా దోమల లార్వాలను తినే మస్కిటోఫిష్ అని పిలవబడే గంబుసియా ఫిష్ దోమలను జీవశాస్త్రపరంగా నియంత్రించడానికి బేబీ పాండ్‌ను బండ చెరువులో వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి వదిలారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మన ఇంటి ప్రాంగణంలో, ఇంటి పైకప్పుపై పడవేయడం వల్ల వాటిలో వర్షపు నీరు నిలువ ఉంటుందని, స్వచ్ఛమైన నిలువ నీటిలో డెంగ్యూ మలేరియా వంటి ప్రాంతాక దోమలు లార్వా పెట్టి వ్యాప్తి చెందుతాయని, తమ ఇంటి పరిసరాల్లో పాత వస్తువులు లేకుండా చూసుకోవడం, నిలువ నీరు ఎక్కడ ఉండకుండా, ప్రతి ఒక్కరూ శుక్రవారం డ్రైడే రోజును నిర్వహించుకోవాలని సూచించారు. అనంతరం నూనె బంతులను కూడా బండ చెరువులో వేయడం జరిగిందని, తద్వారా దోమల పెంపుదల కాకుండా చర్యలు చేపట్టవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఎంతమాలజీ డిపార్టుమెంటు ఏఈ వనజ, జీహెచ్ఎంసీ సిబ్బంది, లాల్వాని కాలనీ అధ్యక్షులు నరేష్, కాలనీవాసులు గోపాల్, ఉమాకాంత్, ప్రేమ్, బీజేపీ నాయకులు ఓం ప్రకాష్, శ్రీకాంత్, సాయి సురేష్, తదితరులు పాల్గొన్నారు.



IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MEDCHAL
O.S. NO. 578 OF 2024

BETWEEN:
Sri Rustumpet Ravindra Babu and others ...Plaintiffs
AND
The Tahsildar and All concerned ..Defendant
To
The all concerned ...Defendants

The above named Plaintiffs have filed the above suit for Declaration to Declare Plaintiff as Legal Heirs of LATE RUSTUMPET MANEMMA before this Hon'ble court.
Please take notice that the above suit is posted on Date: 07-10- 2024 at 10-30 A.m. before this Hon'ble court for appearance of all concerned along with written statement and supporting documents if any, failing which the matter will be heard and decided according to law.

// BY ORDER OF THE COURT //
Sd/- S.KAMALAKAR
Advocate
Plot No.37, Beside HDFC Bank, Green Park, Suchitra, Hyd-067.

IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, HYDERABAD, AT: HYDERABAD
O.S.No.2762 OF2024

Between:
K.V. Lakshmi and another ...PLAINTIFFS
AND
All Concerned and Others ...DEFENDANTS
To,
All Concerned

NOTICE

It is hereby informed the General public that, the plaintiff's filed the above suit to declare them as the legal heirs of Late K.SRINIVASA REDDY who died intestate on 24-03-2024 and the same is posted on 29-08-2024. If any person is having any objections they may appear before the court either in person or through an advocate or else the Hon'ble court may pass appropriateorders.

\\By the order of the court//
Sd/-
K.SRINIVAS REDDY
Advocate
#Plot No.25, St.No.5, High Court Colony, Vanasthalipuram, Hyderabad-70

IN THE COURT OF THE 1st ADDL JUNIOR CIVIL JUDGE KURNOOL
O.S.No 197 of 2022

Sri Rajesh Kumar Mulchand ...Plaintiff
V/S
Bhuma Koppula Vijaya Bhasker Reddy & others ...Defendents

Suit Sommous to Defendent No.3

I capital infra projects Developers,Kurnool Rep by Managing partner sayad Arshad,S/o.Sayyad Abbas Main Muslim,Aged about 31 years.Business,H.No.8-2-693, Lapaioma caves,Road No.12,Banjara Hills,Hyderabad.

WHERE The plaintiff filed above suit Against The defendent for cancil the document bearing No. 8694/2020 **Dt.1.09.2020** and to grant permanent injection to alienate the plaintiff & shedule property whieh is in possession and enjoy ment of the plaintiff & for cost you the defendant No.3 is heare by directed to appear before the court on 17.09.2024 at 10.30 A.M.and to file objections if any othere wise you will deemed set experty.

schedule
Kurnool (Dt) kurnool municipal corporation limits,joharapuram(v) survey No.118/2,to and extent of 1200 square feet plat No.5

Boundaries:
East:30 feet Road
West:plot No.4
North: plot No.7
South:30 feet Road

By order of The Court
A.Rajendra prasad
SA.Indumathi
Advocates for plaintiff
Kurnool

IN THE COURT IVth ADDL JUNIOR CIVIL JUDGE KURNOOL
O.S.No 35 of 2022

G.Rajesh kumar mulchand ...Plaintiff
V/S
Capital Infra projects & Developrs Kurnool R/by managing partner sayyad arshad,s/o sayyad Abbas miah.Bussiness,H.No.8-2-693 Lapaloma caves,Road No.12, Banjara hills,Hyderabad. ...Defendent

Suit Sommous to Deftendanent

WHERE The plaintiff filed The above suit Against The defendent for canail the documents bearing No.8694/2020 **Dt.1.09.2020** and to grant the permanent injection to alienate to plaint.shedule property whieh is in possession & enjoy ment of the plaintiff and for cost you the defendant is heare by directed to appear before the court on 27.08.2024 at 10.30 A.M.and to file your objections if any othere wise you will deemed set experty.

schedule
Kurnool (Dt) kurnool municipal corporation limits,joharapuram(v) survey No.118,sub division No.118/2, situated in 69 th ward.A.C.0.90 Cents.

Boundaries:
East: Land belong of M.Devadasu s/o Maddanna is sy.No.118/3,
West: Rasta & survey No.105 land
North: Land belongs to pokaraj in same sy.No.118/2
South: Land belongs to p.subba redd s.no.119.

By order of The Court
A.Rajendra prasad
SA.Indumathi
Advocates for plaintiff
Kurnool

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE CUM VI A.M.M COURT UPPAL
At:L.B.Nagar
O.S.No: 2299 of 2022

Between:
Poloju Sambaiah ...Plaintiff
And
Sappadi Anand Reddy and another ...Defendant's
And
1.Sappadi Anand Reddy,S/o: Sappadi Raja reddy, Age: 47 yrs, Occ: Business, R/o: Plot No:301, R.K.Residency, survey No: 88, Road No:4, Balaji Nagar,Medchal-Malkajgiri, Telangana-501401 (Defendant No:1)
2.M.D.Nayeem Pasha, S/o: M.D.Latheef, Age:37Yrs, Occ: Mechanic, HNo:2-59, Athvelly, Medchal-Malkajgir, T.S-501401 (Defendant No:2)

Where as the above named plaintiff has filed the above Suit for recovery of amounts against you as Defendants and prayed the Hon'ble Court decree for a sum of Rs.10,00,000/- (Rupees Ten Lakhs Only), and Rs.1,61,000 - (Rupees One lakhs Sixty One Thousand only) respectively with pendent and future interest @ 24% Per Annum from the date of the suit till realization of the same.
Please take notice that the Hon'ble Court has directed to publish this notice, to enable you to appear before the Hon'ble II addl. Junior Civil Judge Cum VI A.M.M Court Uppal, At: L.B.Nagar in the above suit as such this Hon'ble court pleased to post the above suit on Dated:13.08.2024 for your appearance
Therefore you are hereby requested to appear before the Hon'ble II Addl. Junior Civil Judge Cum VI A.M.M Court Uppal, At: L.B.Nagar **10:30 AM on Dated:13.08.2024** in person or by pleader duly instructed to answer the claim, failing which the said suit will be heard and determined ex-parte.

(By order of the Court)
M/s.Aditya Law Firm
Laxmikantham T Vukkalkar
Pawan T Vukkalkar
Advocates
9704829022

IN THE COURT OF HON'BLE SPL. JUDICIAL MAGISTRATE OF 1 CLASS FOR TRIAL OF CASES UNDER TELANGANA PROHIBITION & EXCISE ACT-CUM-III ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY
O.S No. 110 OF 2024

BETWEEN
1. Smt. Katragadda Surya Prakrutamba
2. Sri. Ravi Teja Katragadda
3. Sri. Katragadda Sai Sindhura
(Plaintiff No. 2 is being represented by his GPA Holder i.e., Plaintiff No.1 ....Plaintiffs
AND
1. The Tahsildar Patancheru Mandal
2. To All Concerned ....Defendants

To All Concerned,
It is hereby informed that the Plaintiffs herein filed the above suit against the above Defendants for declaration of the Plaintiffs as the legal heirs of deceased Late Sri. Katragadda Chidananda Sreenivasa Murthy in respect of the Suit Scheduled Properties and the suit stands posted to 09.08.2024 for your appearance. If you fail to appear before the above said court on 09.08.2024 at 10.30 AM the case will be decided in your absence.

SCHEDULE OF THE PROPERTIES
SCHEDULED PROPERTY-1
All that the undivided share in Open Plot No.11, in Block No.62 in Survey No.459/P, 460/P, 461/P, 462/P, admeasuring 600 Square Yards or 501.6 Sq.mtrs, situated at Kondakal Village and Gram Panchayath, Shankerpally Mandal, Rangareddy District and bounded by:
North : Plot No.10 in Block No.62;
South : Plot No. 12 in Block No.62;
East : Part of Sy No.465;
West : 40' wide road

SCHEDULED PROPERTY-2
All that the undivided share in Open Plot No.173, in Survey No.615/AA, 615/E, 615/EE, 615/U, 616/A, 616/AA, 616/RU, 616/LUU, admeasuring 145 Sq.yds out of 290 Square Yards, situated at Patighanapur Village and Ghanapur Gram Panchayath, Patancheru Mandal, Sangareddy District (erstwhile Medak District) and bounded by:
North : Plot No.172; South : Plot No.174;
East : Plot No.176; West : 40' wide road

(BY THE ORDER OF THE HON'BLE COURT)
Sd/- Raghunadh Vedantam,
Advocate, Hyderabad.
Cell No. 9391062377

IN THE COURT OF THE HON'BLE V ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT:L.B.NAGAR
I.A.No.141 of 2023
IN
O.S.No.39 of 2017

Between:
Smt.P.Subhashini ...Petitioner/Proposed Plaintiff No.2
AND
P.Ravinder Rao (Died rep.by LRs) and others ...Respondents/Plaintiff No.1 & Defendants
To
R2:-Sri.A.V.V.S.N. Murthy, S/o. A.Suryanarayana Murthy, Age: 63yrs, Occ: Retd. Employee, H.No.17-1-388/63 B, Sri Laxmi nagar Colony, Saidabad, Hyderabad-059, T.S.
R3:-Smt.Adapa SriprasannaTulasi D/o.Sri.A.V.V.S.N. Murthy, Age: Major, Occ: Not known H.No.17-1-388/63 B, Sri Laxminagar Colony, Saidabad Hyd-059, T.G.

NOTICE

Please take notice that the above said Interlocutory Application filed U/O-22, Rule-3 of CPC, R/w.Sec. 151 of CPC to bring the LRs of deceased plaintiff into the case record of the above suit proceedings.
You are here by wanted/instructed to appear in this court in person or by a pleader duly instructed **on the 22nd day of August 2024 at 10.30 O'clock** in the forenoon to show cause of against the application failing which the said application will be heard and determined as per law.

(BY ORDER OF THE COURT)
Sd/-
For RVR ASSOCIATES
P.V.V Gopala Krishna Murthy
V.Jagan Mohan Reddy Keerthi
Mallikarjun, Advocates
O/o. # G4, Lakshmi Nilayam, Adj. YMCA Grounds, Narayanaguda, Hyderabad-27, Ph: 66735595

IN THE COURT OF THE HON'BLE IV SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD.
I.A.No.244 of 2024
In
O.S.No.205 of 2024

BETWEEN:
K.Vijaya Bhaskar Reddy, S/o. K.Subba Raghava Reddy, Aged: 55yrs, Occ: Business, R/o. Plot No-51, Phase-III, JubileeHills Co-operative Society, Road No-76 Jubilee Hills, Hyd-500033. T.S. ...Petitioner/Plaintiff
And
A.Durga Prasad S/o A.Veeraiah, Aged about: Major, occ; Business, R/o H.No 1-7-11, PSR Centre, Suryapet, 508213, Suryapet District, Telangana State.
Also at Phase 2, Flat No. E-203, Laxmi Samskruti Apts, Aditya Homes, Shaikpet, Hyd.T.S. ...Respondent/Defendant

Please take notice that the Petitioner/Plaintiff herein has filed the above I.A. to furnish the suit claim amount against you. The above Said case is posted **to 03.09.2024 at 10.30 am.** In the above Court, The said case is posted for your appearance before the said court at 10.30 A.M. if you failed to appear on 03.09.2024 either in person or through your counsel before the said Hon'ble Court, the matter will be decided in your absence.

// By Order Of the Court //
B. AVINASH
Advocate
Flat No-3, Dharani Sai Shelters, Padmarao Nagar, Secunderabad-500 025. 9985861786

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT::MAHESHWARAM
I.A.No.660 OF 2021
IN
O.S.No.244 OF 2021

BETWEEN:-
Vootu Mahesh@Mahender & Another ...Plaintiffs
AND
Malreddy Sudharshan Reddy ...Defendant
To,
Malreddy Sudharshan Reddy, S/o.Narayana Reddy, Aged 48yrs, Occ:Business; R/o.H.No.3-4-12 1/1, Hyderguda Village, Rajendra nagar Mandal, Ranga Reddy District, Pin: 500030.
AND
R/o.H.No.4-6-69/2/A, Attapur Village, Rajendranagar Mandal, Ranga Reddy District, Pin: 500030.

The plaintiff herein had filed the above suit for Perpetual Injunction in respect of suit schedule property against the defendants including you. The Hon'ble Court was pleased to order for publication of this notice that I.A.No.660 of 2021 in O.S.No.244 of 2021 for your appearance in the above IA & suit and the matter is posted **to 14.08.2024 at 10.30 a.m.** There fore you may appear before the Hon'ble Court either personally of through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of law. Hence this notice.

[BY ORDER OF THE COURT]
Sd/-
M/s.B.SUDHEER KUMAR,
Advocate.
Plot No.298, H.No.4-132/38/A Road No.2, Shobanagar Nagar Colony, Turkayamjal, Abdullapurmet Mandal Rangareddy District- 501510. Cell: 9347804081.

IN THE COURT OF HON'BLE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM XI ADDI DISTRICT AND SESSIONS JUDGE-CUM-XI ADDI METROPOLITAN SESSIONS JUDGE RANGAREDDY DISTRICT AT:L.B NAGAR
O.P.NO.598 OF 2023

BETWEEN:
Syed Irfan Moinuddin. ...Petitioner
AND
Bojja Raghavendra and Others. ...Respondents.
To.
1.Bojja Raghavendra, S/o.Bojja Narsimha, Occ:Owner Cum Driver of the Vehicle No.TS 08 UH 9141 ,R/o.H.No.36/464,Nandanavanam Colony, Meerpet, Balapur (M), Rangareddy Dist., ...R1

Please take Notice that the above OP is filed against you and others for grant of Compensassion the Hon'ble court posted above case **on 13-9- 2024.at 10.30 am** for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)
M/s.MOHAMMED SOHAIL MALIK, Advocate
H.No.17-1-181/M/29, Santhosh Nagar, Hyderabad.

IN THE COURT OF THE HON'BLE HIRD ADDL. DISTRICT JUDGE AT: SANGAREDDY
I.A.NO. 1106 OF 2018
IN
O.S.NO. 58 OF 2017

Between:
D. Ravinder and others. ...Petitioner/Defendants No.1 to 3
AND
M. Venkateshwar Reddy & others. ...Respondents/Plaintiffs
To,
K. Srilatha W/o Hariprasad reddy Aged 42 years, Occ: House wife, R/oH.No.3-6-199/1, Himayathnagar, ..Respondents/Defendant No. 4

NOTICE

Take notice that the above named Petitioner filed application in condone the delay of 30 days for filing set aside exparte decree dated 27-08-2018 vide in I.A. No. 1106 of 2018 in O.S. No.58 of 2017 on the file of Hon'ble IIIRD ADDL. DISTRICT JUDGE Court at Sangareddy against your and others and the IA is posted to 13-08-2024 at 10-30 A.M for your appearance by person or through an advocate, failing which the case will be decided in your absence on merits against you.

// BY ORDER OF COURT //
M. GIRIDHAR,
G.VISHNU VARADHAN
Advocate
Sangareddy

IN THE COURT OF THE FAMILY COURT CUM IV ADDITIONAL DISTRICT & SESSIONS JUDGE : MEDAK AT SANGAREDDY
I.A.No. 759 of 2024
IN
I.A No. 398 OF 2024
IN
O.S.No. 04 OF 2012

BETWEEN :
T. Deepak Kumar. ...Plaintiff
AND
To The District Collector & others. ....Defendants
To,
5. M/s. Ratna Solutions, Rep. by Sri Mallappa Sio Late Sangappa, Aged: 63 yrs, Occ: Business, R/o H.No.124, MIG, KPHB, Colony,Hyd ..Respondents/Defendants ....Respondents/Proposed Defendant No. 5

Whereas the Plaintiff filed the above suit seeking the relief of declaration against the defendants in the above I.A.No. 759 of 2024 IN I.A No. 398/2024 the Hon'ble court is posted for appearance of the Respondents, and the said I.A No. 398/2024 is posted on 19.08.2024 for your appearance. You are hereby required to appear on that day at 10:30 AM., either in person or through pleader, failing which the matter will be proceeded as per law.

//BY ORDER OF THE COURT//
G. Madhavi
Advocate
Sangareddy

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT : WARANGAL.
O.S.No.2322 of 2022.

Between:
Sheela Anand Babu ..Plaintiff
And
Garam Krishna Kishor ...Defendants

NOTICE

To,
Garam Krishna Kishor, S/o. Sambaiah, R/o.Flat No.292, Sharadha Nagar, Vanasthali puram, Hyderabad, 500070. ...Defendant

Whereas the above named Plaintiff has filed the above suit for Recovery of money against you all before the above mentioned Honourable Court and the above suit is for your appearance on 13-8-2024 at 10.30 a.m., therefore either personally or through an Advocate you can attend the Honourable Court, on your failure, the case will be decided in your absence.

//BY ORDER OF THE COURT//
D.RAMAKANTH,
ADVOCATE.
#H.No.13-2-138, Matwada, Warangal.

INVITATION FOR BIDS / OFFERS

Tenders are invited from established, reputed and experienced agencies for providing Facility Management Services in Raheja Vistas **DEF Apartments,** Road No:12, IDA Nacharam, Secunderabad /6. All tender related queries may be addressed & tender documents can be collected from Society office from 10.00 am to 5.00 pm between 10 th to 21st Aug. Tender application cost is Rs 1000/- payable by cash or DD infavour of The Raheja Vistas Tower D E & F FOOMSI. Last date for submission of offers is 21st Aug 2024 at 3:00 pm and opening on 24th Aug at 5:00 pm

---

IN THE COURT OF THE HON'BLE ADDL JUNIOR CIVIL JUDGE CUM VII ADDL METROPOLITAN MAGISTRATE RANGA REDDY DISTRICT AT: HAYATHNAGAR
O.S.No.65 OF 2024

Between:
Smt.Cheerka Chandrakala ...Plaintiff
And
Smt. Vellanki Haritha And another ...Defendants
To,
Smt.Vellanki Haritha w/o V.Srikant Aged: 54 Yrs, Occ: Housewife R/o H. No.8-3-319/8/7 Yellareddy guda, Hyderabad - 500 073 ...Defendant No.1

Please take notice that the plaintiff has filed the above suit bearing OS No.65/2024 on the file of Hon'ble Additional Junior Civil Judge cum VII Additional Metro politan Magistrate at Hayathnagar for Declaration and consequently to declare Sale Deed bearing No.14798 of 1988 registered before SRO, Hyderabad East on 13.12.1988 against you and another.
The matter stands posted **to 30.08.2024 at 10:30 hours** before the above Court for appearance of you either in person or through an advocate failing which you would be set exparte and the matter would de decided on merits as per records.

//By order of the Court//
G.Narasimha
Advocate Counsel for the Plaintiff
H. No.4-13-73 & 73/1, Plot No.234, HUDA Sai Nagar, Road No.9, Vanasthalipuram, HYD-500070
Cell No. 9848217428

IN THE COURT OF THE HON'BLE IV SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD.
O.S.No.205 of 2024

BETWEEN:
K.Vijaya Bhaskar Reddy, S/o. K.Subba Raghava Reddy, Aged: 55yrs, Occ:Business, R/o.Plot No-51, Phase-III, Jubilee Hills Co-operative Society, Road No-76, Jubilee Hills, Hyd-500033. T.S. ...Plaintiff
And
A.Durga Prasad S/o A.Veeraiah, Aged about: Major, occ; Business, R/o H.No 1-7-11, PSR Centre, Suryapet, 508213, Suryapet District, Telangana State. Also at Phase 2, Flat No.E-203, Laxmi Samskruti Apts, Aditya Homes, Shaikpet, Hyderabad.T.S. ...Defendant

Please take notice that the Plaintiff herein has filed the above suit for recovery of money against you. The above Said case is posted **to 03.09.2024 at 10.30 am.** In the above Court, The said case is posted for your appearance before the said court at 10.30 A.M. if you failed to appear on 03.09.2024 either in person or through your counsel before the said Hon'ble Court, the matter will be decided in your absence.

//By Order Of the Court//
B.AVINASH
Advocate
Flat No-3, Dharani Sai Shelters, Padmarao Nagar, Secunderabad-500 025. 9985861786

PUBLICATION NOTICE
IN THE COURT OF THE HONOURABLE VI ADDL. DISTRICT JUDGE. AT : SATHUPALLI
A.S.No. 24/2023

BETWEEN:
Vemireddy Krishna Reddy Appellant
AND
1. Vemireddy Nagi Reddy
2. Vemireddy Seetamma
3. M.Venkateswara Rao ...Respondents
To,
M. Venkateswara Rao, S/o. late Akkaiah Chowdary Occ: Retired employee, R/o. Flat No. 501, 5th floor, Fortune Residency, Kaveri Hills, Madapur, Hyderabad

Take notice that and appeal from the order and decree of the Court of Principal Junior Civil Judge, Madhira O.S.No. 118/2009 dated 25-07-2018 in this case has been presented by appellant and registered in this court, and that the said appeal posted to 30-8-2024 has been fixed by the court for the hearing of appeal.
If no appearance is made on your behalf, by your self, your pleader or by someone by law authorized Act for you in this appeal if will be heard and decided in your absence.
Also take notice that if an address for service is not filed before the after said dated this appeal is liable to be heard and decided as if you had made and appearance.

(By order of the court in I.A.No. 1/2024 dated 31-7-2024)
K.Nageswara Rao
Advocate
SATHUPALLY
Khammam Dist. T.S.
Cell: 9908975897

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హైదరాబాద్ జిల్లా డీఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ వెంకటి అన్నారు. కోఠిలోని ఆర్ఎఫ్‌టీసీ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చెత్తను తొలగించారు. ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అంటువ్యాధులు రాకుండా ప్రజలు జాగ్రత్త గా ఉండాలన్నారు. జ్వరం వస్తే వెంటనే వైద్యుని సంప్రదించాలని సూచించారు. ఈకార్యక్ర మంలో కింగ్ కోఠి క్లస్టర్ ఎస్‌పీహెచ్ఓ డాక్టర్ సాయి బాబా, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్ రెడ్డి, వైద్య సిబ్బంది, జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలోని బోలకపూర్ డివిజన్‌లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఆర్యవైశ్య సంఘం కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చేయకులను ఎమ్మెల్యే ముఠా గోపాల్ అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జైసింహ, స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ వై శ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రెబ రామారావు, మొహమ్మద్ అలీ, చాంద్ పాషా, జునైద్ భాగ్దాది, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం,పచ్చదనంలో భాగస్వాములు కావాలి



- ఉన్నత విద్యాశాఖ కమిషనర్, ప్రత్యేక అధికారి దేవసేన

నవతెలంగాణ-ధూల్ పేట్

ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఉన్నత విద్యాశాఖ కమిషనర్, స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం ప్రత్యేక అధికారి దేవసేన సూచించారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం చార్మినార్ సర్కిల్ పరిధిలోని దారుషిఫా చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన, జీహెచ్ఎంసీ చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ టీ.వెంకన్న, పత్తర్ గట్టి కార్పొరేటర్ సయ్యద్ సోహెల్ ఖాద్రీలతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా దారుషిఫా ప్రధాన కూడల్లో దేవసేన మొక్కలు నాటారు దోమల నివారణ పై రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో పారిశుధ్య నిర్వాహణ, నాలాల పూడికతీత, అన్ని ప్రాంతాలలో పరిసరాల శుభ్రత, దోమల నివారణ చర్యలపై కార్యక్ర మాలు నిర్వహిస్తున్నామన్నారు. నగరంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు అన్ని ప్రాంతాలలో మొక్కల పంపిణీ చేసి బస్తీలు, కాలనీలో పాఠశాలలలో అవగాహ న కార్యక్రమాలు కొనసాగిస్తున్నామన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలకు ప్రజల సహకారం ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో చార్మినార్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సరిత, మలేరియా సీనియర్ ఎంటామాలజిస్ట్ నామల శ్రీనివాస్, యూసీడీ డీపీఓ యుగంధర్ రెడ్డి, వివిధ అధికారులు సభ్యులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులను అరికట్టాలి : ప్రదీప్



నవతెలంగాణ - ముషీరాబాద్

సీజనల్ వ్యాధుల మూలంగా నగర ప్రజలు అల్లాడుతున్నారని, దోమలు స్వైర విహారం చేస్తున్నాయని, వీటిని అరికట్టేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోలేదని ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ (పి.వై.ఎల్) రాష్ట్ర అధ్యక్షులు కే.ఎస్ ప్రదీప్ అన్నారు. బుధవారం పివైఎల్ ఆధ్వర్యంలో ముషీరాబాద్‌లోని లలిత నగర్, విద్యానగర్, గాంధీనగర్, తదితర ఏరియాలోని ప్రజలను సమస్యలు అడిగి సంతకాల సేకరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కేఎస్ ప్రదీప్ మాట్లాడుతూ..దోమల నివారణకు నెల రోజులకు ఒకసారి కూడా ఫాగింగ్ చేయడం లేదని, చేసినా చిన్న చిన్న వీధిలలో చేయడం లేదని, డెంగ్యూ దోమల నివారణకు యాంటీ లార్వాల్ ఆపరేషన్ పూర్తిస్థాయిలో చేయడం లేదని ప్రజలు ఫిర్యాదు చేశారని తెలిపారు. పారిశుద్ధ పనులు సరిగా లేవని, రోడ్ల వెంట చెత్తాచెదారం పేరుకు పోతుందని, మురుగునీరు నిల్వఉన్న ఏరియాలో వాటి నిర్మూలనకు జాగ్రత్తలు వహించడం లేదన్నారు. డెంగ్యూ రాకముందు చర్యలు తీసుకోవాల్సింది కాకుండా, డెంగ్యూ సోకిన ఇళ్లలో పిచ్చికారి చేస్తున్నారన్నారు. అలాగే వాటర్ సరిపోను సప్లై చేయడం లేదు, వచ్చిన వాటర్ కూడా దుర్వాసన వస్తున్నాయని ప్రజలు వాపోయారు. ఎంటమాలజీ సిబ్బంది 2500 మంది ఉన్నా 15 కోట్లు నిధులు కేటాయించినా, వీధులలో పొగగొట్టకపోవడం దుర్మార్గమన్నారు. పారిశ్యుద్ధ పనులు, దోమల నివారణకు తక్షణమే చర్యలు తీసుకోకపోతే జి.హెచ్.ఎం.సి కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్ రాష్ట్ర గ్రేట్ హైదరాబాద్ పి.వై.ఎల్ అధ్యక్ష కార్యదర్శులు ఎం. రవికుమార్, బి.ఎస్ కృష్ణ, కిరణ్, బంగారి శ్రీనివాస్, మల్లేష్, బాలు, ప్రకాష్, భీమేశ్, సాయి, అంజి, మనోహర్, ప్రసాద్, రాజు, వెంకటేష్, అనిల్‌లి తదితరులు పాల్గొన్నారు.

మహిళా విశ్వవిద్యాలయానికి నిధులు వచ్చేలా కృషి చేస్తా



- ఘనంగా నేషనల్ యూత్ పార్లమెంట్-2024 కార్యక్రమం..
- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి. చిన్నారెడ్డి

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

రాష్ట్రంలో మహిళా విశ్వవిద్యాలయాకి సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి నిధులు వచ్చేలా కృషి చేసి ఈ యూనివర్సిటీని ఉత్తమ యూనివర్సిటీగా తీర్చిదిద్దుతామని తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి అన్నారు. బుధవారం తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ ఆధ్వర్యంలో కోఠిలోని మహిళా విశ్వవిద్యాలయ ఆవరణలోని బ్రిటిష్ రెసిడెన్సి లో నేషనల్ యూత్ పార్లమెంట్ -2024 కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఇందులో భాగంగా బి ఏ పొలిటికల్ సైన్స్ విద్యార్థులు పాలక పక్షం, ప్రతిపక్షంగా ఏర్పడి మా పార్లమెంట్లో దేశంలోని వివిధ సమస్యలపై పాలక పక్షాన్ని, ప్రతిపక్షం ఎంపీలుగా వ్యవహరించి మాక్ పార్లమెంట్ నిర్వహించారు. పార్లమెంట్లో జరిగే ప్రతి సన్నివేశాన్ని కనుల కట్టినట్టు విద్యార్థినులు చూపించారు. ఈ మాకు పార్లమెంట్లో స్పీకర్‌గా షిఫాని అనే విద్యార్థి ఉండగా, సభాపక్ష నేతలుగా కొంతమంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి హాజరై ఈ మాక్ పార్లమెంటును ప్రారంభించి..మాట్లాడారు. మహిళా విశ్వవిద్యాలయం విద్యార్థులు మాక్ పార్లమెంట్లో నిజమైన ఎంపీలుగా కళ్ళకు కట్టినట్టు చూపించారన్నారు. తాను ఈ సన్నివేశాలను ఎంతో ఎంజాయ్ చేశానని తెలిపారు. విద్యార్థుల పార్లమెంట్లో వివిధ ప్రజా బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదించడం తనకెంతో నచ్చిందన్నారు. ముఖ్యంగా ప్రతిపక్షంలో ఉన్న విద్యార్థులు చాలా యాక్టివ్ గా పాలక పక్షాన్ని ఇరుకున పెట్టడం బాగుందన్నారు. ఎంతో గొప్ప చరిత్ర గల తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంలో 6000 మంది విద్యార్థులు విద్యను అభ్యసించడం గొప్ప విషయం అన్నారు. యూనివర్సిటీ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి విశ్వవిద్యాలయానికి తగిన నిధులు వచ్చేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. వచ్చే అసెంబ్లీ సమావేశంలో ఈ విశ్వవిద్యాలయం పై బిల్లు పెట్టేలా సహకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఆర్మీ రిటైర్డ్ కెప్టెన్ పాండురంగారెడ్డి, మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఏం విజ్జులత, స్పెషల్ ఆఫీసర్ సరస్వతమ్మ, పొలిటికల్ సైన్స్ హెచ్ ఓ డి డాక్టర్ కె.బి. రత్నకుమారి, ప్రొఫెసర్ కృష్ణ .ప్రొఫెసర్ రాజేశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓయూ టెక్స్‌టైల్ విభాగంలో జాతీయ చేనేత దినోత్సవం



నవతెలంగాణ- ఓయూ

యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ, ఉస్మానియా యూనివర్సిటీ, టెక్స్‌టైల్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో బుధవారం జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ సదస్సును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ చేనేత సలహాదారు హెచ్‌కే. చారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. టెక్స్‌టైల్ టెక్నాలజీ విభాగం హెడ్ ప్రొ.జె హయవదన మాట్లాడుతూ వస్త్ర విభాగం పోచంపల్లిలో నిర్వహించిన గ్రామ సభలు, నైపుణ్య కార్యక్రమాల గురించి వివరించారు. చేనేత కార్మికుల సమస్యలు, ముందున్న సవాళ్ళ గురించి విద్యార్థులకు వివరించారు. నేడు చేనేత కార్మికులను సన్మానించటం మన బాధ్యత అన్నారు. చేనేత, జౌళి, వస్త్రాలు అందరు ఆధరించి ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ముఖ్య అతిథి యచ్ కె. చారి మాట్లాడుతూ.. ఈ చేనేత రోజు సెలబ్రేట్ చేస్తున్న జౌళి శాఖకి ధన్యవాదాలు చెప్పారు. చేనేత కార్మికుల సమస్యలు మరియు వారు సాధించిన విజయాలను గుర్తుచేశారు. గద్వాల్ చీరలు ప్రత్యేకతను కులంకుశంగా వివరించారు. చీరాల అల్లిక వారు వాడే నైపుణ్యతను వివరించారు. ఇకత్ వస్త్ర ప్రత్యేకతను వివరిస్తూ దారంలో అద్దాకలా మార్పు, ఆసు యంత్రం యొక్క పనితీరును వివరించారు. లోకల్ వోకల్ లేధని మార్కెట్‌లో ఇప్పుడు చీరల మార్కెటింగ్, పోటీతత్వం ఎలా అధికమించాలని వివరించారు. చేనేత పరిశ్రమకు ఒక పరిశోధనా సంస్థ లేదని. దాని అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా టెక్స్‌టైల్ విభాగం ఇద్దరు చేనేత కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా డాక్టర్ అర్జున్, ప్రోగ్రాం సమన్వయకర్తలుగా డా.ఎ.కవిత, డా.ధీరాజ్, డా.శ్రీనివాసులు మరియు మనోజ్ వ్యవహరించారు. చివరగా ఈ కార్యక్రమానికి సహకరించిన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.చింత సాయిలు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పూ..కార్యక్రమానికి హాజరైన బోధన, బోధనేతర మరియు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

బస్సులు తగ్గాయి.. కష్టాలు పెరిగాయి!



- కోటికిపైగా జనాభాకు 2850 బస్సులే..
- 'మహాలక్ష్మి' అమలుతో రోజుకు 21లక్షల మంది ప్రయాణం
- రద్దీకి అనుగుణంగా పెరగని ఆర్టీసీ బస్సుల సంఖ్య
- గ్రేటర్‌కు కనీసం 7వేల బస్సులు అవసరమని నిపుణుల అంచనా





నవతెలంగాణ-సిటీబ్యూరో

మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేవారి సంఖ్య విపరీతంగా పెరిగింది. ఈ పథకం రాకముందు ఆర్టీసీ బస్సుల్లో రోజుకు 11-12 లక్షల మంది ప్రయాణం చేసేవారు. ఇప్పుడు ఆ సంఖ్య 21లక్షలకు వరకు పెరిగింది. ఉదయం, సాయంత్రం సమయంలో స్కూళ్లు, కాలేజీలు, ఆఫీసులు, ఇతర పనులకు వెళ్లేవారితో సిటీ బస్సులు కిక్కిరిసిపోతున్నాయి. చాలామంది ప్రమాదకరస్థితిలో ప్రయాణం చేస్తున్న పరిస్థితి. నగరంలో బస్సులు సంఖ్య తగ్గిపోవడంతో పాటు 'మహాలక్ష్మి'తో పెరిగిన రద్దీకి అనుగుణంగా బస్సులేకపోవడంతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచుతామని చెబుతున్నా.. ఆచరణలో కనిపించడంలేదు. దీంతో సర్కారుపై ప్రయాణికుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.

గ్రేటర్ హైదరాబాద్ వేగంగా విస్తరిస్తోంది. కోటికిపైగా జనాభా పెరిగింది. ఈ జనాభాకు అనుగుణంగా ప్రజారవాణా వ్యవస్థ మెరుగుపడటం లేదు. ముఖ్యంగా నగరంలో ఎక్కువ మంది ప్రయాణించే ఆర్టీసీ బస్సుల సంఖ్య పెరగకపోగా.. భారీగా తగ్గిపోయాయి. గతంలో గ్రేటర్‌లోని 24 డిపోల పరిధిలో 3800 బస్సులు నడిచేవి. గడిచిన మూడేండ్ల కాలంలో వెయ్యి బస్సులు తగ్గడంతో ప్రస్తుతం 2850 బస్సులు మాత్రమే నడుస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల మహిళలకు ఉచిత బస్సు స్కీం ప్రవేశపెట్టడంతో మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగింది. కానీ రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య మాత్రం పెరగలేదు. ఫలితంగా బస్సుల్లో జనం కిక్కిరిసి ప్రయాణం చేయాల్సి వస్తోంది. ఉదయం, సాయంత్రం సమయాల్లో ఉద్యోగులు, విద్యార్థులు ఎక్కువగా ప్రయాణిస్తున్నారు. ఇదిలావుంటే గ్రేటర్ అవసరాలకు కనీసం 7వేల బస్సులు అవసరమని రవాణారంగ నిపుణుల చెబుతుండగా.. ఆర్టీసీ ఉన్నతాధికారులు మాత్రం నగరంలో 3500 బస్సులు సరిపోతాయని చెబుతు న్నారు. మొత్తంగా ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం లెక్కలు ఎలా ఉన్నప్పటికీ.. నగరంలో వీలైనంత త్వరగా బస్సుల సంఖ్యను పెంచాలని ప్రజల నుంచి పెద్దఎత్తున్న డిమాండ్ వినిపిస్తోంది.

గంటల తరబడి బస్టాపుల్లోనే..!

నగరంలో సిటీ బస్సుల అరకొరగా నడున్నండడంతో నగర ప్రజలు గంటలకొద్దీ బస్టాపుల్లో ఎదురు చూడాల్సిన పరిస్థితి. ఎంతకి బస్సుల రాకపోవడంతో ఆటో, కార్లను ఆశ్రయిస్తుండగా.. కొందరు మెట్రో రైళ్లలో తమ గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. ఇదిలావుంటే మహాలక్ష్మి పథకం అమలులోకి వచ్చినప్పటి నుంచి సరిపడా బస్సుల్లేక.. చాలా రూట్లలో ఉన్న బస్సు సర్వీసులు రద్దు చేసి.. రద్దీ ఉన్నచోటనే బస్సులు నడుపుతుడటంతో సమస్యలు వస్తున్నాయి. ఏండ్లుగా నడుస్తున్న సర్వీసులను సైతం రద్దు చేయడంతో జనం అవస్థలు పెరిగాయి. కొన్నిరూట్లలో నాలుగైదు బస్సులు నడిపేచోట ఒకటి రెండు బస్సులకు పరిమితం చేశారు. ఫలితంగా మహిళలు, ఉద్యోగులు, విద్యార్థులు ఇక్కట్లు పడుతున్నారు. ఉదాహరణకు కవాడిగూడ భోలక్‌పూర్ నుంచి వెళ్లే 20 నంబర్ సర్వీసు బస్సులు గతంలో 18 నడిపించగా.. నాలుగుకు తగ్గించారు. 45, 1బి బస్సు సర్వీసులను తీసేశారు. బోలక్‌పూర్, కవాడిగూడ, గాంధీనగర్ ప్రజలు అశోక్‌నగర్, క్రాస్ రోడ్లు మీదుగా పీవర్ ఆస్పత్రి రావాలంటే బస్సులు లేవు. సికింద్రాబాద్ నుంచి బోరబండ వయా వెళ్లే కొండాపూర్ రూట్లో ఇదే పరిస్థితి. బోరబండ నుంచి ఆర్టీసీ ఎక్స్‌రోడ్ మీదుగా కోఠికి వెళ్లే 45ఎఫ్, బోరబండ టు రాంనగర్ 83ఎఫ్, 190ఎఫ్, ఇందిరా పార్కుకు వెళ్లే 113వై, ఎఫ్‌లు కరోనా తర్వాత పూర్తిగా ఎత్తివేశారు. బోరబండ నుంచి వయా కూకట్‌పల్లి పటాన్‌చెరువు మీద నుంచి హైటెక్ సిటీ కొండాపూర్, బోరబండ నుంచి వయా రహమత్‌నగర్ మీదుగా గచ్చిబౌలికి కొత్తగా బస్సులు వేయాలని ప్రజల నుంచి డిమాండ్ వస్తోంది. ప్యాట్నీ నుంచి అల్వాల్, వెంకటపురం, బోల్లారం రూట్లో బస్సులు తగ్గించారు. రసూల్‌పురాలో 5వేలకుపైగా నివసించే స్లమ్ ఏరియాలో కరోనాకు ముందు రాణిగంజ్ డిపోకు చెందిన 26ఎస్ సికింద్రాబాద్ నుంచి సమతానగర్‌కు నడిచేది. ఇక్కడివారికి ఈ బస్సు ఎంతో అవసరం. చిలకలగూడ వయా తార్నాక చెంగ్లిచెర్ల వెళ్లే బస్సులు తగ్గాయి. వీటిని పెంచాలి. ఉప్పల్ బస్సు డిపోలో 17డి దమ్మాయిగూడ, బాలాజీనగర్, తుకరాం గేట్ నుంచి సనత్‌నగర్, మెహిదీపట్నం వెళ్లే బస్సులు ఎత్తేశారు. సికింద్రాబాద్ నుంచి వయా మెట్టుగూడ ఈసీఐఎల్ రూట్లో 16 నంబర్ బస్సులు పెంచాలి. నాంపల్లి, ఖైరతాబాద్, కంటోన్మెంట్ అన్ని ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొందని ఇటీవల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేతో పాటు సంతకాల సేకరణలో వెల్లడైంది. ఈ బస్సులను పునరుద్ధరించాల్సిన అవసరముంది.

ప్రజల విజ్ఞప్తులకు అవసరమైన రూట్‌లో బస్సులు నడుపుతున్నాం :

మహాలక్ష్మి పథకం అమలు నేపథ్యంలో గ్రేటర్ పరిధిలో ఎప్పటికప్పుడు ప్రజల నుంచి వచ్చే విజ్ఞప్తుల మేరకు చర్యలు చేపడుతున్నాం. ఆర్టీసీ సర్వీసు లేనిచోట బస్సులు నడుపుతున్నాం. వీలైనంత వరకు ప్రజలు ఇబ్బందులు లేకుండా ప్రయత్నిస్తున్నాం. ప్రస్తుతం గ్రేటర్‌లో 2850 బస్సులు నడుస్తున్నాయి. త్వరలో మరో 555 ఎలక్ట్రిక్ బస్సులు తీసుకువస్తున్నాం. వారం రోజుల్లో 125 మెట్రో డీలక్స్‌లు అందుబాటులోకి వస్తున్నాయని, వచ్చే ఏడాది జనవరికి మిగతా బస్సులు తీసుకువస్తాం. కాలం చెల్లిన బస్సుల స్థానంలో మరో 500 బస్సులు కొనుగోలు చేయనున్నాం.

- గ్రేటర్ హైదరాబాద్ ఆర్టీసీ ఈడీ వెంకటేశ్వర్లు

ప్రజా రవాణాపై గత ప్రభుత్వానిది నేరపూరిత నిర్లక్ష్యం



గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజార వాణాపై నేరపూరిత నిర్లక్ష్యం చేసింది. జనాభా పెరిగినా.. నగరం విస్తరించినా.. బస్సులు తగ్గించారు. ప్రజారవాణాను వదిలేసి.. ప్రయివేట్ రవాణాను పెంచింది. కాంగ్రెస్ ప్రభుత్వం మహలక్ష్మి పథకం తీసుకురావడం మహిళలకు చాలా గొప్ప ప్రయోజనమే. ఆర్టీసీ బస్సుల్లో మహిళ ప్రయాణికులకు సంఖ్య భారీగా పెరిగింది. బస్సులు పెంపు, కొత్త బస్సులు కొనుగోలు విషయంలో ప్రభుత్వానికి తగిన ప్రణాళిక లేకపోవడం తీవ్రమైన నష్టం. సర్కారుపై ప్రజల్లో వ్యతిరేకత పెద్దఎత్తున్న పెరుగుతుంది. తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

- ఎం.శ్రీనివాస్, కార్యదర్శి, సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ

'వికలాంగుల' పాదయాత్రకు డి.ఎస్.డి పూర్తి మద్దతు

డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ద డెఫ్ నేషనల్ కన్వీనర్ కాటమోని వెంకటేశ్ గౌడ్



నవతెలంగాణ - ముషీరాబాద్

వికలాంగుల సమస్యల పరిష్కారానికి చేపట్టబోయే పాదయాత్రకు డి.ఎస్.డి పూర్తి మద్దతు ఇస్తాం అని డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ద డెఫ్ నేషనల్ కన్వీనర్ కాటమోని వెంకటేశ్ గౌడ్ అన్నారు. బాగ్లింగంపల్లిలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ద డెఫ్ నేషనల్ కన్వీనర్ కాటమోని వెంకటేష్ గౌడ్, వల్లభనేని ప్రసాద్‌లు మాట్లాడుతూ వికలాంగుల 7 డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 9న క్రాంతి చౌక్ నుంచి వికలాంగుల డివిషనల్ కమిషనర్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున చేపట్టబోయే పాదయాత్రకు మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు. గతంలో డి ఎస్ డి ఆధ్వర్యంలో ముంబైలో ధర్నా నిర్వహించామని తెలిపారు. వికలాంగుల కమిషనర్ తదితర అధికారులకు వినతి పత్రాలు ఇచ్చామని అన్నారు. సమస్యల పరిష్కారానికి పోరాడినా అధికారులు స్పందించలేదని, ఈ పాదయాత్రకు భారీగా ప్రజలు తరలివచ్చి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ సత్యనారాయణ, గౌస్ ప్రీర్, ఆజం పాల్గొన్నారు.

ప్రకృతి సిద్ధమైన పానీయాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి

పీసీసీ స్టేట్ సెక్రెటరీ సందీప్ రాజు



నవతెలంగాణ - ముషీరాబాద్

ప్రకృతి సిద్ధమైన పానీయాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి అని తెలంగాణ కాంగ్రెస్ పీసీసీ స్టేట్ సెక్రెటరీ సందీప్ రాజు అన్నారు. బుధవారం బాగ్లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద ప్రకృతి సిద్ధమైన పండ్ల రసాలతో చేయబడిన పానీయాల ఆర్కే జ్యూస్ పాయింట్‌ను సందీప్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా అఖిలభారత అసంఘటిత ఉద్యోగుల సంఘం నాయకులు దుగ్యాల వేణు, కేకేఎస్ సంస్థ ప్రధాన కార్యదర్శి కె మధుచంద్ర, జ్యూస్ పాయింట్ ప్రొప్రైటర్ నాసు రామకృష్ణ మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాల నుండి ఆర్కే జ్యూస్ పాయింట్ ను నడుపుతున్నాను అని తెలిపారు. ప్రజలకు ఆరోగ్యకరమైన అన్ని రకాల జ్యూస్ ను ఆర్కే జ్యూస్ పాయింట్ లో అందుబాటులోకి తెచ్చామన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ నిరంజన్, జి నరేష్, ఎండి ముస్తఫా, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

'కేరళ వరద బాధితులకు చేయూత నిద్దాం'



నవతెలంగాణ - ధూల్ పేట్

ఆకస్మిక వరదలతో కేరళలోని వయనాడ్ ప్రాంతంలో 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని, వారి కుటుంబాలను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సీఐటీయూ హైదరబాద్ సౌత్ జిల్లా నేత పి.నాగేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం మహారాజ్ గంజి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బందిని కలిసి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రకృతి విపత్తు సంభవించి అనాథలైన వారిని పెద్దమనసుతో ఆదుకోవడం ఎంతో తృప్తిని ఇస్తుందని చెప్పారు.

'కేరళ వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలి'

నవతెలంగాణ-హిమాయత్ నగర్

కేరళ వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని, వయానాడ్ ప్రాంత వాసులకు ప్రజలు బాసటగా నిలవాలని ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి కోరింది. కేరళ రాష్ట్రంలోని వయనాడ్‌లో ఇటీవల సంభవించిన వరదల కారణంగా కొండచరియలు విరిగిపడ్డ ఘటనలో వందలాది మంది ప్రజలు మృత్యువాత పడ్డారని, వేలాది మంది నిరాశ్రయులైన బాధితులకు అండగా నిలవాలని ఏఐవైఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో బుధవారం హిమాయత్ నగర్‌లో వరద బాధితుల నిధి సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్ మాట్లాడుతూ కేరళ రాష్ట్రానికి చేయూతగా రూ.5 వేల కోట్లను ప్రకటించాలని డిమాండ్ చేశారు. దేశంలో ఎక్కడ ఆకస్మిక విపత్తులు సంభవించిన ప్రజలంతా ఐక్యమత్యంతో సహాయ సహకారాలు అందిచాల్సిన బాధ్యత పౌరులపై ఉందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు సహాయక చర్యలను వేగవంతం చేసుకోవడానికి పటిష్ట అధికార యంత్రాంగాన్ని తయారు చేయాలన్నారు. అదే విధంగా విపత్తులను ముందుగానే పసిగట్టడానికి మరింత సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని వారు సూచించారు. ఈ విపత్తులో నష్టపోయిన వారికి అవసరమైన సహాయాన్ని అందించడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వాయనాడ్ లో ఏఐవైఎఫ్ శ్రేణులు రాత్రి, పగలు లెక్క చేయక సహాయక చర్యల్లో పాల్గొంటూ బట్టలు, ఆహారం, ఔషదాలు అందిస్తున్నారని తెలిపారు. ఏఐవైఎఫ్ కేరళ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో 20 కుటుంబాలకు సొంత ఇల్లు నిర్మిస్తున్నట్లు ప్రకటించారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.సత్య ప్రసాద్, హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి మాజీద్ అలీ ఖాన్, అనీల్ కుమార్, నేతలు సతీష్, మహేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



పాయసం.. పొంగలి.. మొలకెత్తిన గింజలు.. సున్నండలు.. పెసరట్టు.. ఎలా తీసుకున్నా.. పెసల రుచి పసందుగానే ఉంటుంది. కమ్మని రుచి.. సువాసనతో తింటుంటే తినాలిపిస్తాయి పెసల వంటకాలు. రకరకాల వంటకాల్లో, చర్మ సౌందర్య సాధనాల్లో ఉపయోగించే వీటిలో ఆరోగ్య ప్రయోజనాలు అధికం. మన సంప్రదాయ ఆహారాల్లో పెసలు ఒకటి. పూర్వం నుంచి ఎక్కువగా పెసలు వాడుతూ వస్తున్నాం. ఇప్పుడు మూంగ్ దాల్ అంటూ వచ్చిన స్నాక్ ఐటమ్ చిన్నా, పెద్దా అందరికి ప్రియమే. వీటిలో విటమిన్ బి, సి, మాంగనీస్‌తోపాటు ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. అంతేకాదు సూర్యుని నుంచి వచ్చే అతినీలిలోహిత కిరణాలు, పర్యావరణ కాలుష్యం వల్ల వచ్చే చర్మ సమస్యల నుంచి కాపాడటంలో పెసలు ఎంతో ఉపయోగపడతాయి. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్న పెసలతో ప్రత్యేక వంటకాలు నేటి మానవిలో...



పెసలతో పసందుగా..

రోటీ

కావలసిన పదార్థాలు : పెసలు - పావు కిలో, గోధుమ పిండి - అర కప్పు, ఉప్పు రుచికి సరిపడ, పసుపు - పావు టీ స్పూను, కారం - రెండు స్పూన్లు, నెయ్యి - రొట్టెలు కాల్చుకునేందుకు.



తయారీ విధానం : ముందుగా పెసలను సన్న సెగమీద వేయించుకోవాలి. అవి చల్లారాక మెత్తగా మిక్సీ పట్టుకోవాలి. పిండి మెత్తగా రాకపోతే.. జల్లెడతో జల్లించుకోవాలి. ఆ పిండిలో పావు కప్పు గోధుమ పిండిని వేసుకోవాలి. అందులో పావు స్పూను పసుపు, రుచికి సరిపడ ఉప్పు, కొద్దిగా కారం, మూడు స్పూన్లు నెయ్యి వేసి కలుపుకోవాలి. కొద్దికొద్దిగా వేడి నీళ్ల పోస్తూ వీటన్నిటినీ ముద్దలా చేసుకోవాలి. కలుపుకున్న పిండిని ఒక అరగంట నాననివ్వాలి. ఆ తర్వాత రొట్టెకు సరిపోయేలా చిన్న చిన్న ముద్దలు చేసుకోవాలి. ఒక్కొక్క ముద్దను పొడిపిండి వేసుకుంటూ చపాతీల్లా ఒత్తుకోవాలి. సన్న సెగమీద చపాతీల్లా కాల్చుకుంటే.. ఎంతో రుచికరమైన పెసల రోటీ సిద్ధమైనట్టే. నెయ్యితో కాల్చుకుంటే రుచి ఇంకా బాగుంటుంది. వీటిని వేడివేడిగా తింటే ఎంతో రుచిగా ఉంటాయి.

పునుగులు

కావాల్సిన పదార్థాలు : పెసర పప్పు - 2 కప్పులు, అల్లం - 1 అంగుళం, ఉల్లిపాయలు - 2, పచ్చిమిర్చి - 3, జీలకర్ర - 1 టీస్పూన్, కరివేపాకు - గుప్పెడు, కొత్తిమీర - 1 కట్ట, ఉప్పు - రుచికి తగినంత, నూనె - డీప్ ఫ్రైకి సరిపడా.

తయారీ విధానం : పెసరపప్పును బాగా కడిగి.. ఓ గంట నీటిలో నానబెట్టాలి. తర్వాత ఉల్లిపాయలు, పచ్చిమర్చి, అల్లం సన్నగా తరిగి పెట్టుకోవాలి. కరివేపాకు, కొత్తిమీరను కూడా బాగా సన్నగా తరిగి పెట్టుకుని పునుగులకు సిద్ధం చేసుకోవాలి. నానబెట్టుకున్న పెసరపప్పును మరోసారి బాగా కడిగి నీరు లేకుండా మిక్సీలో వేసి గ్రైండ్ చేయాలి. దానిలో ఉప్పు కూడా వేసి గ్రైండ్ చేసుకోవాలి. పిండి మరీ మెత్తగా కాకుండా కాస్త పెసరపప్పు ఉండేలా గ్రైండ్ చేసుకోవాలి.

ఇప్పుడు ఓ గిన్నె తీసుకుని దానిలో ఈ



పెసరపప్పు మిశ్రమం వేయాలి. అందులోనే ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి ముక్కలు, అల్లం తరుగు, కరివేపాకు, కొత్తిమీర, జీలకర్ర వేసి పిండిని బాగా కలపాలి. పిండి మరీ పలుచగా ఉండకూడదు. అలా అని మరీ గట్టిగా ఉండకూడదు. వేసిన అన్ని పదార్థాలు దానిలో కలిసేలా పిండిని చేతితో బాగా కలుపుకోవాలి. స్టౌవ్ వెలిగించి దానిపై బాండీ పెట్టుకొని డీప్ ఫ్రైకి సరిపడనంత నూనె వేసుకుని మీడియం మంట మీద ఉంచండి. నూనె బాగా కాగిన తర్వాత రెడీ చేసుకున్న పెసరపిండి మిశ్రమంతో చిన్న చిన్న పునుగులు వేసుకోండి. పునుగులు 70శాతం వేగిన తర్వాత వాటిని కడాయి నుంచి తీసేయండి. మిగిలిన పిండితో కూడా ఇలా చేయండి. పిండి అంతా పూర్తి అయిన తర్వాత అన్ని కలిపి మరోసారి వేయించండి. ఇలా చేయడం వల్ల పునుగులు సమానంగా వేగుతాయి. వీటిని పెసరపప్పుకాకుండా, పెసలతోనూ చేసుకోవచ్చు. చాలా రుచిగా ఉంటాయి.

మసాల కూర

కావలసిన పదార్థాలు : పెసలు- అరకప్పు, పసుపు -పావు టీ స్పూను, ఉప్పు - రుచికి సరిపడ, నెయ్యి - ఒక స్పూను, నూనె - రెండు స్పూన్లు, జీలకర్ర - ఒక స్పూను, ఇంగువ - పావు టీ స్పూను, ఉల్లిపాయలు - రెండు,



పచ్చిమిరపకాయలు - మూడు, అల్లం వెల్లుల్లి పేస్టు - ఒక స్పూను, టమాటాలు - మూడు, కారం - రెండు స్పూన్లు, దనియాల పొడి - ఒక స్పూను, గరం మసాలా పొడి - అర టీ స్పూను, కొత్తిమిర - కొద్దిగా.

తయారీ విధానం : పెసలను ముందుగా నాలుగైదు గంటలు నానబెట్టాలి. నానిన పెసలను కొద్దిగా నీళ్ల, పసుపు, ఉప్పు వేసి కుక్కర్లో ఒక విజిల్ వచ్చే వరకూ ఉడికించుకోవాలి. అవి ఉడికాక.. బాండీలో ఒక స్పూను నెయ్యి, రెండు స్పూన్లు నూనె వేసుకోవాలి. అందులో జీలకర్ర, ఇంగువ వేసుకోవాలి. అవి వేగాక సన్నగా తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిరపకాయలు వేసి ఎర్రగా వేయించుకోవాలి. అందులో అల్లం వెల్లుల్లి పేస్టును వేసుకుని పచ్చివాసన పోయేలా వేయించుకోవాలి. ఆ తర్వాత టమాటాలు, పసుపు, ఉప్పు, కారం వేసి మగ్గపెట్టాలి. ఇప్పుడు ఉడికించిన పెసలను వేసి బాగా కలుపుకోవాలి. కొద్దిగా ఉడికిన తర్వాత కొత్తిమిర తరుగు వేసి స్టవ్ ఆఫ్ చేయటమే. ఈ కూర రొట్టెలలోకి చాలా బాగుంటుంది.

ఇడ్లీ

కావలసిన పదార్థాలు : పెసలు ఒక కప్పు, మినపప్పు - అర కప్పు, ఉప్పు తగినంత, నూనె - కొద్దిగా.

తయారీ విధానం : పెసలు, మినపప్పును విడివిడిగా రాత్రి నానపెట్టుకోవాలి. రెండిటినీ విడివిడిగా మెత్తగా రుబ్బుకోవాలి. రెండిటినీ ఒక బౌల్‌లోకి తీసుకోవాలి. తగినంత ఉప్పు వేసుకొని బాగా కలుపుకోవాలి. పిండిని సుమారు మూడు గంటల పాటు నాననివ్వాలి. ఉప్పును చూసుకుని



అడ్జస్ట్ చేసుకోవాలి. ఇడ్లీ ప్లేట్లకు కొద్దిగా నూనె రాసుకొని పిండిని ఇడ్లీల మాదిరిగా వేసుకొని ఉడికించుకోవాలి. కొద్దిగా చల్లారాక ఇడ్లీ ప్లేట్ నుండి తీసుకోవటమే. ఇవి సాంబార్, కొబ్బరి చట్నీతో ఎంతో రుచిగా ఉంటాయి. ఆరోగ్యానికి ఆరోగ్యం కూడా. షుగర్ పేషంట్‌లకు ఇవి చాలా మంచిది.

పాయసం

కావాల్సిన పదార్థాలు :
పెసరపప్పు - ఒక కప్పు. బెల్లం - ఒక కప్పు, పాలు - అరలీటరు, కొబ్బరి - అరకప్పు, ఇలాచీలు




-4, కిస్ మిస్ -10, జీడిపప్పు - 10, నెయ్యి -4 స్పూన్లు.

తయారీ విధానం : ముందుగా పెసరపప్పు వేయించి పక్కన పెట్టుకోవాలి. పాన్‌లో కాస్త నెయ్యి వేసి జీడిపప్పు, కిస్‌మిస్‌లు వేయించుకోవాలి. ఇప్పుడు పెసరపప్పును పాలల్లో ఉడకబెట్టాలి. అవి కాస్త మెత్తగా ఉడికిన తర్వాత బెల్లం తురుము కలపాలి. బెల్లం కరిగి.. పాయసం చిక్కబడే ముందు కొబ్బరి తురుము కలిపి కాసేపు మరగనివ్వాలి. తర్వాత ఇలాచి పొడి కలపాలి. స్టవ్ కట్టేసి ముందు వేయించిన జీడిపప్పు, కిస్ మిస్ కలిపి.. వేడి వేడిగా తింటే కమ్మగా ఉంటుంది.

ప్లాస్టిక్ బాటిల్‌తో ఫీడ్ చేస్తున్నారా..?

పిల్లలకు పాలు తాగించడానికి సాధారణంగా అందరూ ప్లాస్టిక్ బాటిళ్లను ఉపయోగిస్తారు. అవి చవుకగా ఉంటాయి కాబట్టి ఎక్కువ మంది వాటినే వాడతారు. చాలా మంది తల్లులు ఈ బాటిళ్లను వేడినీటిలో కడిగి, క్లీన్ చేసి మళ్లీ ఉపయోగిస్తున్నారు.. కానీ ఇలా చేయడం వల్ల బిడ్డ శరీరానికి చాలా హాని కలుగుతుందని వైద్యులు అభిప్రాయపడుతున్నారు. ప్లాస్టిక్ బాటిళ్లను వేడి నీటితో శుభ్రం చేయడం, వేడి పాలతో నింపడం మానుకోవాలని చెపుతున్నారు.



వైద్యుల అభిప్రాయం ప్రకారం వేడినీరు నిజానికి బాటిల్‌లోని మైక్రోప్లాస్టిక్‌లను పాలు లేదా నీటితో కలిపి శిశువు శరీరంలోకి ప్రవేశిస్తుందని ఒక పరిశోధనలో తేలింది. ఈ మైక్రోప్లాస్టిక్‌లు శిశువు కడుపు, మెదడుకు హాని కలిగిస్తాయి.

పిల్లలు ప్లాస్టిక్‌కు బదులుగా గాజు లేదా స్టెయిన్‌లెస్ స్టీల్ బాటిళ్లను ఉపయోగించాలి. ప్లాస్టిక్ బాటిల్ ఉపయోగిస్తుంటే.. దానిని వేడి చేయవద్దు. వైద్యుల అభిప్రాయం ప్రకారం, ప్లాస్టిక్ బాటిళ్లను వేడి చేసినప్పుడు వాటి నుండి BPA, Phthalates విడుదలవుతాయి. దీని కారణంగా, పెరుగుతున్న పిల్లల్లో హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటుంది. ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. ప్లాస్టిక్ వాడకం పర్యావరణానికి కూడా హానికరం. కాలక్రమేణా, ప్లాస్టిక్ సీసాలు గీతలు పడతాయి. అందులో బ్యాక్టీరియా చేరి ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారుతుంది. బాటిల్‌ను తరచూ మార్చడం వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోంది.

ప్లాస్టిక్ సీసాలు కొన్నిసార్లు పాల రుచి, వాసనను మారుస్తాయి. దీంతో పిల్లలు పాలు తాగేందుకు నిరాకరిస్తున్నారు. స్టీల్, గ్లాస్ బాటిళ్లతో ఇలా జరగదు. అందువల్ల, పిల్లల ఆరోగ్యానికి ప్లాస్టిక్‌కు బదులుగా స్టీల్ బాటిల్ సరైన ఎంపిక.

చైనా యూరియా

2023-24లో రూ.6,127 కోట్ల విలువైన దిగుమతులు

న్యూఢిల్లీ : 2023-24 మధ్య కాలంలో చైనా నుంచి భారత్ 730 మిలియన్ డాలర్ల (రూ. 6,127 కోట్లు) విలువైన 18.6 లక్షల టన్నుల యూరియాను దిగుమతి చేసుకున్నది. మరో 22.6 లక్షల టన్నుల ఫాస్ఫేటిక్ అండ్ పొటాసిక్ (పి అండ్ కె) ఎరువులు చైనా నుంచి దిగుమతి చేసుకున్నట్టు కేంద్రం రాజ్యసభకు తెలియజేసింది. కేంద్ర మంత్రి అనుప్రియ పటేల్ ఒక లిఖితపూర్వక సమాధానాన్ని ఇచ్చారు. ఉత్పత్తి, అంచనా వేసిన డిమాండ్ మధ్య అంతరాన్ని తగ్గించటానికి భారత ప్రభుత్వం యూరియా (వ్యవసాయ ప్రయోజనం) దిగుమతి చేసుకుంటుందని వివరించారు.కేంద్రం అందించిన సమాచారం ప్రకారం.. భారత్ 2023-24లో 70.4 లక్షల టన్నుల యూరియాను 2.6 బిలియన్ డాలర్లకు (రూ. 21,827 కోట్లు) దిగుమతి చేసుకున్నది. అలాగే, గత ఆర్థిక సంవత్సరంలో 106.5 లక్షల టన్నుల పి అండ్ కె ఎరువులు దిగుమతయ్యాయి. దిగుమతి చేసుకున్న పి అండ్ కె ఎరువుల విలువ డిపార్ట్‌మెంట్‌లో నిర్వహించబడదని మంత్రిత్వ శాఖ తెలిపింది. "ఇప్పటివరకు పి అండ్ కె ఎరువులకు సంబంధించినంత వరకు, ఈ గ్రేడ్‌ల ఎరువులు పోషకాహార ఆధారిత సబ్సిడీ పథకం (ఎన్‌బీఎస్) కింద ఓపెన్ జనరల్ లైసెన్స్ (ఓజీఎల్) కింద కవర్ చేయబడ్డాయి. వాటిని కంపెనీలు తమ వాణిజ్యపరంగా లాభదాయకమైన నిబంధనల ప్రకారం దిగుమతి చేసుకుంటాయి" అని పటేల్ చెప్పారు. దేశంలో యూరియాలో స్వయం సమృద్ధి సాధించేందుకు, రామగుండం (తెలంగాణ), గోరఖ్‌పూర్ (యూపీ), సింద్రీ (జార్ఖండ్), తాల్చేర్ (ఒడిశా) ఫర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, బరౌని (బీహార్) యూనిట్లను పునరుద్ధరించాలని ప్రభుత్వం ఆదేశించిందని మంత్రి తెలిపారు.

12 రాజ్యసభ స్థానాలకు ఉపఎన్నిక

(మొదటిపేజీ తరువాయి)

9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. అదేరోజు సాయంత్రం 5 గంటలకు ఎన్నికల ఫలితాలు వెల్లడిస్తారు.దేశ వ్యాప్తంగా తొమ్మిది రాష్ట్రాల్లో రాజ్యసభలో ఖాళీగా ఉన్న 12 స్థానాలకు ఈ ఉప ఎన్నికలు జరుగనున్నాయి. అస్సాం, బీహార్, హర్యానా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, త్రిపుర రాష్ట్రాల నుంచి 10 మంది సభ్యులు లోక్‌సభకు ఎన్నిక కావడంతో ఆయా రాష్ట్రాల్లో ఎన్నికలు అనివార్యమయ్యాయి. అలాగే తెలంగాణ, ఒడిశా నుంచి ఒక్కొక్కరు తమ సభ్యత్వానికి రాజీనామా చేయడంతో ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధమైంది. తెలంగాణలో కె. కేశవరావు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన తరువాత రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. దీంతో తెలంగాణలో ఒక స్థానం ఖాళీ అయింది. అలాగే.. కేంద్ర మంత్రులు పియూష్ గోయల్, సర్బానంద్ సోనోవాల్, జ్యోతిరాదిత్య సింధియాలు తమ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసి లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించారు.

ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేస్తున్నాం

(మొదటిపేజీ తరువాయి)

3500 చొప్పున రాష్ట్రంలో 4.50లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే మూడు నెలల్లో 30వేల ఉద్యోగాలకు నియామక పత్రాలు అందించామని.. త్వరలో మరిన్ని ఉద్యోగాలు భర్తీ చేస్తామని.. ఇందుకు ప్రత్యేకంగా జాబ్‌క్యాలెండర్ కూడా విడుదల చేసినట్టు చెప్పారు. ధరణిని త్వరలోనే బంగాళాఖాతంలో పడేస్తామని, దీనిపై ఇప్పటికే సబ్ కమిటీని నియమించామని అన్నారు. భూములకు సంబంధించిన హక్కులపై చర్చిస్తామని.. మేధావుల్లోనూ చర్చ జరగాల్సిన అవసరం ఉందని తెలిపారు.

రాష్ట్రంలో గిరిజనుల సంక్షేమం కోసం బడ్జెట్‌లో రూ.17వేలకోట్లు కేటాయించామని, ఐటీడీఏలను పరిపుష్టం చేస్తామని చెప్పారు. మహిళలకు రుణాలందించి జీవన స్థితిగతులు మారుస్తామన్నారు. ప్రతి పేదింటి బిడ్డకు మెరుగైన విద్యనందించాలనే లక్ష్యంతో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నామని, ఉద్యోగాలకు సిద్ధమయ్యే వారికి శిక్షణ ఇచ్చేందుకు నియోజకవర్గానికి ఒక డా.బీ.ఆర్.అంబేద్కర్ నాలెడ్జి సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని అన్నారు. నాలుగు నెలల్లో తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును ప్రారంభిస్తామన్నారు. అనంతరం బోథ్, ఖానాపూర్, మంచిర్యాల ఎమ్మెల్యేలు అనిల్‌జాదవ్, వెడ్మ బొజ్జు, కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు ఆయా నియోజకవర్గాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను డిప్యూటీ సీఎంకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా, గిరిజన కార్పొరేషన్ చైర్మెన్ కోట్నాక్ తిరుపతి, రాష్ట్ర సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ అన్వేష్‌రెడ్డి, డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, అదనపు కలెక్టర్ శ్యామలదేవీ, ఐటీడీఏ పీఓ ఖుష్బుగుప్తా, డీఎఫ్ఓ ప్రశాంత్‌జీవన్ పాటిల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మోడల్ రాష్ట్రంలో ఆకలికేకలు

(మొదటిపేజీ తరువాయి)

పోషకాహార లోపాన్ని నివారించడంలోనూ ఆ రాష్ట్రం వెనుకబడి ఉన్నదని ఈ నెల ప్రారంభంలో నిటి ఆయోగ్ విడుదల చేసిన 2023-24 సంవత్సరపు సుస్థిర అభివృద్ధి లక్ష్యం (ఎస్డీజీ) నివేదిక తెలిపింది. దీని ప్రకారం ఆకలికి సంబంధించిన సూచికలో గుజరాత్ 25వ స్థానంలో ఉంది. ఆ రాష్ట్రంలో ఐదు సంవత్సరాల లోపు వయసున్న చిన్నారుల్లో 39.7 శాతం మంది పోషకాహార లోపం కారణంగా తక్కువ బరువుతో బాధపడుతున్నారు. ఆకలితో ఎవరూ అలమటించకూడదని ఐక్యరాజ్యసమితి లక్ష్యంగా నిర్దేశించుకుంది. 2015లో ఐరాస మొత్తం 17 లక్ష్యాలను పెట్టుకుంది. అయితే ఆకలికి సంబంధించిన సూచికలో గుజరాత్ కేవలం 41 పాయింట్లు మాత్రమే సాధించింది. ఆకలితో పోరాడే విషయంలో ఒడిషా, మధ్యప్రదేశ్, మరో 23 రాష్ట్రాల కంటే వెనుకబడి పోయింది. ఆకలి సూచికలో గుజరాత్ 2020-21లో 46 పాయింట్లు సాధించగా 2019-20లో 41 పాయింట్లు పొందింది. 2018లో 49 పాయింట్లు సాధించింది. ఆకలిపై పోరు విషయంలో గుజరాత్ బాగా వెనుకబడి పోతోందని దీనిని బట్టి అర్థమవుతోంది. ఐదు సంవత్సరాల లోపు వయసున్న పిల్లల్లో 39 శాతం మంది కుంగుబాటుకు గురవుతున్నారని, 15-49 సంవత్సరాల మధ్య వయసున్న గర్భిణుల్లో 62.5 శాతం మంది రక్తహీనతతో బాధపడుతున్నారని, అదే వయసున్న మహిళల్లో 25.2 శాతం మందిలో బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ) 18.5 కంటే తక్కువగా ఉన్నదని నిటి ఆయోగ్ నివేదిక చెబుతోంది. 2018, 2019తో పోలిస్తే కుంగుబాటుకు గురవుతున్న పిల్లలు, రక్తహీనతతో బాధపడుతున్న మహిళల సంఖ్య పెరిగింది. 'గుజరాత్‌కు సంబంధించిన ఆకలి సూచిక 2020-21లో 46 పాయింట్లు ఉంటే 2023-24లో 41 పాయింట్లకు పడిపోయింది. ఐదు సంవత్సరాల లోపు పిల్లల్లో 39.7 శాతం మంది తక్కువ బరువుతో బాధపడుతున్నారు. గర్భిణుల్లో 62.5 శాతం మంది రక్తహీనతతో ఇబ్బంది పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో 2030 నాటికి ఆకలిని పూర్తిగా నిర్మూలించాలన్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించే విషయంపై తక్షణమే దృష్టి సారించాలి. అందుకు అవసరమైన పెట్టుబడులు పెట్టాలి' అని అహ్మదాబాద్‌కు చెందిన విద్యావేత్త ఆత్మన్ షా సూచించారు. 2023వ సంవత్సరానికి సంబంధించి దేశంలో పేదరికంపై నిటి ఆయోగ్ విడుదల చేసిన నివేదిక ప్రకారం గుజరాత్‌లోని గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న జనాభాలో దాదాపు సగం మందికి (44.45 శాతం), పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న వారిలో 28.97 శాతం మందికి పోషకాహారం లభించడం లేదు.



బంగ్లాలో తాత్కాలిక ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)

కౌన్సిల్‌లో వుండే అవకాశం వుందని కూడా ఆయన తెలిపారు. శాంతియుతంగా వుండాల్సిందిగా దేశ ప్రజలకు యూనస్ విజ్ఞప్తి చేశారు. అన్ని రకాల హింసకు దూరంగా వుండాల్సిందిగా ఆయన కోరారు. ఇదిలావుండగా, లేబర్ లాకు సంబంధించిన కేసులో యూనస్‌కు విధించిన శిక్షను బంగ్లాదేశ్ కోర్టు రద్దు చేసిందని యూనస్ తరపు న్యాయవాది చెప్పారు.

మరోవైపు, దేశంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ సంక్షోభం నేపథ్యంలో హై కమిషన్, కాన్సులేట్‌ల్లోని నాన్ ఎసెన్షియల్ సిబ్బందిని, వారి కుటుంబాలను భారత్ వెనక్కి పిలిపించింది. అయితే దౌత్యవేత్తలందరూ హై కమిషన్‌లోనే వుంటారని, హై కమిషన్ కార్యాలయం యధావిధిగా పనిచేస్తుందని తెలిపింది. రాజధాని ఢాకాలో భారత్ హై కమిషన్ ప్రధాన కార్యాలయం వుండగా, చిట్టగాంగ్, రాజ్‌షాహి, ఖుల్నా, సిల్‌హట్‌ల్లో సహాయ హై కమిషన్‌లు లేదా కాన్సులేట్ కార్యాలయాలు వున్నాయి.

యువతే మన భవిష్యత్తు : ఖలీదా జియా

దేశ పునర్నిర్మాణానికి కావాల్సింది శాంతి, ప్రేమలని, అంతేకానీ ఆగ్రహం లేదా ప్రతీకారం కాదని బిఎన్‌పి ఛైర్‌పర్సన్ ఖలీదా జియా వ్యాఖ్యానించారు. గృహ నిర్బంధం నుండి విడుదలైన ఒక రోజు తర్వాత ఆమె దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలియచేశారు. అసాధ్యమనుకున్నదాన్ని సుసాధ్యం చేయడానికి పోరాడిన వారిని అభినందించారు. ఢాకాలోని నయాపల్టాన్‌లో బుధవారం జరిగిన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి) ర్యాలీలో ఆమె ప్రసంగించారు. యువత చేతిని బలోపేతం చేయాలని ఆమె పిలుపిచ్చారు. యువతే మన



నిరసన ర్యాలీ సందర్భంగా బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్పీ)ప్రధాన కార్యాలయం ముందు జనసందోహం

భవిష్యత్తు. వారి కలలను సాకారం చేసేందుకు ప్రజాస్వామిక బంగ్లాదేశ్‌ను నిర్మించాల్సిన అవసరం వుందని అన్నారు. 'విధ్వంసం, ఆగ్రహం, ప్రతీకారం వద్దు, మనకు ప్రేమ, శాంతి అవసరం, వాటితోనే దేశాన్ని పునర్నిర్మిద్దాం" అని పిలుపిచ్చారు. మూడు మాసాల్లోగా సార్వత్రిక ఎన్నికలు నిర్వహించాల్సిందిగా బిఎన్‌పి సెక్రటరీ జనరల్ మీర్జా ఫక్రుల్ ఇస్లామ్ ఆలంగిర్ డిమాండ్ చేశారు.

మరికొన్ని రోజులు ఢిల్లీలోనే

షేక్ హసీనా మరికొన్ని రోజులు ఢిల్లీలోనే వుంటారని ఆమె కుమారుడు సాజీబ్ వజీద్ బుధవారం తెలిపారు. మరో దేశంలో ఆశ్రయం కోరేందుకు ఆమె ప్రయత్నిస్తున్నారని వచ్చిన వార్తలు కేవలం వదంతులేనని చెప్పారు. ఆమె ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదన్నారు. ఆమె ఒంటరిగా లేరని,తన సోదరి ఆమెతోనే వుందని చెప్పారు.

పారిపోయిన 209 మంది ఖైదీలు

మంగళవారం నాడు మధ్యాహ్నం జరుగుతున్న ప్రదర్శనను అవకాశంగా తీసుకుని గాజిపూర్‌లోని అత్యంత భద్రత వుండే కషింపూర్ జైలు నుండి 209మంది ఖైదీలు తప్పించుకుని పారిపోయారు. ఖైదీలు పారిపోకుండా నివారించేందుకు జైలు అధికారులు కాల్పులు జరిపారు. ఫలితంగా ఆరుగురు ఖైదీలు మరణించారు.

హజ్ యాత్రికుల వయోపరిమితి తగ్గింపు

న్యూఢిల్లీ: 2025 హజ్ పాలసీలో మోడీ ప్రభుత్వం వయోపరిమితిని తగ్గించింది. దీనిని 70 సంవత్సరాల నుంచి 65 ఏండ్లకు సడలించింది. ఈ చర్య వేలాది మంది వృద్ధాప్య యాత్రికులకు ప్రయోజనం చేకూరుస్తుందనీ, హజ్ యాత్రలో భాగంగా 65 ఏండ్ల, అంత కంటే ఎక్కువ వయస్సున్నవారికి ప్రాధాన్యత లభిస్తుందని ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. కొత్త పాలసీ ప్రకారం సహచరుడి వయస్సు 18 నుంచి 60 ఏండ్ల మధ్య ఉండాలి. మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు గత నెలలో 2025 హజ్ విధానాన్ని సమీక్షించారు. ఆ తర్వాత ఈ మార్పు వచ్చింది. వచ్చే ఏడాది రిజిస్ట్రేషన్ సెప్టెంబర్ నుంచి ప్రారంభం కానున్నదని తెలుస్తున్నది. యాత్రికులకు సహాయం చేయటానికి, వసతి, విమానం, అత్యవసర హెల్ప్‌లైన్ గురించి సమాచారాన్ని అందించటానికి ప్రత్యేక 'హజ్ సువిధ' యాప్ ప్రారంభించబడింది. కొత్త విధానం ప్రకారం.. యాత్రికులు ప్రభుత్వ వైద్యుడి నుంచి మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందవలసి ఉంటుంది. గతేడాది పాలసీ ప్రకారం రిజిస్టర్డ్ డాక్టర్ నుంచి మెడికల్ సర్టిఫికేట్ పొందాల్సి ఉండేది.

స్వదేశీ వస్త్ర ఉద్యమస్ఫూర్తితో బీజేపీ విధానాలపై పోరు


(మొదటిపేజీ తరువాయి)

అక్కడ నుంచి వస్త్రాలను దిగుమతి చేసి సొమ్ము చేసుకున్నారని వివరించారు. ఇలాంటి తరుణంలోనే జాతీయోద్యమంలో చేనేత రంగం ఒక ఆయుధమైందనీ, విదేశీ వస్త్ర బహిష్కరణ నినాదాన్ని గాంధీ ఇచ్చారని గుర్తుచేశారు. అంతటి ప్రాధాన్యత గల చేనేతను మన పాలకులూ క్రమంగా నిర్వీర్యం చేస్తూ పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజీవ్‌గాంధీ నూతన జౌళి విధానం తీసుకొచ్చి చేనేతను తీవ్రంగా దెబ్బతీశారని తెలిపారు. ఇప్పుడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేనేత వస్త్ర తయారీకి అవసరమయ్యే ముడిసరుకులపై జీఎస్టీ, తయారైన బట్టలపై మళ్లీ జీఎస్టీ వేస్తుండటంతో చేనేత రంగం కుదేలవుతున్నదని విమర్శించారు. కేంద్రంలోని మోడీ సర్కారు వస్త్రపరిశ్రమను దెబ్బతీసి కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తున్నదన్నారు. మహాత్మాగాంధీ బునకర్ బీమా యోజన పథకం కింద లక్ష రూపాయల ఆర్థిక సహాయం, ఐసీఐసీఐ లాంబాడ్ హెల్త్ స్కీమ్, హౌస్ కమ్ వర్క్‌షెడ్ పథకాలకు కేంద్రం తిలోదకాలిస్తున్నదని విమర్శించారు. 11 రకాలకే రిజర్వేషన్లను కుదించిందని తెలిపారు. చేనేత రంగానికి కేంద్రం ఏటేటా నిధులను తగ్గిస్తూ పోతున్నదని విమర్శించారు. ఓవైపు చేనేత రంగాన్ని దెబ్బతీస్తూనే మరోవైపు బీజేపీ నేతలు నేతన్నలను ఆదుకుంటాం అంటూ దీక్షలు, ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేశ్ మాట్లాడుతూ..బీజేపీ ప్రభుత్వం వేసిన సత్యం కమిటీ చేనేత వృత్తినే మానుకోవాలని దారుణమైన సిఫారసులు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. పోచంపల్లి ఇక్కత్ డిజైన్‌కు పేటెంట్ హక్కు ఉందనీ, జియోగ్రఫీ సర్టిఫికెట్ ఉన్నా మిల్లులు యథేచ్ఛగా ఇక్కత్ డిజైన్‌ను మిషన్లపై ప్రింట్ చేయడం అన్యాయమని తెలిపారు. దీనిపై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. పాలకులు అనుసరిస్తున్న విధానాలతో చేనేత కార్మికులు ఆకలి చావులతో, ఆత్మహత్యలతో తనువు చాలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికులను ఆదుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతికుమార్, మాజీ అధ్యక్షులు బడుగు శంకరయ్య, ఉపాధ్యక్షులు ముషం నరహరి, వర్కాల చంద్రశేఖర్, రావిరాల మల్లేశ్, మల్లేశం, వెంకటేశ్, పెంటయ్య, ఎస్.శంకరయ్య, పాండు, యాదగిరి, నరేశ్, గోవర్థన్, తదితరులు పాల్గొన్నారు.

కేజ్రీవాల్‌ను మళ్లీ అరెస్టు చేస్తారా?

(మొదటిపేజీ తరువాయి)

విచారణలో జస్టిస్ నీనా బన్సల్ ప్రశ్నించారు. ఇడి నమోదు చేసిన మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్‌కు జూన్ 20న రూస్ అవెన్యూ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే దీనిపై హైకోర్టు స్టే ఇచ్చింది. కానీ సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. అయితే సుప్రీంకోర్టు తీర్పునకు కొన్ని గంట ముందు సీబీఐ అరెస్టు చేయడంతో కేజ్రీవాల్ ఇంకా బెయిల్‌లోనే ఉన్నారు. బుధవారం విచారణలో ఈడీ తరుపున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వి రాజు వాదనలు వినిపించాల్సి ఉంది. కానీ మరొక కేసులో రాజు బిజీగా ఉన్న కారణంగా విచారణను వాయిదా వేయాలని కోరారు. దీంతో విచారణను సెప్టెంబరు 5కి హైకోర్టు వాయిదా వేసింది.


జన హృదయ విజేత : వినేశ్ ఫోగట్

కొందరు క్రీడాకారులకు మెడల్స్ అలంకారం. మెడల్స్‌కే వన్నె తీసుకొచ్చే క్రీడాకారులు కొందరుంటారు. ఆ కోవలోకే వస్తారు.. మన ఉగ్ర వీర వినేశ్ ఫోగట్. సినిమా క్లైమాక్స్‌ను సైతం తలదన్నే రీతిలో ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగిన వినేశ్ ఫోగట్ ఒలింపిక్ మెడల్ ప్రయాణం.. ఊహించని మలుపు తిరిగింది. జపాన్, ఉక్రెయిన్, క్యూబా రెజ్లర్లను మట్టికరిపించి పసిడి పోరుకు చేరుకున్న వినేశ్ ఫోగట్.. బుధవారం ఫైనల్‌కు ముందు బరువు కొలమాన ప్రక్రియలో విఫలమైంది. మహిళల 50 కేజీల ఫ్రీస్టయిల్ విభాగంలో పోటీపడుతున్న వినేశ్ ఫోగట్.. నిర్దేశిత బరువు కంటే 110 గ్రాములు అధికంగా తూగింది. నిబంధనల ప్రకారం వినేశ్ ఫోగట్‌పై అనర్హత వేటు పడగా.. కనీసం సిల్వర్ మెడల్‌ను సైతం నిరాకరించారు. వినేశ్ ఫోగట్ పసిడి పోరుకు చేరుకోవటంతో అంబరాన్ని అంటిన భారత సంబురం.. ఆమెపై అనర్హత వేటుతో భారత్ గుండె పగిలింది!.

బంగారం మన వినేశ్

- అనర్హతతో చేజారిన ఒలింపిక్ పతకం
- 100 గ్రాముల అధిక బరువుతో అనర్హత

పారిస్ 2024 ఒలింపిక్స్

నవతెలంగాణ-పారిస్

భారత అగ్రశ్రేణి మల్లయోధురాలు వినేశ్ ఫోగట్ ఒలింపిక్ పతకం చేజారిపోయింది. మహిళల 50 కేజీల ఫ్రీ స్టయిల్ విభాగంలో పోటీపడుతున్న వినేశ్ ఫోగట్.. బుధవారం పసిడి పోరులో తలపడాల్సింది. యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ (యుడబ్ల్యూడబ్ల్యూ) నిబంధనల ప్రకారం రెజ్లర్లు ప్రిలిమినరీ పోటీలు, పతక పోటీల ముంగిట బరువు కొలమాన ప్రక్రియకు హాజరు కావాలి. మంగళవారం పోటీల ఆరంభం ముంగిట వినేశ్ ఫోగట్ బరువు నిర్దేశిత ప్రమాణాలను ప్రకారం ఉంది. బుధవారం పసిడి పోరు కావటంతో మరోసారి బరువు కొలమానానికి వెళ్లగా.. అక్కడ ఊహించని షాక్ ఎదురైంది. 50 కేజీల కంటే అధికంగా 100 గ్రాములు ఉందనే కారణంతో వినేశ్ ఫోగట్‌ను ఫైనల్లో పోటీపడేందుకు అనర్హురాలిగా అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) ప్రకటించింది. 2016, 2020 ఒలింపిక్స్‌లోనూ పోటీపడిన వినేశ్ ఫోగట్.. పతక పోరుకు చేరుకోవటం పారిస్ విశ్వక్రీడల్లోనే ప్రథమం.

రూల్స్ ఏం చెబుతున్నాయి? : ఒలింపిక్స్ నిర్వహణ అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) బాధ్యత. కానీ ఏ క్రీడకు సంబంధించిన నిబంధనలను ఆ క్రీడాంశానికి చెందిన ప్రపంచ క్రీడా సమాఖ్య రూపొందిస్తుంది. అందుకే, ఒలింపిక్స్‌లో ఒక్కో క్రీడకు ఒక్కో విధమైన రూల్స్ ఉంటాయి. రెజ్లింగ్‌కు సంబంధించి యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ (యుడబ్ల్యూడబ్ల్యూ) నిబంధనలు అమలు చేస్తారు. ఆర్టికల్ 11 ప్రకారం అథ్లెట్ బరువు కొలమానం సెషన్‌కు హాజరు కాకపోయినా, బరువు కొలమానంలో ఫెయిలైనా.. ఆ అథ్లెట్‌పై అనర్హత వేటు వేస్తారు. ఆ విభాగంలో అథ్లెట్‌కు ఆఖరు ర్యాంక్ లేదా ర్యాంక్ ఇవ్వకుండా ఉంచుతారు. ఈ నిబంధన ప్రకారం వినేశ్ ఫోగట్ ఫైనల్స్‌కు చేరుకున్నా పతకం దక్కించుకోలేదు. 'రెండో రోజు బరువు కొలమానంలో వినేశ్ ఫోగట్ ఫెయిల్ అయ్యింది. పసిడి పోరులో వినేశ్ స్థానంలో ఆమె సెమీస్ ప్రత్యర్థి గజ్‌మాన్ లోపేజ్ పోటీపడతారు' అని పారిస్ గేమ్స్ నిర్వహణ కమిటీ ఓ ప్రకటనలో తెలిపింది.

సిల్వర్ ఇవ్వొచ్చుగా..! : యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ రూల్స్ ప్రకారం రెండో రోజు బరువు కొలమానం సెషన్‌లో ఏమాత్రం హెచ్చుతగ్గులను ఉపేక్షించరు. రెజ్లింగ్ వరల్డ్‌కప్, ఇతర అంతర్జాతీయ టోర్నమెంట్లలో బరువు అంశంలో యుడబ్ల్యూడబ్ల్యూ 2000 గ్రాముల వరకు ఇటు ఇటుగా ఉంటే పట్టించుకోదు. కానీ ఒలింపిక్స్‌లో రూల్స్‌ను కఠినంగా అమలు చేస్తుంది. వినేశ్ ఫోగట్ నిబంధనల ప్రకారం పసిడి పోరులో తలపడేందుకు 100 గ్రాములు ఎక్కువ బరువుంది. కానీ నిర్దేశిత బరువుతోనే ప్రీ క్వార్టర్‌ఫైనల్, క్వార్టర్‌ఫైనల్ సహా సెమీఫైనల్ బౌట్లలో అసమాన విజయాలు సాధించింది. అటువంటప్పుడు, వినేశ్ ఫోగట్ కనీసం రజత పతకం అందుకునేందుకు అర్హురాలు. ఆమెకు సిల్వర్ మెడల్ ఇవ్వాలనే డిమాండ్ సోషల్ మీడియాలో వినిపించింది. కానీ యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ అందుకు భిన్నంగా వినేశ్ ఫోగట్ సెమీస్ ప్రత్యర్థిని లోపేజ్‌ను ఫైనల్‌కు ప్రమోట్ చేసింది.

క్షణ క్షణం...ఉత్కంఠ

జపాన్ రెజ్లింగ్ శిఖరం సుసాకిని ఎత్తిపడేసింది. ఉక్రెయిన్ రెజ్లర్ ఒక్సానాను చిత్తు చేసింది. క్యూబా రెజ్లర్ లోపేజ్‌ను అలవోకగా ఓడించింది. కెరీర్ భీకర ఫామ్‌లో దూసుకెళ్తోన్న వినేశ్ ఫోగట్ పారిస్ మెడల్ పోడియంపై బంగారు కాంతులతో మెరవటం లాంఛనమే అని భారతీయులు అనుకున్నారు. అభిమానులకు ఉదయం నిద్ర లేస్తూనే.. పిడుగుపాటు వంటి వార్త వినిపించింది. 100 గ్రాముల అధిక బరువు కారణంగా వినేశ్ ఫోగట్ ఫైనల్ బౌట్‌కు దూరమైందని ఐఓసీ ప్రకటించింది. మంగళవారం సెమీఫైనల్ బౌట్ ముగిసినప్పటి నుంచి బుధవారం బరువు కొలమానం సెషన్ వరకు వినేశ్ ఫోగట్ వెయిట్‌లాస్ జర్నీ క్షణ క్షణం ఉత్కంఠ రేపింది.

మంగళవారం సాయంత్రం 7 గంటలకు (పారిస్ టైమ్) వినేశ్ ఫోగట్ సెమీఫైనల్ బౌట్ ముగిసింది. 5-0తో వినేశ్ ఫోగట్ ఏకపక్ష విజయం నమోదు చేసింది. సరిగ్గా గంట సమయం తర్వాత వినేశ్ ఫోగట్ సాధన షురూ చేసింది. గంటల వ్యవధిలో మూడు బౌట్లలో తలపడిన వినేశ్ ఫోగట్ కాస్త బరువు పెరిగింది. దీంతో 2 కేజీల బరువు తగ్గేందుకు వినేశ్ ఫోగట్ తీవ్ర కసరత్తులు చేసింది. స్వేట్ షూట్ వేసుకుని మరీ స్కిప్పింగ్, ఇతర వ్యాయామాలు చేసింది. రాత్రి 11 గంటల సమయంలో ఆవిరి స్నానంతో బరువు తగ్గేందుకు ప్రయత్నం చేసింది. ఉదయం ఒక్క ట్రెనింగ్ సెషన్లో అదనపు బరువు సమస్యకు చెక్ పెట్టవచ్చని అనిపించింది. బుధవారం ఉదయం త్వరగా నిద్ర లేచిన వినేశ్ రెండు గంటల పాటు కఠోర సాధన చేసింది. స్వెట్‌షూట్‌తో సైక్లింగ్ సైతం చేసింది. ట్రెడ్‌మిల్‌పై పరుగు తీసింది. అయినా.. ద్రవ, ఘన ఆహారం తీసుకోకపోవటంతో వినేశ్ ఒక్క చుక్క చెమట కూడా చిందించలేదని భారత రెజ్లింగ్ కోచ్ దహియా తెలిపింది.

8 గంటల సమయంలో వినేశ్ ఫోగట్ బరువు కొలమానానికి వెళ్లింది. 53 కేజీల ప్రిలిమినరీ రౌండ్ కోసం అంతిమ్ పంఘాల్ సైతం అక్కడే ఉంది. భారత జట్టు చెఫ్ డీ మిషన్ గగన్ నారంగ్, డాక్టర్ దిన్షా పార్దివాలా...వినేశ్‌తో పాటు ఉన్నారు. ఏం జరుగుతుందో అని అందరిలోనూ ఆందోళన. వినేశ్ ఫోగట్ 100 గ్రాములు అధికంగా ఉందని నిర్వాహకులు వెల్లడించటంతో.. అక్కడి వాతావరణం బరువెక్కింది. ఫోగట్ జట్టు కత్తిరించేందుకు ప్రయత్నించినా పెద్దగా వ్యత్యాసం లేదు. అనర్హత వేటు వేసిన నిర్వాహకులు.. ఆమె నుంచి సిల్వర్ మెడల్‌ను సైతం లాగేసుకున్నారు.



చిందేసిన శ్రీలంక

- 27 ఏండ్ల తర్వాత భారత్ పై వన్డే సిరీస్ విజయం
- మూడో వన్డేలో 110 పరుగుల తేడాతో గెలుపు

నవతెలంగాణ-కొలంబో : శ్రీలంక చిందేసింది. 27 ఏండ్ల సుదీర్ఘ విరామం అనంతరం భారత్‌పై వన్డే సిరీస్ విజయం సాధించింది. చివరగా 1997 ఆగస్టులో టీమ్ ఇండియాపై సిరీస్ గెలుపొందిన లంకేయులు.. మళ్లీ ఇన్నాండ్లకు కొలంబోలో 2024 ఆగస్టులో వన్డే సిరీస్‌ను కైవసం చేసుకున్నారు. బుధవారం జరిగిన మూడో వన్డేలో ఆతిథ్య శ్రీలంక 110 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. 249 పరుగుల ఛేదనలో భారత్ 26.1 ఓవర్లలోనే 138 పరుగులకు కుప్పకూలింది. తొలుత శ్రీలంక నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 248 పరుగులు చేసింది. తొలి వన్డే టైగా ముగియగా.. చివరి రెండు వన్డేల్లో శ్రీలంక విజయం సాధించింది. 2-0తో వన్డే సిరీస్ ట్రోఫీని సొంతం చేసుకుంది. అవిష్క ఫెర్నాండో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా, డ్యునిత్ వెల్లలాగె 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచారు.

స్పిన్‌కు విలవిల : 249 పరుగుల ఛేదనలో భారత్ తేలిపోయింది. కెప్టెన్ రోహిత్ శర్మ (35, 20 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) ఒక్కడే రాణించాడు. పవర్‌ప్లేలో ధనాధన్ ఇన్నింగ్స్‌తో కదం తొక్కాడు. శుభ్‌మన్ గిల్ (6), విరాట్ కోహ్లి (20), రిషబ్ పంత్ (6), శ్రేయస్ అయ్యర్ (8), అక్షర్ పటేల్ (2), రియాన్ పరాగ్ (15), శివం దూబె (9)లు విఫలమయ్యారు. ఆఖర్లో వాషింగ్టన్ సుందర్ (30) భారత్‌కు మూడెంకల స్కోరు అందించాడు. శ్రీలంక స్పిన్నర్లలో డ్యునిల్ వెల్లలాగె (5/27) ఐదు వికెట్లతో మాయజాలం చేశాడు. జెఫ్రీ (2/34), మహీశ్ తీక్షణ (2/45) రెండేసి వికెట్లు పడగొట్టారు. స్పిన్‌కు దాసోహమైన



భారత బ్యాటర్లు 26.1 ఓవర్లలోనే చేతులెత్తేశారు.

మెరిసిన ఫెర్నాండో : ఓపెనర్ అవిష్క ఫెర్నాండో (96, 102 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లు), కుశాల్ మెండిస్ (59, 82 బంతుల్లో 4 ఫోర్లు) అర్థ సెంచరీలు సహా నిశాంక (45) రాణించటంతో శ్రీలంక మంచి స్కోరు సాధించింది. స్పిన్ పిచ్‌పై ఓపెనర్లు తొలి వికెట్‌కు 89 పరుగులు జోడించారు. టాప్-3 బ్యాటర్లు కదం తొక్కటంతో భారత బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేసినా.. శ్రీలంక 248 పరుగులు చేసింది. లోయర్ ఆర్డర్ బ్యాటర్లు ఆశించిన వేగం చూపించకపోయినా.. స్లో వికెట్‌పై లంకేయులు గెలుపు స్కోరు అందుకున్నారు. అరంగేట్ర స్పిన్నర్ రియాన్ పరాగ్ (3/54) మూడు వికెట్లతో మెరిశాడు.

సంక్షిప్త స్కోరు వివరాలు :

శ్రీలంక ఇన్నింగ్స్ : 248/7 (ఫెర్నాండో 96, మెండిస్ 59, నిశాంక 45, రియాన్ పరాగ్ 3/54)

భారత్ ఇన్నింగ్స్ : 138/10 (రోహిత్ శర్మ 35, వాషింగ్టన్ సుందర్ 30, వెల్లలాగె 5/27, జెఫ్రీ 2/34)



రూ.2 కోట్ల భారీ విరాళం

సమాజంలో ఏ విపత్తు జరిగినా తక్షణమే స్పందిస్తుంటారు హీరో ప్రభాస్. పెద్ద మనసుతో భారీగా విరాళం అందజేస్తుంటారు. కేరళలోని వయనాడ్‌లో జరిగిన ప్రకృతి విపత్తు బాధితులకు ఆపన్నహస్తం అందించి, మరోసారి తన మంచి మనసుని చాటుకున్నారు ఆయన.

వయనాడ్ బాధితుల సహాయార్థం 2 కోట్ల రూపాయల విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ కష్ట సమయంలో కేరళ ప్రజలు ధైర్యంగా ఉండాలని, వారికి మనమంతా అండగా ఉండాలని ప్రభాస్ కోరారు. కేరళ సీఎం రిలీఫ్ ఫండ్‌కు ప్రభాస్ ఈ విరాళం అందిస్తున్నారు. వయనాడ్ బాధితులకు చేయూతనివ్వడం కోసం తెలుగు చిత్ర సీమ తనవంతు సాయం అందిస్తోంది. చిరంజీవి, రామ్‌చరణ్, అల్లుఅర్జున్, రష్మిక మందన్నా, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత సూర్యదేవర నాగవంశీ తదితరులు ఇప్పటికే తమ గొప్ప మనసుని చాటుకున్నారు.

ప్రభాస్

ప్రకృతి మీద అవగాహన కల్పించే సింబా


రాజేందర్‌రెడ్డి

అనసూయ, జగపతి బాబు ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'సింబా'. సంపత్ నంది టీం వర్క్స్, రాజ్ దాసరి ప్రొడక్షన్స్ బ్యానర్ల మీద సంపత్ నంది, దాసరి రాజేందర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. సంపత్ నంది అందించిన ఈ కథకు మురళీ మనోహర్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని ఈనెల 9న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ సందర్భంగా బుధవారం నిర్మాత రాజేందర్ రెడ్డి మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాలు..

- సంపత్ నంది ఇంత వరకు కమర్షియల్ కాన్సెప్ట్‌లు రాశారు. కానీ ఈ మూవీని సైఫై థ్రిల్లర్‌గా రాశారు. ఇంత వరకు ఇండియన్ స్క్రీన్ మీద ఇలాంటి కాన్సెప్ట్‌తో సినిమా రాలేదు. సెన్సార్ వాళ్లు కూడా అభినందించారు. సినిమాకు అవార్డులు కూడా వస్తాయని చెప్పారు. సంపత్ నంది వద్ద మురళీ మనోహర్ ఎన్నో చిత్రాలకు పని చేశారు. ఆయన లండన్‌లో ఫిల్మ్ స్కూల్‌లో ట్రెనింగ్ కూడా తీసుకున్నారు. అందుకే ఈ ప్రాజెక్ట్‌ను ఆయనకు ఇచ్చాం.
- జగపతిబాబుతో నాకు 25 ఏళ్ల నుంచి బంధం ఉంది. జగపతి బాబు ఇంట్లో పచ్చదనమే కనిపిస్తుంది. ఈ కథకు ఆయన ఎక్కువగా కనెక్ట్ అయ్యారు. ఎంతో డెడికేటెడ్‌గా పని చేశారు.
- ప్రస్తుతం మనం ఎలాంటి కాలుష్య వాతావరణంలో ఉన్నామో చెప్పాల్సిన పని లేదు. ప్రకృతి మీద అవగాహన, పర్యావరణ పరిరక్షణ అవసరం ఎంత ఉంది? అని ఇందులో చెప్పాం. కమర్షియల్ అంశాలను మేళవించి ఈ కథను చెప్పాం. రెండు వందల థియేటర్లలో 'సింబా'ను రిలీజ్ చేస్తున్నాం. ఈనెల 9న అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మా చిత్రాన్ని విడుదల చేస్తున్నాను.
- నేను ప్రకృతి ప్రేమికుడిని. గ్రీన్ ఛాలెంజ్ కార్యక్రమంలో నేనూ పాల్గొన్నాను. మా టీజర్ చూసి సంతోష్ కుమార్ టీం మమ్మల్ని పిలిచింది. ఆ టైంలో ఆ ప్రభుత్వం, అలాగే ఇప్పుడున్న ప్రభుత్వం కూడా మాకు సహకరిస్తోంది. సమాజ శ్రేయస్సు కోసం, సమాజానికి ఉపయోగపడే చిత్రాలే చేస్తాను.

నవచిత్రం

అత్యంత ప్రతిష్టాత్మకంగా..



నందమూరి బాలకృష్ణ 50 ఏళ్ల సినీ ప్రస్థానాన్ని పూర్తి చేసుకోవడం విశేషం. ఈ శుభతరుణంలో ఆయన స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు తెలుగు చలన చిత్ర పరిశ్రమ భారీగా సన్నాహాలు చేస్తోంది. సెప్టెంబర్ 1న జరగబోయే వేడుక వివరాలను వెల్లడించేందుకు బుధవారం ఎఫ్ఎన్‌సీసీలో కర్టన్ రైజర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందమూరి రామకృష్ణ, నందమూరి మోహనకృష్ణ సంయుక్తంగా స్వర్ణోత్సవ వేడుకల పోస్టర్‌ను లాంచ్ చేశారు. దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, నిర్మాతలు చదలవాడ శ్రీనివాసరావు, కైకాల నాగేశ్వరరావు, దామోదర్ ప్రసాద్, ఫిల్మ్ ఛాంబర్ ప్రెసిడెంట్ భరత్ భూషణ్, సీ కల్యాణ్, దర్శక, నిర్మాత వైవీఎస్ చౌదరి, తుమ్మల ప్రసన్న కుమార్, ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్, డైరెక్టర్ బోయపాటి శ్రీను, డైరెక్టర్ కోదండరామిరెడ్డి, నటుడు మాదాల రవి, మా అసోసియేషన్ ట్రెజరర్ శివబాలాజీ తదితరులు ఈ వేడుకలో పాల్గొన్నారు. రచయిత పరుచూరి గోపాలకృష్ణ మాట్లాడుతూ..'ఒకొక్క హీరోకు ఒక్కో బాడీ లాంగ్వేజ్ ఉంటుంది. అలా బాలయ్యకు డిఫరెంట్ బాడీ లాంగ్వేజ్ ఉంది. తొడకొట్టే డైలాగ్ బాలయ్యకే సూట్ అవుతుంది. మేము రాసిన ప్రతి సినిమా బాలయ్యకు సక్సెస్ అయింది. అన్ని అసోసియేషన్స్ కలుపుకుని బాలయ్య 50 ఏళ్ల వేడకను ప్రతిష్టాత్మక వేడుకగా, ప్రపంచానికి తెలిసేలా చేయాలని కోరుతున్నాను' అని చెప్పారు.

థియేటర్లలో చూడాల్సిన సినిమా


యదు వంశీ

నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్‌పై రూపొందిన చిత్రం 'కమిటీ కుర్రోళ్ళు'. ఈ సినిమాకు యదు వంశీ దర్శకుడు. ఈ మూవీ ఈనెల 9న రాబోతోంది. ఈ నేపథ్యంలో బుధవారం దర్శకుడు యదు వంశీ మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.

- నేను ఓ ఇండీ ఫిల్మ్ తీశాను. ఆ చిత్రానికి మంచి పేరు వచ్చింది. మా ఊళ్లో జరిగే జాతరను బేస్ చేసుకుని ఈ కథ రాసుకున్నాను. ఇందులో ప్రతీ కుర్రాడి కథ కనిపిస్తుంది. అలాగే నా పర్సనల్ ఎక్స్‌పీరియెన్స్ కూడా ఉంది. ఇలాంటి కథలో తెలిసిన వాళ్లు నటించి ఉంటే.. వాళ్లకంటూ సపరేట్ బ్యాగేజ్ ఉండేది. ఇందులో ప్రతీ పాత్ర కూడా హీరోలానే ఉంటుంది. అందుకే అందరూ కొత్త వాళ్లతోనే ట్రై చేశాను. నాకు ఈ కథ మీద చాలా నమ్మకం ఉంది. రెగ్యులర్ పంథాలో వెళ్లకూడదనే ఉద్దేశంలో ఇలాంటి కథను ఎంచుకున్నాను. 2019లో కొంత రీసెర్చ్ చేశాను. జయప్రకాష్ నారాయణ, పవన్ కళ్యాణ్ కొన్ని మాటలు మాట్లాడారు. వాళ్లు మాట్లాడిన ఆ మాటల స్ఫూర్తితోనే కొన్ని సీన్లను రాసుకున్నాను. ఫ్రెండ్ షిప్, పొలిటికల్ అంశాలను కూడా ఇందులో జొప్పించాను.
- స్క్రీన్ మీద సినిమా ఎలా కనిపించాలనేది నిర్మాత నిహారికకి బాగా తెలుసు. దానికి ఏం కావాలో అన్నీ సమకూర్చారు. చెప్పింది చెప్పినట్టుగా తీసే ఫ్రీడం ఇచ్చారు. కేరళలో ఉన్నంత అందం కోనసీమలో ఉంది. ఆ అందాన్ని మరింత అందంగా చూపించాం. మా రాజు పెట్టిన లైటింగ్, చూపించిన విజువల్స్ అందరినీ ఆకట్టు కుంటున్నాయి. 90వ దశకంలోకి తీసుకెళ్లగలిగాం. అనుదీప్ పాటలు అందరినీ మెప్పించాయి.
- ఇందులో మదర్ సెంటిమెంట్ అందరినీ కదిలిస్తుంది. థియేటర్లో ఆ సీన్ చూస్తే కంట్లోంచి నీళ్లు వస్తాయి. మన ఊరు.. మన కుర్రోళ్లు.. మన ప్రేమ.. మన భావోద్వేగాలు.. అన్ని రకాల అంశాలతో ఉన్న ఎంటర్టైన్మెంట్‌ను అందిస్తాం. థియేటర్లో చూడాల్సిన సినిమా. థియేటర్లో కూర్చుంటో నిజంగా జాతరలో ఉండి సినిమాను చూసినట్టుగా అనిపిస్తుంది. నిజంగానే కొంత మందికి పూనకాలు వచ్చాయి. ఈ మూవీని థియేటర్లో చూస్తేనే ఆ ఫీల్ వస్తుంది.
- చిరంజీవి సినిమా చూసి అందరూ అద్భుతంగా నటించారని చెప్పడం, వరుణ్ తేజ్ కూడా సినిమా చూసి 11 మంది ఇరగ్గొట్టేశారని చెప్పడంతో చాలా సంతోషం కలిగింది. ప్రస్తుతం ఓ థ్రిల్లర్ కథ రాసుకుంటున్నాను.

వినోదాత్మకంగా స్వీటీ నాటీ క్రేజీ



త్రిగుణ్, శ్రీజిత ఘోష్ కాంబోలో అరుణ్ విజువల్స్ బ్యానర్ మీద ఆర్. అరుణ్ నిర్మించిన చిత్రం 'స్వీటీ నాటీ క్రేజీ'. రాజశేఖర్.జి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్ర పూజా కార్యక్రమాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పలువురు అతిథుల సమక్షంలో ఈ చిత్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు.

త్రిగుణ్, శ్రీజిత ఘోష్, ఇనయ, రాధ, అలీ, రఘుబాబు, రవి ప్రముఖ పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్ర ముహూర్తపు సన్నివేశానికి అలీ క్లాప్ కొట్టగా, దామోదర ప్రసాద్ స్క్రిప్ట్ అందజేశారు. బెక్కెం వేణు గోపాల్ తొలి షాట్‌కు దర్శకత్వం వహించారు.

హీరో త్రిగుణ్ మాట్లాడుతూ, 'టైటిల్‌కు తగ్గట్టుగా.. స్వీటీ, నాటీ, క్రేజీలా ఉంటాయి. నాకు ఇంత వరకు కామెడీ చిత్రాలు బాగా వర్కౌట్ అయ్యాయి. 'కథ'తో మొదలైన నా ప్రయాణంలో ఈ సినిమా ది బెస్ట్‌గా నిలుస్తుంది' అని అన్నారు. 'త్రిగుణ్ ద్విభాషా చిత్రంగా ఈ మూవీని చేస్తున్నారు. తెలుగులో నేను నటిస్తున్నాను. తమిళంలో నా పాత్రను రవి మరియ చేస్తున్నారు. ఈ చిత్రం మంచి సక్సెస్ సాధిస్తుందని నమ్ముతున్నాను' అని నటుడు రఘుబాబు చెప్పారు. నటుడు రవి మరియ మాట్లాడుతూ, 'తమిళంలో నేను ఎన్నో చిత్రాల్లో నటించాను. దర్శకత్వం వహించాను. ఇప్పుడు ఈ చిత్రంలో నేను ఓ మంచి పాత్రను పోషిస్తున్నాను' అని తెలిపారు.

నిర్మాత అరుణ్ మాట్లాడుతూ, 'మా సినిమా పూర్తి ఎంటర్టైన్మెంట్ ఓరియెంటెడ్‌గా ఉంటుంది. అందరినీ నవ్వించేలా ఉంటుంది. మా సినిమాను అందరూ ఆదరించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. "సినిమా పూర్తిగా వినోదాత్మకంగా ఉంటుంది. అందరినీ నవ్వించేలా ఉంటుంది. ట్రయాంగిల్ లవ్ స్టోరీ, కామెడీ యాంగిల్‌లో సినిమా ఉంటుంది' అని దర్శకుడు రాజశేఖర్ చెప్పారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ :సి.విజయశ్రీ, ఆర్ట్ : జయకుమార్.

వైవిధ్యమైన ప్రేమకథ

జీ2హెచ్ మీడియా పతాకంపై సంతోష్ కృష్ణ, వైష్ణవి కృష్ణ, సిజు మీనన్, ప్రధాన పాత్ర ధారులుగా పులుగు రామకృష్ణారెడ్డి దర్శకత్వంలో నిర్మాతలు రామకృష్ణారెడ్డి, శ్రీహరి రెడ్డి, కిరణ్ రెడ్డి నిర్మిస్తున్న ఎమోషనల్ ఎంటర్టైనర్ 'మన్మయి'. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్ర టీజర్ ఆవిష్కరణ బుధవారం ప్రసాద్ ల్యాబ్‌లో నిర్మాత రాజ్ కందుకూరి చేతుల మీదుగా జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆర్టిస్ట్ నాగ మహేష్, బాలీవుడ్ నటుడు కరెన్ సింగ్, నటులు జయంత్, ఆర్టిస్ట్ యోగి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత రాజ్ కందుకూరి మాట్లాడుతూ, 'ఈ సినిమాకి సంబంధించి కొన్ని స్టిల్స్ చూపించారు. బాగున్నాయనిపించింది. ఇక్కడకి వచ్చి టీజర్ చూశాక, మంచి కంటెంట్‌తో సినిమా చేస్తున్నట్లు అర్థమైంది. ఈ సినిమా ప్రేక్షకుల ఆదరణ పొందాలి' అని తెలిపారు.


సంతోష్ కృష్ణ, వైష్ణవి కృష్ణ

'ఇదొక ఎమోషనల్ లవ్ ఎంటర్‌టైనర్. ప్రేక్షకులకు ఒక మంచి అనుభూతిని పంచే సినిమా అవుతుంది' అని డైరెక్టర్ పులుగు రామకృష్ణారెడ్డి చెప్పారు. నిర్మాత శ్రీహరి రెడ్డి మాట్లాడుతూ, 'మంచి లవ్‌స్టోరీతో మిమ్మల్ని మా మూవీ ఆకట్టుకుంటుంది' అని అన్నారు.

మరో నిర్మాత కిరణ్ రెడ్డి మాట్లాడుతూ, 'మా మూవీ టీజర్ మీకు నచ్చిందనే ఆశిస్తున్నాను. సినిమాను కూడా ఆదరించాలని కోరుకుంటున్నా' అని తెలిపారు. హీరో సంతోష్ కృష్ణ మాట్లాడుతూ, 'మా మూవీ టీజర్‌ని స్క్రీన్ మీద మీరు చూసి, చప్పట్లు కొట్టగానే చాలా సంతోషంగా అనిపించింది. మీకు టీజర్ నచ్చిందంటే మా వర్క్ నచ్చిందనే భావిస్తున్నాం. ఇది ఒక ఎమోషనల్ మూవ్‌మెంట్ మా అందరికీ. మనసుకు హత్తుకునే మంచి లవ్‌స్టోరీతో మీ ముందుకు త్వరలోనే రాబోతున్నాం' అని అన్నారు.

'ఈ సినిమాలో అన్ని ఎమోషన్స్ ఉంటాయి. ఎమోషనల్ రోలర్ కోస్టర్ సినిమా అనుకోవచ్చు. ఈ చిత్రంలో నటించే అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్, ప్రొడ్యూసర్స్‌కు థ్యాంక్స్' అని హీరోయిన్ వైష్ణవి కృష్ణ చెప్పారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

ఎల్ఐసీలో మరో 5 శాతం వాటా విక్రయం..!

పరిశీలనలో మోడీ ప్రభుత్వం

న్యూఢిల్లీ : ప్రభుత్వానికి పన్నులు, డివిడెండ్ రూపంలో అత్యంత రాబడిని ఇస్తూ.. జీవిత బీమా రంగంలో దేశ ప్రజలకు విశేష సేవలందిస్తున్న ఎల్ఐసీలో మరో 5 శాతం వాటాను విక్రయించాలని మోడీ సర్కార్ యోచిస్తోంది.



ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే ఈ వాటాలను ప్రయివేటు శక్తులకు కట్టబెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ది హిందూ బిజినెస్ లైన్ నివేదిక ప్రకారం.. కనీస పబ్లిక్ షేర్‌హోల్డింగ్ (ఎంపీఎస్) నిబంధనలకు అనుగుణంగా బీమా దిగ్గజం ఎల్ఐసీలో వాటాల ఉపసంహరణ చేపట్టనుంది. ఎల్ఐసీలో ప్రస్తుతం కేంద్రానికి 96.5 శాతం వాటా ఉంది.

కేంద్రం తన వాటాను తగ్గించుకోవడానికి ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్ (ఎఫ్‌పీఓ), క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషన్ ప్లేస్‌మెంట్ (క్యూఐపీ) విధానాలను పరిశీలిస్తోంది. 2022 మేలో ఎల్ఐసీ ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)కు వచ్చింది. ఈ ఇష్యూ ద్వారా కేంద్రం రూ.2,1000 కోట్లను తన ఖజానాలో వేసుకుంది. ఈ ఐపీఓ దేశ మార్కెట్లలోనే అతిపెద్దది కావడం విశేషం. ఇందులో రూ.10 ముఖ విలువ కలిగిన 22,13,74,920 ఈక్విటీ షేర్లను రూ.949 చొప్పున విక్రయించింది. నాటి ఐపీఓ ధరతో పోల్చితే బుధవారం నాటి ఎల్ఐసీ షేర్ ధర రూ.1,124తో 5 శాతం వాటాలను విక్రయిస్తే.. అప్పటి కంటే భారీ మొత్తంలో నిధులు పొందవచ్చని కేంద్రం యోచిస్తోంది.

ప్రభుత్వ రంగ సంస్థలను బలి చేయడానికి మోడీ సర్కార్ పీఎస్‌యూల్లో కనీసం 25 శాతం వాటాలను మార్కెట్ శక్తులకు విక్రయించడానికి వీలుగా కనీస పబ్లిక్ షేర్‌హోల్డింగ్ (ఎంపీఎస్) నిబంధనలు తీసుకువచ్చింది. 2032 నాటి కల్లా ఎల్ఐసీలోనూ కనీసం 25 శాతం వాటాలను ప్రయివేటు శక్తులకు అప్పగించాలని నిర్ణయించింది.

బంధన్ ఎంఎఫ్ నుంచి నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ ఫండ్

హైదరాబాద్ : బంధన్ మ్యూచువల్ ఫండ్ కొత్తగా బంధన్ నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ ఫండ్‌ను ప్రారంభించినట్లు తెలిపింది. ఈ ఇండెక్స్ ప్రముఖ బ్యాంకులను కలిగి ఉందని పేర్కొంది. ప్రయివేటు రంగ బ్యాంకులు 85 శాతం వాటాను, మిగిలిన భాగాన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు కలిగి ఉంటాయని తెలిపింది. ఈ కొత్త ఫండ్ 2024 ఆగస్టు 8న తెరువబడి 22న ముగుస్తుందని బంధన్ ఎంఏసీ సీఈఓ విశాల్ కపూర్ తెలిపారు.

డెల్‌లో 12,500 ఉద్యోగులపై వేటు

న్యూయార్క్ : ప్రముఖ టెక్నాలజీ దిగ్గజం డెల్ తన 12,500 మంది ఉద్యోగులపై వేటు వేసింది. ఈ సంఖ్య మొత్తం సంస్థ ఉద్యోగుల్లో 10 శాతానికి సమానం కావడం ఆందోళనకర అంశం. తొలగింపుల విషయాన్ని ఉద్యోగులకు హెచ్‌ఆర్ ఎగ్జిట్ మీటింగ్‌లో తెలిపారు. దీంతో గడిచిన 15 నెలల్లో రెండవసారి ఉద్వాసనలు చేపట్టినట్లయ్యింది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, ఆధునిక ఐటీ సొల్యూషన్స్‌లో పెట్టుబడులకు ప్రాధాన్యత ఇవ్వడానికి ఉద్దేశించిన విస్తృత పునర్‌వ్యవస్థీకరణలో ఈ తొలగింపులను చేపట్టామని డెల్ గ్లోబల్ సేల్స్ అండ్ కస్టమర్ ఆపరేషన్స్ ప్రెసిడెంట్ బిల్ స్కానెల్, గ్లోబల్ ఛానెల్స్ ప్రెసిడెంట్ జాన్ బైర్న్ మెమో తెలిపారు. ఉద్యోగుల తొలగింపులు బాధాకరమే అయినప్పటికీ భవిష్యత్ వృద్ధి కోసం అనివార్యంగా నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందన్నారు. డెల్ గడిచిన ఆర్థిక సంవత్సరంలోనూ దాదాపు 13,000 మంది ఉద్యోగులను తొలగించింది. ప్రస్తుత తొలగింపులతో డెల్ వర్క్‌ఫోర్స్ 1.2 లక్షల నుంచి లక్ష ఉద్యోగులకు దిగువకు తగ్గనుంది.

ఎడెల్‌వీస్ లైఫ్‌తో క్యాపిటల్ ఎస్ఎఫ్‌బీ భాగస్వామ్యం

న్యూఢిల్లీ : ఎడెల్‌వీస్ లైఫ్ ఇన్సూరెన్స్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు క్యాపిటల్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (కాపిటల్ ఎస్ఎఫ్‌బీ) తెలిపింది. ఈ సహకారంతో తమ ఖాతాదారులు ఎడెల్‌వీస్ లైఫ్ ఇన్సూరెన్స్ సమగ్ర జీవిత బీమా ఉత్పత్తులను పొందే వెసులుబాటు, ఆర్థిక భద్రత పరిష్కారాలు లభించనున్నాయని కాపిటల్ ఎస్ఎఫ్‌బీ ఎండీ, సీఆర్ఈఓ సర్వజిత్ సింగ్ సమ్రా తెలిపారు. ఈ ఒప్పందం తమ సామర్థ్యాన్ని పెంచనుందన్నారు.

బంగ్లాదేశ్‌తో వాణిజ్యం తగ్గొచ్చు : ఎస్అండ్‌పీ

న్యూఢిల్లీ : బంగ్లాదేశ్‌లో నెలకొన్న పరిణామాల వల్ల ఆ దేశంలో భారత వాణిజ్యం తగ్గొచ్చని ఎస్ అండ్ పీ పేర్కొంది. అయితే ఈ ప్రభావం భారత్‌పై పెద్దగా ఉండకపోవచ్చని తెలిపింది. 2023-24లో బంగ్లాదేశ్‌కు భారత్ రూ.92వేల కోట్లు ఉత్పత్తులను ఎగుమతి చేసిందని పేర్కొంది. అంతక్రితం ఏడాది రూ.లక్ష కోట్లతో పోల్చితే కొంత తగ్గిందని పేర్కొంది.

దక్షిణాది మార్కెట్‌పై ప్రత్యేక దృష్టి

పాలసీ బజార్ డైరెక్టర్ ప్రవీణ్ చౌదరి

హైదరాబాద్ : దక్షిణ భారత దేశంపై ప్రత్యేక దృష్టిని సారించినట్లు ప్రముఖ బీమా ప్లాట్‌ఫారమ్ పాలసీ బజార్ డైరెక్టర్ సజ్జా ప్రవీణ్ చౌదరి తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దక్షిణాది రాష్ట్రాల్లో బీమా రంగం వృద్ధి, ప్రాధాన్యతలను వివరించారు. టర్మ్, వైద్య, సేవింగ్ ప్లాన్లలో ఏడాదికేడాదితో పోల్చితే 10 శాతం పెరుగుదల ఉంటుందన్నారు. యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్‌లు లేదా రూ. 25 లక్షలు యులిప్‌లలో పెట్టుబడి పెట్టడం ద్వారా ఇప్పుడు ఎక్కువ సంఖ్యలో వినియోగదారులు దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళిక వైపు మొగ్గు చూపుతున్నారన్నారు.

గిగ్ వర్కర్ల ఆదాయం అంతంతే..

ఏడాదికి రూ.2.5 లక్షలే



న్యూఢిల్లీ : మెజారిటీ డెలివరీ బాయ్స్ (గిగ్ వర్కర్లు) అల్పాదాయాలతో జీవితాలను నెట్టుకొస్తున్నారు. దేశంలోని 77.6 శాతం మంది డెలివరీ కార్మికుల సంవత్సరానికి రూ.2.5 లక్షల కంటే తక్కువ సంపాదిస్తున్నారని మనీ కంట్రోల్ ఓ కథనంలో తెలిపింది. 40 నగరాల నుంచి 2,000 మంది గిగ్ డెలివరీ వర్కర్లను సర్వే చేయగా.. ఈ కార్మికులలో దాదాపు 20 శాతం మంది వార్షిక ఆదాయం రూ. 2.5 లక్షల నుండి రూ. 5 లక్షల మధ్య ఉందని తేలింది. కేవలం 2.6 శాతం మంది కార్మికులు మాత్రమే రూ.5 లక్షల నుంచి రూ.7.5 లక్షల వరకు సంపాదిస్తున్నారని వెల్లడయ్యింది. పోర్టర్, జొమాటో, స్విగ్గి, ఉబెర్, ఢిల్లీవెరీ, ఓలా, షాడోఫ్యాక్స్, రాపిడో, జెప్టో, షిప్రోకెట్, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, డన్జో, ఈకామ్ ఎక్స్‌ప్రెస్, ఎకార్ట్, డొమినోస్, జియో మార్ట్, అర్బన్ కంపెనీ వంటి బహుళ ప్లాట్‌ఫారమ్‌ల కోసం పనిచేస్తున్న డెలివరీ సిబ్బంది నుంచి ఈ డేటా సేకరించింది.

కూకట్‌పల్లిలో యునిమోని కొత్త శాఖ ప్రారంభం

నవతెలంగాణ - హైదరాబాద్



నగరంలో కూకట్‌పల్లిలో ఏర్పాటు చేసిన యునిమోని కొత్తశాఖను సంస్థ సీఈఓ కృష్ణన్.ఆర్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "మా కొత్త శాఖ ఖాతా దారుల ఆర్థిక అవసరాలను అత్యుత్తమ సేవా ప్రమాణాలతో అందించడానికి మరింత సులభంగా, సౌకర్యంగా అనుభవాన్ని అందించ డానికి రూపొందించబడింది. విలువలకు అంకితబద్ధంగా ఉంటాము. దీర్ఘకాలిక సంబంధాలను నిర్మించడం, అపరిమిత ఆర్థిక పరిష్కారాలను అందించడానికి ప్రయత్నిస్తాము" అని కృష్ణన్ అన్నారు. ఈ శాఖ ప్రారంభోత్సవంలో ఆ సంస్థ ఉన్నతాధికారులు మన్జో వి మాథ్యూ, బి సతీష్ కుమార్, రతిష్ ఆర్, ప్రకాష్ భాస్కర్ (ఫారెక్స్), జాన్ జార్జ్ (ట్రావెల్ అండ్ హాలిడేస్), టైటస్ కే (గోల్డ్ లోన్) పాల్గొన్నారు. దీన్ని టి శ్రీనివాస్ రెడ్డి, కె శ్రీనివాస్, బి శ్రీకాంత్ నిర్వహించారు.

చేనేత అభివృద్ధికి శాశ్వత పథకాలు

- చేయూతనిచ్చేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తాం
- నేతన్నల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం : జాతీయ చేనేత దినోత్సవంలో చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- 32 మంది నేతన్నలు, డిజైనర్లకు కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డులందజేత



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

చేనేత రంగం మన దేశ పురాతన సంపద, సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీక అనీ, చేనేత కళకు మరింత ప్రోత్సాహాన్ని అందించేందుకు నేతన్నల కోసం శాశ్వత పథకాలు తీసుకురాబోతున్నట్టు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని పీపుల్స్ ప్లాజాలో జాతీయ చేనేత దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. నేతలో అత్యంత ప్రతిభ కనబర్చిన, డిజైన్లు రూపొందించిన 32 మందికి కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డులతో పాటు రూ.25 వేల నగదు, శాలువా, మెమెంటో, ప్రతిభాపత్రాలను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా చేనేత ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. చేనేత కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని నొక్కి చెప్పారు. నేతన్నల అంకితభావం, సృజనాత్మకత దేశానికి గర్వకారణమని అన్నారు.

ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి ధరించి నేతన్నకు బాసటగా నిలబడాలని పిలుపునిచ్చారు. ప్రతి చేనేత కళాకారునికీ ప్రభుత్వ సహకారం అందించే, నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపే బాధ్యత తమ ప్రభుత్వానిదని భరోసానిచ్చారు. ప్రపంచంతో పోటీపడే పద్ధతులు నేర్చుకొని కొత్త డిజైన్లతో నేత ఉత్పత్తులను తయారు చేయాలని సూచించారు. నేతన్నకు చేయూత పథకం కింద 2024-25 బడ్జెట్ లో 36,133 మంది చేనేత కార్మికులకు లబ్ధి చేకూర్చేందుకు రూ. 90 కోట్లు కేటాయించామన్నారు. నేతన్న బీమా ద్వారా రాష్ట్రంలో 36777 మంది చేనేత కార్మికులు, అనుబంధ కార్మికులకు లబ్ధి చేకూర్చేందుకు ఈ ఆర్థిక సంవత్సరానికిగానూ రూ.15 కోట్లు కేటాయించామని తెలిపారు.

తెలంగాణలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (ఐఐహెచ్‌టీ) నెలకొల్పడానికి నిర్ణయం తీసుకున్నా మని తెలిపారు. నేతన్న బీమా పథకం కింద ఇప్పటివరకు 124 డెత్ క్లెయిమ్స్ వచ్చాయనీ, ఒక్కొక్క క్లెయిమ్‌కు ఐదు లక్షల చొప్పున రూ.6.20 కోట్లను వారి నామినీ ఖాతాలకు జమ చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్ విజయరెడ్డి, మాజీ డీజీపీ తేజ్‌దీప్ కౌర్, రాష్ట్ర పద్మశాలి సంఘ అధ్యక్షులు కందకట్ల స్వామి, మండల శ్రీరాములు, సత్యనారాయణ, మురళి, అరుణ్ కుమార్, వరలక్ష్మి, దుష్యంత్, ఆప్కో మాజీ చైర్మెన్లు, పద్మశాలి సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల పదోన్నతుల్లో ఆర్ఓఆర్ పాటించాలి

- లేకుంటే మెరుపుసమ్మె చేస్తాం : తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం హెచ్చరిక



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ విద్యుత్ సంస్థల ఉద్యోగులకు మెరిట్ కమ్ సీనియారిటీ ప్రకారం కాకుండా రూల్ ఆఫ్ రిజర్వేషన్ (ఆర్ఓఆర్) ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. బుధవారం మింట్‌కాంపౌండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తి భవన్‌లో ఆ సంఘ సభ్యుల సమావేశం ప్రధాన కార్యదర్శి మోత్కూరి శరబంధ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా సంఘం అధ్యక్షులు దాసరి శ్యామ్ మనోహర్, గౌరవ అతిథిగా సెక్రటరీ జనరల్ రమేష్ మేడి, ప్రత్యేక అతిథులుగా వర్కింగ్ ప్రెసిడెంట్ కే చంద్రయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్ రేణిగుంట నాంపల్లి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ సంస్థల్లో పదోన్నతుల్ని మెరిట్ కమ్ సీనియారిటీ ప్రకారం కల్పిస్తే, మెరుపు సమ్మె చేపడతామని హెచ్చరించారు. గతంలో ఆర్ఓఆర్ పద్ధతిలోనే పదోన్నతులు కల్పించారనీ, ఇప్పుడు కొందరు మెరిట్ కమ్ సీనియారిటీని ముందుకు తెస్తున్నారని తెలిపారు. దీనివల్ల ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు రాజ్యాంగ హక్కుల్ని కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయస్థానాలు కూడా ఆర్ఓఆర్ ప్రకారమే పదోన్నతులు కల్పించాలని ఉత్తర్వులు జారీ చేశాయని తెలిపారు. యాజమాన్యం ఒత్తిళ్ళకు తలొగ్గి, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల హక్కులకు భంగం కలిగిస్తే మెరుపుసమ్మె తప్పదని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విద్యుత్ సంస్థల్లోని ఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొంటారని చెప్పారు.

గ్రామ పంచాయతీలకు నిధులివ్వండి

- ప్రభుత్వానికి మాజీ మంత్రి హరీశ్‌రావు వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్రామ పంచాయతీలకు వెంటనే నిధులు కేటాయించాలని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్నా గ్రామాలకు నయా పైసా ఇవ్వలేదని ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రవేశ పెట్టిన పథకాల పేర్లు మార్చడం తప్ప రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి లేదని ఆక్షేపించారు. గతంలో తాము ప్రవేశ పెట్టిన పారిశుద్ధ్య వారోత్సవాలను పేరు మార్చి స్వచ్ఛదనం, పచ్చదనం పేరుతో ఆగస్ట్ 5 నుంచి 9వరకు మొక్కుబడిగా నిర్వహించారని విమర్శించారు. ఒహెచ్‌ఆర్ఎస్ క్లీనింగ్, తాగునీటి పైపుల బాగు లాంటి పనులను చేపట్టాలని ఆదేశాలిచ్చిన సర్కార్ వాటికి నిధులను కేటాయించలేదని ఆరోపించారు. బ్లీచింగ్ పౌడర్, ఆయిల్ బాల్స్, ట్రాక్టర్లకు డీజిల్, కరెంట్ బుగ్గల కోసం గ్రామ ప్రత్యేక అధికారులు తమ సొంత డబ్బులు ఖర్చు పెట్టారని తెలిపారు. ఖర్చు పెట్టిన డబ్బులు వస్తాయో రావో అనే ఆందోళన వారిలో నెలకొందని పేర్కొన్నారు. గ్రామాలకు నిధులు కేటాయించక పోవడంతో పనులు జరగక చెత్తకుప్పలుగా మారాయని విమర్శించారు. డెంగీ, మలేరియా జ్వరాలు పెరుగుతున్నా దవాఖానాల్లో మందులు, పడకలు లేవని ఆరోపించారు. గత పదేండ్లలో హరితహారం పండగలా సాగేదని గుర్తు చేశారు. కేంద్రం నుంచి ఉపాధి హామీ, హెల్త్ మిషన్ వంటి పథకాల కింద వచ్చిన రూ. 2,100 కోట్లను గ్రామాలకు ఇవ్వకుండా దారి మళ్లించారని విమర్శించారు.

కండక్టర్ తొలగింపుపై దుష్ప్రచారం

వివరణ ఇచ్చిన ఆర్టీసీ యాజమాన్యం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

జనగామ డిపో కండక్టర్ శంకర్‌ను అకారణంగా విధుల నుంచి తప్పించారని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) యాజమాన్యం వివరణ ఇచ్చింది. ఈ నెల ఒకటో తేదీన ఓ మహిళ, తన తల్లి, ఏడాది కుమారుడితో కలిసి హన్మకొండ నుంచి హైదరాబాద్‌కు జనగామ డిపోనకు చెందిన బస్సు ఎక్కి, మొదటి వరసలో ఉన్న మహిళా రిజర్వ్‌డ్ సీట్లలో కూర్చున్నారని తెలిపారు. ఆ సీట్లను ఖాళీ చేయాలంటూ కండక్టర్ శంకర్ వారితో అమర్యాదగా, దురుసుగా ప్రవర్తించి, బస్సు దిగి వెళ్లిపోవాలని చెప్పారనీ, తన తల్లి అనారోగ్యంతో బాధపడుతున్నారని చెప్పినా వినకుండా ముగ్గురినీ మడికొండ వద్ద బస్సులోంచి దింపేశారని తెలిపారు. ఈ విషయాన్ని బాధిత మహిళా ప్రయాణికురాలి భర్త ఎక్స్(ట్విట్టర్) ద్వారా టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చి, దానికి సంబంధించిన వివరాలతో పాటు బస్సు డ్రైవర్, కండక్టర్ ఫొటోలను పోస్ట్ చేశారు. ఈ ఘటనపై యాజమాన్యం విచారణకు ఆదేశించింది.

వరంగల్ రీజియన్ అధికారులు విచారణ జరిపి, సదరు కండక్టర్ మహిళా ప్రయాణికురాలి పట్ల దురుసుగా, అమర్యాదగా ప్రవర్తించి, సంస్థ నిబంధనలకు విరుద్ధంగా మార్గమధ్యంలో బస్సులోంచి వారిని దింపేసినట్టు తేలిందని వివరించారు. దీనితో సంస్థ నియమ నిబంధనల మేరకే కండక్టర్ శంకర్‌పై శాఖాపరమైన చర్యలను తీసుకున్నామని వివరణ ఇచ్చారు. కండక్టర్ శంకర్‌పై గతంలోనూ ఇలాంటి ఫిర్యాదులే వచ్చాయనీ, రెండుసార్లు సస్పెన్షన్‌కు గురై, ఒకసారి విధుల నుంచి తొలగించడం (రిమూవ్) జరిగిందని పేర్కొన్నారు.

అధికారులకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా వేర్వేరుగా ఐదుసార్లు మూడున్నరేండ్లపాటు విధులకు గైర్హాజరు అయ్యారనీ, మొత్తంగా 12సార్లు ఆయనపై ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అయినా మానవతాదృక్పథంతో సంస్థ ఆయనకు పోస్టింగ్ ఇచ్చిందనీ, తాజాగా మళ్లీ ఫిర్యాదు రావడంతో, విచారణ జరిపి గతంలో మాదిరే శాఖపరమైన చర్యలు తీసుకున్నదని వివరించారు. టీజీఎస్ఆర్టీసీకి ప్రయాణీకులే దేవుళ్లనీ, వారికి మెరుగైన, నాణ్యమైన రవాణా సేవలందించేందుకు సిబ్బంది నిబద్ధత, అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు.

ఖమ్మం, వరంగల్ రైల్వే అలైన్‌మెంట్ మార్చండి

- ద..మ. రైల్వే జీఎంతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భేటీ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దక్షిణ మధ్య రైల్వే కొత్తగా ఏర్పాటు చేయనున్న ఖమ్మం-వరంగల్ జిల్లాల రైలుమార్గాల అలైన్‌మెంట్‌లో మార్పులు చేయాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు. ఈ మేరకు బుధవారంనాడిక్కడి రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్‌తో భేటీ అయ్యారు. డోర్నకల్ నుంచి ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం నాయక్‌గూడెం మీదుగా సూర్యాపేట జిల్లా మోతే నుంచి గద్వాల్ వరకు ప్రతిపాదించిన నూతన రైల్వే మార్గం ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజక వర్గంలోని నాలుగు మండల మీదుగా వెళ్తుందనీ, దీనివల్ల సాగుభూములను రైతులు కోల్పోవలసి వస్తుందని చెప్పారు. దీనికి ప్రత్యామ్నాయంగా అలైన్‌మెంట్‌లో మార్పుచేసి, మరో మార్గంలో రైల్వేలైన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) మాస్టర్‌ప్లాన్‌ను పరిగణనలోకి తీసుకొని వరంగల్ నగర బైపాస్ రైల్వేలైన్‌ను నిర్మించాలని కోరారు. వరంగల్ నగర భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని 2050నాటికి అనుగుణంగా మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అందువల్ల రైల్వేశాఖ నష్కల్ నుంచి హసన్‌పర్తి, నష్కల్ నుంచి చింతలపల్లి వరకు కొత్తగా నిర్మించతలపెట్టిన రైల్వే మార్గాన్ని వరంగల్ మాస్టర్‌ప్లాన్‌కు అనుసంధానం చేయాలని కోరారు. ప్రస్తుతం సిద్ధం చేసిన రైల్వే మార్గం వల్ల వరంగల్ మాస్టర్‌ప్లాన్ దెబ్బతింటుందనీ, అందువల్ల అలైన్‌మెంట్ మార్చాలని కోరారు. సమావేశములో ఆర్‌అండ్‌బీ శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి పరీక్షలు ప్రశాంతం

- వారం రోజుల్లో కీ విడుదల : సీఎమ్‌డీ ఎన్ బలరామ్ వెల్లడి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సింగరేణిలో 327 ఎక్స్‌టర్నల్ ఉద్యోగాల భర్తీకి ఈ నెల 6, 7 తేదీల్లో కంప్యూటర్ ఆధారిత పరీక్షల్ని విజయవంతంగా నిర్వహించినట్లు సంస్థ సీఎండీ ఎన్ బలరామ్ తెలిపారు. 42 మేనేజ్‌మెంట్ ట్రెయినీ(ఈఅండ్ఎం) పోస్టులు, 7 మేనేజ్‌మెంట్ ట్రెయినీ (సిస్టమ్స్) పోస్టులు, వంద జేఎంఈటీ పోస్టులు, 9 అసిస్టెంట్ ఫోర్‌మెన్ ట్రెయినీ(మెకానికల్), 24 అసిస్టెంట్ ఫోర్‌మెన్ ట్రెయినీ(ఎలక్ట్రికల్), 47 ఫిట్టర్ ట్రెయినీ, 98 ఎలక్ట్రీషియన్ ట్రెయినీ పోస్టులకు పరీక్షలు నిర్వహించామన్నారు. రాష్ట్రంలోని 7 జిల్లాల్లో 32 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించగా 29,291 మంది (84 శాతం) హాజరయ్యారని తెలిపారు. వారం రోజుల్లో ప్రాథమిక కీ విడుదల చేస్తామనీ దానిపై అభ్యంతరాల స్వీకరణకు గడువు ఇస్తామన్నారు. ఆగస్టు నెలాఖరులోగా ఫలితాలను విడుదల చేస్తామని చెప్పారు. గత నెల 20, 21వ తేదీల్లో 272 పోస్టులకు, తాజాగా 327 పోస్టులకు విజయవంతంగా పరీక్షలు నిర్వహించామని వివరించారు. పరీక్షల నిర్వహణలో ఎవరి ప్రమేయం ఉండదనీ, ఎలాంటి రికమండేషన్‌లకు తావు లేదని తేల్చిచెప్పారు. సింగరేణిలో ఉద్యోగాలు ఇప్పిస్తామని ఎవరైనా మోసగాళ్లు మాయమాటలు చెప్తే నమ్మి మోసపోవొద్దనీ, అలాంటి వారి వివరాలను సింగరేణి విజిలెన్స్ విభాగానికి, పోలీసులకు ఫిర్యాదు చేయాలని చెప్పారు.

నిబంధనల ప్రకారం బీ కేటగిరీ సీట్లు భర్తీ చేయాలి


- ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీ యాజమాన్యాలకు ఉన్నత విద్యామండలి ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రయివేటు (మైనార్టీ, నాన్‌మైనార్టీ) ఇంజినీరింగ్ కాలేజీల్లో బీ కేటగిరీలో ఉన్న 30 శాతం సీట్లను నిబంధనల ప్రకారమే భర్తీ చేయాలని యాజమాన్యాలను ఉన్నత విద్యా మండలి ఆదేశించింది. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ మేరకు ఉన్నత విద్యామండలి కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అర్హులైన విద్యార్థుల నుంచి ఆన్‌లైన్‌తోపాటు ఆఫ్‌లైన్‌లోనూ దరఖాస్తులను స్వీకరించాలని కోరారు. మూడు దినపత్రికల్లో (ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ) ఇంజినీరింగ్ కాలేజీ యాజమాన్యాలు బీ కేటగిరీ సీట్ల భర్తీకి సంబంధించి ప్రత్యేకంగా నోటిఫికేషన్ ఇవ్వాలని సూచించారు. నిబంధనల ప్రకారం మెరిట్ ఆధారంగా చిత్తశుద్ధితో సీట్లు భర్తీ చేయాలని తెలిపారు.

పార్టీ ఫిరాయింపుల కేసులో తీర్పు వాయిదా

హైకోర్టులో ముగిసిన వాదనలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ముగ్గురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరడం పార్టీ ఫిరాయింపుగా పరిగణించాలంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది. బుధవారం రెండు వైపులా వాదనలు ముగిశాయి. దీంతో తీర్పును తర్వాత చెబుతామని జస్టిస్ విజయసేన్‌రెడ్డి తెలిపారు. స్టేషన్‌ఘన్‌పూర్, ఖైరతాబాద్, భద్రాచలం సీట్ల నుంచి బీఆర్ఎస్ తరపున గెలిచి కాంగ్రెస్‌లో చేరిన కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకట్రావులపై అనర్హత వేటు వేయాలని కోరుతూ ఆ పార్టీ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ. వివేకానంద వేసిన పిటిషన్లపై సమగ్ర వాదనలు జరిగాయి.

స్పీకర్‌కు కోర్టులు ఆదేశాలివ్వొచ్చు

స్పీకర్‌కు కోర్టులు ఆదేశాలివ్వొచ్చని పిటిషనర్ల లాయర్లు వాదించారు. "రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ ప్రకారం ట్రిబ్యునల్ చైర్మెన్ హోదాలో పార్టీ పిరాయింపుల పిటిషన్లను విచారిస్తారు. కాబట్టి స్పీకర్ హోదాలో కాకుండా చైర్మెన్ హోదాలోని వ్యక్తికి కోర్టు నోటీసులు జారీ చేయొచ్చు. రాజ్యాంగ హక్కులను కాపాడాల్సిన స్పీకర్ అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. పార్టీ పిరాయింపునకు పాల్పడిన పిటిషన్లపై విచారణ చేయకపోవడం రాజ్యాంగ వ్యతిరేకం. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం స్పీకర్‌కు కోర్టులు (హైకోర్టు/సుప్రీంకోర్టు) ఆదేశాలు జారీ చేయవచ్చు. మణిపూర్ ఎమ్మెల్యేల కేసులో ఐదుగురు న్యాయమూర్తుల సుప్రీంకోర్టు ధర్మాసనం వెలువరించిన తీర్పు ప్రకారం స్పీకర్ మూడు నెలల గడువులోగా తన ముందున్న పార్టీ పిరాయింపుల పిటిషన్‌ను విచారణ పూర్తి చేయాలి" అని వారు వాదించారు. పార్టీ పిరాయింపు కేసులో కౌంటర్ దాఖలు చేసే నాటికి కూడా పిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసు ఇవ్వలేదని పేర్కొన్నారు.

స్పీకర్‌కు కోర్టులు నోటీసులు ఇవ్వలేవు

స్పీకర్‌కు కోర్టులు నోటీసులు ఇవ్వలేవని దానం, కడియం, తెల్లం లాయర్లు వాదించారు. స్పీకర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన పది రోజులకే హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారనీ, స్పీకర్‌కు కనీస గడువు ఇవ్వలేదని వారు పేర్కొన్నారు. " స్పీకర్ తీర్పుపై సంతృప్తి చెందని వారు న్యాయ సమీక్ష కోరేందుకు వీలుంది. స్పీకర్ నిర్ణయం తీసుకోకముందే న్యాయ సమీక్ష చేయాలని కోరేందుకు వీల్లేదు. స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని కోర్టులు ఆదేశించేందుకు వీల్లేదని సుప్రీంకోర్టు తీర్పులున్నాయి. స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన పది రోజలకే పిటిషనర్లు హైకోర్టుకు వచ్చారు" అని వారు కోర్టులో తమ వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనల తర్వాత హైకోర్టు తీర్పును రిజర్వు చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది.

న్యాయవాదులపై దాడిని ఖండించిన బార్ కౌన్సిల్

జనగామలో అమృతరావు, కవిత అనే న్యాయవాద దంపతులపై పోలీసులు దాడి చేయడాన్ని రాష్ట్ర బార్ కౌన్సిల్ ఖండించింది. న్యాయవాద దంపతులపై పోలీసులు దాడి చేయడంపై జనగామ జిల్లా కోర్టు అడ్వొకేట్స్ అసోసియేషన్ ఇచ్చిన వినతిపత్రం ఆధారంగా బుధవారం బార్ కౌన్సిల్ చైర్మెన్ నర్సింహారెడ్డి అధ్యక్షతన అత్యవసరంగా సమావేశం జరిగింది.. దాడికి పాల్పడిన పోలీసులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు డీజీపీని కలిసి వినతిపత్రం సమర్పించాలని సమావేశం నిర్ణయించింది. సీసీ కెమెరాల ఆధారంగా సంబంధిత, జనగాం సీఐ, ఎస్ఐ, కానిస్టేబుళ్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.

మొక్కలు నాటండి

అటవీ భూమిని ధ్వంసం చేసిన కేసులో పిటిషనర్ రెండెకరాల భూమిలో 200 మొక్కలు నాటాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. నాటాల్సిన మొక్కలను ఫారెస్ట్ అధికారులు పిటిషనర్‌కు ఇవ్వాలని జస్టిస్ ఎన్‌వి. శ్రవణ్ కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అటవీశాఖాధికారులు సీజ్ చేసిన ట్రాక్టర్‌ను విడుదల చేయాలని కోరుతూ మంచిర్యాల జిల్లా జిల్లెడ మండలానికి చెందిన ఎం మల్లేష్ దాఖలు చేసిన పిటిషన్‌ను ఆయన విచారించారు. ట్రాక్టర్ విడుదలకు షరతులతో కూడిన ఉత్తర్వులు జారీ చేశారు. విచారణను వచ్చే నెల 6కు వాయిదా వేశారు.

రుణమాఫీ కాని రైతుల కోసం గ్రీవెన్స్ సెల్

- సాంకేతిక సమస్యపై తక్షణమే చర్యలు :టెస్కాబ్ వెల్లడి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రైతు రుణమాఫీ కాని పక్షంలో గ్రీవెన్స్ సెల్‌లో సంప్రదించాలని తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ (టెస్కాబ్) రైతులను కోరింది. తమ బ్యాంకులో సాంకేతిక సమస్యలు తలెత్తితే తక్షణమే చర్యలు తీసుకుంటామని పేర్కొంది. ఈ మేరకు బుధవారం బ్యాంక్ ఒక ప్రకటన విడుదల చేసింది. డీసీసీ బ్యాంకుల నుంచి అనుమతి పొందిన తర్వాత అర్హులైన రుణమాఫీ రైతుల జాబితాను రూపొందించి వ్యవసాయశాఖకు పంపినట్టు పేర్కొంది. మొదటి విడత రుణమాఫీ తర్వాత బ్యాంక్ మేనేజర్లతో టెస్కాబ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిందనీ, రుణమాఫీ తర్వాత రైతులకు రుణాలు ఇవ్వాలని ఆదేశించిందని పేర్కొంది. అర్హులైన రైతుల జాబితాను సంబంధిత ప్రాథమిక వ్యవసాయ సహకార సమితి (పీఏసీఎస్) కేంద్రాల్లో ఉంచాలని ఆదేశించింది. రుణమాఫీ పథకంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా మార్గదర్శకాలను అమలు చేయాలని కోరింది. పంట రుణాల మాఫీ పోర్టల్‌లో ప్రభుత్వం ఆధార్‌కార్డు సవరణను కూడా పొందుపరిచింది. డీసీసీబీలు సరైన ఆధార్ జాబితాను సక్రమంగా అందించడం ద్వారా ఆధార్ సమస్యలను సరిదిద్దాలని కోరింది. ఈ పథకాన్ని సజావుగా అమలు చేసేందుకు బ్యాంకు అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటుందని వెల్లడించింది.రైతులకు సంబంధించిన అన్ని సమస్యలను, అభ్యంతరాలను పరిష్కరించేందుకు జిల్లా, రాష్ట్ర స్థాయిలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసినట్టు పేర్కొంది. పంట రుణాల మాఫీ పథకం కింద అర్హులైన రైతులందరూ ప్రయోజనం పొందేలా బ్యాంక్ కృషి చేస్తున్నదని తెలిపింది.

విద్య, ఉద్యోగాల్లో ఉపకులాల మధ్య సమానవకాశాలు రావాలి : మంత్రి దామోదర

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మాదిగ, మాదిగ ఉపకులాలకు విద్య, ఉద్యోగాల్లో జనాభా ప్రాతిపదికన సమాన అవకాశాలు రావాలని రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. బుధవారం దామోదర రాజనర్సింహ అధ్యక్షతన హైదరాబాద్‌లోని ప్లాజా హోటల్‌లో మాదిగ ఉపకులాల సమావేశాన్ని నిర్వహించారు. ఇటీవల సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్లను రాష్టాలు వర్గీకరించుకో వచ్చనే తీర్పు ఇచ్చిన నేపథ్యంలో నిర్వహించిన సమావేశంలో రాజ నరసింహతో పాటు ఎమ్మెల్యేలు అద్దూరి లక్ష్మీనారాయణ, కవ్వంపల్లి సత్యనారాయణ, మందుల శామ్యూల్, వేముల వీరేశం, కాలే యాదయ్య ప్రొఫెసర్ జి. మల్లేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనాభా ప్రకారం సమాన అవకాశాలు రావాలని కోరారు.

మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

- మహిళా కాంగ్రెస్ ధర్నా...ఉద్రిక్తత

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలనీ, ఆ బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మహిళా కాంగ్రెస్ ఆందోళన చేపట్టింది. ఏఐసీసీ మహిళా కాంగ్రెస్ పిలుపుమేరకు బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్ నుంచి రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు సునీతారావు ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడించేందుకు ప్రయత్నిం చారు. బారీకేడ్లు ఎక్కి దూకేందుకు యత్నించారు.మహిళలను పోలీసులు అడ్డుకు న్నారు. పోలీసు లకు, మహిళలకు వాగ్వాదం జరిగింది. ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. కేంద్రంలోని బీజేపీ సర్కారుకు వ్యతిరేకంగా మోడీ డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సునీతారావు మాట్లాడుతూ 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంటు సమావేశాల్లో బిల్లును ప్రవేశ పెట్టాలని కోరారు.